

బాబూజీ మహరాజ్


బాబూజీ మహారాజ్

వ్యక్తిగత వినియోగం కొరకు మాత్రమే

కస్తూరీ బెహెన్ పుస్తకాల కొరకు

K. రామదాస్ - **9440652774**

K. సుదర్శన్ - **9247805058**

సంప్రదించగలరు.

# బాబూజీ మహరాజ్

# విన్నపం

శ్రీ బాబూజీ మహరాజ్, మిషన్ మరియు అభ్యాసుల పర్యవేక్షణా సౌలభ్యంగా యావత్ భారతదేశాన్ని నాలుగు భాగాలుగా విభజించారు. వాటిలోని సౌత్ జోన్‌కు డాక్టర్ వి. పార్థసారథిగార్ని జోనల్ సెక్రటరీగా నియమించిన విషయం మనందరికీ తెలిసినదే.

వారు జోనల్ సెక్రటరీగా ఉన్నప్పుడు ప్రతి నెలలోను ఒక సర్కులర్ (నివేదిక) దక్షిణ భారతదేశంలోని ప్రతి సెంటర్‌కు పంపించి, ఆయా సెంటర్లలోని ప్రిసెప్టర్లచేత సత్‌సంగ్ నందు చదివించేవారు. ఈ అమూల్యమైన సర్కులర్లను (నివేదికలను) చాలా తక్కువగా మాత్రమే సేకరించడం జరిగింది. ఈ సర్కులర్లతో (నివేదికలతో) పాటుగా మాగ్‌జైన్స్, సావనీర్‌లలోని వారిచేత రచింపబడిన వ్యాసాలు కలిగిన **"బాబూజీ మహరాజ్"** పుస్తకాన్ని (ఆంగ్లంలో) శ్రీ బాబూజీ మహరాజ్‌గారి పాదపద్మాలకు సమర్పించి సిస్టర్ కస్తూరిగారు విజయవాడకు వచ్చినప్పుడు దానిని వారు (సిస్టర్‌గారు) ఆవిష్కరించి అభ్యాసులందరికి అందుబాటులో ఉంచడం జరిగింది.

ఇప్పుడు ఈ పుస్తకాన్ని తెలుగులోకి అనువదించి మీకు అందిస్తున్నాం. అనువాద దోషాలు తప్పనిసరిగా ఉండే ఉంటాయి. దీనికి భాష, సాహిత్యంపట్ల అపరిపక్వ జ్ఞానం, ఆధ్యాత్మిక విషయాల అసంపూర్ణ అవగాహనా లోపం వంటివి అనేకం కారణాలు కావచ్చు. అందుచేత దోషాలను మన్నించగలరని, వాటిని పరిష్కరించుకోగలరని ఆశిస్తున్నాం.

**బాబూజీ వారి ఆశీస్సులనర్థిస్తూ,**

**– మీ ప్రియ అభ్యాసీ సోదరులు**

# బాబూజీ మహరాజ్

## జీవితపు అసలైన కర్తవ్యం

బాబూజీ చివరిసారిగా పారిస్ వెళ్ళటానికి సిద్ధపడిన కొద్ది నెలలకు ముందుగా, తమ భౌతికదేహం బలహీనపడి ఉన్న స్థితిలో కూడా అభ్యాసులకు దర్శనం ఇచ్చి, నిజాయితీ మరియు దీక్షా బద్ధులైన అభ్యాసులకు ఈ దిగువ సలహాలు వెల్లడించారు.

1. ఆ అంతిమ సత్యాన్ని సాక్షాత్కరింపజేసుకోవటానికి ఆ డివైన్ మాస్టర్‌కు అభ్యాసులు తమ జీవితాన్ని అర్పించుకోవాలి.

2. అత్యంత ఆవశ్యకమైనదిగాను, అతిముఖ్యంగాను ఇంకొకరకంగా చెప్పాలంటే, భగవత్ సాక్షాత్కారమే ఏకైక కర్తవ్యంగా ఉండాలి.

3. నీవు ఆయన (దైవం) కు మాత్రమే అంకితమై ఉంటే దైవం నీవాడే అవుతాడు.

4. ఒక తల్లి తన బిడ్డలపట్ల ఎంత 'పిచ్చి'గా ప్రేమాతిశయం కలిగి ఉంటుందో, అదే విధంగా దైవం కూడా మనపట్ల అంత 'పిచ్చి' (వెర్రి)గా ఉంటాడు. మనమూ మాస్టర్‌పట్ల అంత 'పిచ్చి'గా ఉండాలి.

5. నీవు మాస్టర్ (దైవం) కు మాత్రమే అర్పితమై ఉంటే, మాస్టర్ (దైవం) కూడ నీ ఉన్నతి కొరకు సంపూర్ణ బాధ్యత వహిస్తాడు. నీవు ఆ దైవం అంటే ఆ దైవాన్ని మాత్రమే ఆరాధించినట్లయితే ఆ దైవం నీకు దక్కుతాడు. చింతించాల్సిన విషయం ఏమిటంటే నీవు ఇతర విషయాలతోపాటుగా దైవాన్ని కూడా కోరుకుంటావు కాని పూర్తిగా దైవాన్నే కోరుకుంటావా! దైవం కూడా నిన్నే పొందాలనుకుంటాడు. ఈ రెండింటికి మధ్య తారతమ్యమే ఇది.

6. పరిణామక్రమానికి భగవత్ సాక్షాత్కారం అంతిమ సోపానంగా ఉంది. నీకు ఈ జీవితం భగవంతుని కానుకగా ఇవ్వబడింది. దీనితో భగవంతుని చేరువరకు నీవు నీ ఆత్మకు శిక్షణ నివ్వటానికి తోడ్పడాలి. ప్రతి అభ్యాసీ దైవం అనుగ్రహించిన ఈ జీవిత లక్ష్యం కొరకు కాలం కడతేర్చకముందే, కాలం గడపాలి. (Is it to "Kill time" till, "Time kills" us) అభ్యాసులు మనకు ఆ భగవంతుడు ఎవరు? అని మధనం చేసుకోవటంలో కొంత సమయం కల్పించుకుని విధిగా నిర్వహించాలి. ఆయన మనకు ఎంత ప్రియాతి ప్రియమైనవాడు? ఆయన మనకు అనుగ్రహించని కానుకలంటూ ఏమున్నాయి? మనకు బాకీ ఉన్నట్లుగా మనం ఆయన ప్రేమను స్వీకరించటంలేదా? ఆయన మనపై కురిపించిన దయా దాక్షిణ్యాలకు మన హృదయాంతరాళం నుంచి సక్రమంగా స్పందించి కృతజ్ఞత లర్పిస్తున్నామా? ఆయన గురించి ఆలోచించటానికి మనం తగిన సమయం వెచ్చిస్తున్నామా? (ఈ విధంగా మనల్ని మనం ప్రశ్నించుకోవాలి, పరిశీలించుకోవాలి)

7. ఒక వ్యక్తి కేవలం మూడు సిట్టింగులు తీసుకుని, ధ్యానం, నిర్మలీకరణ, ప్రార్థన వంటివి చేసినంత మాత్రాన అభ్యాసీ కాలేదు. అభ్యాసం లేదా సాధన కేవలం యాంత్రికంగా చేయకుండా ఉండటం చాలా ముఖ్యం. వాటిని హృదయపూర్వకంగాను, ఒక లక్ష్యంతోను, నిర్దుష్టంగాను, దీక్షతోను నిర్వర్తించాలి.

అవి ఎందుకు నిర్దేశించబడ్డాయో, ఆ దృష్టితో ఆచరించాలి. **"అనుభూతియే దైవ భాష (Feeling is the language of God)."** చాలామంది అభ్యాసులు మిషన్ నిర్వహించు ఉత్సవాలకు ఒక విహారయాత్రగా హాజరవుతూ ఉంటారు. వారు సిట్టింగ్స్ తీసుకుంటారు కాని, ఏదో బాత్‌రూమ్‌కు వెళ్ళివచ్చినట్లుగా వారు చులకనగా దానిని మరచిపోతారు. ఒక అభ్యాసి యొక్క జీవితం అనేది, అతని జీవితాంతం, అనుక్షణం అనుసరించాల్సిన బాధ్యత. అతడు ఒక డాక్టర్ కావచ్చు, వకీలు కావచ్చు, మరేదైనా అతని వ్యాపకం కావచ్చు, అయినప్పటికీ అభ్యాసీ అనువాడు తానొక అభ్యాసినని ప్రథమంగా దృష్టిలో నిలుపుకొని వ్యాపకం నిర్వర్తించాలి. అది ఎలా ఉండాలంటే, ఒక ద్వారపాలకుడు, తన బాధ్యతకు భంగం కలగకుండానే, తన విధియైన ద్వారాన్ని సంరక్షించుతూ, సాక్సు అల్లుకోవటంవంటి పనులు చేసినట్లుగానే, అభ్యాసీ తన జీవన భృతికోసం ఏ పని చేస్తున్నప్పటికి, అతడు ప్రథమంగాను, తప్పనిసరిగాను తాను ఒక అభ్యాసీ అనే విషయం దృష్టిలో పెట్టుకుని, డాక్టర్, వకీలు మొదలైనవి తన జీవనభృతి ఒక అదనపు కార్యంగానే ఉండాలి.

8. "మీరు నేను చెప్పిన సూచన లన్నింటినీ అమలుపర్చినప్పటికీ మీరు ముందుకు సాగి బస్సు అందుకోక పోవచ్చు (You may follow all my instructions and still may not progress and miss the bus)" అని బాబూజీ అన్నారు. అంతేగాకుండా, "అది ఎందుకని నేను చెప్పబోవటంలేదు – దానిని మీరే గ్రహించాలి" అన్నారు. దాని అర్థం ఏమిటంటే, మనం పరిపూర్ణంగా అనగా హృదయం, ఆత్మతోసహా మన లక్ష్యానికి సమర్పితమైపోవాలి. దానిలో గాఢమైన ప్రేమ, నిమగ్నత ఇమిడి ఉండాలి. అంతేగాని నిజమైన భక్తిభావాలు లేకుండా యాంత్రికంగా విధానాలు ఆచరిస్తే ఆశించిన ఫలితం దక్కదు. **"నా తలను సమర్పించినైనా సరే నేను దైవాన్ని పొందగలిగితే, అది చౌకగా దక్కినట్లే అనుకుంటాను (If I get God, even at the cost of my head, I still get it cheap)."**

9. జనం నన్ను మదిలో నిలుపుకొని, ప్రార్థిస్తున్నట్లుగా భావించుకుంటారు కాని, వారి ఆలోచనలు, ప్రార్థనలు నా దరిచేరటానికిగాని, నన్ను ఆకర్షింపజేసుకోవడానికిగాని వీలులేనంత బలహీనంగా ఉన్నాయి. నన్ను ఆకర్షించబడినవారితోనే నేను ఆకర్షించబడతాను. ఎలాగైతేనేమి, నేను సందర్శకులకోసం నిరీక్షించను, నా అభ్యాసీలను చేరటానికే ఎక్కడికైనా వెళ్తాను. ఆ సందర్భం దైవదత్తమైనది, మాస్టర్‌పట్ల ప్రేమ కలిగినది అయి ఉండాలి.

10. మరణించే ముందు చివరి ఘడియలలో నీవు కూడబెట్టిన వాటి నన్నింటినీ తొలగించబడతాయి. నీ ఈ చిన్న హృదయాన్ని కృతజ్ఞత తెలుపుతూ ప్రతిగా దైవానికి ఎందుకు సమర్పించవు? ఒక ఊరిలో '**A**' అనువాడు '**B**' అను వానివద్ద నుంచి కొంత అప్పు తీసుకున్నాడు. కాని తిరిగి చెల్లించటానికి మనసొప్పటంలేదు. ఒకసారి ఇద్దరూ కలిసి నడిచి వెళ్తుండగా, '**A**' అను నతడు దూరంగా ఒక దోపిడీదారుడు రహదారిన పోతున్నవారిని దోచుకుంటున్నట్లుగా గమనించాడు. '**A**' అను నతడు తన తెలివితో చాకచక్యంగా తను దోచుకొనబడక ముందుగానే '**B**' అనువానికి తన అప్పును తీర్చి వేశాడు. దీనివలన '**A**' అనువాడు '**B**'కు తన ఋణం తీర్చివేయటమేగాక, దోపిడీ నుంచి, దెబ్బలనుంచి తప్పించుకోగలిగాడు. ఇది ఒక ఉదాహరణ.

11.  వేగంగా ఆధ్యాత్మిక పురోగమనం సాధించటానికి బాబూజీ ఈ దిగువ తెలిపిన సూచనలు ఇచ్చారు:

**A**) మనం మేల్కొని ఉండే సమయంలో (ఉదయం 5 లేక 6, నుంచి రాత్రి 10 గంటలు అనగా నిద్రించబోయే ముందువరకు) ప్రతి గంటకు చివరలో కొన్ని నిమిషాలు ఈ విషయాల్లో ఆత్మ పరిశీలన చేసుకుంటూ ధ్యానం ఉంచాలి.

**(i)** గడచిన గంటలో అవాంఛనీయమైన సంస్కారాలు మన సుప్తచేతనా మనస్సులోకి (Sub-conscious mind) చొచ్చుపోవకముందే వాటిని మనస్సు నుంచి తొలగించటానికి, ఒక్క నిమిషం వినియోగించాలి.

**(ii)** మనం ఏ విధమైన సాధన చేయటానికి ప్రణాళిక వేసుకున్నామో అంచనా వేసుకోవాలి. (అనగా నిరంతర స్మరణ, ఏకైక దీక్షవంటివి) వాటిని గడచిన గంటలో ఎంతవరకు నిర్వర్తించగలిగాము, ఎంతవరకు సఫలీకృతులమయ్యాము అని నెమరువేసుకోవాలి. అదే సమయంలో ప్రతికూల శక్తులను ఊహించలేక పోవటంగానో, మన నిర్లక్ష్యంవల్లనో లేక అప్రమత్తంగా లేకపోవటంవల్లనో –అను విషయాల మూలంగా మనం సాధించలేకపోవటానికిగల కారణాలను పరిశీలించాలి. ఆ తర్వాత సాధించిన ఫలితాన్ని దృష్టిలో పెట్టుకొని రాబోయే గంటలో బలాన్ని కూడతీసుకుని సావధానంగా ఉండటానికి ప్రయత్నించాలి.

**(iii) (a)** మనల్ని తనవైపు నడిపించటానికి, అందుకు తగిన శక్తిని సమకూర్చటానికి, భగవత్ సాక్షాత్కారం పొందటానికి కావాల్సిన ఉత్సాహం, ఉబలాటం కల్పించటానికి, అదే విధంగా మన ఏకైక లక్ష్యమైన అంతిమ సాక్షాత్కారాన్ని పొందటానికి అడ్డుపుల్లలాంటి మనోవైకల్యం, అలసత్వం, కోరికలు లాంటివి కలగకుండా ఉండాలని మనం ఆ డివైన్ మాస్టర్‌ను మూడు నిమిషాలపాటు ప్రార్థించాలి.

**(b)** ఆ రోజు ఆఖరిలో, ఏ ఏ గంటల్లో మనం గంటలవారీగా ఈ ఆచరణలు ఎలా, ఎందుకు ఆచరించలేకపోయామో విమర్శ చేసుకోవాలి. ఈ అనుభవ ఫలితంగా మన సత్తా ఏమిటో దానిని నిర్ధారించుకొని భవిషత్ ఉన్నతి కొరకు ఏమి చేయాలి అనేది మాస్టర్ సహాయంతో నిశ్చయించుకోవాలి.

12.  సాంఘిక సేవ చేయాలను తలంపు మంచిదే, కాని నీ ఉన్నతికోసం నిన్ను నీవు స్వయంగా సేవించుకోవటానికి ఎందుకు ప్రారంభించవు?

13.  **సేవ అంటే సేవ చేస్తున్నాను అను భావం లేకుండా చేసేటటువంటిదే నిజమైన సేవ.** మాస్టర్ అంతటా ఉన్నారు. ప్రతి పనిలోను వారి హస్తం ఉంది. మాస్టర్ సంకల్పానికే సర్వదా జయం కలుగుతుంది. మాస్టర్ (బాబూజీ) ఒకసారి ఇలా చెప్పారు: “ఒక వ్యక్తి మీద నాకు బాగా మనసుపడినట్లయితే, నేను అతడిని దైవకార్యం నిర్వహించటానికి నియమిస్తాను. ఆ విధంగా అతడు దైవకార్యం నిర్వహించుతూ ఉన్నప్పుడు, దివ్యత్వం సదరు వ్యక్తికి ‘ఋణపడి’ ఉంటుంది. దివ్యత్వం అతనికి అండగా ఉంటుంది. ఆ దివ్యత్వమే సదరు వ్యక్తికి ఋణపడి ఉన్నప్పుడు, ఇంకా ఆ వ్యక్తికి కావల్సిన దీవెనలు ఏమి ఉంటాయి?

# 1

**"జీవితం అంటే ఏమిటి?** అది ఒక రకంగా ఉన్నటువంటి స్థితి, జీవితాంతం ఉండేది, పూర్తిగా ఆ 'ఉన్నది'తో సంబంధించి ఉండునటువంటిది, అడుగడుగునా ఆ 'ఉన్నది' యొక్క సుగంధాన్నే వ్యాపింపజేయునటువంటిది."

**"మన యొక్క వాస్తవిక స్థితి ఏమిటి?** విషయాలు జరుగుతూ పోతూ ఉంటాయి. ఈ రెండింటికి మధ్య ఏదైతే ఉందో అదే మన వాస్తవిక స్థితి. మన యొక్క ఈ మార్పులేని స్థితియే మన ఆధ్యాత్మిక కార్యకలాపాలకు అంతమైనది. శూన్యత్వం అనేది ఈ స్థితికి మరో పేరు. చిట్టచివరకు వ్యవస్థ అంతా శూన్యమైపోయాక, మానవుడు 'అసలు మానవుడు' అవుతాడు.

**ఉద్వేగం (Nervousness) మరియు ధైర్యం (Courage) అంటే ఏమిటి?**

**"ఉద్వేగం (Nervousness)** అను దానిని నీవు స్వయంగా తొలగించుకోవాలి. **ఒక యోధుడు యుద్ధక్షేత్రంలో ఎప్పుడూ మథనపడడు, ఎందుకంటే అతనికి ఒక లక్ష్యం ఉంది. విశ్వాసం కలిగి ఉన్నందున ధైర్యం ఏర్పడుతుంది, గమ్యం చేరాలి అను నిశ్చయించుకున్నపుడు ఆ విశ్వాసం సమకూరుతుంది. మనం భవిషత్ గురించి ఆలోచించాలేకాని గతం గురించిన ఆలోచనలతో కాలం వృధా చేయకూడదు. మనం ముందుకు ఉరికేటప్పుడు వెనుదిరిగి చూడము. నిస్సారమైన జీవితంలో కూడా మనం సంతోషంగా ఉండటానికే ప్రయత్నించాలి. అన్ని పరిస్థితుల్లోనూ సంతోషంగా ఉండేవాడే అత్యంత సుఖప్రదుడు. ఇది యోగి యొక్క ఒక అంశం (Happiest man is he, who is happy under all circumstances, and that is the part of a saint)".**

**మార్పులేని దశ (Changeless state):** మార్పులేని దశ అనేది ఎల్లప్పుడూ ఉండేదే. అయితే మనం మార్పు ఉన్నవానితో సంబంధం కలిగి ఉన్నాం; దానిపట్ల మనం ఇష్టంగా ఉన్నాసరే, లేకున్నా సరే. ఇవి రెండూ కూడా బంధానికి కారణాలే. మనం జీవితంలో జీవితం అను దానిలో జీవించాలి అంటె వీటి కన్నింటికీ అతీతంగా ఎదగాలి. మనం ఆసక్తితో ఆచరించినట్లయితే మన విధానం ఈ ఫలితాలను చేకూర్చుతుంది.

**అనుబంధంలేని అనుబంధం (Non-attachment attachment):** "నీటిలో సంచరించే బాతులు, నీటి పక్షుల్లాగా మనం జీవితంలో జీవించాలి. అవి నీటిలో నుంచి బయటకు రాగానే నీరు అంటనట్లుగా ఉంటాయి. అదే విధంగా అనుబంధం అను మాలిన్యం కల్పించుకోకుండా మనం అందరినీ ప్రేమించాలి. వాస్తవం చెప్పాలంటే, మనం ఈ విధంగా అనుబంధంలేని అనుబంధాన్ని అలవర్చుకుంటాం.

**దైవం లేదా అంతిమం సాక్షాత్కరింపజేసుకోవటం (To achieve God or the Ultimate):**

ఎవ్వరైనా సరే మనస్సు నిలిపి, సాక్షాత్కారం పొందాలను తీవ్రమైన కోరిక, తపన కలిగి ఉంటే, అతడు ఆ సాక్షాత్కార స్థితిని పొందటానికి అవసరమైన మార్గాలు అతనికి లభ్యమవుతాయి. "మనసుపడితే మార్గం ఉంటుంది" ("Where there is a will, there is a way") అనే సామెత ప్రకారం, ఉద్దేశ్యం అనేది హద్దు దాటాక అది సంకల్పంగా మారుతుంది. ఆ సంకల్పం తీవ్రరూపం దాల్చినపుడు, సాక్షాత్కారం

కొరకు చైతన్యం కలుగుతుంది. ఎవరైతే లోతుగా మునుగుతారో వారికి ముత్యాలు దొరుకుతాయి. సాక్షాత్కారం కొరకైన తీవ్ర తపన లక్ష్యాన్ని దగ్గరకు చేర్చుతుంది. సిద్ధింపజేసుకోవాలని కోరుకున్నవారు ఎవరైనా సరే, అతడు స్వచ్ఛమైన విశ్వాసం, అవగాహన మరియు మంచి నీతి నియమాలు అలవర్చుకోవటానికి స్వయంగా సాహసించవలసి ఉంటుంది.

**నీతి నియమాలు మరియు సక్రమ ప్రవర్తన (Right morals and proper behaviour):** "నీతి నియమాలు, సక్రమ ప్రవర్తనయే యోగధారణకు ఆధారభూతంగా ఉన్నాయి. అందుచేతనే నా గురుదేవులు, ఫతేఘర్‌కు చెందిన సమర్థగురు మహాత్మా శ్రీ రామచంద్రజీ మహరాజ్, ఈ విషయాన్ని గట్టిగా నొక్కి చెప్పారు. 'వారు' ఎప్పుడు కూడా నియమబద్ధమైన శీలాన్ని అలవర్చుకోవటం మీదనే ఎక్కువగా ప్రస్తావించారు. ఉన్నతమైన నీతి ప్రమాణాలతోనే జీవన విధానం నెలకొని ఉండాలి. అదే కనుక లోపించినట్లయితే, ఏ వ్యక్తి అయినా మంచి ఆధ్యాత్మికతను పెంపొందించుకోవటానికి అర్హుడుకాడు. కనుక ఆ శీల సంపద అన్నింటికీ మించినదేకాదు శ్రేష్టమైనది కూడ."

**నిశ్శబ్దం (Silence)**: "నా సహచరులలో కొంతమంది నుంచి, వారికి మానసిక ఒత్తిడి (Tension) కలుగుతూ ఉందని, దానిని నివారించుకోవటంలో సహాయపడమని నాకు తరుచుగా వినతులు వస్తూ ఉండేవి. ఎప్పుడైతే ఒత్తిడి ఏర్పడుతుందో అప్పుడు ఒత్తిడిలేమి (de-tension) పోతుందనే మాట వారు మరచిపోతున్నారు. ఎప్పుడైతే ఆ ఒత్తిడి తొలగిపోతుందో, ఒత్తిడి లేకపోవటమనేది అక్కడ ఉంటుంది కాని, అది అంత భారమనిపించదు. ఎప్పుడైతే ఆ రెండూ తొలగిపోతాయో, అప్పుడు దానిని నిశ్శబ్ద దశగా అనగా శూన్యతలో ఒక భాగంగా అంటారు. అయితే సంపూర్ణ శూన్యత ఏర్పడదుకాని, అది సాధ్యపడినంతవరకు జరగాలని మనం కోరుకుంటాము. పరిపూర్ణ శూన్యత అనేది దైవానికి మాత్రమే చెందుతుంది. మనం దివ్యత్వంలో కలిసిపోయినప్పుడు, ఆ శూన్యస్థితి దానంతటదే కరిగిపోసాగుతుంది; దాదాపుగా పూర్తిస్థాయికి వస్తుంది. ఈ నిశ్శబ్దం అనేది ఆధ్యాత్మికతకు చెందిన అల్పాంశమే కాని అదే 'సత్యత్వం' (రియాలిటీ) కాదు. దీనిని వివరించటానికి, నేను నిశ్శబ్దంలో నిశ్శబ్దమే భగవంతునికి చేరువగా ఉన్నది అని అంటాను. (**Silence in silence is nearer to God**) అనగా నిశ్శబ్దం నిలిచి ఉండటానికి నిశ్శబ్దమే ఒక వేదిక అవుతుంది. బయట ఎన్నో సూక్ష్మజీవులు ఉన్నాయి, వాటిని మనం కేవలం కంటితో సూటిగా చూడలేకపోయనప్పటికీ అవి ఉన్నమాట వాస్తవం. కనుక, నిశ్శబ్దం అనేది మనం చూడలేకపోయినప్పటికి / మనకు కనిపించక పోయినప్పటికీ అది అదృశ్యరూపంలో అక్కడ ఉందన్న మాట. దానిని ''సహజమార్గం'' విధానం ద్వారా నిరంతర సాధనతో దానిని చూడగలుగుతాము. ఈ విషయంలో మన ప్రార్థన కూడా చాలా ముఖ్యమైనది. ప్రార్థన ద్వారా మనం బాహ్య ధ్వని నుంచి బాహ్య నిశ్శబ్దంలోకి (Outside noise to outside silence) వెళ్తాము. నిర్మలీకరణ ద్వారా మనం ఈ బాహ్య నిశ్శబ్దం నుంచి ఆంతరిక నిశ్శబ్దంలోకి వెళ్తాము."

# 2

**ఫిబ్రవరి 2, 1873** బసంత్ పంచమి శుభదినాన దివ్యజ్యోతి భూమి మీదకు దిగి వచ్చింది. సమర్థగురు మహాత్మా శ్రీ రామచంద్రజీ ఉత్తర ప్రదేశ్‌లోని ఫతేఘర్‌లో జన్మించారు. అనాలోచితంగానైనా మానవాళి తన భారాన్ని దించుకుని, తనకు తానుగా బంధించుకున్న ఇనుప సంకెళ్ళ నుంచి విముక్తి పొందటంకొరకు ప్రకృతి ఒక నిశ్శబ్ద హామీనిస్తూ ఒక ఆపన్న హస్తాన్ని అందించింది.

లాలాజీ తల్లి ఒక పవిత్ర ధార్మికమూర్తి. ధర్మం, ఔదార్యం ఆమె ఔన్నత్యానికి నిదర్శనం. అవకాశం ఉన్నంతవరకు ఆపన్నులు (దీనులు) ఎవరూ నిరాదరించబడలేదు. లాలాజీ తల్లి యొక్క ఆధ్యాత్మిక జీవనం వారిని (లాలాజీ) బాగా ప్రభావితం చేసింది. 'వారు' తన పిన్నవయస్సులోనే ఆ సత్యత్వంపైన ప్రేమ పెంచుకున్నారు. 'వారి' ఆత్మకథ అంటూ ఏమీ లేకపోయింది. 'వారి' జీవిత విశేషాలన్నీ అజ్ఞాతంగానే ఉండిపోయాయి.

సామాన్యమైన నిడివి, శారీరక పటుత్వంతో లాలాజీ ఒక ఆదర్శ మానవుని ప్రతిరూపంగా ఎదిగారు. వారి ఆంతరిక ఆత్మ సౌందర్యానికి వారి గౌరవనీయమైన ప్రవర్తన ఒక బాహ్య వ్యక్తీకరణ. వారి యొక్క విశాలమైన ముఖారవిందం, వారిలోని నిగూఢమై ఉన్న జ్ఞానానికి ఒక సూచిక. 'వారు' తన జ్ఞాన దీపాన్ని, తనకు వెలుగు చూపటంకొరకు ఉపయోగపడేదే కాకుండ సముద్ర ప్రయాణీకులకు దిక్సూచి దీపంలాగా మార్గదర్శకంగా ఉండేవారు. ముఖ్యంగా గుర్తించదగినవిగా **వారి** కళ్ళు రెండు కాంతివంతమైన నక్షత్రాల మాదిరిగా ఉండి ప్రతి ఒక్కరిని ప్రతిదీ చూడగలిగినవిగా ఉండేవి. అవి లోతు తెలియని ప్రశాంత సరస్సులులాగ ఉండేవి. విలువైన వస్త్రాలపట్ల వ్యామోహం ఉండేదికాదు కాని పరిశుభ్రమైన వాటిని ధరించేవారు. ఒక మంచి హృదయం, సహకార భావాలు, సామ్యస్థితి కలిగిన మనస్సు – ఇవి సత్‌శీలానికి పునాది వంటిది. ఆ శీలం, ప్రాపంచికమైన నిత్య జీవితంలో నిలకడ కలిగి ఉండేదిగాను, ఆశాజనకంగా ఉంటూ, జీవితపు తరుగు మెరుగులను భరించేదిగాను ఉండాలి. ఇటువంటి దానికి లాలాజీ ఒక ప్రత్యక్ష ఉదాహరణ. 1914వ సంత్సరం నుండి లాలాజీ క్రమబద్ధంగా సత్సంగ్‌లు ప్రారంభించి తన అనుచరులకు శిక్షణ ఇచ్చేవారు. ఈ కార్యక్రమాన్ని 'వారు' తమ అనారోగ్య సమయంలో కూడా నిర్లక్ష్యం చేసేవారు కాదు. 'వారు' అప్పటివరకు వెల్లడికాని 'వేద' రహస్యాలను వెల్లడించటమే కాకుండా, ముఖ్యమైన 'రిచా'లను వివరణాత్మకంగా వివరించి సత్యత్వాన్ని (రియాలిటీ) వెలుగులోకి తెచ్చారు. అయ్యో! ఆ దివ్యకాంతి, అంతిమసత్యం అయిన లాలాజీ తమ భౌతిక ఉనికితో ఈ పుడమిని ఉద్ధరించే కార్యక్రమం నుంచి ఆగష్టు 14, 1931న విడిచివెళ్ళారు. ఒక రోజు రాత్రి బాబూజీ తమ మాస్టర్ లాలాజీని కలలో చూశారు. మాస్టర్ స్వయంగా తమ యోగ్యులైన శిష్యునిలో (బాబూజీలో) లయమైపోయి "నేను నీవై పోయాను, నీవు నేనుగా అయిపోయావు. నేను శరీరంకాగా నీవు ఆత్మగా అయిపోయావు కనుక ఇంక ఎవ్వరూ కూడ నీవు నేను వేరుగా చెప్పలేరు" అని అన్నారు.

లాలాజీ యొక్క అత్యంత అద్భుతమైన విషయం ఏమిటంటే, 'వారు' శ్రీ బాబూజీ మహరాజ్ యొక్క మహోన్నత వ్యక్తిత్వాన్ని పరిపూర్ణంగా తీర్చిదిద్దారు. ఆధ్యాత్మికోన్నతికి చెందిన చరిత్రలో ఇది అసమానమైనది.

ఆధ్యాత్మిక క్షేత్రంలో వారి పరిశోధనలు, ఆవిష్కరణలు అద్భుతమైనవిగా నిలిచిపోయి రానున్న శతాబ్దాలలో పరిశోధనాంశాలుగా రూపొందుతాయి. బాబూజీ తమ ప్రియతమ మాస్టర్ లాలాజీ సాహెబ్ పేరుతో స్థాపించిన **"శ్రీ రామచంద్ర మిషన్"** మరియు దాని **"సహజమార్గం"** ద్వారా మానవాళికి అనుగ్రహించిన వరాలను భవిషత్ తరాలు మాత్రమే అంచనా వేయగలవు.

'వారి' నెవ్వరైనా అర్థం చేసుకొనలేకపోయి ఉంటే, ఆ వ్యక్తిలో 'వారు' అందుకు తగిన స్థితిని కల్పించి, ఆ విషయం యొక్క జ్ఞానాన్ని మరియు అనుభూతిని తమ చర్చల ద్వారా తెలియజేసేవారు. క్రమశిక్షణకు 'వారు' ప్రాధాన్యత నిచ్చేవారు. ఎందుకంటే, ఆ క్రమశిక్షణ అనేది ప్రాపంచిక విధి నిర్వహణను సక్రమం చేస్తుంది. నీతివంతమైన సూత్రాలతో హృదయానికి రక్షణ కల్పిస్తుంది. మానసిక వికాసానికి దారి తీస్తుంది, జ్ఞానాన్ని ప్రసాదిస్తుంది; వీటి ద్వారా ఆంతరిక ఆనందాన్ని సమకూర్చుతుంది. ఆ విధంగా లాలాజీ ప్రేమ ద్వారా క్రమశిక్షణను అమలు చేయటంలో అపజయం పొందలేదు. శిక్షణ ఇచ్చే సందర్భంలో, తన ఆఫీసరుకు తానొక బంట్రోతు వంటివాడిని అన్నట్లుగా చెప్పేవారు. 'వారు' తన ప్రయత్నానికి జయాపజయాలను లెక్కచేయకుండా ఆ దివ్యాదేశాలను పాటించేవారు.

**లాలాజీ బోధనలు:** "కోరకుండా సలహా ఎవ్వరికీ ఇవ్వరాదు. అలా చేసినట్లయితే అది చెడు ఫలితాలకు కారణం కావచ్చు. నీవు ఎవ్వరిలోనైన దోషం గమనించినట్లయితే, దాని నుంచి అతని విముక్తి కొరకు ప్రార్థించు." 'వారు' స్వయంగా ఎవ్వరినీ అతడి దురలవాట్లను మానుకొమ్మని సూటిగా ఎప్పుడూ చెప్పలేదు. అటువంటి దురలవాట్లు, బాధలు వారి దృష్టికి రాగానే అతడి నుంచి తొలగిపోయేవి.

'వారు' కోరికలు తగ్గించుకొనమని ఎప్పుడూ సలహా ఇస్తుండేవారు. "నీకు ఉన్న వాటితో పని గడుస్తున్నప్పుడు మరొక క్రొత్త దానిని కొనవద్దు" అనేవారు. న్యాయబద్ధమైన సంపాదనకు 'వారు' ఎప్పుడు వ్యతిరేకం కాదు కాని దానిని ఇతరులకొరకు సద్వినియోగం చేయమని నిర్దేశించేవారు. మత్తుపదార్థాల వాడకం, కల్తీ వంటి వాటిని వారు పూర్తిగా నిషేధించారు. ఆడంబరాలు అంటే వారికి అయిష్టం. సర్వదా సత్యం పలకటమే వారి దృష్టిలో మంచిదిగా ఉండేది.

హృదయానికి సంబంధించిన బాధాకర విషయాలను తొలగించుకోవటానికి, శత్రువులతో స్నేహం నెరపమని లాలాజీ తమ సత్సంగీలకు చెబుతూ ఉండేవారు. ఇతరులకు ఏదైతే చేయవద్దని మనం చెబుతామో దానిని స్వయంగా చేయకుండా ఉండాలని చెప్పేవారు. ప్రేమయే గొప్ప 'తపస్సు'గా భావించేవారు. అనేక సదుపాయాలు కల్పించిన దైవానికి ధన్యవాదాలర్పిస్తూ, వాటిని సక్రమంగా వినియోగిస్తూ శాశ్వతంగా నిలుపుకోమని తమ అనుయాయులకు బోధిస్తూ ఉండేవారు. వ్యక్తిగత సత్ప్రవర్తనకు 'వారు' ప్రాముఖ్యత నిచ్చేవారు. నీతిబద్ధమైన జీవనం చేయకుండా ఆత్మ సాక్షాత్కారానికి అర్హతకలగదని ఘంటాపథంగా చెప్పేవారు. మనస్సును సమతుల్యంగా మలచటమే అసలైన సాధన. మితంగా భుజించి న్యాయబద్ధమైన జీవితాన్ని అలవర్చుకోవాలని, న్యాయంగా సంపాదించిన దానితో ఆహారం సేవించకపోయినట్లయితే, ఆధ్యాత్మిక అనుభవాలు తప్పుదారిపట్టుతాయని చెప్పేవారు. "బాధలను ఎదుర్కోవటం మంచిదే. అణకువకు, సహనానికి స్వగృహమే ఒక శిక్షణా కేంద్రం. అది ఓరిమికి, త్యాగానికి అతి విలువైన స్వరూపం" అని 'వారు' ఒకసారి వ్రాశారు.

దేవునిపట్ల విశ్వాసం లేనివాడు మాత్రమే నాస్తికడు కాదు. భౌతికంగాను, మానసికంగాను, వివేకాన్ని మరియు ఆధ్యాత్మికతను భంగపర్చేవారే నాస్తికులు.

దైవం స్వయంగా నీ హృదయంలో దాగి ఉన్నాడు. నిన్ను బయటకు ప్రదర్శించాడు. కనుక నీవు దాగి ఉండి దైవాన్ని బయటకు ప్రదర్శించు. ఇది అసలైన సాధన.

ఏడు మాసాల స్వల్ప వ్యవధిలోనే లాలాజీ పరిపూర్ణతను సాధించుకున్నారంటే అది అద్భుతం కాదా? ఒక అభ్యాసీగానే 'వారి' శారీరక వ్యవస్థ అంతా పవిత్ర అంతర్జ్యోతిగా మారిపోయింది. 'వారి' ఆత్మ చైతన్యం, దివ్యమార్గంలోని అంచెలన్నింటినీ అధిగమించి అనంత శాశ్వత స్థితికి చేర్చింది.

అంతిమసత్యానికి ప్రతిరూపమైన ఈ విశిష్ట వక్తిత్వం బహుకాలంగా మరుగుపడిపోయిన ప్రాణాహుతి విధానాన్ని – "ఉపనిషత్తీయ ప్రాణస్య ప్రాణః"ను మానవాళికి పునరంకితం చేసింది. అభ్యాసీ (సాధకుడు) తన భారాన్నంతటినీ విదిలించుకుని విముక్తుడు కాగలిగినటువంటి ఒక ఆధ్యాత్మిక శిక్షణ విధానాన్ని ఈ విశిష్ట వ్యక్తిత్వం వెలుగులోకి తెచ్చింది.

ఆ శక్తి కేంద్రం, దాని వైభవ క్షేత్రం అయిన సెంట్రల్ రీజియన్‌ను కనుగొని దానిని 'తమ్' అని నిర్వచించారు లాలాజీ.

అహంను పూర్తిగా విస్మరించి, సమతుల్యత, సహనం మరియు భక్తిని మేళవించిన మహోన్నతులు వారు. ట్రాన్స్‌మిషన్ (ప్రాణాహుతి) ద్వారా యోగ శిక్షణ కల్పించు ఒక నూతన శకోదయానికి వారే మాస్టర్. ఒక వ్యక్తిని రెప్పపాటులో పరిపూర్ణుడిగా తయారుచేయగలరు. ఒకే ఒక్క జీవితంలో లేదా ఒక్క జీవితకాల భాగంలోనే ఒక మానవుడు పరిపూర్ణతను, ఒక సాధారణ కుటుంబ జీవనం కొనసాగిస్తూనే సాధించుకోవటాన్ని సుసాధ్యం చేసిన మహనీయులు 'వారు'. కాలానుగుణంగా ఆధ్యాత్మిక శిక్షణను సులభతరం చేశారు.

బాధలనేవి భగవంతుని వరాలు వంటివి. వాటిలో ఎన్నో దివ్య రహస్యాలు, దివ్యానుభవాలు దాగి ఉన్నాయి. "ప్రాపంచిక సమస్యల నుండి విముక్తి కొరకు నేను ఎప్పుడూ నా మాస్టర్‌ను కోరలేదు. వాటిని లక్ష్యపెట్టని తత్వాన్ని నా మాస్టర్ నాకు అనుగ్రహించారు" – అని చెప్పారు.

# 3. సంభాషణ గురించిన నియమాలు – లాలాజీ మహరాజ్

మానవుని అన్ని చర్యలలోను, వివిధ పరిస్థితుల్లోను అతని మానసిక సమతుల్యస్థితియే అతని సక్రమ ప్రవర్తనను అభివ్యక్తం చేస్తుంది. ఇంకా విపులంగా చెప్పాలంటే, అది అతని నడవడికకు ప్రతిరూపం. అది అతని అనుచరులమీద ప్రగాఢమైన ప్రభావంతోపాటు సానుకూలతను కలిగిస్తుంది. ఆ సంభాషణ గంభీరం, దీర్ఘమైనది అయినా; సరళం, అల్పమైనది అయినా కాని దానిలో ఆ సమతుల్యస్థితి వ్యక్తమవుతూ ఉంటుంది. దానిలో ఉద్రేకం, క్షణిక ఆవేశం, మనస్సుకు తోచినవిధంగా లేకుండా ఒక సరియైన, సిద్ధాంతపరమైన సామాజిక భావనయే అతనిదిగా ఉంటుంది. అది శాంతి పూర్వకమైన దివ్య అవతరణంలాగా మృదువైనదిగాను సంస్కారవంతమైనదిగాను ఉంటుంది.

ఆ మూలాధారంతో (Base or the Source) అనుసంధానమై ఉన్న ఆ పవిత్రహృదయం ఉన్నత విలువల్ని, ప్రేమను పంచుతూ ఉంటుంది. అది వెంటనే ఒక చెరగని ముద్రవేసి, క్రమంగా వృద్ధి చెంది అందరి మనస్సులోనూ స్థిరంగా నిలిచిపోతుంది. క్రోధం అనేది ఆధ్యాత్మికతకు విషతుల్యం కనుక కంఠస్వరాన్ని ఎటువంటి ఉద్రేకాలకు లోనుకాకుండా సక్రమంగా మలచుకోవాలి. అసహనీయమైన తొందరపాటు స్వభావాన్ని విడనాడి, క్రోధం నివారించుకోగలిగినట్లయితే, మానసిక సమతుల్యతను సాధించుకోవటానికి అవకాశం కలుగుతుంది. మానవుని ఈ నైతిక బలహీనత అతని ఆత్మగౌరవానికి, వ్యక్తిత్వానికి భంగం కలిగించటంతోపాటు అశాంతికి గురి చేస్తుంది. దివ్యకృపాధారను అది అడ్డుకుంటుంది. ప్రవర్తనను ఎంత బాగా నియంత్రించుకోగలిగితే అంత బాగా దివ్యానుగ్రహాన్ని పొందటం జరుగుతుంది.

మానవుడు తన నిత్యజీవితంలో, తన వాగ్ధోరణిలో ఈ అతిముఖ్య నియమాలను పాటించకపోవటమనేది పొరపాటుగానే కాదు, పూర్తిగా విస్మరించటమనేది చాలా విచారించవలసిన విషయం. దివ్యోపదేశం చేసే గురువు ఈ లోపానికి బాధ్యుడు అనటం చాలా దురదృష్టకరం. మనస్సును నియంత్రించటమంటే అది కష్టసాధ్యమనటంలో సందేహంలేదు. ఎవ్వరి వాక్కు మృదువుగాను, సంస్కారయుతంగాను, మర్యాదపూర్వకంగాను అలాగే సహృదయంగాను, పవిత్రంగాను ఉంటుందో అటువంటివారికి ఇతరుల మనస్సు మీద ప్రాబల్యం ఉంటుంది. ఇందులో ఎటువంటి కపటం ఉండకూడదు.

మానవ జీవిత లక్ష్యాన్ని పొందటానికి నీతివంతమైన వాక్కు ముఖ్యావసరం. సంస్కారవంతమైన వాక్కు హృదయసామ్రాజ్యాన్ని పరిపాలిస్తుంది. ప్రసంగంలోను, సంభాషణలోను మృదువైన వాక్కు మానవాళిని ప్రభావితంచేసి మిన్నగా నడిపిస్తుంది.

# 4. సందేశం

8.03.1981వ తేదీన దక్షిణాఫ్రికాలో ఆధ్యాత్మిక యాత్ర సందర్భంగా ఆఖరి రోజున సత్సంగీయులందరికీ పవిత్రమూర్తి శ్రీ రామచంద్రజీ మహరాజ్ ఇచ్చిన సందేశం:

**నేను నా సత్సంగీయు లందరినీ అభినందిస్తున్నాను.**

**అంతుచిక్కని దానివైపు పురోగమించండి.**

**ఎవ్వరైతే అందరినీ ప్రేమిస్తారో 'వాని'ని ప్రేమించండి.**

**గమ్యం ఎంతో దూరంలో లేదు.**

**స్మరణయే సాధనం.**

**మీ అందరికీ ఆశీస్సులు.**

# 5. బాబూజీ - పారిస్ ప్రకటన

"మనమంతా ఒక్కటే. సహజమార్గం మమేకం చేయునదే. ఈ విధానం యొక్క మంచిచెడులు అధ్యయనం చేసినపుడు, అవసరమైన క్రమశిక్షణ యొక్క సారాంశాన్ని గ్రహించాలని ఆశిస్తాము. రెండువైపులు సాదృశ్యమే కాని ఏదో అడ్డంకి ఉంది. దానిని తొలగించవచ్చు- ఎలా అంటే, కేవలం మైండ్‌తో కాకుండా హృదయంలో సంకల్పం (Mission) మనకు ఉంటే. అది జనాని కందరికీ ఉన్నది. కనుక చేయవలసిందల్లా సంకల్పం చేయటమే. నీటిలో బుడగల్లాగ మనం చేసే పనిలో ఎన్నో ఆటంకాలు, మలుపులు ఎదురవుతాయి. వాటినన్నిటినీ తేలికగానే నివారించుకోవచ్చు. ఎలాగంటే మనకు తెలియని అజ్ఞాతశక్తి మన వెనుక నుండి పని చేస్తోంది."

## 6

**18.05.1944 బాబూజీ:** పూజ్యశ్రీ లాలాజీ నాతో సంస్థను నేను స్థాపించాలని, నా ఉద్దేశాలన్నీ 'తనవి'గా ఉండాలని చెప్పారు. వారు తన విధేయతా స్వభావాన్ని ప్రదర్శించాలని, ఎట్టి సందర్భంలోను దానిని అశ్రద్ధ చేయవద్దని చెప్పారు.

**19.05.1944 లాలాజీ:** విశ్వాసమును వృద్ధి చేసుకోదలచినవారు నీ నుంచి నేర్చుకోవాలి. ఈ సలహాలను పాటించాలి. 1. ఒక నీటి పక్షిలాగ నీ జీవితాన్ని మలచుకోవాలి. అది నీటి నుంచి బయటకు వచ్చినప్పుడు దాని రెక్కలు పొడిగానే ఉంటాయి. 2. సత్సంగీ సోదరులతో అభిమానాన్ని కల్పించుకోవాలి. నిత్యజీవితంలో మాటల్లోను, ప్రవర్తనలోను మాధుర్యం మరియు ఆకర్షణను పెంపొందించుకోవాలి. 3. మిత్రుణ్ని, శత్రువును సమభావంతో చూడాలి. అనగా ఇద్దరి క్షేమం కాంక్షించాలి.

**22.05.1944 లాలాజీ:** షాజహాన్‌పూర్ ఒక కేంద్రమై ఉండి అందరికీ ఇక్కడ నుంచే వెలుగు నింపబడాలి.

**08.07.1944 బాబూజీ:** చాలామంది అభ్యాసులు, 'వారి' ముఖ్యశిష్యులతోసహా లాలాజీ చనిపోయారని భావించినపుడు, మరికొందరు వారితో సంబంధం తీరిపోయింది అని భావించినపుడు అది విని నేను దాదాపు మూర్ఛపోయినట్లయ్యింది.

**17.07.1944 లాలాజీ:** కుటిలత్వానికి ఎవ్వరూ లోబడకూడదు. దురదృష్టవశాత్తు, దీని వశంగాకుండా ఉన్న వారు ఎవ్వరూ లేరు.

**24.07.1944 లాలాజీ:** దివ్యశక్తులు సమకూర్చబడినవారి నుంచి మొట్టమొదట తొలగించవలసినది అతని క్రోధమే. నేను 'దుర్వాసు'లను సృష్టించటానికి సమ్మతించను. ఒక రబ్బరు బంతిని గోడకు కొట్టినపుడు అది ఎదురు తన్నినట్లుగానే, ఎవ్వరిపట్లనైనా ఆ కోపాన్ని ప్రదర్శించినట్లయితే అది ఎదురు తిరిగి దాన్ని అమలు పర్చినవానికే చేరుతుంది.

**16.08.1944:** మీ దృష్టిని లక్ష్యం మీదనే కేంద్రీకరించండి. ఒకే ఒక్కని మీదనే ప్రేమ నిలపాలి. మజ్నూ హృదయంలో లైలాతప్ప మరి ఏ ఇతర ఆలోచనా లేదని మీరు చదివి ఉంటారు. లైలాకు మించిన అందగత్తెలు

ఆరోజుల్లో లేకపోయి ఉంటారా? ఆ కురూపియైన నల్లని స్త్రీపట్ల మజ్నుకు ఏదో వ్యామోహం, తృప్తి కలిగాయి. ఎవ్వరైనా సరే తన హృదయాన్ని ఒక్కరికి మించి అర్పించటమనేది ప్రేమ సూత్రానికి విరుద్ధం.

**18.10.1944: పూజ్య లాలాజీ ఇంకా ఈ విధంగా చెప్పారు:** ఒకే ఒక్క దైవంమీద విశ్వాసం పెంపొందించుకోవాలి. నిరర్థకమైన ఆరాధనలు విడిచిపెట్టాలి. ఆరాధనకు తగిన వారెవ్వరో 'వారి'నే అనగా దైవాన్ని మాత్రమే ఆరాధించాలి. మూర్ఖత్వానికి దూరంగా ఉండాలి.

**లాలాజీ:** "మావన జీవిత లక్ష్యాన్ని పొందటానికి క్రమబద్ధమైన వాక్కు తప్పనిసరి. సంస్కారవంతమైన వాక్కు హృదయ సామ్రాజ్యాన్ని పాలిస్తుంది. ఉద్ఘాటనలోగాని, సంభాషణలోగాని మృదువైన వాక్కు మానవాళిని ప్రభావితంచేసి ఔన్నత్యాన్ని చాటుతుంది."

ఆధ్యాత్మికతకు క్రోధం విషతుల్యం. ఎవ్వరైనా దీని బారిన పడకుండా ఉండకపోతే సమతూకం (Moderation) సాధించబడదు.

**08.02.1945 లాలాజీ:** ఈ ఆజ్ఞలన్నీ నీ కొరకు మాత్రమే. అందుకు తగినట్లుగా నీవు తీర్చిదిద్దబడ్డావు. ఈ శక్తులు మరెవ్వరికీ ఇవ్వబడవు, ఆఖరికి ఆధ్యాత్మిక వారసులకు కూడ. వాస్తవానికి, ఉన్నతశ్రేణికి చెందిన గురువులో కూడ ఈ శక్తులు కానరావు. సృష్టి ఆది నుంచి ఈ శక్తులు గోప్యంగా ఉంచబడ్డాయి. ఏమైనాగాని ఈ శక్తులకు నేనొక భాండాగారాన్ని. మరెక్కడా కనిపించని విధంగా నీవు నన్ను సాధ్యపడినంత ఉన్నత స్థాయిలో ప్రేమించావు, దాని ఫలితంగా నేను నిన్ను ఈ స్థితిలో చూడగలుగుతున్నాను. ప్రేమ ఒక్కటే శరణ్యం. ప్రేమతో ఏదైనా సాధించబడుతుంది. ధ్యానం, తదితర సాధనాలు అన్నీ దీనితో పోల్చినట్లయితే తక్కువ ప్రాధాన్యత కలిగినవిగానే పరిగణించబడతాయి.

**09.02.1945:** "ఇంత సక్రమంగా మలచబడిన మేథస్సు ఇదివరకు ఎప్పుడూ ఆవిర్భవించి ఉండలేదు. ఇటువంటి దానిని భవిష్యత్తులో కూడా ఆశించలేము. ఇటువంటి సదవకాశం మరి రాబోదు. ఇటువంటి వ్యక్తిత్వం ఈ ప్రపంచంలోకి మళ్ళీ వస్తుందను ఆశ కూడా లేదు.

**మానవావతరణలో మాస్టర్ పాత్ర: తన 'మాస్టర్' పట్ల బాబూజీ ప్రేమ:** "ప్రేమ దేనినైనా అవగాహన చేసుకోవటానికి తోడ్పడుతుంది కాని అవగాహన మాత్రం ప్రేమను కల్పించలేదు."

"ప్రేమికునకు తనతో ప్రేమించబడునది ఇంకా సజీవంగానే ఉంది."

"ఆధ్యాత్మికత సంఘటిత పరుస్తుంది, మతం విభజిస్తుంది."

"సహజమార్గంలో పతనం గురించి భయపడాల్సిన అవుసరంలేదు. ఎందుకంటే, మనం క్రమబద్ధంగాను, మన లక్ష్యసాధనలో విశ్వాసంగాను ఉన్నంతవరకు, మన 'మాస్టర్' మనల్ని కాపాడుతారు."

"అధికారిక క్రమశిక్షణ అమలుచేయటం సులభమేకాని దానిని ఆచరింపజేయటం కష్టమైన పని. ఎందుకంటే, ప్రేమతో కూడిన క్రమశిక్షణ స్వయంగా సంరక్షింపబడుతుంది, స్వయంగా కల్పించుకోబడుతుంది. మనం బాహ్యంగా ఎవ్వరితోనూ క్రమశిక్షణకు అదేశించబడలేదు కనుక మనకు మనమే క్రమశిక్షణను పాటిస్తాము."

**సమతుల్యత యొక్క ఉనికి (Balanced Existence):** స్వామీ, మాస్టర్ అంటె ఎవరు? ఎవరిమీద మేము ధ్యానం చేయాలి? అంటూ నాకు ఉత్తరాలు వెల్లువెత్తాయి. మాస్టర్ జీవితకాలంలో వారి రూపం మీద ధ్యానం పొందలేనటువంటివారు, ఇప్పుడు వారి రూపం కనిపించనందున వారు ఇలా అడుగుతున్నారు. ఆ బాధ్యత బదలాయించబడినట్లుగా మీరు చూడండి. ఈ బదలాయింపు కార్యక్రమంలో జనానికి అనిశ్చితస్థితి ఏర్పడింది. ఎందుకు? ఎందుకంటే, వారికి మాస్టర్‌తో ఒక స్వార్థపూరిత అనుబంధం ఉంది. ఇంక "నేను ఏమి చేయాలి?" అను భావానికి బదులుగా "నేను ఎలా పొందుతాను" అనే ప్రశ్న ఉత్పన్నమైంది. "నేను ఎవ్వరి మీద ధ్యానం చేయాలి?" అంటె "నీ మాస్టర్‌మీద ధ్యానం చేయాలి. అతడు ఎవరు? నీ సాధనా కాలంలో నీవు ఎవ్వరితో కలిసి ఉన్నావో ఆ మాస్టర్." ఆధ్యాత్మికతకు చెందిన ఈ సమాజంలో రెండు, మూడు వివాహాలకు తావులేదు. మనకు ఒకే ఒక వివాహం మాత్రమే ఉంటుంది– మాస్టర్ శాశ్వతమైన వారు. యోగులకు మరణం లేదని తెలుసు. దాని ఫలితంగా ఈ గందరగోళం, అనిశ్చితి, అనవసరమైన వాదులాట, అర్థం పర్థంలేని రాజకీయం చోటుచేసుకుంటున్నాయి."

"దీనిని మనం జాగ్రత్తగా పరిశీలించాలి, ఆలోచించాలి కాని మనం వేదికల నుంచి విన్న మాటలతో సంతృప్తి చెందకూడదు. మాస్టర్ వ్రాసిన పుస్తకాలు చదవాలి. ఆ పుస్తకాల్లో లేనటువంటి వాటిని ఈ ఉపన్యాసకులు చెప్పగలిగింది ఏమీలేదు. ఎందుకంటే, సహజమార్గంలో ఆ సిద్ధాంతం యొక్క తత్వం మాస్టర్‌చేత పరిపూర్ణం గావించబడింది.

మనం ఆ మూలమైన దానికే కట్టుబడి ఉందాం. మన సిస్టమ్ యొక్క ఆచరణ, దాని తత్వం యొక్క పవిత్ర పరిరక్షణ శాశ్వతంగా నిర్వహించబడాలి. అది మన మాస్టర్ ఎప్పుడూ చెబుతూ ఉండేవారు. ఇది నేటికి, రేపటికి మాత్రమే కాదు. అభ్యాసుల యొక్క ఈ మొదటి తరంలోనే దానిని వక్రీకరణగావిస్తున్నప్పుడు, మన బుద్ధికి అనుగుణంగా దాని రూపురేఖలు మార్చుతున్నపుడు, వాటికే ప్రాధాన్యత నిస్తున్నపుడు మరి దానిని మనం ఎలా నిర్వహించగలం?

మోహం, భయం, అసూయ, క్రోధం, అధర్మాల మూలంగా పక్కదారిపట్టటం, అసభ్యకరమైన రాజకీయం – ఇటువంటివన్నీ సహజమార్గంలోకి చొరబడకూడదు. న్యాయబద్ధమైన మార్గం, సత్ప్రవర్తన కలిగి ఉండాలని లాలాజీ మరియు బాబూజీ తరచుగా హెచ్చరించిన దానిని బలిచేయకూడదు.

ఆ రోజుల్లో, డాక్టర్ కె. సి. వరదాచారిగారి సన్నిహితులు కొందరు, వారి ఉన్నత భాషాశైలిని విమర్శిస్తూ, దానిని శిష్యులు అర్థంచేసుకొనగలరా అని వాపోతూ ఉండేవారు. ఒక విషయం ఏమిటంటే, వారు అభివ్యక్తం చేసే స్థాయి అటువంటిది. రెండవది వారు తన విద్యార్థులు బాగా శ్రమించి, జ్ఞానాన్ని పెంచుకుని ఆశించిన స్థాయికి ఎదగాలని వారి అభిలాష.

పూజ్య బాబూజీ, వారు మాస్టర్లను తయారుచేస్తున్నానేగాని, శిష్యులను కాదు అని చెప్పారు. ఆ మాటల్లో వారి ఉద్దేశ్యం ఏమై ఉంటుంది? వారు మనందరం ఆధ్యాత్మికంగా ఎదిగి వారిని అనుసరించాలి అని ఆశించారు. వారు తమ స్వంత ఉనికి ద్వారాను, నిత్యజీవితంలో తమ జీవన విధానం ద్వారాను – వినమ్రత, సరళత్వం, సత్ప్రవర్తన, భౌతిక జీవనం మరియు ఆధ్యాత్మిక జీవనంలో ప్రతిబింబింపజేశారు.

వారే కనుక మన అందరినీ మాస్టర్స్‌గా తయారుచేసి ఉంటే, ఒకరి నౌకరం సోదరుడు అనిగాక మాస్టర్ అని సంబోధించవలసి వచ్చేది. నిజమైన మాస్టర్ లాలాజీ మాత్రమేనని, మిగిలినవారంతా వారి ప్రతినిధులు అని బాబూజీ అన్నారు. లాలాజీ బాబూజీలో పూర్తిగా విలీనమైపోయి "మీరు ఆత్మ, నేను మీ యొక్క దేహం" అని బాబూజీ లాలాజీతో అన్నారు. కనుక 'వారు' (బాబూజీ) మన మాస్టర్. మాస్టర్ అను పదాన్ని సర్వసాధారణ వాచకంగా ప్రయోగించకుండా ఆ శబ్దాన్ని నామవాచకంగా ప్రయోగించకపోవటం అసమంజసంగా ఉంది. ఇంకా చెప్పాలంటే, ఆ విధమైన ప్రయోగం పైనచెప్పిన కారణాలవల్లనే కాకుండా బాబూజీ తన ఆత్మకథ రెండవభాగంలో – "ఉద్దేశపూర్వకంగా గాని లేదా అనాలోచితంగా గాని ఒకరి గమ్యం మారుతుంది" అని చెప్పిన దానినిబట్టి కూడా అది రుజువవుతుంది. సత్యం అనేది ఒక్కటే. దానిలో నాలుగో భాగం, అర్థ భాగం, అసత్యం, మోసాలు, భ్రమలు, నిజాయితీలేని ప్రాతినిధ్యం, అపోహలు వంటి ఎన్నె.న్నో...." ఎలాగైతే ఈ సమాజంలో మనకు రెండు వివాహాలు, మూడు వివాహాలు ఎలా ఉండవో అలాగే ఆధ్యాత్మికంగా ఉండవు.

ఇంతేగాకుండా ఇంకా ఏమిటంటే, మనం అనగా పిన్నలు, పెద్దలు అందరం, పూజ్య లాలాజీ పేరుతో పూజ్య బాబూజీ స్థాపించిన మిషన్ యొక్క ఆశయాలను మననం చేసుకొని వారి కృపతో జీర్ణించుకుని, వాటిని సంరక్షించాలి.

డాక్టర్ కె. సి. వరదాచారిగారు – "కొంత సమన్వయభావంతో మెలగండి.........మాస్టర్ తెలివిని మించిపోయి ఉండేటట్లుగా ప్రయత్నించకండి" అని అంటూ ఉండేవారు.

మాస్టర్ మనలనందరినీ 'వారు' ఆశించిన విధంగా ఉన్నతినందునట్లుగా ఆశీర్వదించుగాక! అది కేవలం వేదికలమీద ఉపన్యాసించటానికి మాత్రమే కాకుండా, వారు చెప్పిన దానిని ఆచరణలో పెట్టటానికి, కనీసం వారిని అనుకరించటానికిగాని, అనుకరించటానికి ప్రయత్నించటానికిగాని వారు మనల్ని అనుగ్రహింతురు గాక!

# 7. మానవ రూపంలో దివ్యావతరణం

## 1986వ సంవత్సరంలో సిస్టర్ కస్తూరిగారి ప్రసంగం

ఆ దివ్యత్వమే దిగి వచ్చి ఈ పృథ్వి మీద శ్రీ బాబూజీ మహరాజ్‌గారి రూపంలో ఆవిష్కృతం కావటం ఒక అద్భుతం. ఎలాగైతే విద్యుత్ ప్రవహిస్తున్న తీగెను ఆచ్ఛాదనం లేకుండా పట్టుకోవటం అసంభవమైనదిగా ఉంటుందో, అలాగే ఆచ్ఛాదనంలేని ఆ దివ్యత్వంతో సంబంధాన్ని కల్పించుకోవటం అసంభవం, కనుక ఒక రూపం అవసరమైంది. ఇంకా చెప్పాలంటే, మన భౌతిక నేత్రాలతో ఆ దివ్యత్వాన్ని దర్శించటం ఎలా సంభవమవుతుంది? ఆ భౌతిక శరీరం యొక్క సహాయంతోనే మన నేత్రాలతో ఆ దైవాన్ని చూడగల్గుతున్నాం.

నేను గుర్తించిన ఇంకొక వాస్తవం ఏమిటంటే, అటువంటి సందర్భాలలో ఆ దివ్యత్వం యొక్క 'దర్శనం' పొందటానికి ఒక దివ్యదృష్టి కూడా మన భౌతిక నేత్ర దృష్టిలో ప్రవేశిస్తుంది. అది దైవానుగ్రహం వల్లనే; కాకపోతే ఆ దైవత్వంవైపు మనం ఆకర్షితులం కాలేము కూడ. భౌతిక దృష్టికి భౌతిక ఆకర్షణలను మాత్రమే నింపుకోగల్గటానికి

పరిమితమై ఉంటుంది. ఈ కారణంవల్లనే ఆ దైవం ఈ భూమి మీద అవతరించినపుడు, మానవుడు ఆ దివ్యరూపాన్ని దర్శించుకోవటానికి భగవంతుని కృప అనుగ్రహించబడుతుంది.

మానవాళిని దివ్యత్వంవైపు దృష్టి మరల్చటమే ముఖ్య ఉద్దేశ్యంగా దివ్యపురుషులు శ్రీ బాబూజీ మహరాజ్ యొక్క శుభాగమనం జరిగింది అనేది సుస్పష్టంగా ఉంది. 'వారి' ప్రథమ సందర్శనంలోనే భగవంతుడే నా ఎదుట మానవ రూపంలో ప్రత్యక్షమైనట్లుగా తలంచాను. మళ్ళీ స్పృహలోకి వచ్చాక, 'వారి' దర్శనానంతరం నా ఉనికినే కోల్పోయినట్లుగా గ్రహించాను. ఇటువంటి దర్శనం పొందాలంటే ఒక దివ్యదృష్టి అవుసరం అనే వాస్తవం నాకు అర్థమైంది. అత్యంత నిరాడంబరత్వము, సరళత్వముల దివ్య సమ్మేళనమే 'వారి' వ్యక్తిత్వం. నేటికీ 'వారి' అతీంద్రియ శక్తిని, శ్రావ్యము మరియు ఆకర్షణీయమైన కంఠస్వరాన్ని, హృదయవాత్సల్య పూరితమైన చూపుల్ని నేను నెమరు వేసుకున్నపుడు, 'వారు' ఇంకా ఈ భూమి మీద **తమ** దివ్యరూపంలో ఉన్నట్లుగా భావన కలిగి నా హృదయం పూర్తిగా 'వారి'లో లయమైపోయి ఉన్నట్లుగా గ్రహిస్తాను. ఈ కారణం చేతనే 'వారి' దర్శనానంతరం, ఇతరమైన వాటిని చూడగల సామర్థ్యము, ఉత్సాహం కూడా 'వారి' దివ్యత్వ ఆకర్షణలోనే లీనమైపోసాగాయి. అయితే నా భౌతిక నేత్రాలు బాహ్యాన్ని చూసీ చూడనట్లుగానే ఉండేవన్నవి వేరే విషయం.

నేను 'వారి'తో ఏకమైపోయానన్న వాస్తవాన్ని గ్రహించాను. 'వారి'తో మమేకమైపోవటానికి నాకు బంధం (లింక్) లభించలేదు. నా హృదయాంతరాళంలో 'వారి'ని దర్శించాక 'వారి' ఎదుట శరణార్థిని కాసాగాను. 'వారి' అనుగ్రహానికి ఇది ఒక బంధమను కోవాలి. నేను నన్నే మరచిపోయినపుడు నా ఈ శరీరధారణను అదే స్వయంగా గుర్తించలేకపోయినపుడు (అనగా ఈ స్థితికి చేరినపుడు) క్రమక్రమంగా ఈ శరణాగతి క్రమం కూడా ముగింపుకు వచ్చింది. ఇప్పటికి నేను చెప్పగల్గింది ఇది మాత్రమే; అది ఏమిటంటే 'వారి' ఈ కృప వల్లనే నేను ఈ దర్శనాన్ని పొందాను. కాని 'వారి' ప్రేమను అర్థం చేసుకోలేకపోయాను. 'వారి' దర్శనం అనేది 'వారి' ప్రేమయో లేక శక్తితో కూడిన తీగ లేక విద్యుత్తుయో లేక విస్తరిల్లిన సమత్వమో లేకపోతే శక్తి విహీనమైన శక్తియో నాకు తెలియదు. ఆ శక్తి ఎటువంటిది అంటే దాని నుండి శక్తి అనే భావనయే వెనక్కు తగ్గి ఈ దశలో సామర్థ్యమున్న మేరకు తగినంతగా ప్రవేశించింది. 'వారి' దర్శనానంతరం పరిస్థితి ఏమిటంటే, ప్రథమంగా నేను మనసుకు సంబంధించిన భౌతికానందాల నుంచి విరక్తురాలనయ్యాను. అటు తర్వాత హృదయానికి (అనగా మానసము) సంబంధించి ఉన్న కలయికతో కూడా సంబంధించకుండా అయిపోయాను. ఆ తర్వాత పరిపూర్ణ శక్తి (అంతిమ శక్తి) యొక్క సాక్షాత్కారం కలిగి, ప్రాణాహుతికి మూలాధారమైన దానిని చేరుకుంది. ఆ శక్తి నుంచే సమస్త మానవాళికి దివ్య ప్రాణాహుతి ప్రదానం చేయబడుతూ ఉంటుంది. దీనికి మించి ప్రస్తుతానికి నేను చెప్పగల్గింది ఏమిటంటే, శ్రీ బాబూజీ మహరాజ్ అనుగ్రహంతో అది అంతిమ దివ్యశక్తితో సంధానానికి దారి తీస్తుంది.

ఇప్పుడింకా మనకు ఎదురయ్యే ప్రశ్న ఏమిటంటే, ఆ దివ్యత్వం తనకు తానుగా మానవ రూపంలో ఈ పుడమి మీద ఎందుకు అవతరిస్తుంది? అని. దీనికి నేను చెప్పగలిగిన కారణం ఏమంటే, అలా భువికి దిగి

వచ్చిన 'వారు' ఈ భూమిపై ఉన్న సమస్త ప్రాణికోటి ఆలోచనలకు **తమ** దివ్య ఇచ్ఛాశక్తితో చైతన్యం మరియు దివ్యశక్తిని సమకూర్చి, వారిని సన్మార్గంలో నడిపిస్తారు. తదనుగుణంగా మనం అనుభూతి చెందుతుంటే మన మానసిక శక్తి క్రమంగా క్షీణిస్తూ ఒకానొక రోజున ఆనందం పూర్తిగా కోల్పోయామన్న ఆలోచనతో కృంగిపోయినట్లుగా అనిపిస్తుంది. మనం వినియోగిస్తూ వచ్చిన ఈ శక్తి మళ్ళీ నిరంతరాయంగా పూరించబడుతూ ఉంటే, అప్పుడింక పంచభూతాలకు అతీతంగా మనం ఆంతరికంగా ధృఢ చిత్తంతో ఉంటాము.

శ్రీ బాబూజీ మహరాజ్ ఈ భూమిపైకి దిగి వచ్చాక, సాధన యొక్క ఈ 'సహజమార్గ విధానం' ద్వారా మానవ హృదయాన్ని **తమ** దివ్య ప్రాణాహుతితో సశక్తియుతంగా చేసి మార్పు చెందిస్తూ, దానిని దివ్యకాంతితో నింపారు. బాబూజీ సన్నిధిలోకి వచ్చిన వేలాది అభ్యాసులే ఈ పరిణామానికి నిదర్శనం. ఆ విధంగా హృదయంలోకి దివ్యకాంతిని ప్రసారం చేస్తూ, దానిపై దృష్టిని కేంద్రీకరించే శక్తిని అభ్యాసీలకు శ్రీ బాబూజీ మహరాజ్ అనుగ్రహించి తద్వారా స్వయం ప్రకాశితమైన ఆత్మతో 'వారి'ని సంధానించారు. శ్రీ బాబూజీ మహరాజ్ ద్వారా కలిగిన ఈ దివ్య 'యోగము' మనలో ఆధ్యాత్మిక శక్తిని, మానవీయ మనుగడను సమకూర్చింది. మాస్టర్ శ్రీ బాబూజీ మహరాజ్‌ను స్మరించిన వెంటనే, తమలో తీవ్రమైన ప్రాణాహుతి ప్రవాహం అనుభవమవుతుందని నిరూపించటానికి అభ్యాసులందరూ సాక్షీభూతులుగా నిలుస్తారు. శ్రీ బాబూజీ మహరాజ్ యొక్క దివ్య శుభాగమనం గురించి చెప్పాలంటే, 'వారు' ఒక దివ్యశక్తి మూర్తీభవం అని మాత్రం చెప్పగలం. ఇంతేకాదు; సహజమార్గ సాధనలో అత్యున్నత దశకు చేరాక ఒక ఆశ్చర్యకరమైన రహస్యం బయటపడింది. అది ఏమిటంటే –'భూమా' (అంతిమం)యే స్వయంగా ఈ రూపంలో భూమిపైకి దిగివచ్చి దాని ఉపరితలం అంతటా వ్యాపించిందని అర్థమైంది. 'వారు' ఈ వాతావరణ కాలుష్యాన్ని దిగమ్రింగి, దానిని దివ్య మాధుర్యంతో నింపారు. 'వారు' భౌతికమైన అంధకారాన్ని తొలగించి ఈ భూతలం అంతటా దివ్యకాంతిని ప్రసరింపజేశారు. ఎందుకంటే దాని వలన కాలానుగతంగా ఈ శుష్కించిపోయిన మానవ మనస్సు (మేధస్సు) మరియు హృదయం సఫలీకృతం కాగలవని. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే, ఈ భూమి మీద 'వారి' దివ్య పాద స్పర్శతో ఈ విశ్వమంతటా భక్తి పూరితమైన దివ్య రత్నాలు, ముత్యాలు; ప్రేమ మరియు జ్ఞానములతో వెల్లివిరిశాయి.

'వారు' **తమ** చిద్విలాసంతో సృష్టించిన భక్తితో ఈ భూమి పులకరించిపోయింది. 'వారి' శిరస్సును తాకిన ఆకాశం జ్ఞానంతో దేదీప్యమానమైంది. ఈ అవనిపై 'వారి' దివ్యమూర్తిమత్వం ఆవిర్భవించిన ఫలితంగా, 'వారి' దివ్యప్రేమ మూలంగా ప్రేమను, భక్తిని సుసంపన్నం చేసుకుని ఈ మానవాళి సంపూర్ణమైన సంతృప్తిని పొందింది. 'వారు' మానవుని దీన దౌర్బల్యాలను హరించి అతని హృదయంలో దైవ సాక్షాత్కారం కొరకు ప్రేరణ కలిగించారు. ఈ పుడమి పైకి వచ్చిన 'వారి' శుభాగమనం మానవుడు పవిత్రంగా తన స్వగృహానికి తరలిపోవాలని సందేశం ఇస్తోంది. ఇంకొక ప్రత్యేకత ఏమిటంటే, 'వారి' రాక ఈ జగతిని దివ్య శ్రేయస్సుతో పూరించటానికే. 'వారి' నిష్క్రమణ బాధాకరమే అయినప్పటికీ ఆ శ్రేయస్సు నుంచి విడిపోలేదు, ఎందుకంటే 'వారి' మహత్తర ఆగమనం, 'వారి' మహదాశయాన్ని సఫలం చేసేంతవరకూ ఈ భూమిపై ఆ దివ్య తేజస్సును ప్రసరింపజేస్తూనే ఉంటుంది. శ్రీ బాబూజీ మహరాజ్ ఆశీస్సులతో మానవ మేధస్సు దివ్య వాతావరణంలోనే వర్ధిల్లటం కొనసాగుతూ, మానవునికి వికాసం చేకూరుతుంది.

ఓ మాస్టర్! (బాబూజీ మహరాజ్), నీ పవిత్ర దివ్యాగమనాన్ని ఈ పృథ్వి పూర్తిగా గుర్తించింది. భవిష్యత్తులో లేదా ముమ్ముందు కాలంలో మీ పవిత్ర దివ్యాగమన సందేశాన్ని అవని నుంచి ఆకాశం వరకు విస్తరింపజేస్తాము. మానవ రూపంలోని మీ దివ్యమూర్తిమత్వం సమస్త వాతావరణంలోను **తమ** దివ్యత్వం యొక్క ముద్రను ఘనంగా నెలకొల్పింది. ఆ మహిమను చెప్పాలంటే, మీ దర్శన భాగ్యానికి నోచుకోని అభ్యాసీలు సైతం మీ సూక్ష్మ దర్శనాన్ని పొందగల అదృష్టవంతులవుతారు. దానిని బట్టి అటువంటి అభ్యాసీలు ఎవ్వరూ తమ మాస్టర్ శ్రీ బాబూజీ మహరాజ్ యొక్క భౌతిక రూప దర్శనం పొందలేకపోయాము – అని చింతించరు. దానికితగ్గ నిరూపణను మనం ఇప్పటినుంచే పొందుతున్నాం. ఆ దివ్య తేజస్సే మానవ రూపం దాల్చి ఉండగా అలా జరగకుండా ఉంటుందా? భౌతిక జీవనం ముగిసినప్పటికి అది ఎన్నటికీ మసకబారదు. ఎందుకంటే ఆ సత్యానికి నశింపు లేదు. (సత్యం శాశ్వతమైనది కనుక) అయితే అది స్వల్పకాలం గుర్తింపబడకపోవచ్చు.

'వారి' పవిత్ర దివ్య వాతావరణం పరిమితిలేని అనంతకాలంలో, మానవ హృదయాలను క్రమ్మిన సంస్కార వలయాలను ఛేదించి సమస్త మానవాళిని దివ్యత్వదిశగా ఆకర్షింపజేయమని శ్రీ బాబూజీ మహరాజ్‌ను వేడుకుంటున్నాను.

# 8. సందేహ నివృత్తి

## 30.4.1984వ తేదీన బాబూజీ 85వ జన్మదినోత్సవ సందర్భంగా

## సిస్టర్ కస్తూరిగారి ప్రసంగం, మద్రాసు

ఈ పర్వదినం అత్యంత సుఖసంతోషాలకు ఒక సందర్భంగా బావిస్తాను. అయినప్పటికి కొంతమంది ఆహూతుల మదిలో సంశయాత్మక ఆలోచనలు ఉన్నట్లు ఎవ్వరైనా గ్రహించవచ్చు. వాస్తవానికి శ్రీ బాబూజీ మహరాజ్ యొక్క మహాసమాధి కాలంనుంచి ఈ సందేహం ఏర్పడింది. ఎవ్వరైనా ఏమి చేయాలి, ఎవరి మీద ధ్యానం చేయాలి వంటి విషయాల మీదనే ఈ సందిగ్ధం నెలకొని ఉంది. నిజం చెప్పాలంటే బాబూజీ ఇటువంటి సందేహాలకు అవకాశం లేకుండా చేశారు. అది ఎలా అంటే 'వారు' మనకు సూటియైన, సరళమైన మరియు సంపూర్ణమైన సహజమార్గం ప్రసాదించారు. ఈ అసమానమైన ఏకైక విధానాన్ని అసంపూర్ణంగా అర్థం చేసుకోవటం మూలంగానే, ఇటువంటి సందేహాలను మనం స్వయంగా కల్పించుకుంటున్నాం.

'వారు' **తమ** దివ్యజ్ఞానంతో రూపొందించిన ఈ విధానం ఎటువంటి మార్పుకుగాని, ఎటువంటి కూర్పులకు మరియు మినహాయింపులకుగాని అవకాశం లేనిదిగా మనం గుర్తించగల్గితే మరి ఇక ఎటువంటి సందేహాలకు తావుండదు.

సహజమార్గాన్ని మనం గతంలో లాగానే అనుసరిస్తూ లేదా ఆచరిస్తూ ఉండాలి. పరిస్థితుల మార్పిడి వలన మనం ప్రక్కదారి పట్టేట్లుగా ఉండకూడదు. ఈ విధానం యొక్క మూలసూత్రాలను మనం అర్థం చేసుకోవాల్సి ఉంది. ఈ విధానానికి శ్రీ బాబూజీ మహరాజ్ మాత్రమే కేంద్ర బిందువు అని జ్ఞాపకం

చేసుకుంటే, ఎవ్వరి మీద ధ్యానం చేయాలి? అను ప్రశ్న తలెత్తదు. "వారు' మహోన్నతులు కనుక 'వారి' వ్యక్తిత్వం అలానే ఉంటుంది. ఒక సామాన్య మానవునికి మహోన్నత వ్యక్తికి మధ్యగల వ్యత్యాసంతోపాటు ఒక అవతారునికి మహోన్నత మూర్తిమత్వానికి గల భేదాన్ని కూడా తెలుసుకోగలిగితే ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ అవతార పురుషులు ఏదో ఒక శక్తి మూలకంగా ప్రత్యేక కార్యసాధన కొరకు సృజింపబడి ఇక్కడికి రప్పించబడతారని మనం బాగా అర్థం చేసుకోవాలి. వారు కాలంచెల్లాక, ఏ శక్తి నుంచి నయితే ఆవిర్భవించారో తిరిగి దానిలో లయమైపోతారు. అలాకాకుండా ఒక మహోన్నత మూర్తిమత్వం తనకు తానే దిగి వచ్చినపుడు, ఆ విధంగా ధరించిన భౌతికరూపం తరలిపోయినప్పటికీ, ఆ మూర్తిమత్వంతో వచ్చిన శక్తి తాను తలపెట్టి వచ్చిన కార్యసాధన కొరకు (లక్ష్యం సాధించటం కోసం) ఇక్కడే స్థిరపడిపోతుంది. ఆ భౌతికరూపం అదృశ్యమైపోవటం ఆ మూర్తిమత్వం యొక్క నిష్క్రమణ కాదు. అది శక్తి సమేతంగా లేదా మానవాళిని రూపాంతరం చెందించటం వంటి సంకల్పంతో ప్రకృతిలో మార్పు తేవటానికి దిగి వస్తుంది. ఆ విధంగా దాని పని కొనసాగుతూనే ఉంటుంది. అలాగే దాని శక్తి, సంకల్పం కూడా కొనసాగుతూనే ఉంటాయి. మనం శ్రీ బాబూజీ మహరాజ్ వెళ్ళిపోయారని చెప్పినప్పటికీ, మన హృదయాల లోపలికి తరచి చూసినట్లయితే 'వారు' ఇంకా మనతోనే ఉన్నారనే వాస్తవాన్ని గ్రహిస్తాము. శ్రీ బాబూజీ మహరాజ్ యొక్క ఈ రూపం మరణంలేని రూపంగా మనం గ్రహించాలి. వర్ణనాతీతమైన ఈ రూపం నిలిచిపోయి మన ధ్యానానికి సందేశం ఇస్తుంది.

కనుక ఎవ్వరి మీద ధ్యానం చేయాలను సమస్య ఉత్పన్నం కానేకాదు. అవతారాల విషయానికి వస్తే, రాముడు, కృష్ణుడు వంటివారు వెళ్ళిపోయినప్పటికీ, వారికి నిర్దేశించిన పనిని పూర్తిచేసి వెళ్ళినప్పటికీ వారిని స్మరించమని ప్రజలకు చెబుతారు. కాని వారు తమ సంకల్ప పూర్వకంగా మన దివ్యమూర్తిమత్వంలాగా ఉండరు. ఆ దివ్యమూర్తి తన భౌతిక రూపాన్ని యధేచ్ఛగా తన అభీష్టం ప్రకారం విడిచిపెట్టారు. 'వారు' ఏ సంకల్పంతో మానవ రూపం దాల్చారో ఆ సంకల్పం కొనసాగుతూనే ఉంటుంది. దీనిని అర్థం చేసుకోగల్గితే సందిగ్ధత, సందేహాలు తొలగిపోతాయి.

మన ధ్యానం, పూర్వంలాగే యధావిధిగా అదే రూపం మీద కొనసాగుతుంది. భౌతిక రూపంలో తన జ్ఞాపకం కొరకు ఒక ప్రతినిధి ఉండాలని 'వారు' సంకల్పం చేశారు కూడ. 'వారు' దాల్చదల్చిన భౌతిక రూపం ఏదో 'వారే' నిర్ణయించుకోవాలి. ఆ పనిని కూడా వారు పూర్తి చేశారు. కనుక సందేహానికి ఇంక తావెక్కడ?

'వారు' మన కోసం ఒక తీర్థం, తీర్థ ప్రదేశం – తీర్థయాత్ర కొరకు ఏర్పాటుచేసి వెళ్ళారు. మనం ఆ స్థానం మీద ధ్యానం చేయము కాని అది కలిగి ఉన్న దాని మీదనే చేస్తాం. అదే విధంగా 'వారు' కలిగి ఉండాల్సిన దేహాన్ని కూడా ఎంచుకున్నారు. ఇది లయావస్థతో పోల్చదగినది. శ్రీ బాబూజీ మహరాజ్‌లో లయావస్థ లేదా అంతర్లీనం (మెర్జెన్స్) కాదలచిన అభ్యాసి, దానికి తగిన ప్రయత్నాలు చేయాల్సి ఉంటుంది. ప్రతినిధికి సంబంధించిన విషయంలో, తాను నెలవై ఉండటానికి ఒక ప్రత్యేక భౌతిక శరీరాన్ని స్వయంగా ఎంపిక చేసుకున్నారు. 'వారు' తమ నివాసయోగ్యంగా ఆ దేహాన్ని మలచుకుంటారు. ఆ విధంగా యోగ్యంగా

మలచుకోవటానికి తగిన శక్తి సామర్థ్యాలు 'వారి'కి ఉన్నాయి. కనుక 'వారు' ఎవ్వరినైనా ఎంపిక చేసుకోవచ్చు. అది 'వారి' అభీష్టమేకాని మనం ప్రశ్నింపదగినదికాదు. ఆ విధంగా పరిణామం చెందిన భౌతికరూపంలో తనకు తానుగా ప్రవేశించిన శ్రీ బాబూజీ మహరాజ్ శక్తి తరగనిదిగా ఉంటుంది. ఆ ప్రతినిధి, ఆ శక్తిని పరిపూర్ణంగా కలిగి ఉంటాడు. ఎందుకంటే ఆ ప్రతినిధి యొక్క భౌతికరూపంలో ఇప్పుడు నివసిస్తున్నది శ్రీ బాబూజీ మహరాజ్‌యే కనుక. అందుచేత శ్రీ బాబూజీ మహరాజ్ ఉన్నప్పుడు మనం అనుసరించిన సాధనా మార్గాన్ని మార్చటానికి కారణాంతరములుగాని, విజ్ఞతగాని ఉండవు. ఆ ప్రతినిధి కూడా అదే విధంగా ప్రేమ, సమర్పణలతో అదే ధ్యానాన్ని కొనసాగించమని ఆదేశిస్తాడు.

నేను 'వారి' ప్రతినిధిని నా ప్రియ సోదరునిగా భావించిన సమయం ఉంది. అయితే, ఎప్పుడైనాగాని మాస్టర్ ఆ ప్రతినిధిలో ఉన్నారు అని తలపించినపుడు, నా శిరస్సు అప్రయత్నంగానే వారి ముందు వంగి 'బాబూజీ మహరాజ్!' అని ఉచ్చరించేది.

ఇటువంటి విషయాలలో మనల్ని శాసించటానికి అన్యులెవ్వరికీ అవకాశం ఇవ్వకూడదు. ఎటువంటి మార్పు జరగలేదని మనం విజ్ఞతతో అర్థం చేసుకోవాలి. భౌతికంగా ఆయన వేరు అని తలచకూడదు. అది సందేహానికి మాత్రమే కారణమౌతుంది. శ్రీ బాబూజీ మహరాజ్ యొక్క ధ్యానాన్నే మనం కొనసాగించాలి. 'వారు' మనకు ఒక భౌతిక ప్రత్యామ్నాయాన్ని కల్పించారు. కనుక ఆ ప్రత్యామ్నాయ వ్యక్తిని మనం సవినయంగా గౌరవించాలి. **ఇంతకీ మనం పొందిన శిక్షణ ప్రకారం, 'వారి' (శ్రీ బాబూజీ మహరాజ్) ఆజ్ఞను శిరసావహించటమేగాని 'వారి' నిర్ణయాన్ని, విజ్ఞతను సవాలు చేయటానికి గాని, ప్రశ్నించటానికి గాని కాదు.**

ప్రాతినిధ్యం వహిస్తున్నవారిని ప్రేమించటం ఎలా అని అప్పుడప్పుడు ప్రశ్నలు తలెత్తుతూ ఉంటాయి. అది శ్రీ బాబూజీ మహరాజ్‌పట్ల మనకు ఉన్న ప్రేమైక విధానాన్నే శంకించినట్లవుతుంది. శ్రీ లాలాజీ సాహెబ్‌ను ఎలా ప్రేమించాలి అను విషయం తమకు బోధించబడలేదని శ్రీ బాబూజీ మహరాజ్ ఒకసారి వివరించారు. అది అప్రయత్నంగా ఉత్పన్నమయ్యేదేకాని బోధించబడేది కాదు. దానంతట అదే కలగాలి. నీవే కనుక మాస్టర్‌కు శరణాగతుడవై ఉంటే, ప్రేమ తానంతటదే ఉద్భవిస్తుంది. కేవలం నోటితో మాస్టర్ నా కొరకు ఇది చేస్తున్నారు, అది చేస్తున్నారు అని మంత్రం జపించినట్లుగా స్మరించినంతమాత్రాన సరిపోదు. మాస్టర్ యాంత్రికంగా పెదవులపై మాటలతో మాత్రమే ఉచ్చరించబడకుండా, నీ హృదయంలోకి ఆహ్వానించబడాలి. అక్కడ మనం మనల్ని లేకుండా చేసుకోవాలి, మనల్ని తగ్గించుకోవాలి. అలా ఎందుకంటే, మాస్టర్ మన హృదయాన్ని ఆక్రమించి మన పని తాను చేయటానికి. మాస్టర్ నాకు బదులుగా ఈ పని చేస్తున్నారు, ఆ పని చేస్తున్నారు అని చెప్పటంలోని నిజమైన అర్థం ఇదే. మనం కనుక ఇటువంటి కృత్రిమ మంత్రాలను మాత్రమే మన సాధనలో భాగంగా వినియోగించినట్లయితే మన సాధన అనవసరమైన బుద్ధిహీన ఆచరణాలతో భారమై చివరకు మన పురోగతికి ఆలస్యం, మన లక్ష్యానికి విఘాతం కలిగిస్తుంది. మాస్టర్ ప్రతిపాదించిన ప్రతి యొక్క సిద్ధాంత మూలాన్ని వెదకి, ప్రతి సాధన యొక్క మర్యాదను, క్రమాన్ని పరిశీలించండి. అప్పుడు మాత్రమే, మీరు సరైన మార్గాన్ని అనుసరించి, మన సహజమార్గం నుంచి వాగ్దానం చేయబడిన సాధ్యమైనంత ఎక్కువ ఫలితాన్ని

పొందగలుగుతారు. ఏదో యాంత్రికంగా కొన్ని మాటలను మరి మరి ఉచ్ఛరించటానికి బదులు, మాస్టర్ మన హృదయంలోనే కూర్చుని ఉన్నారని భావించుకోవాలి.

ఈ క్రమంలో, మన లోపాలున్నప్పటికీ 'వారి' శక్తి పని చేయవలసే ఉంటుంది. మన సహకారమే కనుక ఉన్నట్లయితే, 'వారి' ఇచ్ఛ త్వరగా నెరవేరుతుంది. కనుక 'వారి' ప్రజ్ఞ గురించి మనం ప్రశ్నించటం తగదు. మాస్టర్ ఒక ఫలానా వ్యక్తినే తన స్థావరంగా ఎందుకు ఎంచుకున్నారని ప్రశ్నంచటం ఎందుకు? ఆ విధంగా ప్రశ్నించటానికి మనమెవ్వరం? అలా కాకుండా, వారికి బాగా ప్రియమైనటువంటి మన మంచికోసం, అదే విధంగా అభ్యాసుల ప్రయోజనం కోసం, మిషన్‌కోసం, 'వారి' నిర్ణయాన్ని మనం ఆమోదించాలి, వారి నిర్ణయానికి హృదయ పూర్వకంగా కట్టుబడి ఉండాలి. దానితోపాటు 'వారి' ప్రతినిధి మరియు వారసుడైన వారికి, మాస్టర్ ఆశయాలను, పనిని సాధించటంకోసం దీర్ఘాయువుగా ఉండాలని కోరుకోవాలి. అంతేగాకుండా, ఆ ప్రతినిధికి మన సంపూర్ణ సహకారం కూడా సమకూర్చాలి. మనమంతా పోగై ఉంటూ, బాబూజీ మహరాజ్ తమ దాతృత్వంతో వారికి ఏమి అనుగ్రహిస్తారో దానిని మనం దోచుకోవటానికి సిద్ధపడాలి."

# 9. ధ్యానం

**-సిస్టర్ కస్తూరి చతుర్వేది**

మానవ జీవితలక్ష్యాన్ని పొందటానికి, బాబూజీ ధ్యానాన్ని ఒక విధానంగా నిర్ణయించారు. ఆ ధ్యానానికి తగిన సమయం మరియు వ్యవధి కూడా బాబూజీ యొక్క దశ నియమాల వివరణలో వివరించబడ్డాయి. అందుచేత 'వారి' సలహాను పాటించటం, 'వారి'ని అనుసరించటం, దానితోపాటుగా ఆధ్యాత్మిక ఉన్నతికి ఉపకరించు మానసిక క్రమశిక్షణకు లోబడి ఉండటం అభ్యాసీకి తప్పనిసరియైనదిగా ఉంటుంది. ప్రార్థన అనేది యాంత్రికంగా ఉచ్ఛరించబడేది మాత్రమే కాదు. అభ్యాసీ దానిని క్షుణ్ణంగా అర్థం చేసుకుని దాని అర్థం లేదా భావాన్ని అనుభూతి చెందవలసినదిగా ఉంటుంది. దానివలన అభ్యాసీ తన స్థితిని గ్రహించగలగటం జరుగుతుంది. అతడు అనగా అభ్యాసీ బాబూజీని తన మార్గదర్శకునిగా స్వీకరించి, 'వారి' పట్ల విశ్వాసం కల్పించుకుని పూర్తిగా 'వారి' మీదనే ఆధారపడతాడు. బాబూజీ కొరకు తపనతో అభ్యాసీ ధ్యానం చేసినపుడు, బాహ్య ప్రపంచం నుంచి మానసం తిరుగుముఖంపట్టి, ఆంతరికంగా లోలోపలకు దృష్టి నిలుపుతుంది. ఆ దృష్టి నిశ్శబ్దంగా, ఇంకా ఇంకా అంతు తెలియని లోతుకు సారించబడుతుంది. అది అతనికి ఆకర్షణీయంగా ఉండి, దానివైపే తదేకంగా నిలిచిపోతుంది. దాని మూలంగా అతడు తనదైన మరో ప్రపంచంలో ఉండిపోయేటట్లుగా ప్రభావితమవుతాడు. అతని మానసం బాబూజీ గురించి ఎంతగా ఆరాటపడుతూ ఉంటుందంటే, ధ్యానం గురించిన చర్చగాని, మాస్టర్ గురించి లేదా ఆధ్యాత్మికత గురించిన సంభాషణగాని, నీతి నియామల గురించి ఎవ్వరైనా మాట్లాడినపుడుగాని, అతడు మాస్టర్ యొక్క ఉనికి కోసం తహతహలాడుతూ సహనం కోల్పోయేటంతగా అవుతాడు. ఈ విధమైన అతని మానసిక ధోరణి స్వభావసిద్ధంగా, ధ్యానంలో కూడా మాస్టర్ కొరకే నిరీక్షిస్తూ ఉంటుంది. లక్ష్యం కొరకు అతడు పడిన తపన ఫలించి, ధ్యానం యొక్క ఉద్దేశ్యం నెరవేరగా ఇంక అతని ధ్యానం ముగుస్తుంది.

ఎప్పుడైతే బాహ్యజగత్తు యొక్క స్పృహ లేకుండా పోతుందో, అప్పుడు జ్ఞానేంద్రియాల గ్రహింపు లక్షణం మూగపోతుంది, మనస్సు శరీరంతో సంబంధం కోల్పోతుంది. దేన్నైనా గ్రహించగలగటం అనేది అసాధ్యమైపోయి చివరకు ఒక మరపుస్థితి ఆవహిస్తుంది. అప్పుడు అతడు బాబూజీలో తనను పోగొట్టుకొన్నవాడవుతాడు. అప్పుడు మాస్టర్‌పట్ల ప్రేమ పెంచుకోవటానికి అతనికి తన భక్తి తోడ్పడుతుంది. అప్పుడు అతడు హృదయంలో అధిచైతన్యంతో (Super consciousness) కూడిన అనిర్వచనీయమైన అనుభూతి మాత్రమే కలిగి ఉంటాడు. అతనికి స్వయంగా తెలియకుండానే పవిత్రతా తరంగాలు ఉప్పొంగుతూ, క్రమపద్ధతిలో ప్రవహిస్తూపోయి, అతని శారీరిక వ్యవస్థనంతటినీ ప్రభావితం చేస్తాయి. బాబూజీపట్ల తపనతో కూడిన దివ్య ప్రేమానుభూతికి ఇదొక ప్రబల తార్కాణంగా ఉంటుంది. మానవ శరీరం యావత్తుగాను, శరీరం యొక్క అనేకానేక సూక్ష్మరంధ్రాలు అనేక నేత్రాలుగాను అయిపోయి, తీవ్రమైన తపనతో బాబూజీ ప్రత్యక్షత కొరకు తల్లడిల్లిపోవటమనేది ఒక అత్యంత మహనీయ స్థితిగా నిలుస్తుంది. అప్పుడు కృత్రిమంగా కొనసాగిన భక్తి ఇప్పుడు వాస్తవమైనది మరియు సత్యవంతమైన భక్తితో ప్రత్యామ్నాయం చేయబడుతుంది. అనగా దాని స్థానంలో ప్రతిష్ఠించబడుతుంది. ఈ లాభదాయకమైన కృషి బాబూజీచేత పోషించబడి, ప్రోత్సహించబడి వారితోనే సఫలం చేయబడుతుంది. అప్పుడు భౌతిక శరీరం యొక్క అసంఖ్యాకమైన కణాలన్నీ దివ్యత్వంతో నిండిపోతాయి. దానితో అభ్యాసీ ఒకవేళ ధ్యానంలో నిమగ్నం కాకపోయినప్పటికీ, అతడు మాస్టర్ యొక్క సామీప్యతలో ఉంటూ మాస్టర్ యొక్క దివ్యవాతావరణంలో జీవిస్తున్నట్లుగా అనుభూతి చెందుతాడు.

క్రమశిక్షణతో కూడిన ప్రతి అభ్యాసీ, ముక్తి (Liberation), సంస్కారాల నుండి బంధ విముక్తి (Freedom from bondage) మరియు మరుజన్మల నుంచి విముక్తి (Freedom from rebirth) పొందుతాడు అని బాబూజీ హామీ ఇచ్చారు. భౌతిక శరీరంతో కూడియున్న మానవుడు ముక్తి పొందే అవకాశంలేదని భావించబడుతూ వచ్చింది. సహజమార్గం యొక్క ఆధ్యాత్మిక మార్గంలో దీనిని పొందటం మొదటిమెట్టుగా చెప్పారు. సహజమార్గంలో దీనిని అనగా ముక్తిని పొందటం సాధ్యమేనని, అభ్యాసీ ఆ స్థితిలో ఒక జీవన్ముక్తుడుగా ఉంటాడు అని చెప్పారు. ప్రాణానికి ప్రాణమైనటువంటి ఆ దివ్యప్రకాశం లేదా బాబూజీ కృప అభ్యాసీ మీద పట్టు కలిగి ఉండి, అతడిని ప్రభావితంచేస్తూ అతని మనస్సును కూడా పవిత్రవంతం చేస్తుంది. దానితో అతడు తన జీవిత దృక్పథంలోని మార్పును గమనిస్తాడు. ఆధ్యాత్మిక దృష్టి కలిగి, అతని జీవన కార్యకలాపాలు నిర్వహించటంలోను అలాగే లక్ష్యాన్ని సాధించటానికి యోగ్యమైన దివ్య జీవనంలోను ఒక విశ్వాసాన్ని కల్పించుకుంటాడు. ఈ పవిత్రత గురించిన పరిజ్ఞానం, దివ్య జీవనంపట్ల విశ్వాసం అతనికి అందుబాటులో లేకుండా నిలువరించటంకాని, అలాగే ఆలస్యం చేయటంగాని జరగకూడదు. లోపంతో ఉన్న పద్ధతి, గుణాన్ని గుర్తించటంలో ఆలస్యం లేదా నిర్లక్ష్య ఫలితంగా దైవం నుంచి విడిపోతున్నట్లుగా అనిపిస్తుంది. అది శరణాగతి దృక్పథాన్ని మాత్రమే ప్రేరేపిస్తుంది. ఈ శరణాగతి భావం హృదయంలో ఏర్పడి, వ్యవస్థ అంతటిలోను దివ్యసౌందర్యం అనుభూతమవుతుంది. ప్రకృతిచేత ప్రసాదించబడిన ఆ దృశ్యమాలిక యొక్క సౌందర్యం, అలాగే రంగులమయమైన ఆత్మ కల్పించుకొన్న మాస్టర్ యొక్క ఉల్లాస భరితమైన దృశ్యాలుగాని, అభ్యాసీ మీద ఎటువంటి ప్రభావాన్ని చూపలేకపోతాయి. అతడు ఒకే ఒక్క సౌందర్యాన్ని, ఏదైతే ప్రతిదానిలోను సౌందర్యానికి కారణమవుతుందో, ఆ అసలైన సౌందర్యాన్ని మాత్రమే సంతృప్తికరంగా భావిస్తాడు. హృదయం దివ్యసౌందర్యాన్ని గ్రహించేదిగా ఉంటుంది.

ఆధ్యాత్మిక యాత్ర సాధకుడిని (అభ్యాసీని) హృదయ మండలం నుంచి ముందుకు తీసుకెళ్తుంది. ఎనిమిదవ వలయం దాటుతూ ఉండగా, అతని అహం మార్పు చెంది సూక్ష్మంగా అవుతుంది. అది భౌతిక పరిస్థితుల మూలంగా స్థూలత్వానికి గురి కానటువంటి స్థితి. అతడు తన వ్యక్తిత్వాన్ని కోల్పోతాడు. అహం 16వ వలయం దాటిన తరువాత శ్రేష్టమైనదిగా మారుతుంది. అప్పుడు స్థూలస్థితి ఇంకా ఉండవచ్చు. ఉదాహరణకు శరీరంలో బాధ వంటిది. ఆ బాధ శరీరం మీద తన ప్రభావం కల్పిస్తుంది కాని అతడు దానిని స్థూలస్థాయిలో గుర్తించలేడు. అయితే అతడు ఒక అధిచేతనా మనస్కుడై (Super-conscious mind) ఉండి, అతని సూక్ష్మ శరీరంలో ఆ బాధను పసికడ్తాడు. మానవుడు స్థూలస్థితికి దిగివచ్చినపుడు అనగా స్థూల శరీరంలో, అతనికి ఆ బాధ గురించి తెలుస్తుంది

తపనకు, సాధకుడు ఒక ప్రతిరూపం వంటివాడు. అతడు ఇపుడు సాక్షాత్కార మార్గాన్ని దర్శిస్తాడు. ఫలప్రదమైన ఆ తపన అతడిని గమ్యానికి బాగా చేరువగా చేరుస్తూ ఉండగా, దయాళువైన దైవం, ఆ సర్వజ్ఞుడు ఆ సాధకుడిని అనుగ్రహిస్తాడు. దానితో ఆ సత్యత్వస్థితి సాధకుడిని గ్రహించి అతడిని సమీపిస్తుంది. సాధకుని వ్యవస్థ అంతా కూడా ఆంతరిక చైతన్యంతో విస్తరించిపోతుంది. దాని ప్రభావంతో అతడు తన స్వంత స్థితిని కూడా తెలియనివాడుగా ఉంటాడు. అయితే అతనికి అనుగ్రహించబడిన స్థితి యొక్క శక్తి మాత్రం అతని దృష్టిలో ఉంటుంది. ఈ విధంగా రూపాంతరీకరణ ప్రక్రియ పూర్తయిపోతుంది, మానవత్వం నుంచి దివ్యత్వానికి చెందటం వంటి మార్పు చాలా అద్భుతంగాను, ఫలప్రదంగాను ఉంటుంది. 'నేను' అను భావం ఇసుమంతైనా లేకపోగా, దివ్యశక్తి యొక్క ఆలోచన మాత్రమే నిలిచి ఉంటుంది. అతడు ఆ శక్తితో అనుగ్రహించబడతాడు. అది తన వ్యక్తిత్వం కాకుండా ఎవరికో చెందినవానిలాగా (అనగా రంగస్థలం మీద పాత్రధారిలాగా) ఉంటుంది. అది చాలా పవిత్రమైనదిగా ఉంటుంది. ఆ అభ్యాసీ కనుక తన స్వంత పేరుతో పిలవబడినట్లయితే, ఆ దేహంతో ఆ పేరుతో ఉన్న తనను గుర్తించలేకపోతాడు. ఎందుకంటే, అతని వ్యవస్థనంతటినీ ఆ ఆంతరిక శక్తియే చలాయిస్తూ ఉంటుంది. అతడు తన స్వంత స్పృహలేకుండా వ్యవహరిస్తాడు. అతని ఆంతరిక చైతన్యమే ఆధిపత్యం కలిగి ఉంటుంది. అతని ఆంతరిక తపన ఆ అనంతంవైపు దారితీస్తూ ఉండగా అతని దృష్టి బాబూజీ మీదకు సారిస్తాడు. అనగా బాబూజీవైపుకు మరలిస్తాడు. ఆ అంతిమ చైతన్యమైన ప్రియతముడు బాబూజీవైపుగా ఆ దివ్యకృప అతడిని మందుకు నడిపిస్తుంది. దీనిలో జరిగే ప్రక్రియ కాలక్రమంగా ఉంటుంది. ఈ విధానం సాటిలేనిదిగాను ఉంటుంది. దీనిలోని స్వచ్ఛత పరిపూర్ణమైనదిగాను ఉంటుంది. ఈ ప్రభావం అంతా దైవసంబంధంగానూ ఉంటుంది కనుక ఆ సాధకుని కుటుంబీకులు, ఎప్పుడుగాని, ఎట్టి పరిస్థితులలోనైనాగాని మాస్టర్‌ను నిందించే అవకాశమంటూ ఉండదు. అపుడు అభ్యాసీ తనను తాను కోల్పోతాడు. అతడు తను సాధించిన విజయానికి, సాధించిన ఫలితం యొక్క వైభవానికి కూడా గర్వపడుతూ సంతోషంతో పొంగిపోతాడు. దానితో ధ్యానం యొక్క ధ్యేయం, సాధన యొక్క ఉద్దేశ్యం, ఈ అవతరణ యొక్క లక్ష్యం – అన్నీ కూడ నెరవేరతాయి. సాధకుడు తను సాధించగలిగిన దానికి సంతోషపడుతూ ఉండగా బాబూజీ మాత్రం తన ప్రియమైన బిడ్డ విజయానికి మురిసిపోతాడు. ఆ దారితప్పిన వ్యక్తి, ఆ ఎడబాటు కలిగిన బిడ్డ, తప్పిపోయిన శిశువు చివరకు తల్లి ఒడిలోనికి చేర్చబడతారు. అందుకుగాను 'వారి' అసాధారణమైన సేవ, త్యాగం మరియు ప్రేమ కూడా సఫలీకృతమయ్యాయి. అప్పుడింక

సాధకుడు (అభ్యాసీ) ఒక అమాయక బిడ్డలాగా, వినయ విధేయతలతోను, అపారమైన ప్రేమతోను, తన తల్లివంటి ఆధ్యాత్మిక తల్లి అయిన దివ్యపురుషుడు బాబూజీ యొక్క పాదపద్మాలను తాకటానికి చాలా సంబరపడిపోతూ ఉంటాడు. ఆ దివ్యమాతృమూర్తి అయిన పూజ్య బాబూజీ వంగి తన అసాధారణ బిడ్డ అయిన సాధకుడుని చేరదీసి తన ఒడిలో కూర్చుండబెట్టుకుని, అతనివైపు తన అపారమైన ప్రేమను కురిపిస్తూ, వర్ణింపనలవికాని ప్రేమ పెన్నిధితో అతడిని అక్కున చేర్చుకుంటారు.

# 10

"అమితంగా పని ఒత్తిడిలో ఉన్న వారికే అత్యంత విరామం ఉంటుంది (The busiest people have the greatest leisure))" అని మాస్టర్ (బాబూజీ) చెప్పారు. కనుక ఆ పని ఒత్తిడి సాకుతో సత్సంగ్ మరియు సిట్టింగులు మానుకోవలసి వస్తున్నదని చెప్పేటప్పుడు మనం మాస్టర్ (బాబూజీ) చెప్పిన మాటల్ని గుర్తుచేసుకొని, ఏదో విధంగా అవకాశం కల్పించుకొని 'వారి' కృపను క్రమబద్ధంగా పొందటానికి ప్రయత్నించాలి. "నా సవినయబద్ధమైన కుటీరానికి మీరు ఎల్లప్పుడూ ఆహ్వానితులే – ఆ కుటీరం ఎటువంటిది అంటే, ఒక్క క్షణమైనా అక్కడ విశ్రాంతి తీసుకోవటానికి తిరస్కరించబడునటువంటిది. ఆ అంతిమం నుంచి జారి వచ్చే చిరుజల్లుతో తడిసిపోతామేమో అను భయం గొల్పేదిగా ఉంటుంది" –ఈ విషయాన్ని మనం పునరాలోచించుకొని, 'వినయం' మరియు 'సేవ' అంటే ఏమిటో అర్థం చేసుకోవటానికి ప్రయత్నించాలి.

అయినా కూడ, "మాస్టర్ (బాబూజీ) సేవలో"" అను మాట తరచుగా వింటూనే ఉంటాం. వాస్తవంగా చెప్పాలంటె దాని భావం ఏమిటంటే, మనం ఆ సేవను ఎవరికి, ఎటువంటి సేవను అర్పిస్తున్నామో తెలియనటువంటి స్థితి. కాని బుద్ధితో ఆలోచించి చెప్పే మాట – మాస్టర్‌ను, మిషన్‌ను సేవించటం అని మనకు తోచినట్లుగా చెప్పుకుంటాం. (అలా చెప్పటానికి తగిన మాటలు – మిషన్‌కు, విధానానికి అవసరమైనవి, మిషన్‌కు సంబంధించిన గుమాస్తా పని, లెక్కలు చూసే పనివంటివి, ఒక సభ్యుడిగానో, ఒక నిర్వాహకునిగానో లేదా ఒక ప్రిసెప్టర్‌గానో తనకు సాధ్యపడినంతలో చేయటం) వీటిని మామూలు ధోరణిలో చెప్పినా, చేసినా ఫలితం ఉండదు. మనం చెప్పేదానికి అది తగ్గట్లుగా (చిత్తశుద్ధిగా) ఉండాలి. అంతేగాని మనం పనికి దూరంగా ఉండకూడదు.

ఈ భౌతిక ప్రపంచంలో సమస్యలనేవి మనలో ప్రతి ఒక్కరికీ ఉంటూనే ఉంటాయి. ఈ సమస్యలు మనల్ని క్రుంగదీసినపుడు, ఒత్తిడికి, మానసిక ఆందోళనకు గురి అవుతామన్న విషయం మనందరికీ తెలిసినదే. ఇటువంటి స్థితిలో ఆంతరికంమీద ప్రభావంపడటం సహజం. ఇటువంటి సమయంలోనే అభ్యాసీ సావధానంగా ఉండి దానిని సమన్వయపర్చుకుని ఆ 'ఆంతరికం' భద్రంగా ఉండేటట్లు చూసుకోవాలి. అతడు అందుకు తగిన ప్రయత్నాలన్నీ చేసినట్లుగాను, ఎటువంటి అలసత్వం జరగలేదని నిరూపించుకొని, తన 'ఆంతరికం' దెబ్బతినకుండా ఉండటానికి మాస్టర్ (బాబూజీ) మీదే భారం వేయాలి.

ఆ తర్వాత “ఏదైతే జరగవలసి ఉందో అదంతా ఆ భగవంతుని ఇష్టప్రకారమే జరుగుతుంది. ఎప్పుడైతే మనం దానిని మన ఇష్టానికి ముడిపెట్టి, మన ఆలోచనా ఫలితమేనని, మన ప్రయత్నంవల్లనే అని భావిస్తామో అప్పుడే చిక్కువస్తుంది. ఆ సందర్భంలో విజయానికి ఆనందించటం, అపజయానికి దిగులుపడటం జరుగుతుంది. మనం బంధనాలు ఏర్పరచుకోవటానికి ఇది ఒక్కటే కారణం కనుక ఈ అహం యొక్క భావం లేకుండాపోవటమంటె ఆంతరిక శక్తిని స్వాగతించినట్లే.”

“నేను ఎటువంటి భంగిమలో నిలబడి ఉన్నా లేదా కూర్చుని ఉన్నా కూడ అవి ఒకే ఒక స్థానం అనగా మూలాధారం (Base) మీదనే. కనుక ఆ మూలం లేదా గమ్యం నుంచి మన దృష్టి మరలగూడదు.”

ఆ విధంగా అభ్యాసి తన అభ్యాసంలో క్రమబద్ధంగాను, నిజయితీగాను (సత్సంగ్ మరియు సిట్టింగ్స్‌ను ఎగవేయకుండా తన పనిని సర్దుబాటు చేసుకుని) వ్యవహరించి మాస్టర్ (బాబూజీ) సేవకు అంకితమైనవాడవుతాడు. సరిగ్గా చెప్పాలంటే, అతడు, ఈ ప్రాపంచిక సమస్యలు తన ఆంతరికాన్ని భంగపరచవు అనే నమ్మకంతో అతని మానసిక, భౌతిక కార్యకలాపాలు అన్నింటిలోను భగవంతునిమీదనే దృష్టి నిలుపుతాడు.

# 11

1981, అక్టోబర్ నివేదిక (Circular) “అభ్యాసిగా జీవించటం ఎలా?” (How to live as an abhyasi?) అని నామకరణం చేయబడింది. ఆ తరువాత విడుదలైన నివేదకలు ఆ విధంగా పేరుపెట్టకపోయినప్పటికీ, ఒక నిజమైన అభ్యాసీ తనను ఎలా తీర్చిదిద్దుకోవాలోనని తెలుపునటువంటి విషయాలు ప్రతి దానిలోను ఉదహరించబడ్డాయి. “భగవంతుని ఆలోచనకు చెందిన అత్యంత శక్తివంతమైన పదార్థం (Highly potentised stuff of God’s thought) –అనగా అభ్యాసిలోనికి దివ్యశక్తి ధారను ప్రవేశపెట్టటమనేది, అతడిని ప్రకృతిసిద్ధంగా సులభమైన రీతిలో మార్చటమేనని, అనగా మానవుడిని దివ్యత్వంగా లేక దివ్యత్వ స్వభావం సమకూరేలా రూపాంతరం చెందించటమేనని మన అందరకూ తెలిసిన విషయమే. వాస్తవానికి అభ్యాసి యొక్క స్వప్రయత్నం, తనను దానికి అర్హుడిగా చేసుకునే ప్రయత్నం మాత్రమే. ఈ విషయంలో, ‘మాస్టర్’ (బాబూజీ) నుంచి సహాయం పొందటానికిగాను, అభ్యాసి ప్రేమ మరియు భక్తితో తనను మాస్టర్‌తో అనుసంధానించుకోవటమే. ఆ మాస్టర్ యొక్క శక్తి అప్పుడు సహజసిద్ధంగా దానంతట అదే అభ్యాసీ హృదయంలోకి ప్రవేశించ నారంభమవుతుంది. అది అతని మానసిక వృత్తుల్ని క్రమబద్ధం చేస్తుంది. అభ్యాసి తన హృదయంలో దానికి తగినట్లుగా తపన, దీక్ష కల్పించుకున్నపుడు మాత్రమే సాధ్యపడుతుంది. అలా తపన చెందిన హృదయం యొక్క ఆర్తనాదమే ఆ మాస్టర్‌ను తప్పకుండా అతని దరికి చేర్చటం జరుగుతంది.

నిత్యజీవితంలో మనం ఎప్పుడూ ‘నేను’ అను భావంలోను, ‘మేము’ అను భావంలోను మునిగి ఉంటున్నాము. “నా భూమి”, “నా పిల్లలు”, “నా ఆస్తి” అంటూ అనేక విధాలుగా చెప్పుకుంటూ ఉంటాము. ఈ మార్గంలో (సహజమార్గంలో) మనం పయనిస్తూ ఉన్నప్పుడు, వాటిని సరియైన అర్థంలో వినియోగించటానికి చాలా సున్నితంగా స్పందిస్తాం. మన శారీరక స్పృహ ఇంకా తగ్గిపోయాక ఈ మాటలకు విలువే ఉండదు.

సూక్ష్మంగా చెప్పాలంటే, మాస్టర్ మాటల్లో – "ఒత్తిడిలేని ఒత్తిడి" (Forceless Force) "శాంతిలేని శాంతి" (Peaceless Peace) – శాంతి నుంచి శాంతి తొలగించబడిన శాంతి (Peace out of which peace is sucked out) నుంచి ఈ మాటలు (అనగా నేను, నా అనునంటి భావాలు) విలువలేనివిగా అయిపోయి, వాటిని కలిగి ఉండటం (యాజమాన్యం) అనేది లేకుండాపోతుంది. ఇటువంటి పరిస్థితుల్లో ఒక నిజమైన అభ్యాసి, తన అంతస్తు, హోదా, పేరుప్రతిష్టలు వంటివి అతని ఆఫీసులోగాని, మిషన్‌లోగాని ఏమీపట్టనట్లుగా ఉంటాడు. ఈ సంకెళ్ళను అతడు విదిలించివేయటమే కాకుండా "స్వేచ్ఛ నుంచి స్వేచ్ఛ" (Freedom from freedom) కోసం ప్రయత్నిస్తాడు. అతడు మాస్టర్‌లో (బాబూజీలో) లయం కావటం ప్రారంభమైన తర్వాత అహం యొక్క బంధనం కరిగిపోయి, పరిశుభ్రత చెంది అతని వ్యాపకం వృద్ధి చెందుతుంది. ప్రారంభంలో అతడు తన చుట్టూ తానే తేలికైనట్లుగాను, ఆ తర్వాత తాను ఉన్న గదిలో తేలికైపోయినట్లుగాను, ఇంకా తర్వాత పట్టణం యావత్తు కాంతివంతమైనట్లుగాను అనుభూతి చెందుతాడు. దీనినిబట్టి అతని బంధనాలన్నీ ఛేదించబడి, అతని వ్యాపకం క్రమంగా వృద్ధి చెందుతున్నదని అర్థం.

మాస్టర్ (బాబూజీ) తన కృపతో చడీచప్పుడు లేకండా మనల్ని ఇంతగా అనుగ్రహిస్తూ ఉండగా, మరణ సమయంలో మన ఆస్తిపాస్తులు, మూటముల్లె వెంట తీసుకుపోలేమని తెలిసి కూడా అల్ప విషయాలలో మనం శ్రద్ధపెట్టడం ఉచితమా? ఇవి అన్నీ అశాశ్వతమని మనకు తెలుసు. దేహం విడిచిపెట్టిన ఆత్మ వెంట ఏమి అనుసరిస్తాయో మనం గ్రహించాలి. గమ్యం చేరాలను నిజమైన మరియు తీవ్రమైన తపన అతని మరణానంతరం కూడా అతడిని వేగంగా పురోగమింపజేస్తుంది. అలా దివ్యంగా మార్పుచెందటానికి గమనం బహుదూరం కావచ్చు. మనం దేనిమీద లేకుండా కేవలం గమ్యాన్ని దృష్టిలో నిలుపుకునేట్లు ప్రార్థించాలి.

"బాధ్యతపట్ల బాధ్యత"గా (Duty for duty's sake), దానికి తగిన ఫలితాన్ని ఆశించకుండా, ప్రతిదీ "దివ్య మాస్టర్"కే అంకితం చేస్తూ అభ్యాసీ తన పని నిర్వహిస్తూ ఉంటాడేకాని తన బాధ్యతలను విస్మరించడు.

## 12

మనకు స్వయంగా కాని, ఇతరులు చెప్పటం ద్వారా కాని మాస్టర్ **సర్వవ్యాపి, సర్వజ్ఞుడు మరియు సర్వశక్తివంతుడు (Omnipotent, Omnipervasive & Omniscient)** అని మనందరికీ తెలిసినదే. ఇది బాబూజీ మాటల్లోనే, "ఈ జగత్తులో ఎక్కడగాని, ఏ సమయంలోగాని ఎటువంటి సంఘటన జరిగినప్పటికీ, అది ప్రథమంగా నా దృష్టికి వస్తుంది. ఇది పూజ్య లాలాజీ మహరాజ్ కృపవల్లనే" అని చెప్పటం జరిగింది. ఈ సందర్భంలో, ఒకానొక సెంటర్‌లో ఒక అభ్యాసీ అనుభవం వివరించదగి ఉంది. ఒక అభ్యాసీ తన పైఅంతస్తు గదిలో ధ్యానంచేస్తూ ఉన్నాడు. తలుపు అసంపూర్తిగా మూయబడి ఉంది. షుమారు 6 సంవత్సరాల వయస్సుగల అతని కుమార్తె, స్కూలుకు వెళ్ళుతూ ఏదో కొంత డబ్బుకోసం అతని గదిలోకి వెళ్ళగా తన తండ్రి ధ్యానంలో బాగా నిమగ్నమై ఉన్నట్లుగా గమనించింది. అతనికి ఎదురుగా గడ్డంతో ఉన్న ఒక వృద్ధుడు కూర్చుని ఉండి అతని చేతివ్రేలుతో ఆమె తండ్రికి భగ్నం కలిగించకుండా వెళ్ళిపొమ్మని సైగ

చేశారు. ఆ తర్వాత సాయంత్రం తన తండ్రి ఇంటికి తిరిగి వచ్చాక, తనకు ఎదురుగా కూర్చున్న ఆ గడ్డంతో ఉన్న వృద్ధుడు ఎవరు అని ఆరాతీసింది. ఆ తండ్రి మాట్లాడకుండా ఆమెకు లాలాజీ ఫోటో చూపించి అతడేమోనని నిర్ధారించమన్నాడు. ఆమె అతని రూపంకాదని చెప్పిన తర్వాత, అతడు ఆమెకు బాబూజీ ఫోటో చూపించాడు. "అవును" అంటూ, అక్కడి నుండి తొలగిపొమ్మని చెప్పిన వ్యక్తి అతడే అని ధృవపరచింది. ఎంత నిశ్శబ్దంగా మాస్టర్ మనకు సహాయం చేస్తారోగదా! ఇటువంటి అనుభవాలు ఎన్నో లెక్కలేనివి – హుక్కా వాసన నుంచి, మాస్టర్‌లో నిశ్శబ్దంగా పొందే (సూక్ష్మ) కానరాని సామీప్యత వరకూ ఎన్నో ఉన్నాయి.

వీటి అన్నింటినీ పరిగణనలోకి తీసుకుని మనం నేర్చుకోవలసింది ఏమిటి? మనకు యోగ్యత లేకపోయినప్పటికీ, మనకు సహాయపడుతున్న ఈ అజ్ఞాత హస్తం గురించి మనం ఆలోచించాలి. మాస్టర్ మనల్ని గమనిస్తూ, హెచ్చరిక చేస్తూ, మనల్ని కాపాడుతూనే మనం ఊహించని రీతిలో, సుదూరం, కష్టతరమైన మార్గంలో మన చేయిపట్టుకుని నడిపిస్తారు. కనుక **మనం గతాన్ని మరచి, తక్షణ భవిష్యత్ గురించి జాగ్రత్త వహించాలి. మన నిజనివాసానికి (మాతృ స్థానానికి) వెళ్ళటం కొరకు చేసే ప్రయత్నంలో మనం మాస్టర్‌పట్ల, 'వారు' సూచించే ఉత్తమ సలహాలపట్ల మనం చైతన్యవంతంగా ఉండాలి. మన జీవితం యొక్క ముఖ్య లక్ష్యం ఇదే. ఒక జంతువులాగా కాకుండా, కేవలం జీవించటానికి, తినడానికి, సంపాదించటానికే పరిమితం కాకుండా మానవత్వం పరిమళించటానికి, ఒక రకంగా మానవుని జన్మనిచ్చి అసాధారణమైన అవకాశం అతనికి కల్పించబడింది. అందుకోసమే మానవజన్మ అతనికి వరంగా లభించింది. దానికిగాను సహజమార్గం ఒక సహజమైన, సులభమైన మార్గం. మనం పశ్చాత్తాప పడకముందే దానిని సాధించటానికి త్వరపడదాం.** మాస్టర్ (బాబూజీ) ఈ విధంగా అన్నారు: "నా అంతట నేనుగా ప్రతి ఒక్కరి ఎదుట ఉంటాను, సేవయే నా కర్తవ్యం" అని. అయితే మాస్టర్ (బాబూజీ) పట్ల విశ్వాసం, నమ్మకం పెంచుకోవటానికి సమయం పడుతుంది. "ప్రతి అభ్యాసీకి, తను సాక్షాత్కారం పొందగలను అను ఆత్మవిశ్వాసం కలిగి ఉండటం తప్పనిసరి. ప్రతి సత్సంగీయుడు ఇతరులలో మార్పు కల్పించగలడు. ఇది 'సహజమార్గం' యొక్క ప్రత్యేక లక్షణం" అని చెప్పారు.

"మానవుడు లయ–అవస్థ కలగకుండా సత్యత్వం (రియాలిటీ)లో జీవించలేడు" అని లాలాజీ సాహెబ్ చివరిరోజుల్లో చెప్పినట్లుగా మాస్టర్ (బాబూజీ) చెప్పారు. "లయావస్థ మరియు నిరంతర స్మరణ ద్వారా, మన ఆధ్యాత్మిక మార్గాన్వేషణలో మనం ప్రతి దశను అనుభూతి చెందుతాము" అని కూడా బాబూజీ చెప్పారు.

"మనకు తగనిది కల్పించుకున్నంతగా ఒక అంధుడు కూడా కల్పించుకోడు. మన ఇంటిని మాస్టర్ లేని ఇంటిగా తయారుచేసుకున్నాం" –ఒక పర్షియన్ కవి వ్రాసిన దానిని బాబూజీ ఉల్లేఖించారు.

మాస్టర్ (బాబూజీ)పట్ల ప్రేమను పెంచుకోవలసిన ప్రాముఖ్యత ఏమిటో మనకు తెలుసు. వారు దానిని ఈ విధంగా చెప్పారు: "మనం ఎందుకు, ఎలా ప్రేమిస్తున్నామో తెలియనటువంటిదే ప్రేమ." దీనిని మరో విధంగా చెప్పాలంటే, "ఒక దానిని పూర్తిగా కోల్పోవటమే ప్రేమ. దాని ఫలితంగా భక్తి కలుగుతుంది."

"భగవంతుడు అందరికీ అవసరం ఉన్నవాడే, కాని కొద్దిమంది మాత్రమే అందుకు తపిస్తారు. తపన అను దానిలో చిత్తశుద్ధి లేకపోయినట్లయితే మనస్సు సంస్కరించబడదు, అలాగే జీవితంలో రూపాంతరం కూడ సాధ్యపడదు." లక్ష్యం చేరటానికి ఆంతరిక తపన ఎంత ముఖ్యమో ఇది తెలియజేస్తుంది.

"దైవం దేనినీ నిర్వహించదు. ఎవ్వరైతే దైవానికి శరణాగతి చెందారో వారు దేనినైనా నెరవేర్చగలరు. కనుక ఎవ్వరైతే దైవానికి అర్పితమయ్యారో మనం వారి శరణ మాశ్రయించాలి."

## 13

ఈ సహజమార్గం అను దివ్యమార్గంలో మనకు మార్గదర్శనం చేస్తూన్న పూజ్య మాస్టర్ (బాబూజీ) సలహాలను మనం అనుసరించాలి. అలా జరగనట్లయితే ఫలితం పూర్తిగా దక్కదు. ఎందుకంటే, దీనిలో ఎంతమాత్రమైనా వక్రీకరణ జరిగినట్లయితే, అది మన జీవిత లక్ష్యం నుంచి తప్పించి ఎన్నో సమస్యలు సృష్టించవచ్చు. డాక్టర్ కె. సి. వరదాచారిగారు చెప్పిన మాటలు –"మాస్టర్‌కంటె అతి తెలివిగా ఉండటానికి ప్రయత్నించకు" నాకు జ్ఞాపకం వస్తున్నాయి. మాస్టర్ యందు విశ్వాసం, నమ్మకం, మాస్టర్‌పట్ల ప్రేమ, భక్తి, అదే విధంగా అతనిమీదే పూర్తిగా ఆధారపడి ఉండునట్లు అలవాటు చేసుకోవటం వంటివి ఒక్క రోజులో జరిగేవి కావు. మాస్టర్ పరిశోధనాంశాలు ఉన్నటువంటి పుస్తకాలు, వారు వ్రాసినవి చదివినంతమాత్రాన, ఎవ్వరైనా సహజమార్గం ఏమిటో బోధపడిందని అనుకున్నట్లయితే, అది సరైన అభిప్రాయం కాబోదని మాస్టర్ స్వయంగా చెప్పారు. **మాస్టర్ (బాబూజీ) వ్రాసిన వాటిని పలుమార్లు కొంత వ్యవధినిస్తూ చదివినప్పుడు, ప్రతిసారి నూతన అర్థం స్ఫురిస్తుంది అని దాని అనుభూతి చెందిన వారు చెప్పటం జరిగింది.** ఈ రచనలను అర్థం చేసుకొనగలస్థాయి, మన పురోగమనంమీద ఆధారపడి ఉంటుంది. వాటిని అవగాహన చేసుకోవటానికి వారి కటాక్షం కావాలి. ఆ తర్వాత, మనం ఆ స్థితిని పొందనంతవరకు వాటిని పూర్తిగా అర్థం చేసుకున్నట్లు కాదు. కనుక మాస్టర్ యొక్క ఈ రచనలను అర్థంచేసుకోవటం అంటె నిఘంటువు (Dictionary)లో అర్థాలు తెలుసుకొన్నట్లు కాకుండా, ఆ స్థితిని పొంది దాని అనుభూతిని స్వయంగా అనుభవించిన తర్వాతనే తెలుస్తుంది. ఆ విధంగా మనం సామీప్యత, సాలోక్యత మరియు సాయుజ్యతలను ప్రతి దశలోను పొందుతాము. మన పని నిజాయితీగా, ప్రేమ మరియు భక్తితో కూడి ఉన్నపుడు మాత్రమే ఇది సాధ్యపడుతుంది. ఇదే సందర్భంలో మన మానసిక మరియు భౌతిక కార్యకలాపాలు అన్నింటిలోను దైవం యొక్క భావంతో నిలుపుకోవాలి.

"**భక్తి మరియు ప్రేమ** సులభమేనని అనిపించినప్పటికీ, ఒక్కసారిగా వాటిని సాధించటం చాలా కష్టం. నిజమైన భక్తిలో అభిమాన ఛాయలు ఉండవు. విపులీకరణ ఉంటుంది. ప్రారంభ దశల్లో, భక్తుడు తన ప్రేమకు ఆలంబనయైన దానిలో కలిగే అనుభూతిని తెలుసుకొనగలిగినవాడుగా (Conscious) ఉంటాడు కాని ఉన్నతదశల్లో ఆ జ్ఞానం మసకబారిపోతూ, చిట్టచివరి దశలో అది పూర్తిగా లేకుండాపోతుంది. భక్తిలో తారస్థాయిని **పరిపూర్ణ ఆత్మ సమర్పణగా (Total self surrender)** చెప్పవచ్చు. దానిలో ఇంక సమర్పణ యొక్క భావం ఆ మాస్టర్ యొక్క కటాక్షంతో వారివల్లనే తొలగించబడుతుంది."

"**అభ్యాసీకి, తను తలపెట్టిన సాధనలో ఆత్మ సమర్పణకు అత్యంత ప్రాధాన్యత ఉంది. లక్ష్యాన్ని పొందటానికి సులభమైనది, ఖచ్చితమైనది ఏమిటంటే, జీవించి ఉండి, మరణించిన వాని మాదిరిగా (Living dead) నిన్ను నీవు ఆ దైవానికి సమర్పితం కావటమే.** ఈ సమర్పణ భావాన్ని బలవంతంగానో లేక కృత్రిమంగానో కల్పించుకుంటే అది సహజమైనదిగా ఉండదు. మనస్సు మీద ఎటువంటి ఒత్తిడి కల్పించకుండా నీలో దానంతట అదే ఉత్పన్నం కావాలి. ఈ సందర్భంలో తన ఉనికి యొక్క జ్ఞానం నిలిచి ఉంటే అది నిజమైన సమర్పణ కాదు. నీవు నిజంగా స్వయంగా సమర్పితమైపోయినపుడు ఇంక చేయవలసినది ఏం ఉంటుంది? ఏమీ లేదు. కాబట్టి, **ఎవ్వరైనా సరే తన హృదయాన్ని, మాస్టర్ (బాబూజీ)కు ఒక బహుమతిగా సమర్పించినట్లయితే అతనికి ఇంక చేయాల్సింది ఏమీ మిగలదు. ఇది సహజమైన రీతిలో ఆ అంతిమసత్యంలో విలీనమయ్యే స్థితికి చేర్చుతుంది.**"

"అతిసులభంగా హృదయ సమర్పణ జరగాలంటే కేవలం ఇచ్ఛానుసారంగానే జరగాలి. దానికి తోడుగా, ఆ ఇచ్ఛ ఎంత తేలికైనదిగాను, స్వచ్ఛమైనదిగాను ఉంటే, అంతగా దాని పని ప్రభావితమవుతుంది."

అయినా కూడా మాస్టర్ (బాబూజీ) చెప్పిన ఆదేశాన్ని జ్ఞాపకం చేయాల్సి ఉంటుంది. –**"ప్రతిపాదన లేదా సూచన ఎంత సున్నితంగా ఉంటుందో దాని ప్రభావం అంత గొప్పదిగా ఉంటుంది."** దీనిని అర్థం చేసుకోవటం సులభమేకాని ఆ సూచన యొక్క ఫలితాన్ని గుర్తించినపుడే దాని సౌందర్యం ఏమిటో తెలుస్తుంది. దానిని మాటల్లో వర్ణించినదానికంటె అనుభూతి చెందినప్పుడే ప్రశంసించాల్సి ఉంటుంది. "భగవత్ సాక్షాత్కారం ఒక ఆచరణాత్మక చర్య. ఆ ఆచరణను అనుభవం ద్వారా దానిని సాక్షాత్కరింపజేసుకోవటం తప్పనిసరి. అందుచేత **మనం ఆధ్యాత్మిక సాధనను సరియైన పద్ధతిలో ఆచరించాలి. ఆ సరియైన సాధన విధానమే సహజమార్గం.** కనుక ప్రస్తుతం ఉన్న ఈ విధానాన్నే మనం అనుసరిద్దాము. ప్రస్తుతం ఉన్న ఈ విధానం, అతి అరుదైన సందర్భాలలో మాత్రమే ఉంటుంది. కనుక అటువంటి మార్గం, అటువంటి సజీవమైన మాస్టర్ మనకు సులభంగా అందుబాటులో ఉన్నప్పుడే అనుసరిద్దాము. ఇంకా చెప్పాలంటె **ఆ సజీవమైన మాస్టర్ మనల్ని ఆ ఉన్నత పథానికి, అతిసహజమైన మార్గంలో తీసుకువెళ్ళటానికి సంసిద్ధంగా ఉన్నారు."**

## 14

కొన్ని కొన్ని సందర్భాలలో మనకు అతిసమీపంలో ఉన్నవి కూడా మన దృష్టికి రాకపోవటం అసాధారణ విషయమేమీ కాదు. మనం సావధానంగా లేకపోతే, ధ్యానంలో చాలా వాటిని మనం గుర్తించలేకపోతామంటే, అందుకు ఆశ్చర్యపడాల్సింది ఏమీ లేదు. మనం మాస్టర్ (బాబూజీ) యొక్క మార్గదర్శకత్వాన్ని గ్రహించటంలో, సావధానంగాను, సూక్ష్మగ్రాహ్యంగాను ప్రయత్నించడంలేదని దాని అర్థం. అయితే **రోమ్ (నగరం) ఒకే రోజున నిర్మించబడలేదు. అనగా ఏదీ ఒక్క రోజులో సాధించబడదు. అందుకుగాను మన ప్రయత్నం నిజాయితీగాను, సక్రమంగాను ఉండాలి. దానితోపాటు మాస్టర్ (బాబూజీ)పట్ల హృదయ పూర్వకమైన**

**ప్రేమ మరియు భక్తి ఉండాలి.** అప్పుడు మనం మంచి ఫలితాలు పొందగలుగుతాం. ఈ సందర్భంలో కొన్ని సంఘటనలను జ్ఞాపకం చేసుకుందాం.

ఒకానొక సందర్భంలో ప్రిసెప్టర్ **'A'** ప్రిసెప్టర్ **'B'** కి సిట్టింగ్ ఇచ్చాడు. అప్పుడు ప్రిసెప్టర్ **'B'** యొక్క అనుభూతి ఈ విధంగా ఉంది: "ప్రాణాహుతి నాకు శరీరంలోపల సూక్ష్మమైనదిగా తలపించగా దానిని నా శరీరం వెలుపల కూడా ఒక తేలికపాటి తుంపరు జల్లులాగా అనుభవం కావటం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది. నా శరీర (పైభాగంలో) ఉపరితలంమీద ఆ ప్రాణాహుతి యొక్క ప్రభావం, నా సిట్టింగ్ మొదటి మూడవ భాగంలో సుతిమెత్తని వత్తిడిలాగాను, తర్వాత కొద్ది నిమిషాలసేపు మందకొడిగాను, సూక్ష్మంగాను, మళ్ళీ ధ్యానం యొక్క చివరి మూడవ వంతు భాగంలో సుతిమెత్తని ప్రభావం, శరీరం యొక్క తేలికదనం, శరీరం యొక్క వెలుపలి సంగతి తెలియనదిగాను అనుభూతమయ్యాయి."

**'A' యొక్క అనుభవం:** 'B'కు సిట్టింగ్ ఇస్తున్నపుడు, "మాస్టర్ యొక్క ఉనికి మరియు ప్రాణాహుతి యొక్క ఉనికి కూడా చుట్టూరా ఉంది."

**సిస్టర్ కస్తూరిగారి వ్యాఖ్య:** "ఇప్పుడు పూజ్య మాస్టర్ **'B'**లో సూక్ష్మరూపంలో జీవించ నారంభించినట్లుగా ఉంది. **'A'** కు సంబంధించి – **'A'** ఆ సమయమంతా మాస్టర్‌లో లయమై ఉన్నాడు."

**'X'** అను ప్రిసెప్టర్, మాస్టర్‌కు తన నెలవారీ రిపోర్టులు పంపించటంలేదని చెప్పినపుడు, వెంటనే అతడు తను రిపోర్టు చేయవలసింది ఏమీ లేదు అన్నాడు. మన లక్ష్యాన్ని మన దృష్టిలో నిలుపుకున్నంత మాత్రాన దానిని మనం ఒకటి రెండు రోజుల్లో పొందగలమని చెప్పటానికి వీలులేదు. మనం మాస్టర్‌లో స్వయంగా మునిగి ఉండాలని చెప్పటమంటే, అది కూడా ఒకటి రెండు రోజుల్లో పూర్తయిపోతుందని కాదు. ఒకవేళ అలా జరిగినప్పటికి దానిని దాటటానికి మరొక అడ్డంకి ఉంది – అనగా అస్థిత్వం (Identity) లేకుండా పోవాలి. అలాగే, మనల్ని మనం ప్రతిరోజూ నిర్మలీకరణ చేసుకుంటాము. ప్రిసెప్టర్లు మరియు మాస్టర్ వద్దకు మనం వెళ్తూ ఉంటే వారు కూడా నిర్మలీకరిస్తారు. అది కూడా ఒకటి రెండు రోజుల్లో పూర్తయ్యేది కాదు. అయినా కూడా, మన ప్రయత్నాలన్నీ నిజాయితీతోను, క్రమబద్ధంగాను, ప్రేమ భక్తియుతమైన హృదయంతోను జరిపినట్లయితే ఫలితాలు సమయానుకూలంగా మన దృష్టికి వస్తాయి. ఇప్పుడు మళ్ళీ ప్రిసెప్టర్ **'X'** విషయానికి వస్తే, బాగా సహకరించిన అతడు ఒక నెల రోజుల్లో ఇలా వ్రాశాడు: "ఒక అభ్యాసీ యొక్క స్థితిని 'నేను' పరిశీలించటానికి ప్రయత్నించినపుడు నేను గమనించినది ఏమిటంటే, అది నన్ను తప్పించుకున్నట్లుగాను, నేను అక్కడ లేకుండా ప్రయత్నించినపుడు కొన్నిసార్లు ఒక విధమైన సూచన దృష్టికి వచ్చింది." ఆ తర్వాత అదే ప్రిసెప్టర్ తదుపరి మాసంలో – "ప్రస్తుత వారాంతపు సత్సంగ్‌లలో, వాతావరణమంతా బాగా ఛార్జి అయ్యి, అభ్యాసుల్లో చాలామంది దానికి సాక్షీభూతులయ్యారు. ప్రతి వ్యక్తిగత సిట్టింగ్ ద్వారా, ప్రతి అభ్యాసీ తన స్థితి సూక్ష్మీకరించబడినట్లుగా అనుభూతి చెందటంవలన, అతని గత సందేహాలన్నీ నివృత్తి అయ్యాయి. దాని ఫలితంగా వారిలో విశ్వాసం, భక్తి అచంచలంగా అయ్యాయి. వ్యక్తిగత సిట్టింగ్‌ల సమయంలో కొన్ని సందర్భాలలో నిప్పులు 5 – 10 నిమిషాలసేపు చెలరేగినట్లుగాను, దాని తరువాత వ్యవస్థ అంతా క్రమంగా కాంతివంతమయ్యినట్లుగాను నేను గమనించాను" అని వ్రాశాడు.

ఆ విధంగా– "అక్కడ నీవు నా సహాయం గ్రహిస్తావు" అని మాస్టర్ చెప్పిన మాటలు మన జ్ఞాపకానికి వస్తాయి. మరి అది ఎప్పుడు? అది 'నీవు' అక్కడ లేనప్పుడు మాత్రమే. ఆ విధంగా మన ఆధ్యాత్మికత విషయంలోను, ప్రాపంచిక విషయాలలోను వారి రక్షణలో ప్రతి దశలోను సంరక్షింపబడుతూనే వారి మార్గదర్శకత్వంలో కొనసాగుతాము.

సిస్టర్ (కస్తూరి) యొక్క ఒక ఉత్తరంలో వ్రాసింది ఏమిటంటే– "మన ఆది గురువు (Grand Master) మన మాస్టర్‌కు మండలాలు, గ్రంథులు పరిచయం లేకుండానే అన్నీ ఇచ్చారు. పూజ్యులైన బాబూజీ, నన్ను అనుగ్రహించిన మీదట వాటి పరిశోధన చేశారు. మన ప్రియతమ మాస్టర్‌లో మన 'లయ' చెందాలను కోర్కె మాత్రమే కలిగి ఉండాలి – వారి కటాక్షంతో జీవితపు అత్యంత ఉన్నత లక్ష్యాన్ని పొందటానికే అన్నట్లుగా మన అభ్యాసం ఉండాలి– అది 'లయ' లేదా మాస్టర్‌లో లీనమైపోవటం అవుతుంది. ప్రత్యేకంగా ఏదో ఒక దాని కోసం నీవు తపన చెందినట్లయితే దాని పరిధి పరిమితంగా ఉండి మానసంలో ఒక సంకుచితత్వం ఏర్పడుతుంది. కనుక మనం వారిలో 'లయ' కావటం గురించే ఆలోచించాలి. ఆ విధంగా జరిగినట్లయితే మనల్ని విముక్తులుగా చేయటానికి అన్ని హద్దుల్ని దాటించి వేస్తారు."

# 15

ప్రాపంచిక విషయాలలో, "మేము బాగా కృషి చేశాం; **'X'** (అనగా ఫలానావారు)ను అనుకూలింప జేసుకోగలిగి, మాకు అనుకూలంగా పని జరిగేటట్లు చేసుకున్నాం" అని గాని లేదా **'X'** (ఫలానా) పదవోన్నతికి మేమే కారకులం; ఇప్పుడు అతడు జీవితంలో బాగా చలామణి అవుతున్నాడు" అనికానీ, లేదంటే "నేను దీనిని కనిపెట్టాను" అని కానీ, లేదా "నేను దీనిని ఆవిష్కరించాను" అనికానీ, లేదా "నేను అతనికి వైద్యంచేసి, ఇతర వైద్యులవల్ల కానటువంటి చికిత్సతో అతడిని ఆరోగ్యవంతునిగా చేశాను" అనికానీ, "నా శిక్షణ మూలంగా అతడు విశ్వవిద్యాలయంలో అధిక మార్కులు సాధించాడు" అనిగాని, ఇంకా అనేక రకాలుగా డాంబికాలు తరచుగా ఇతరులు చెప్పటం వింటూ ఉంటాం. దైవేచ్ఛను మరచిపోయాం. సేవకు అంకితం కావటం విస్మరించి, పనిని – బాధ్యతను బాధ్యతగా, ఎటువంటి ఫలితాన్ని ఆశించకుండా చేయటం (Duty for duty's sake, without anticipating the fruits thereof) కూడా ఆలోచనలోకి రానివ్వటంలేదు.

అదే విధంగా సహజమార్గంలో కూడ, అభ్యాసులు ఎవరైనా ఈ విధంగా చెప్పవచ్చు: "ఉదయం, సాయంత్రం ప్రతి సిట్టింగ్‌లోను అద్భుతమైన మార్పు కనిపించింది" అనిగానీ, "మాస్టర్‌లో నేను లయ అవస్థను పొందాను" అనిగానీ, (ఒక గ్రంథి స్థానంలో లయ అవస్థ కలగటానికి, అలాగే మాస్టర్‌లో లయ అవస్థ కలగటానికి మధ్య చాలా భేదం ఉందని గ్రహించాలి), వైభవోపేతమైన వలయాల గురించిగానీ" – ఈ విధంగా అనేకమైనవి చెప్పటం పాక్షికంగా గాని, పూర్తిగా గాని అతిశయాలే. ఒక్కొక్కసారి అది నిజం కూడా కావచ్చు. ప్రాపంచికంగా కాని, ఆధ్యాత్మికంగా కానీ ఈ సాధించటం అనేది ఏమిటి? నీతివంతం మరియు పవిత్రం అయిన మార్గాన్ని అనుసరిస్తూ, మాస్టర్ మీదే పూర్తిగా ఆధారపడి ఉంటూ, సహజసిద్ధమైన రీతిలో అనుబంధం పెంచుకోకుండా వ్యవహరిస్తూ, చిత్తశుద్ధితో ఎవ్వరైతే ప్రవర్తిస్తారో, అటువంటివారు

ఎవ్వరైనా తమ సాధనా ఫలితంగా ప్రతిఫలం దక్కిందని తప్పక అనుభూతి చెందవచ్చు. **"వారి అనుజ్ఞ లేకుండా ఒక్క గడ్డిపోచ కూడా కదలదు"** అని మనకు తెలుసు. అటువంటప్పుడు ఈ ఫలప్రాప్తి ఎక్కడ నుంచి వస్తుంది? ఇది స్వప్రయోజనం, గర్వం, లెక్కలేనితనం మరియు అహంభావంగా పరిగణించబడదా? "నీవు ఒక పని చేస్తూ, దానిని నీవు చేస్తున్నావు అను భావం కలిగి ఉన్నంతవరకు అది సరియైన పద్ధతి కాదు గదా! నీవు ఆత్మ సమర్పణ స్థాయికి దూరంగా ఉన్నట్లే, ఎందుకంటే నీ అహం అను భావం అక్కడ నిలిచి ఉంది కనుక. సమర్పణ అనేది అహం భావం యొక్క చైతన్యం లేనిదిగా (Free from conscious idea of ego) ఉంటుంది. ముందు ఆలోచన కాని, తర్వాత ఆలోచన కాని లేకుండా గమనానికి తగినట్లుగా ప్రతిదీ దానంతట అదే జరిగిపోతుంది."

"నీ లోపల వెదుక్కుంటే మాస్టర్‌ను దానిలోనే చూడగలవు (Seek in you, you will find Master there). అది ఎప్పుడు? **నీవు** అంటూ అక్కడ లేనప్పుడు మాత్రమే." కనుక ('I') 'నేను' లేకపోయాక 'నాయొక్క' సాధనాఫలం ఏమిటి? ఇంకొక విధంగా చెప్పాలంటే, 'నేను' అక్కడ లేనప్పుడు, 'నా యొక్క' ప్రాప్తం (achievement) అక్కడ ఎలా ఉంటుంది? ఎంతమేరకు ('I') 'నేను' అనగా 'అహం' కనుమరుగైపోతుందో ఆ మేరకు (He) 'వారు' మనలో ఆక్రమిస్తారు. ఈ ఆధ్యాత్మిక మార్గంలో మన పరిణామం కొరకు 'వారు' చేస్తున్న కృషి ఇది, కనుక ఈ అత్యుత్తమమైన సహాయానికి మన మందరం కృతజ్ఞులమై ఉండటానికి ప్రయత్నించుదాం. ఆ విధంగా 'వారు' వ్యాపిస్తారు. ఈ చిన్న విషయానికి మనం అంధులంగా వ్యవహరించకూడదు. 'వారి' **అభీష్టాన్ని** శిరసావహించి మన అయోగ్యతను నివేదించుకున్నట్లయితే మన మార్గం సులభమవుతుంది.

**"అన్నీ పోగొట్టుకున్నవారమై, అన్నీ పొందేవారం అవుతాము"**

మాస్టర్ మనపట్ల సదా దయతో ఉండుగాక!

## 16

**క్రీస్తు ప్రభువుకు చాలామంది శిష్యులు ఉండేవారని, చిట్టచివరకు పన్నెండు మంది మాత్రమే తోడు నిలిచారని విని ఉన్నాము. ఈ పన్నెండు మందిలో నుంచి పది మంది, ఇతరులతో కలిసి అతడి శిలువకు కారణభూతులయ్యారు. అతనికి ఇదంతా తెలిసి కూడా, ఈ భౌతిక ప్రపంచాన్ని వదలివెళ్ళే ముందు తన శిష్యులను శిక్షించవలదని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ "వారికి ఏమీ తెలియదు" అని వేడుకున్నాడు. వారికి తెలియకపోయింది ఏమిటి? ఈ అకృత్యానికి బాధ్యులు ఎవరు? వాస్తవాలకు వారు అంధులుగా ఎందుకు అయ్యారు? వారి సంస్కారాలే వారి అంధత్వానికి కారణమేకాక ఇంకా మరికొన్ని సంస్కారాలు తోడయ్యాయి.**

ఇంకా చెప్పాలంటే, మనం కోరిన విధంగా పనులు జరగనప్పుడు నిరాశ చెంది, దేవుడు దయ చూపలేదు అని అంటాము. "కష్టాలు ఒక్కటిగా రావు." దీనిని ఆధారంగా చేసుకొని నిత్యజీవితంలో ఎన్నో సందర్భాలు వింటాం, చూస్తాం. అనారోగ్యంపాలుకావటం, ఆస్తి కోల్పోవటం, సన్నిహితులైన వారి ప్రాణాలు పోవటం – వంటి అపజయాలు, నిరాశా నిస్పృహలు కలగటం సహజమే. ఈ కష్ట నష్టాలకు కారణం

దేవుడు అని భావిస్తారు. ఇటువంటి పరిస్థితుల్లో ఏ వ్యక్తి మనస్సుకయినా – దైవం తనపట్ల నిర్దయుడు అని ప్రతికూల భావం కలుగుతుంది. అతడు అదే స్థాయిలో ఉంటే, అదే విధంగా అనిపిస్తుంది. అలా కాకుండా అతడు విశాలమైన మనస్సుతో, ఆ బాధల్ని అధిగమించిపోవాలనే ప్రయత్నంతో, తన లక్ష్యం భగవంతునిలో ఐక్యం కావటంతప్ప మరింకేదికాదని ఆలోచన చేసినట్లయితే, ఈ కష్టాలు, నష్టాలు మామూలుగా జరిగిపోయేవే అని అనిపిస్తుంది. ఇవి అన్నీ భౌతిక విషయాలు మార్పుకు గురవుతూ ఉంటాయి, అవి మన సంస్కారాలనుబట్టి, బంధనాలనుబట్టి ఉంటాయి. అలా కాకుండా మన భౌతిక మరియు మానసిక చర్యలన్నింటిలోను ఆ మార్పులేని దానితో సంబంధం కల్పించుకొని ఉంటూ, ధ్యేయాన్ని దృష్టిలో నిలుపుకుంటే అన్నీ సజావుగా జరిగిపోతూ ఉంటాయి. అప్పుడు మనం సమతుల్యస్థితిలో జీవిస్తాం. ఆ **సమతుల్యస్థితి ఎటువంటిదంటే, ప్రతిదీ మనం మంచికే అన్నట్లుగాను, పనిని ఒక బాధ్యతగా మాత్రమే చేయటం, అంతా దైవదత్తంగానే భావించటం వంటిది. అప్పుడు మనంలోని 'నేను' అనే దానిని, స్వంత నిశ్చయాన్ని, స్వంత కోరికల స్వభావాన్ని ఇంకా అహంను విడిచిపెట్టి ఆ భగవంతుని మీదే ఆధారపడి జీవిస్తాం.**

**"సంపూర్ణ విజయం సాధించటానికి అహం తొలగించుకోవటం ఒక్కటే మార్గం. అలా చేయటానికే ఎవ్వరైనా కట్టుబడి ఉండాలి. అయితే ప్రేమ, భక్తి అనేవి ముఖ్యావసరాలు. ఎవ్వరైతే తన అహంను కరిగించివేసుకుంటాడో అతడు శాశ్వతమైన ఉనికిమీద ఆశ్రయం పొందుతాడు. అదే నిజమైన జీవితం మరియు జీవిత లక్ష్యం కూడా అదే. ఇది మాస్టర్ జీవితకాలంలో చాలా సులభంగా సాధ్యపడుతుంది. ఎందుకంటే, వారి జీవితకాలంలో శక్తి నిరంతరాయంగా ప్రవహిస్తూనే ఉంటుంది. ఆ తర్వాత, ప్రతి కీటకం స్వయంగా ఆరిపోయిన అగ్నిజ్వాలలో ఆహుతి కావటం సాధ్యంకాదని వారు చెప్పారు."**

**"జీవితాంతం తాము పొందవలసిన దాని కోసం, తమ ఆలోచన ద్వారాను, సాధన ద్వారాను జనం పాటుపడుతూనే ఉంటారు. జీవితంలో అదే వారి ముఖ్య సాధనగా అవుతుంది.** ఆటంకాలు, అపజయాలు నిరుత్సాహాన్ని కల్పించి వారి ఆశయాన్ని భంగపరుస్తాయి. ఎవ్వరికైనా సరే తన వక్రీకరణ స్వభావమే అతని క్రోధానికి అసలైన కారణంగా ఉంటుంది. దానితో పెనవేసుకున్న అతని మంకుపట్టు అతని తీర్పు మీద ప్రభావం చూపుతుంది. మంచి చెడుల మధ్య తారతమ్యం తెలియకుండాపోయి, అతడు తన భావోద్వేగానికి మాత్రమే కట్టుబడిపోయి ఉంటాడుకాని, ఇతరుల అభిప్రాయాలకు తావివ్వడు. ఆధ్యాత్మిక మార్గంలో నిశ్చయంగా ఇదొక గుదిబండ లాంటిది. ఆధ్యాత్మిక మార్గంలో ప్రయాణించే వారికి ఎవ్వరికైనా సాధ్యమైనంతవరకు సున్నితమైన మనస్సు, ధర్మబద్ధత ఉండాలి. అతడి మనోభావాల భారం నుంచి కూడ అతడు విముక్తుడుగా ఉండాలి. దృఢ నిశ్చయానికి వెనుక ఉన్న ఈ దివ్య రహస్యాన్ని నేడు మీకు వెల్లడిస్తున్నాను. ఈ విషయంలో, లోపల గూడుకట్టుకొని ఉన్న ఆలోచనలు ఏదో విధంగా పనిచేస్తూ ఉంటాయి. ఈ విధంగా **సద్భావస్థితిలో శాశ్వతంగా నిలవగలిగితే ఒక ఉన్నత స్థాయిని పొందినట్లే."**

ఈ విధంగా మనం సహజమార్గంలో "తెలియదు" నుంచి "తెలియును" (దైవ ప్రత్యక్షత) వరకు, అటుపైన "తెలియదు" (అనగా జ్ఞానరహితం కావటం) వరకు పయనిస్తాం.

# 17

**చిన్న విషయాలు కూడా గొప్పవిగా ఉంటాయి. మన బాల్యం నుంచి కూడా సత్యమే జయము అని, మనం ఎప్పుడూ సత్యమే పలకాలి అని బోధించపడ్డాయి. "అబద్ధమాడరాదు" అని చెప్పకుండా "సదా సత్యమే పలుకుము" అని మాస్టర్ సలహా నిచ్చారు.** ఎందుకు? ఆలోచనలు అనేవి చాలా ప్రభావంతంగా ఉంటాయి. అవి పరిమితస్థాయి నుంచి అపరిమిత స్థాయికి ఎదుగుతాయి. అవి అలా ఎదిగి వాతావరణంలో సుడులు తిరుగుతూ ఉంటాయి. వాటి పరిణామాలు (ఫలితాలు) వాటికి ఉంటాయి. అందుచేత **ఎప్పుడూ అనుకూల భాషతోనే (Positive language) మాట్లాడాలి. "నేను అబద్ధాలాడకూడదు" అని చెప్పటానికి బదులు "నేను నిజమే పలకాలి" అని చెప్పాలి.** "పవిత్రమైన ఆలోచనలు కలిగి ఉండటమే గొప్ప త్యాగం" – అవుతుంది. ఎందుకంటే, దురాలోచనలు, అనుచిత ప్రవర్తన, అసాంఘికమైన మాటలు వంటివి మన సంస్కారాలకు తోడవుతాయి. "చెవులు మంచి మాటలే వినాలి, కళ్ళు పవిత్రమైనది, మంచిది అయిన దానినే చూడగలగాలి, హృదయం నైతికమైన దానివైపుగానే మొగ్గు చూపాలి."

"మన వినాశనాన్ని మనమే కల్పించుకున్నాం; దైవ సామ్రాజ్యానికి దూరాతి దూరంగా మనల్ని మనమే అంధకార కూపంలోకి నెట్టివేసుకున్నాం; మనలో మనమే కల్లోలం సృష్టించుకున్నాం; ఇదంతా మన తప్పుడు మరియు అవినీతికరమైన ఆలోచనలతో పెనవేసుకున్నదే. ఇప్పుడు మనం మన అథోముఖ ప్రయాణం నుంచి మనం దిగివచ్చిన స్థితికి తిరిగి వెళ్ళాలని అనుకుంటున్నాం."

ఈ అనవసరమైన విషయాలను ఛేదించుకుని, ""ఈ జీవితాన్ని మనం తప్పకుండా దక్కించుకుంటాం. దానిని పూర్తిగా వినియోగించుకుందాం" అని నిశ్చయించుకోవటానికి ఇప్పటికే కాలాతీతమైంది. "ఆధ్యాత్మికత అనేది వ్యక్తిగతమైనదిగా ఉద్దేశించబడింది. ప్రతి ఒక్కరూ మిషన్‌ను మరియు మాస్టర్‌ను సేవించటం ద్వారా ఈ ఆధ్యాత్మికతను పొందటానికి వ్యక్తిగతంగానే పాటుపడాలి."

'మనం పవిత్రత నుంచి ఆవిర్భవించాం. మనకు ఈ ఉనికి కలగటానికి కారణమైన ఆ పవిత్ర ప్రవాహం కూడ ఆ పవిత్ర మూలం నుంచే ఆవిర్భవించాయి. ఆ కారణంచేత పవిత్రత అను భావం మనలో ఎప్పటికీ నెలకొని ఉంటుంది. ఎటువంటి అపవిత్రత కూడా వాటిలోకి చొరపడలేదు. కనీసం కాలగతంగా కలిగే వినాశనాలు కూడా వాటికి ఏ విధంగాను విఘాతం కలిగించలేవు."

"మీ అంతట మీరు అల్లుకున్న సంస్కారాల వలయాన్ని ఛేదించుకుని, ప్రకృతి యొక్క పరమ స్వచ్ఛమైన ఆ శక్తిని మీ స్వంతం చేసుకోవటానికి ప్రయత్నించమని నేను మిమ్మల్ని సాదరంగా కోరుతున్నాను."

**"అయిష్టత ఒక దురాలోచన; ఒక ప్రతికూల అనుబంధం. దానిని పూర్తిగా తొలగించుకోవాలి. దానిని పెరికివేసినట్లయితే అక్కడ ప్రేమ చోటు చేసుకుంటుంది. విషయాలను తప్పు దృష్టితో అంచనా వేయకూడదు."**

"ప్రతి ఒక్కరూ 'నా మిషన్', 'నా మాస్టర్' అను భావం కలిగి ఉండాలి. దీనివలన పురోగమనం వేగవంతమవుతుంది."

**"మన వ్యవస్థ (శారీరక) అంతా శూన్యంగా చేయబడాలి. గాలిలో ప్రయాణం భౌతికపరమైనది. శూన్యంలో చేసే ప్రయాణం ఆధ్యాత్మికపరమైనది."**

"నీవు సత్యత్వంలో ఇమిడి ఉన్నప్పుడు, నీ ఆలోచన సరైనదిగా ఉంటుంది." అని గ్రహించాలి.

"మీ హృదయం యొక్క గూటిలో నాకు స్థానమిస్తే నేను ఆ దివ్య నివాసాన్ని జ్ఞాపకం చేస్తూ ఉంటాను."

"ఎవ్వరినైనా సరే పూర్తిగా నిర్మలీకరించకుండా రూపాంతరీకరణ చేయటం సాధ్యపడదు."

**"దైవం నీలోనే ఉన్నాడు. కాని నీవు అతనిలో లేవు."**

"ఎవ్వరైనాగాని 'అతడి'ని 'మాస్టర్'గా అంగీకరించినప్పుడు, తెలియక చేసిన తప్పులకుగాని, సిద్ధాంతానికి వ్యతిరేకంగా చేసిన వాటికిగాని తాను అపరాధియని భావించినప్పుడు అతడు ఆ మాస్టర్ ముందు క్షమించమని సాగిలపడవచ్చు."

# 18

లక్నోలో షుమారు మూడు వారాలపాటు ఆదుర్దాతో కాలం గడిచిన తర్వాత ఢిల్లీలో ఆరోగ్యంలో మెరుగుదల కనిపించినందున కొంత ఉపశమనం కలిగింది. ఈ వయస్సులో 'వారు' ఎక్కువకాలం, బాధ ననుభవించటం చాలా విచారకరం. ఢిల్లీలో 'వారి'కి సాధ్యమైనంతవరకు సకల సౌకర్యాలు కల్పించి, తగిన వైద్య సేవలు సమకూర్చటానికి మానవ ప్రయత్నాలు జరిగాయి. **ఈ దివ్యపురుషునికి ఈ బాధలన్నింటికి కారణం ఏమిటి? దీని కంతటికీ మనమే కారణమని చెప్పక తప్పదు.**

ఆహారం, దుస్తులు, విద్య, వాళ్ళ జీవితాన్ని పవిత్రవంతంగాను, భగవంతుని మీదే విశ్వాసం కలిగి ఉండే విధంగాను చేయటం వంటివి --భగవంతుడు నిర్దేశించిన ఒక బాధ్యతగా తల్లిదండ్రులు వారి పిల్లలపట్ల ప్రేమాభిమానాలతో వారి అభివృద్ధి కోసం పాటుపడటం మనందరికీ తెలిసిన విషయమే. **పిల్లలు పెద్దవాళ్ళయ్యాక, తమకు చేసిన మార్గదర్శకత్వానికి, సహాయానికి తల్లిదండ్రులపట్ల కృతజ్ఞత కలిగి ఉంటే అది మంచిదే. అలా కాకుండా, తల్లిదండ్రులు వారి బాగుకోసం చేసిన త్యాగం, కల్పించిన రక్షణ ఆ పిల్లలు గుర్తించకపోయినపుడుగాని, కృతజ్ఞతతో దానికి తగ్గట్లుగా వారు వ్యవహరించకపోయినప్పుడు గాని, అల్పమైన ప్రాపంచిక విషయాల గురించి వారిలో వారు తగవులాడుకుంటున్నపుడుగాని, అసూయ, ద్వేషం, అత్యాశ వంటివి వాళ్ళ మనస్సుల్లో నాటుకున్నపుడుగాని సహజంగానే తల్లిదండ్రులు, తమ కృషి అంతా నిష్ఫలమైందని, తమ బిడ్డల నిరాదరణకు గురికావటమే కాకుండా, తమ ఉనికి అనవసరమని భావిస్తున్న తరుణంలోను, నిరాశా నిస్పృహలకు గురికావటం జరుగుతుంది.**

మన ఆధ్యాత్మిక ఉన్నతికొరకు మన పూజ్య మాస్టర్ ఎటువంటి కృషి, త్యాగం చేశారు అను విషయాన్ని మనం సమీక్షించుకున్నపుడు, దానిని గ్రహించుకుని, అదే సమయంలో మన తప్పుల్ని సరిదిద్దుకోవటం, ప్రవర్తనను మార్చుకోవటం, భవిషత్‌లో మళ్ళీ అటువంటివి చేయకుండా ఉంటూ, మరెప్పుడూ వారి మనస్సును నొప్పించే పనులు చేయకుండా ఉండాలి. బాబూజీపట్ల మనం చూపిన కృతఘ్నత మరియు సేవ చేయకపోవటం వాటికి లాలాజీ కోపగించుకోనట్లుగా మనం జాగ్రత్త వహించుదాం.

క్లుప్తంగా చెప్పాలంటే, దీనిని ఒక గుణపాఠంగా తీసుకుని, **లాలాజీకి ఒక (అభ్యర్థన) విన్నపంగా తెలుపుకుందాం. మేము వారిని (బాబూజీని) ఒక దివ్యపురుషునిగా స్వీకరిస్తాము అనీ, మేం చేసిన తప్పులకు మమ్మల్ని క్షమించమని వారిని (బాబూజీని) వేడుకుంటామని తెలుపుతూ, శ్రీ బాబూజీని మన మధ్య దీర్ఘకాలం నిలపమనీ, శీఘ్రంగా వారు ఆరోగ్యవంతులయ్యేటట్లుగా అనుగ్రహించమని లాలాజీకి విన్నవించుకుందాం.**

కనుక, మనం ప్రతివారంలో రెండుసార్లు దృఢ సంకల్పంతో సత్సంగ్‌లో పై విధంగా ప్రార్థన చేయాలని చెప్పటం జరిగింది. సెంటర్లలో అభ్యాసులు వ్యక్తగత సిట్టింగ్‌లకుగాని, చిన్న బ్యాచ్‌లుగా సిట్టింగ్‌లకుగాని వచ్చినప్పుడు – సిట్టింగ్‌ను రద్దుచేసి, మాస్టర్ పూర్తిగా కోలుకునేంతవరకు ప్రార్థన మాత్రమే చేయాలి. **'వారి' అనారోగ్యాన్ని లక్ష్యపెట్టకుండా, మామూలుగాకంటె ఇంకా ఎక్కువస్థాయిలో మాస్టర్ ప్రాణాహుతి ప్రవహిస్తోంది కనుక అభ్యాసులందరు సెంటర్‌లో కాకుండా ఇంటివద్దనే ధ్యానం చేసుకోవాలి.**

**ఈ విషయంలో మీ ప్రేమాభిమానాలు మరియు సహకారం అభ్యర్థిస్తున్నాం.**

# 19

పూజ్య మాస్టర్‌గారు 10.11.1982 నుంచి క్రమంగా కోలుకుంటున్నారని తెలియజేస్తున్నాం. 'వారి' ఆరోగ్యం కొరకు, సుఖంకోసం మరియు దీర్ఘాయువుకొరకు మనం ప్రార్థన కొనసాగిస్తూ ఉందాం.

ఈ పరిస్థితుల్లో, మనం మన అసభ్య ప్రవర్తనను, అపోహలను విడనాడి, వ్యక్తిగత ప్రాధ్యాన్యతను ప్రక్కనపెట్టి, 'వారు' ఆశించిన విధంగా వారు నిర్దేశించిన నియమావళిని సక్రమంగా మనం ఆచరించవలసి ఉంటుంది. ఇదంతా మనం దోషులం అని చెప్పటానికి కాదు. **మనం గతాన్ని మరచి భవిష్యత్తు గురించి ఆలోచించాలి.** "నిద్రకు ఉపక్రమించే ముందు, భగవంతుని ఉనికిని అనుభూతి చెందుతూ, చేసిన తప్పులకు పశ్చాత్తాపం చెందాలి. సవినయంగా క్షమాపణ కోరుకుంటూ, మళ్ళీ అటువంటి తప్పులు చేయకుండునట్లుగా నిశ్చయించుకోవాలి." (ఆదేశం – 10) –దీనిని ఆచరించాలి. మనం వారిని బాధకు గురిచేశాం. ఇకముందు ఆ విధంగా జరగకుండా చూద్దాం. సర్వశక్తులతోను సమకూర్చబడి మానవరూపంలో ఉన్న దివ్యపురుషుడు 'వారు'. ప్రకృతికి సంబంధించిన తన బాధ్యతలను ప్రక్కనపెట్టి మానవాతీతమైన దివ్యత్వానికి మనల్ని మలచటానికే వచ్చిన దివ్యపురుషుడు 'వారు'. మనం లబ్ధి పొందటానికి ఈ నిరుపమానమైన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుందాం. అందుకు కావలసిన కోరిక, సహకారం మనలో ఉండాలి. 'వారి'పట్ల మనం ఎటువంటి దాపరికము లేకుండా ఉండాలి. 'వారు' మనకు చేసిన మేలుకు కృతజ్ఞులమై ఉండాలి. మనం స్వయంగా నిర్మలీకరించుకుందాం. మన పవిత్రతకు, ఉన్నతికి మన సంస్కారాలు బంధనాలు కాకుండా జాగ్రత్త వహించుదాం.

"ఒక తల్లి, ప్రేమాభిమానాలకు ప్రతిరూపం. ఒక్క తల్లి మాత్రమే తన కొడుకు తనకు కలిగించిన బాధలను, ఆందోళనను సహనంతో భరించి, ఇంకను అతనికి సుఖసౌఖ్యాలు సమకూర్చాలని ఆలోచిస్తూ ఉంటుంది. ఒక అభ్యాసికి ఆధ్యాత్మిక తల్లివంటి మాస్టర్ లేదా గురువు యొక్క పాత్ర కూడా అటువంటిదే. మాస్టర్ తన పవిత్రస్థితిలో, వాతావరణమంతా అహంభావంతోను, ఈర్ష్యాద్వేషాలతోను, దురాశ మరియు

స్వార్థంతోను కూడి ఉన్నప్పుడు చాలా అసంతృప్తితో బాధపడతారు. దానికి **పరిష్కార మార్గం ఏమిటంటే, వారి సంతృప్తికొరకు వాతావరణాన్ని నిర్మలీకరించి దానిని నిర్మలంగా కొనసాగించాలి. కనుక మనం వారి ఆరోగ్యాన్ని, సంతోషాన్ని మరియు దీర్ఘాయువును కాంక్షిస్తున్నవారమై ఉంటే, మనం తప్పనిసరిగా మన ప్రవర్తన మార్చుకుని, త్రికరణశుద్ధిగా అనగా మనసా, వాచా, కర్మణా తదనుగుణంగా పవిత్రతను సంతరించుకోవాలి.**

## 20

**"ధ్యాన సమయంలో చాలా ఆలోచనలు చొచ్చుకువస్తూ ఉంటాయి అని చాలామంది జనులు (అభ్యాసులు) ఆరోపిస్తూ ఉంటారు. వారు తమ మనస్సును ఒక నిశ్చల స్థితికి తీసుకురాకపోయినట్లయితే తమ సాధనలో విజయం సాధించలేనట్లుగా వారు భావిస్తూ ఉంటారు. అది వాస్తవం కాదు. మనం సాధన చేసేది ధ్యానం కోసమేగాని మానసిక ఏకాగ్రత కోసం కాదు. ఆ ధ్యాన సమయంలో కలుగునట్టి ఇతర ఆలోచనలను పట్టించుకోకుండా ధ్యానం కొనసాగించాలి.** ఆ ఆలోచనా ప్రవాహానికి కారణం మన చేతనా మనస్సు యొక్క ప్రక్రియ మాత్రమే; దానికి విరామమంటూ ఉండదు. మన చేతనా మనస్సు (Conscious mind) అనేక ఆలోచనలను కల్పించుకుని వాటి చుట్టూ పరిభ్రమిస్తున్నప్పటికీ మన సుప్తచేతనా మనస్సుతో (Sub-conscious mind) మన ధ్యానంలోనే నిమగ్నమై ఉంటాము. కనుక మనం ఏ విధంగాను కోల్పోయేది ఏమీ ఉండదు. కాలక్రమాన, తగిన సాధన ద్వారా, మన చేతనా మనస్సు కూడా మార్పుచెంది మన సుప్తచేతనా మనస్సుకు అనుకూలంగా పనిచేయ నారంభిస్తుంది. దాని ఫలితంగా గాఢమైన మౌనస్థితి, తిరుగులేనటువంటిది మనకు ప్రాప్తమవుతుంది."

"అభ్యాసికి మేలు చేకూర్చి పురోగమింపజేసే సంకల్పం నిస్సందేహంగా మాస్టర్ యొక్క హృదయంలో ముందు పీటీలోనే ఉంది. దానికోసం వారు స్వయంగా శ్రమిస్తున్నారు కనుక మనం ఏమీ చేయకుండా, సోమరితనంతో మన బాధ్యత కూడా వారిమీదనే భారం వేయటంగా భావించకూడదు. కనుక మనం మన బాధ్యతగా, 'వారి'కి అనవసరమైన శ్రమను మన మూలంగా కల్పించకుండా ఉండటానికి మన తరఫున విశ్వప్రయత్నం చేయాలి. మన ఉన్నతికి మనమే శ్రమిస్తూ ఎట్టి పరిస్థితుల్లోనూ మన బాధ్యతను విస్మరించకూడదు."

"సత్యత్వంపట్ల విశ్వాసం, సాక్షాత్కారం కొరకు నీవు ఎంచుకున్న ఉత్తమ విధానం మీద విశ్వాసం, నీవు ఆత్మ నివేదన చేసుకున్న యోగ్యుడైన మాస్టర్‌మీద విశ్వాసం – నీవు నిజంగా విజయం సాధించాలనుకుంటె వాటినే ప్రధానంగా ఎంపిక చేసుకుని నీ ఆధ్యాత్మిక భవనానికి గట్టి పునాదులు నిర్మించుకోవలసి ఉంటుంది. నిన్ను చుట్టుముట్టునటువంటి దుష్టశక్తు లన్నింటినీ తరిమికొట్టటానికి బలీయమైన ఆంతరికశక్తి నీలో ఏర్పడుతుంది. నీవు ఎప్పుడు సంకల్పించుకుంటె అప్పుడు ఆ స్వచ్ఛమైన దివ్యప్రేరణను పొందటానికి అది నీకు సహాయపడుతుంది."

గురువు ఎప్పుడూ బాలుడైన శిష్యుని ఆధ్యాత్మిక సంరక్షణమీదనే తన దృష్టిని నిలుపుతాడు. ఆ గురువు తన శిష్యునిపట్ల ఉన్న అభిమానపూర్వక అనుబంధం మూలంగానే ఆ దివ్య తండ్రి యొక్క దృష్టిని ఆకర్షించేటట్లుగా ఆ శిష్యుణ్ని ఆ దిశగా మలుస్తాడు. ఒక తల్లి యొక్క అభిమానం ఎటువంటిదో అందరికి తెలిసినదే, కాని గురువు యొక్క అభిమానం కొంతవరకు, దైవం యొక్క అభిమానం ఇంకా తక్కువగాను తెలిసినవారై ఉంటారు. ఒక తల్లి, సత్‌గురువు యొక్క పాత్రలు (చేసే పనులు) ఒకే విధంగా వ్యక్తమవుతూ ఉంటాయి. ఒక తల్లి తన బిడ్డను కొంత కాలం తన ఒడిలో ఇముడ్చుకుంటుంది. అదే విధంగా గురువు కూడా తన ఆధ్యాత్మిక బిడ్డను తన మానసిక పరిధిలో కొంతకాలం నిలుపుకుంటాడు. ఈ సమయంలోనే, అభ్యాసి అయిన బిడ్డ, తల్లి ఒడిలో ఉన్న బిడ్డలాగే, గురువు సంకల్పం యొక్క ఆధ్యాత్మిక ప్రకంపనలను పీల్చుకుని తన పోషకాన్ని గ్రహిస్తాడు. సమయమాసన్నమైనపుడు, అతడు కాంతి లోకంలో జన్మించాక అప్పటి నుండి అతని స్వంత ఆధ్యాత్మిక జీవితం ప్రారంభమవుతుంది. కాని ఈ ప్రక్రియ కొంతకాలం ఆలస్యానికి గురవుతుంది. ఎందుకంటే, అతడు (అభ్యాసి) గురువు యొక్క మానసిక పరిధిలో ఉంటూనే తన యొక్క స్వంత ఆలోచనలు మరియు అనుభూతులయొక్క స్పృహను కలిగి ఉంటాడు."

# 21

"నేను మౌనులను (మౌనంగా ఉండేవారిని) కోరతానేగాని మాట్లాడేవారిని కాదు" అని మాస్టర్ చెప్పారు. ఆధ్యాత్మికతకు సంబంధించిన విషయాలను మనం మాట్లాడవచ్చు. సహజమార్గం, దాని ముఖ్యసూత్రాలు మొదలైనవాటి గురించి సంక్షిప్తంగా మాట్లాడుకోవచ్చు. భగవంతుడు మాత్రమే పరిపూర్ణుడు. మాస్టర్ తను వ్రాసినదంతా తన మాస్టర్ మూలంగాననీ, ఏమైనా దానిలో తప్పులు ఉన్నట్లయితే అవి తనవి అని చెప్పారు. కనుక మాస్టర్ చెప్పిన మాటలను, వ్రాతలను పునశ్చరణ చేసుకుని వారిని తగిన విధంగా సేవించాలి. 'మౌనులను' (Silencers) ఎవరు చేయగలరు? ఎవరైతే మనలో 'నిశ్శబ్దం' (Silence)ను కలగచేస్తారో వారు. **"నిశ్శబ్దంలో నిశ్శబ్దం" భగవంతుని సామీప్యతకు చెందినది (Silence in silence is nearer to God)."** 'వారి' కృపకు మనం అర్హత చెందినప్పుడు, వారి సామీప్యతను పొందినప్పుడు, వారిలో 'లయావస్థ' పొందినప్పుడు, ఇంకా చెప్పాలంటె వారి అనుగ్రహాన్ని పొందినప్పుడు ఇది సాధ్యపడుతుంది.

మన మానసిక మరియు శారీరక కార్యకలాపాల్లో మనం దివ్యత్వంతో సంబంధం కలిగి ఉన్నట్లయితే, మన లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకుని, ఫౌండర్స్‌డే, మాస్టర్ జన్మదినం మరియు బసంత్ పంచమి ఉత్సవ సందర్భాలలో, మన బాధ్యతను మనస్ఫూర్తిగా నిర్వహించినవారమవుతాము. అది సాధ్యంకానప్పుడు, అనవసర సంభాషణలను త్రోసిపుచ్చటానికిగాను చిన్న గ్రూపులుగా సిట్టింగులు నిర్వహించవచ్చు. మాస్టర్, ప్రిసెప్టర్లు ఎక్కువగా కృషి చేయాలని ఆశిస్తారు కనుక ఆ విధంగా చేయటం, అటు ప్రిసెప్టర్లకు, ఇటు అభ్యాసులకు మేలైనదిగా ఉంటుంది. కనుక ఆ రోజు మౌనంగా గాని లేదా మితంగా మాట్లాడటంతో గాని, సత్సంగ్‌లుతోపాటు సిట్టింగుల్లోగాని గడపాలని సూచించటమైనది.

అటువంటి సందర్భాలలో ప్రిసెప్టర్లు ఎక్కువ సంఖ్యలో కలుసుకొన్నపుడు వాళ్ళు తమ భావాలను వినిమయం (exchange) చేసుకోవటానికి సమావేశం ఏర్పాటుచేసుకుంటె దానిని అభినందించటం జరుగుతుంది.

మాస్టర్ తమ ఆదేశాలను (Commandments), ప్రస్తుతం వారి ప్రవర్తనా నియమాలుగా (Maxims) చెబుతున్నవాటిని శ్రద్ధగా ఆలకించి సాధ్యమైనంతమేరకు వాటిని అనుసరించాలని ఆశిస్తారు. ప్రత్యేకించి ఏదైనా ఆదేశాన్ని ఆచరించటంలో ఇబ్బంది కలిగినప్పుడుగాని, ఎంతగా ప్రయత్నించినప్పటికీ సాధ్యపడనప్పుడు, మాస్టర్ మనకు సహాయపడడం సామాన్యంగా మనం గ్రహిస్తాం. కొన్నిసార్లు మనకు అటువంటి పరిస్థితులను 'వారు' నివారిస్తారు. మన చైతన్య స్థితిలో (Conscious level) అటువంటి ప్రయత్నాలు జరుగుతున్నట్లుగా మనం గ్రహించగలగాలి. ఏ విధంగానైతే భౌతిక క్రమశిక్షణ ఆధ్యాత్మిక క్రమశిక్షణగా పరిణతి చెందుతుందో, ఆ ఆదేశాలను పాటించే ప్రయత్నాలు మన సుప్తచేతనా స్థితిలో (Sub-conscious level) పనిచేసే విధంగా మార్పు చెందవచ్చు. అభ్యాసులు స్వయంగా గాని, ఇతరులు గమనించి తెలిపినపుడుగాని ఆ విధంగా కలిగిన మార్పును మనం సమీక్షించుకోవాలి. ఆ మార్పు ఎలా సాధ్యం? **బాగా నిర్మలీకరణచేసిన తర్వాత, మానవునిలో ప్రాణాహుతి ద్వారా మాస్టర్ కల్పించిన దివ్యచైతన్యం అటువంటి అమోఘమైన ఫలితాలను ప్రాప్తింపజేస్తుంది. మన స్వబుద్ధితో అనగా స్వచైతన్యంతో తలపెట్టిన ప్రయత్నాల ద్వారా పొందిన ఫలితాలను, ఈ విధంగా ప్రాణాహుతి ద్వారా పొందిన ఫలితాలతో పోల్చి చూసినట్లయితే అవి చెక్కుచెదరనివిగాను, ఉన్నతిని ఆపాదించేవిగాను ఉంటాయి. దీనికి పర్యవసానంగా మనం ఏమి నిర్ణయానికి రావాలంటే, మనం చైతన్యస్థితిలో (Conscious level) మన ప్రయత్నాలు కొనసాగిస్తూనే, మాస్టర్ మీద నమ్మకం, ప్రేమ మరియు భక్తి కలిగి ఉండి, మాస్టర్ మీదనే భారంమోపి, సంపూర్ణ విశ్వాసంతో మనం మన సాధనమీద ఆధారపడి ఉండాలి.** తన కృపను మనపైకి ప్రసరింపజేసి, తగిన విధంగా మనల్ని రూపుదిద్దటానికిగాను మాస్టర్, క్రమబద్ధంగా నిజాయితీతో సాధన చేయవలసిందిగా మనల్ని ఆజ్ఞాపించారు. మన ప్రయోజనం కోసం 'వారు' తలచిన విధంగా మనపై క్రియ నిర్వహించటానికి 'వారి'కి మనం స్వేచ్ఛ నివ్వాలి. **"ఓ మాస్టర్, దయచేసి నా హృదయంలోనికి ప్రవేశించండి, దానిని తమ స్వంతం చేసుకొని చేయవలసిందంతా చేయండి" అని డాక్టర్ కె. సి. వరదాచారిగారు వల్లిస్తూ ఉండేవారు.** ఒక్కసారి మనం అన్నీ వారికి అర్పించినట్లయితే, జరపవలసినదంతా వారి పనే గాని మనదేమీ ఉండదు. చివరకు **మనం 'వారి' కొరకు 'వారి' చేత, 'వారి'లోనే జీవించటానికి ప్రయత్నించాలి (We should try to live for Him, by Him and in Him).** మన **లక్ష్యం గమ్యం చేరేటటువంటిదిగానే ఉండాలిగాని, ఎటువంటి సమస్యలను పరిష్కరించటానికి కాదు.** మాస్టర్ ఇంకా ఏమీ చెప్పారంటే– **సమస్యలు పరిష్కరించ గలిగినవి అయితే, అవి అసలు సమస్యలే కాదు** అన్నారు. **"మొట్టమొదట దైవ సామ్రాజ్యం నీదిగా కావాలని కోరుకో, అపుడు అన్నీ నీకే సమకూర్చబడతాయి"** అని కూడా చెప్పారు. మనం ఎప్పుడైతే ఆ అసలైన మాస్టర్‌కు శరణాగతులమవుతామో, అప్పుడు 'వారి' నుండి అత్యున్నతమైన కృపాధారను మనం

ఆకర్షించగలుగుతూ ఉంటాము. ఈ దశలో, మాస్టర్ అభీష్టం ఏదైతే ఉంటుందో దానినే మానవుడు సంకల్పించుకోవటంగాని, ఆచరించటంగాని జరుగుతుంది. “మనం కాకపోయినప్పుడే మనం అవుతాం (We are when we are not).” ఆ విధంగా ఆరంభంలో మన ప్రయత్నం మాత్రం తప్పనిసరి. అయితే **మాస్టర్ ప్రాణాహుతి ద్వారా కలిగిన మార్పును అశ్రద్ధ చేయకూడదు. ఆఖరికి ‘వారి’ ఆదేశాలను (Commandments) పాటించాలనుకున్నా కూడా వారి కటాక్షం కావలసిందే. అలా కాకుండా మన ప్రయత్నాలమీదనే ఎక్కువ శ్రద్ధ పెట్టినట్లయితే అది స్వంత ప్రాముఖ్యతకు, స్వచైతన్యానికి, అహంవంటి వాటికి దారి తీయవచ్చు.** వాస్తవానికి మనం స్వయంగా వీటన్నింటికి దూరంగా ఉండి, మనలోని ‘అహం’ను తొలగించవలసి ఉంది. ఒక ఉదాహరణకు “ప్రాపంచిక ఆకర్షణలను తీసుకున్నట్లయితే, మాస్టర్‌ను ప్రతిదానిలోను చూడగలగటమనేది నిస్సందేహంగా మన విధియే కావచ్చును కాని, మాస్టర్ ప్రాణాహుతి ద్వారా మనలో కలిగిన పరివర్తనం మాత్రమే అన్ని విషయాలను సామాన్యస్థితికి తీసుకువస్తుంది. స్వయంగా నా విషయంలో జరిగిన ఒక సంఘటన ఎటువంటిది అంటె, నేను కొయ్యతో చేసిన హస్తకళా వస్తువులపట్ల కొద్దిగా ఆకర్షితుడనయ్యాను. నేను ఒక వంటచెరకు డిపో మీదగా వెళ్తూ ఉండగా, మామూలు ధోరణిలోనే కోసిన కొయ్య పలకలను, వాటిలో ఉన్న కళాఖండాలను చూస్తూ ఉన్నాను. అప్పుడు ఒక్కసారిగా నా మెడ, తల శారీరకంగా 90 డిగ్రీల కోణంలో ఆ దృశ్యం నుంచి ప్రక్కకు తిరగటం నాకు ఆశ్చర్యం కలిగింది. అప్పుడే నేను నా పొరపాటును, దానితోపాటు మాస్టర్ యొక్క తక్షణ సహాయాన్ని గుర్తించగలిగాను. అనేక సందర్భాలలో మాస్టర్ పలువిధాలుగా నాకు ఎలా సహాయపడ్డారో గుర్తు చేసుకున్నాను.

**మాస్టర్ (బాబూజీ) ఇంకా ఈ విధంగా చెప్పారు: “వాస్తవంగా వైరాగ్యం యొక్క అనుభూతి, బాగా నిర్మలీకరణ చెంది, సమస్థాయికి వచ్చిన తర్వాతనే అత్యంతంగా వృద్ధి చెందుతుంది. వివేకం మరియు వైరాగ్యం అనేవి విధానాలు (సాధనలు) కావు, అయితే కొన్ని విధానాల (సాధన) ఫలితంగానే అవి కలుగుతాయి.**

మితాహారం సమర్థనీయం. పూజ దినాలలో, ధ్యానానికి ఏర్పాటు జరిగినపుడు, అది అల్పాహారానికిగాని, తేనీటి సేవనానికి ముందుగాని అయితే మనకు బాగుంటుంది.

సాధారణంగా మనం విషయాలను నేరుగా తలపడటానికి ప్రయత్నిస్తాము. కాని మాస్టర్ యొక్క విధానం ప్రకారం, సమస్యకు మూలకారణం ఏదో గ్రహించి దానిని తొలగించాలి. అప్పుడు అది మళ్ళీ తలెత్తే అవకాశం లేకుండాపోతుంది. “ప్రతిదానికీ ఒక మూలం (Base) ఉంటుంది. ఆ మూలాన్ని నీవు హరించినపుడు ఆ దైవం రావటం జరుగుతుంది.”

**“ప్రశాంతతలోనే నీవు ప్రాణాహుతిని అనుభూతి చెందుతావు.”**

**“భక్తునిచేత కదలింపబడకుండా భగవంతుడు కదలడు –ఇది సామన్యంగా భౌతిక ఆచరణల ద్వారా కాకుండా, నిశ్శబ్దంగా గాఢమైన ప్రార్థన ద్వారానే సాధ్యపడుతుంది.”**

**“భగవంతుడు హృదయపూర్వకంగా స్వాగతించినపుడు వస్తాడుకాని మనస్సుతో పిలిచినప్పుడు కాదు.”** మన మిషన్‌యొక్క ఉత్సవ సందర్భాలలో ఈ విషయాలను దృష్టిలో నిలుపుకోవాలి:

1. మాస్టర్ బసంత్ ఉత్సవం జరుపుతూ అభ్యాసులందరూ దానిలో పాల్గొనాలని ఆహ్వానిస్తారు. కనుక దానిని మాస్టర్ వేడుకగా మన మందరమూ గుర్తించాలి.

2. ఎవ్వరూ మాస్టర్ ప్రాణాహుతి నివ్వకుండా నిరోధించలేరు కనుక మాస్టర్ ప్రాణాహుతి ఇస్తూన్నట్లుగా భావించి అభ్యాసులందరూ (ప్రిసెప్టర్లుతోసహా) ధ్యానంలో కూర్చుండాలి. వాస్తవంగా 'వారు' మాస్టర్, కనుక మన భారాన్ని అంతా తమ మీద మోపుకున్నారు. దాని ప్రభావంతో తమ శరీరానికి కలిగే బాధలను వారు లక్ష్యపెట్టలేదు.

3. మాస్టర్ యొక్క ఉనికి మనకు శిక్షణ నిచ్చి మార్పుచెందజేయటానికే. సదాచరణ యొక్క కోణం నుంచి ఆలోచించినట్లయితే, మాస్టర్ స్వయంగా అనారోగ్యంతో ఉన్నప్పుడు, ఎవ్వరైనాసరే తన స్వంత ఆధ్యాత్మిక ఉన్నతి గురించి ఆలోచించకుండా తన ధ్యానానికి బదులు మాస్టర్ ఆరోగ్యం కొరకు ప్రార్థన చేయాలి అని చెప్పటంలో అర్థం, అలా ధ్యానం చేయటంవల్ల మాస్టర్‌మీద భారంమోపినట్లు అవుతుందని కాదు.

4. ప్రిసెప్పర్లు, అభ్యాసులకు నిర్మలీకరణ చేసుకోవటంలో తోడ్పటమే కాకుండా వారు కూడా మాస్టర్ బోధించిన విధంగా తమ స్వంత వ్యవస్థను కూడా నిర్మలం చేసుకోవటానికి పూనుకోవాలి. అభ్యాసులు తాము నిర్మలీకరణ చేసుకోకపోతే అది తరచుగా మాస్టర్‌కు శ్రమను కలిగిస్తుంది.

5. అభ్యాసులు బసంత్ ఉత్సవం సందర్భంగా ఆ సమయమంతా మాస్టర్ యొక్క నిరంతర స్మరణ కలిగి ఉండటానికి ప్రాధాన్యత నివ్వాలి.

6. సాధారణంగాను, ఆచారాల దృష్టితోను ప్రసాదం నివేదించాల్సిన అవసరంలేదు.

7. బసంత్ ఉత్సవానికి ధనాన్ని కనీస ఖర్చులకు మాత్రమే వ్యయం చేయాలి.

## 22

మనతో మాస్టర్ సంతోషంగా ఉండేవిధంగా మనం కూడా ప్రవర్తించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే మిమ్మల్ని ముందు వివరించబోతున్న విషయాలమీద శ్రద్ధపెట్టవలసిందిగా కోరటం జరుగుతోంది.

1. ఎటువంటి మార్పులకు లోనుగాని అంతిమంను సాక్షాత్కరింపజేసుకోవటం కొరకు మనకు మాస్టర్ ప్రాణాహుతి నిచ్చారు. కనుక దానిని వీలైనంత త్వరగా సాక్షాత్కరింపజేసుకోవటం మన శ్రద్ధమీద ఆధారపడి ఉంటుంది. మనం బాధ్యతకు కట్టుబడి, మాస్టర్ ప్రాణాహుతిని పూర్తిగా పొందాలి. ఆ సందర్భంలో మన పురోగతిని మందగింపజేసేటటువంటి ఎటువంటి ఆలోచనలకు తావివ్వకుండా ఉండాలి.

2. మాస్టర్ ఎప్పుడు కూడా నిరుత్సాహపడకుండా, ఒంటరిగా కృషి చేశారు. దాని ఫలితం మన ముందు ఉంది. అదే కృషిని, అంకితభావాన్ని 'వారు' మన నుండి ఆశిస్తారు. అందుచేత మనం మిషన్ యొక్క ఆశయాలు, లక్ష్యాలు సాధించబడటానికి తగినట్లుగా, విశ్వాసం నింపుకుని కృషి చేయాలి. అందుకు తగిన మార్గ నిర్దేశం, సహాయం అందించటానికి మాస్టర్ యొక్క అభయహస్తం ఎల్లప్పుడూ మన వెన్నంటి ఉంటుంది.

3. సంఘర్షణ, నిరసనలకు దారి తీయునటువంటి మన ప్రవర్తనావళిని చూసి మాస్టర్ (బాబూజీ) వేదనకు గురయ్యారు. పరస్పర విరుద్ధ భావాలను, ఘర్షణలను వాటి గురించి చర్చించుకోకుండా, విస్మరించాలని 'వారు' ఎప్పుడూ నొక్కి చెప్పేవారు.

4. మన ఆలోచనకు, క్రియకు సానుకూల దిశా నిర్దేశం చేయాలి. విచారం, ప్రతికూల భావం కలిగించేటటువంటి వాతావరణాన్ని నివారించాలి.

5. సర్వమానవ సౌభ్రాతృత్వం యొక్క ఆలోచననే పెంపొందించుకోవాలని మాస్టర్ అభిలాషగా ఉంది. కనుక వేర్పాటు భావాలను తొలగించుకుని, సోదర సంబంధాలను కలిగి ఉండే విధంగా మన జీవన విధానాన్ని మలచుకోవటం మన కర్తవ్యం.

6. మనం స్వయంగా జాగ్రత్తగాను, బాధ్యతాయుతంగాను ప్రవర్తించుతూ, సంస్థలో క్రమశిక్షణ పాటించబడునట్లు చేస్తూ, ప్రశాంతత, ఆత్మీయత అంతటా నెలకొని ఉండేటట్లుగా చేయాలి.

7. అనవసర వాదోపవాదాలకు తావివ్వకుండా మనమంతా పూర్తి సహకార భావంతో పని చేయాలి.

8. మాస్టర్ బోధనలను సంపూర్ణరూపంలో స్వీకరించాలేగాని, మన అభిప్రాయాలకు అణుగుణంగా, అసందర్భంగా వాటిని తొలగించకూడదు. ఆ బోధలను అర్థవంతంగానూ అనుసరించాలి.

# 23 ప్రేమ

సామాన్యంగా 'ప్రేమ' అను పదాన్ని మనం, ఒక వ్యక్తిపట్ల ఉన్న తపనకుగాని లేదా అనుబంధానికిగాని, ఇంకా ఒక జంతువుపట్ల లేదా వస్తువుపట్ల ఉన్న అనుబంధానికిగానీ ప్రయోగిస్తాం. అప్పుడది ఒక విధంగా మనోభావాలు లేదా మనోవృత్తులకు సంబంధించినదై ఉండి, 'మానవ ప్రేమ'కు పరిమితమై ఉంటుంది. "ప్రేమ గుడ్డిది. అందువల్లనే ప్రేమ స్వరూపం అందంగా చిత్రీకరించబడింది" –ఈ నానుడి మనందరికీ తెలిసినదే. అయితే 'మానవ ప్రేమ', అది ఎంత ఉన్నత స్థాయిలో ఉన్నా సరే, ఆ ప్రేమకు కారణమైన వస్తువు కనుమరుగైపోయినపుడు నశించిపోతుందని మనం గుర్తించాలి. దివ్యప్రేమ శాశ్వతత్వానికి చెందినదై శాశ్వతంగా ఉంటుంది. "మై మాస్టర్" (నా గురువర్యులు) అను గ్రంథ రచయిత ఈ విధంగా చెప్పారు: అది ఒక ప్రేమ, అది నా మాస్టర్ (ఉనికి) రూపంలోని అంతరాళంలోనికి చొచ్చుకుపోయింది; వారిని శాశ్వతమైనవారిగా గుర్తించింది. అటువంటి ప్రేమకు మరణం తెలియదు, ఉనికిని ధృవపరుస్తుంది, మమైక్యత యొక్క అనుభూతిని కలగజేస్తుంది.

మన మిషన్ ఆచరణాత్మకంగా ప్రేమమీద ఆధారపడి ఉంది – అది దివ్య ప్రేమ, దీనిని మాస్టర్ మనకు అనుగ్రహిస్తారు. ఆరంభంలో మాస్టర్‌పట్ల మన ప్రేమ ఎటువంటిది? అది పైన చెప్పినట్లుగా దాదాపుగా మానవ ప్రేమయే. 'వారి'పట్ల మనకు ఉన్న విశ్వాసం, మాస్టర్‌మీదనే ఆధారపడి ఉండు నైజం, అభ్యాసంలో క్రమబద్ధత, మాస్టర్‌తో సహకరించటం – ఇటువంటి వాటి మూలంగా ప్రేమ వృద్ధి చెంది రూపాంతరం చెందుతుంది. ఆఖరికి ప్రవర్తనలోని **ఈ మార్పు అనగా మానవ ప్రేమ నుంచి దివ్య ప్రేమ అనేది 'వారి'**

**కటాక్షం, 'వారి' ప్రాణాహుతి మూలంగానే; ఎందుకంటే వారు అనుగ్రహిస్తున్నది దివ్యప్రేమయే. వారు మానవ ప్రేమను దివ్య ప్రేమగా మార్పు చేస్తారు.**

**నిజమైన భక్తుడు ఎవ్వరు? – "ఎవ్వరైతే ఎటువంటి ప్రాపంచిక ఫలాపేక్ష కొరకు కాకుండా కేవలం ప్రేమకొరకే 'వారి'ని ప్రేమిస్తాడో అతడే నిజమైన భక్తుడు." అతడు సదా 'అతని' అభీష్టానికే సర్వం విడిచిపెట్టినవాడుగా ఉంటాడు. తనకు అనుగ్రహించబడినది మంచి అయినా, చెడు అయినా, అలాగే సంతోషకరమైనదైనా, బాధాకరమైనదైనా దానితో అతడు పూర్తిగా తృప్తి చెందినవాడై ఉంటాడు. సుఖదుఃఖాలకు అతడు అతీతుడు. తనకు ప్రియమైనవాని నుంచి పొందునది ఏమైనా అతనికి వరదాయకమే.**

**'అతని'ని ఎలా ప్రేమించాలి?** భగవంతుణ్ని ప్రేమించటానికి ఎన్నో మార్గాలు, ఎన్నో భావాలు ఉన్నాయి. అవి పితృభావం, సఖ్యభావం (అనగా తండ్రిగానో, స్నేహితునిగానో భావించటం) వంటివి. నా అభిప్రాయంలో "ప్రేమికుడు" అను సంబంధానికి మించి, ఉత్తమమైనది ఏదీ ఉండబోదని, ఆ భావంతోనే ముందుకుపోవాలి అనుకుంటాను. దాని ఫలితంగా భగవంతుడే ప్రియురాలిగాను, మనం ప్రియుడుగాను కొంత ఆలస్యంగానైనా తపించకమానరు. వాస్తవానికి ఇది ధ్యానం యొక్క నాల్గవ దశ."

**"నా అభిప్రాయంలో గురువును తల్లిగా భావించటమనే భావం, అభ్యాసికి చాలా ఔచిత్యమైనది మరియు ఉపయుక్తమైనదిగా ఉంటుంది.** ప్రేమకు మరియు అభిమానానికి తల్లి అసలైన ప్రతీక. ఒక తల్లి హృదయం మాత్రమే తన కుమారుని ద్వారా కలిగిన కష్ట నష్టాలకు సహనం వహించగలదు. అంతేగాకుండా అట్టి తన కుమారునికి సకల సౌకర్యాలు, సంతోషం కలిగించే ప్రయత్నంలోనే ఆలోచనచేస్తూ ఉంటుంది. అదే విధంగా నిజమైన మాస్టర్ లేదా గురువుకు శిష్యునిపట్ల ఆధ్యాత్మిక తల్లివంటి స్థానం అన్వయిస్తుంది. ఆ విధంగా **గురువు, బాలుడు వంటి శిష్యునిపట్ల, అతని ఆధ్యాత్మిక మెరుగుదల కొరకు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉంటాడు."**

"వారు (బాబూజీ) వెలుబుచ్చిన అభిప్రాయాలలో ఒకటి ఏమిటంటే, **ప్రేమ అనేది దైవానికి చెందినది లేదా దివ్యత్వానికి చెందినది; కనుక దానిని నిర్లక్ష్యం చేయకూడదు. పరిపూర్ణుడు, ప్రకృతి రూపమైన భగవంతుని వైపుకే ప్రేమను మళ్ళించాలి.** తన హృదయంలోని ప్రేమను, దాని లక్ష్యమైనదానివైపుకు మళ్ళించటానికి తమ మనస్సును సిద్ధంచేయటమే మానవమాత్రుని కర్తవ్యంగా ఉండాలి."

**"భక్తునిపట్ల మాస్టర్ యొక్క సార్వత్రిక ప్రేమ ఏవో అద్భుతాలు చూపించటం ద్వారా కాకుండా, దైనందిన జీవితంలో ప్రతి చిన్న పని వెనుక, ప్రాముఖ్యంలేని పని వెనుక కూడా అజ్ఞాతంగానే అది దాగి ఉంటుంది."**

"అభ్యాసులారా! అటువంటి మాస్టర్‌ను (లాలాజీ సాహెబ్) మీరు ఎక్కడ పొందుగలరు? నేనొక విషయం చెబుతాను వినండి. ఒకసారి నా కాళ్ళు బాగా నొప్పిగా ఉన్నాయి. నేను ఒంటరిగా ప్రక్కమీద పండుకుని ఉన్నాను. అప్పుడు అకస్మాత్తుగా, నేను ఎందుకు పండుకొని ఉన్నానని లాలాజీ ప్రశ్నించటం నాకు వినిపించింది. ఆ సమయంలో లాలాజీ సాహెబ్ బ్రైటర్‌వరల్డ్ (తేజో మండలం)లో ఉన్నారు. వారికి

నేను కాళ్ళు నొప్పిగా ఉన్నాయని జవాబిచ్చాను. వాటిని మర్దన చేయమని 'వారు' సలహా ఇచ్చారు కాని నేను వారితో ఏకీభవించలేదు. అప్పుడు వారు మౌనంగా ఉండిపోయారు. ఇంకా కొద్ది సెకన్ల తర్వాత, నేను నా కాళ్ళలో అద్భుతమైన ప్రకంపనాల్ని అనుభూతి చెందాను. **ఇప్పుడు చూడండి, నా మాస్టర్ నాకేమి చేస్తున్నారో! వారు నా కాళ్ళు ఒత్తుతున్నారు. అభ్యాసులారా! అటువంటి మాస్టర్ మీకు ఎక్కడ దొరుకుతారు?** నా బాధ వెంటనే తొలగిపోయింది.

**"నా మాస్టర్ యొక్క ఏకైక ఆయుధం ఏమిటంటే, అది సమస్త మానవాళిపట్ల 'వారి' దివ్యప్రేమ; అది ప్రతిఫలం ఏమీ ఆశించదు. ఒకవేళ 'వారు' ఏమైనా కోరారు అంటె, అవి మన హృదయాలే కాని ఇంకేమీ కాదు."**

ఆధ్యాత్మిక ఫలాన్ని అమితంగా పూజ్య మాస్టర్‌గారు (బాబూజీ) నుండి పొందాలను తాపత్రయం మనలో చాలామందికి ఉండవచ్చు. అయితే మాస్టర్ ఇలా కూడ మార్చగలరు. "ఒక వ్యక్తి యొక్క ఆధ్యాత్మిక ఉన్నతిలో, ఈ దివ్యప్రేమ పెరగటం ఒక గొప్ప అద్భుతమని నేను భావిస్తాను. మాస్టర్ ఏమి ఇవ్వగలరు అను చిన్న ఆలోచన కూడా కలిగే అవకాశం ఉండదు."

"నీలో స్వయంగా ప్రేమను పెంపొందించుకొని, అప్పుడు పురోగతిని చూడు. వాస్తవం చెప్పాలంటే, ప్రేమ మాత్రమే దానిని సాధించగలదు."

"అది దివ్యత్వానికి చెందిన అత్యంత శక్తి నిధి."

"నిజం చెప్పాలంటే, 'అతడు' స్వయంగా ఎవ్వరినైతే అనుగ్రహించాలనుకుంటారో వారికి మాత్రమే ఆ దివ్య కటాక్షం (Divine grace) లభిస్తుంది. ఇది ఎలా సాధ్యపడుతుంది? దానికి ఒకే ఒక మార్గం ఉంది. **'అతడు' నిన్ను ప్రేమించ నారంభించేటట్లుగా నీవు 'అతడి'ని అంత బాగా ప్రేమించు. 'అతడు' నీవు తలుపుతట్టిన శబ్దం విని 'అతడు' తలుపు తెరిచేటంత గట్టిగా నీవు 'అతడి' తలుపు తట్టాలి. దానితో నీ పని పూర్తవుతుంది. ఆ పరమ రహస్యం ప్రేమ.** దానిని ఎవ్వరు అడ్డుకోగలరు? **"దైవం తనను స్వయంగా అర్పించటానికే సిద్ధంగా ఉన్నాడు, కాని 'అతని'వైపు ఎవ్వరూ చూడకపోవటం విచారకరం."**

---

**1983 ఏప్రియల్ 19వ తేదీన ఉదయం 8.00 గంటలకు మాస్టర్ మహాసమాధిలోకి ప్రవేశించటం, చాలా విచారకరమైన సంఘటన.** దానిని ప్రకటించటం వాస్తవంగా చాలా బాధాకరమైనది. మనకు 'వారు' భౌతికంగా లేనప్పటికీ, 'వారి' సహాయం, మార్గదర్శకత్వం మరియు కృపా కటాక్షం – అన్నీ కోరుకున్నవారికి సిద్ధంగానే ఉన్నాయి.

**'అతడు' ఒక దివ్య పురుషుడు – 'వారి' ఆత్మ శాంతి కొరకు ప్రార్థించటం అవివేకం. చేయవలసిందల్లా, సూరత్ సావనీర్‌లో నిర్దేశించబడినట్లుగా పదిహేడు విషయాలను అనుసరించటమే. అవి –సత్ప్రవర్తన, దశాదేశాలు వీలైనంత శ్రేష్ఠంగా అవలంబించటం మరియు సక్రమంగాను, విధి తప్పకుండాను అభ్యాసం చేయటం. ఈ విధంగా చేసినట్లయితే 'వారి'కి ఆనందం చేకూర్చినట్లవుతుంది. 'వారు' మన నుంచి ఆశించేది ఇదే. దీనినే మనం నిర్లక్ష్యం చేస్తున్నాం.**

---

**మాస్టర్ మరియు గ్రాండ్ మాస్టర్ (బాబూజీ మరియు లాలాజీ)– సత్ప్రవర్తన అలవరచుకోవాలనీ, దాని ప్రాముఖ్యతను పదే పదే హెచ్చరిస్తూనే, అది లేకుండా ఆధ్యాత్మికత సంభవమేకాదని తేల్చి చెప్పారు.** సత్ప్రవర్తన అంటే మన జీవితం 'ప్రకృతి'ని అనుసరించి ఉండాలి. అది సదా శాంతిని ప్రసాదించి, సమతుల్యతను నిలుపుతుంది. ఇంకా చెప్పాలంటే, **ప్రతి ఒక్కరు తప్పనిసరిగా 'వారు' ఆశించిన విధంగా గాని లేదా చెప్పిన విధంగా గాని జీవించాలి.**

'వారు' మనం ఏమి చేయాలని ఆశించారు? "జీవితం యొక్క ముఖ్యలక్ష్యం సాధించటంకొరకు, నివేదించదగినది ఈ అల్పహృదయంకాక మరేమి ఉంటుంది?" అంతేగాక **"శరణాగతిని సులభంగా ఆపాదించాలంటే, అందుకు సంకల్పం ఒక్కటి చాలు. ఆ సంకల్పం ఎంత తేలికైనదిగాను, ఉత్తమమైనదిగాను ఉంటే, దాని పని అంత ప్రభావవంతంగా ఉంటుంది.... ఎవ్వరైనా సరే తన హృదయాన్ని విక్రయించగలిగితే అనగా దివ్య మాస్టర్‌కు కానుకగా అర్పించగలిగితే, ఇంక చేయవలసిందేమీ ఉండదు. ఇది సహజంగా అతడిని ఆ అంతిమ సత్యత్వంలో విలీనమైపోయే దశకు తీసుకువెళ్తుంది."**

"ప్రేమ, భయం ఎప్పుడూ సాధించలేనటువంటిదానిని, పొందలేనటువంటిదానిని పొందజేయ గల్గుతాయి. ప్రేమ మనకు బలం చేకూర్చటమేగాక అది మనల్ని దివ్య ప్రేమపూరిత పాత్రధారులుగా, అది ఉన్న విధంగా మనల్ని మార్చివేస్తుంది."

"....శరీరకణాలు నిరవధికంగా నిర్మాణం కావటం మరియు కాకపోవటమూ మీరు అంగీకరించవలసిందే. దీని ననుసరించి మన నూతన కణాలు నిరాఘాటంగా సృష్టించబడుతున్నాయి. వాటిని మనం ఎప్పుడైతే ప్రేమ యొక్క వెచ్చదనంతో వేడి చేస్తామో అప్పుడు ఆ కణాలు దానితో ప్రభావితమై మార్పు చెందుతాయి. అప్పుడు కాలక్రమాన మన వ్యవస్థ అంతా మార్పుచెందే సమయం ఆసన్నమౌతుంది. సరిగ్గా చెప్పాలంటే, అది ఒక రూపాంతరం లేదా పూర్తి మార్పు. పాతకణాల స్థానంలో ఏర్పడిన ఈ నూతన కణాలు, ప్రేమ ప్రభావంతో శక్తివంతమైనవి, ఖచ్చితంగా మంచివి, ఉత్తమోత్తమమైనవిగా ఉంటాయి. అయితే, వీటి యొక్క ఆలోచన కూడా మనస్సు లేదా మైండ్ నుంచి కడిగివేయాలి." ఇది సహజమైనరీతిలో ప్రేమ ఏవిధంగా పరిపూర్ణత్వం పొందుతుందో తెలియజేస్తుంది.

**"భయమనేది మెదడు యొక్క దిగువ భాగం నుంచి ఉత్పత్తికాగా, ప్రేమ అనేది మెదడు పైభాగం నుండి ఉత్పత్తి అవుతుంది. భయం అనేది మానసిక అపోహ కూడ. ప్రేమ జాగృతమైనప్పుడు భయం కనుమరుగైపోతుంది."**

**మాస్టర్‌పట్ల కోరికల వెల్లడికి చర్యలు ఎలా ఉంటాయి?** "తనపట్ల శరణాగతి మానవత్వానికి శరణాగతిగా వర్తిస్తుంది అని మాస్టర్ వ్రాశారు. ఈ విధంగా మాస్టర్ బాధ్యతలేనివారే అయినప్పటికి, మన కోర్కెలనుంచి తప్పించుకోలేరు. దానికిగాను 'వారు' మన నుంచి ఆశించేది మన ప్రేమ మాత్రమే; ఎందుకంటే, ఆధ్యాత్మికమైన ప్రేమలో మాత్రమే కోరికలు కలగనటువంటి స్థితి కలుగుతుంది. ప్రేమకు కోరికలు

ఉండవు. **అనుబంధం, వాంఛ, వ్యామోహం - ఇవి కోరికలకు కారణాలవుతాయి. ప్రేమ ఏమీ కోరదు. అదేమిటో అదే, కనుకనే అది దివ్యం."**

ప్రేమకు సర్వత్రా స్థానం ఉంది. సహజమార్గంలో, మిషను కంతటికీ ప్రేమయే పునాదిగా చెప్పటం జరిగింది. **"ఆధ్యాత్మికత అను దేవాలయ నిర్మాణానికి సేవ మరియు త్యాగం అనేవి రెండు సాధనాలు.** ఏమైనాగాని **ప్రేమ అనేది పునాది. సేవ ఎటువంటిదైనా గాని అది నిస్వార్థంగా ఉన్నప్పుడు సహాయకారిగా ఉంటుంది."......**"ఆధ్యాత్మికతలో నిజాయితీగా అర్హులైనవారికే తమ వాటా ఉంటుంది. అందుచేతనే నేను చాలాసార్లు అభ్యాసులు దానికి అర్హులుగా తయారుకావాలని, అందుకుగాను రెండు విషయాలు - ప్రేమ, విధేయత అవసరమని హెచ్చరికగా వ్రాసాను. ఇవి రెండూ ఒక దానిమీద మరొకటి ఆధారపడి ఉన్నాయి. మన సంస్థలో మాస్టర్ ప్రాణాహుతి ద్వారా ఆధ్యాత్మిక శక్తిని నింపుతారు, **వారి** ద్వారా ఈ చర్య (ఆధ్యాత్మికత యొక్క పెంపుదలకోసం ప్రయత్నం) చేపట్టబడింది. ప్రేమ, భక్తి ద్వారా దానిని మాస్టర్ (బాబూజీ) నుంచి గ్రహించడం అభ్యాసీ మీద ఆధారపడి ఉంది. భక్తి, శరణాగతి ఎంత ఎక్కువగా ఉంటాయో అంత ఎక్కువగా అతనిలోనికి శక్తి ప్రవహిస్తూ ఉంటుంది."

**"మనిషి, తన కుటుంబాన్ని, పిల్లల్ని, మొదలైనవాటిని ప్రేమిస్తూ ఉన్నట్లయితే, అతడు కూడ ఒక విగ్రహారాధకుడే. భౌతకమైనవాటిపట్ల ఎటువంటి అనుబంధం ఉన్నా అది కూడా విగ్రహారాధనయే."**

మాస్టర్ చాలాసార్లు ఇలా చెప్పారు: **"నా సత్‌సంగీకులు నాకంటె కూడా బాగా పురోగమించాలన్నది నా మనఃపూర్వక కోరిక. అయితే అది వారి ప్రేమ, శ్రమ మరియు దైవకటాక్షం మీద ఆధారపడి ఉంటుంది."**

"సత్యత్వం చాలా సులభమైనది. అది మాటల కతీతం; ప్రేమ లేదా స్వార్థత్యాగంతో కూడినది అది. ప్రేమకు నిర్వచనం ఏమిటంటే - తనను తాను అర్పించుకోవటం మరియు మానవుడు దైవంగా మార్పుచెందడం కొరకు తన జీవన శ్వాస నంతటినీ కోల్పోవటం వంటివిగా ఉంటాయి. **(Giving of oneself and one's whole life-breath for the resuscitation of man into God) అది జరగాలేకాని అంతకంటే ఇంకా అద్భుతం ఏమి ఉంటుంది?** వారు కల్పించే ఇటువంటి సేవకంటె, ఇంకా అధికమైనది నీవు కోరదగినది ఏముంటుంది? **శ్రీ రామచంద్రజీ ఎప్పుడూ కూడా "నేను నీకు సేవ చేయగలనా?" అని స్పష్టంగా అడిగేవారు.** 'వారి' మాటలతీరు ఆ విధంగా ఉండేది. ఆ అసలైన 'నీవు'తో మనకు అవసరమైన ఉనికి మరియు పోషణకు శాంతిని, ఉన్నతిని పొందుతాము. ఒక నిరంతర ప్రక్రియగా మనలో ప్రతి ఒక్కరికీ తనకు తానుగా అంకితమవుతున్నారు, ఎవరో ఒక్క మానవునికి మాత్రమే గాకుండా.... యోగ అనేది నీతో ప్రారంభం కాకుండా భగవంతునితో ప్రారంభమవుతుంది. నిన్ను ఎవరు ప్రేమిస్తారు? అది నీవు కాదు, ఎవరైతే నిన్ను ప్రేమిస్తారో 'వారు'.....ఆ ప్రేమ, అది నిన్ను నిర్మలం చేస్తుంది. పవిత్రవంతం చేస్తుంది. దివ్యత్వం చేకూర్చుతుంది. ఉదయం, మధ్యాహ్నం, రాత్రి కనిపెట్టుకొని ఉంటుంది. నీ ఊపిరిలో

ఊపిరిగా, నీ జీవనంలో జీవనంగా ఉంటుంది. దానినే నేను నిజమైన యోగ, సత్యత్వ సంధానంగా పరిగణిస్తాను... అని డాక్టర్ కె. సి. వరదాచారిగారు అన్నారు.

"సత్యత్వాన్ని నీవు స్వాగతించటమే ప్రేమ."

ప్రేమ అంటె, నీవు ఎందుకు ప్రేమిస్తున్నావో తెలియనటువంటిది, దేనికోసం ప్రేమిస్తున్నావో తెలియనటువంటిది. తరువాత దశలో, ఆ ప్రేమయే స్వయంగా లేకుండాపోతుంది. అదే విధంగా శరణాగతి (ఆత్మ సమర్పణ) సాక్షాత్కార సమయంలోనే సమాప్తమవుతుంది. నిరంతర స్మరణ గురించి సిస్టర్ చాలా విశదంగా వివరించారు: ఆ నిగూఢమై ఉన్న స్మరణ యొక్క ప్రేరణ, ఏదైతే పూజ్య మాస్టర్ యొక్క ప్రాణాహుతి శక్తితో జాగృతం చేయబడిందో, అది మొట్టమొదట నిరంతర స్మరణకు అనుసంధానాన్ని కల్పించి, ఆ తర్వాత దానిని దివ్యసారంలో ముంచి శాశ్వతంగా నిలుపుతుంది. ఆ తర్వాత దాని సంకల్పశక్తి సహాయంతో, ఆ దైవంతో మాత్రమే సంబంధం కలిగి ఉన్న ప్రకృతి శక్తిలో కలుపుతుంది. అంతటితో దాని పని పూర్తయిపోయింది కనుక ఆ నిరంతర స్మరణ కూడ సాక్షాత్కార దశలో ఒక మంచి కోసం లీనమైపోతుంది. మన బాబూజీ నిర్వచించినదాని ప్రకారం – **"స్మరణ అనేది మళ్ళీ కలగనటువంటిది"** మన ఆంతరికంలో అనుభవపూర్వకంగా యదార్థమని ధృవపడుతుంది. మనం ఎలా అవ్వాలో అలా అవుతాము. మానవ జీవితం సంపూర్ణతను సాధిస్తుంది."

సాక్షాత్కార సమయంలో శరణాగతి ముగిసిపోయినట్లుగాను, స్మరణ అనేది మళ్ళీ ఎప్పుడూ కలగనటువంటిదిగాను ఎలా జరిగాయో అదే విధంగా ప్రేమ, ఒకటి రెండు రోజుల్లోగాని, ఒకటి రెండు నెలల్లోగాని కాకుండా తగినంత సమయం తీసుకుని క్రమంగా ఎదిగి చివరకు తనను కోల్పోవటం మనం గ్రహిస్తాం.

# 24 వినయం (నమ్రత)

పూజ్య మాస్టర్‌గారిలో, మనలో చాలామంది గమనించిన ముఖ్యగుణాలలో వినయం ఒక్కటిగా ఉంది. అది డాబు, దర్పం లేనటువంటి ఒక మంచి లక్షణం. దానిని ఒక సేవకుని లక్షణంగా కించపరచ కూడదు. వాస్తవంగా గొప్ప వ్యక్తులైనటువంటివారు ఇటువంటి ఉత్తమ లక్షణాలనే కనబరుస్తారు. వాటిని గమనించటం, వాటి ద్వారా లాభం పొందటం, ఇంకా చెప్పాలంటే, మన విధానాలను మలచుకోవటానికి ప్రయత్నించి వాటిని మన నిత్యజీవితంలో సాధ్యమైనంతవరకు ఆచరించటం మన వంతు పని.

'వారు' (బాబూజీ) ఇతరులను ఇది చేశావు, అది చేశావు అని విమర్శించటం చాలా అరుదుగా ఉండేది. "నా మాస్టర్ కృపవలన అన్ని పనులూ జరుగుతాయి. ఇంతకూ చేసేది వారే. లాలాజీ సాహెబ్ కనుక తలుచుకుంటే అది ఒక్క క్షణంలో జరిగిపోతుంది" అని 'వారు' చెప్పారు. అదే సందర్భంలో "చేస్తున్నది నీవుగా అనుకుంటే, పనిలో ఇబ్బంది కలుగుతుంది" అని కూడా 'వారు' చెప్పారు.

"వివాదాస్పద పరిస్థితిని దాటవేయటంలో మాస్టర్ చాలా నిపుణులు. మీమాంస, వేదాంతం వంటి వాటికి సంబంధించి ఇతర సంస్థల విధానం యొక్క పరిజ్ఞానాన్ని 'వారు' తృణీకరించినపుడు నేను 'వారి'లో ఒక స్వచ్ఛమైన వినయాన్ని దర్శించాను. ఆ విధంగా ఉంటూనే యోగకు చెందిన తన స్వంత అనుభవాల విషయంలో 'వారు' ఒక పర్వతంలాగా దృఢ చిత్తంతో ఉండేవారు. 'మాస్టర్' అను మాటకు తగినట్లుగానే 'వారు' తను చెప్పిన దానిని లేదా తన వాదనను అనవసర చర్చలకు తావీయకుండా ప్రయోగాత్మకంగా నిరూపించేవారు. ఎవ్వరో ఒకరు ఒక ప్రత్యేక ఆధ్యాత్మిక స్థితిని గురించి ప్రశ్నించినపుడు 'వారి'లోని ఈ గణనీయమైన గుణాన్ని నేను ప్రత్యక్షంగా చూసాను. ఈ సందర్భంలో మాస్టర్ చిరునవ్వుతో "దానిని నీకు నేను వివరించలేను కాని అందుకు నీ సంస్కారాలు అనుకూలించితే, నీకు ఆ స్థితి యొక్క అనుభూతిని కలిగించగలను" అని సమాధానమిచ్చారు.

మానవీయ ప్రేమ ఒక రకమైనదికాగా దివ్యప్రేమ అందుకు పూర్తి భిన్నంగా ఉంటుంది. ఆ రెండవది 'మాస్టర్'లో ఉండి, దానిని 'వారు' మనకు బదలాయిస్తారు. ఆ విధంగా దానిని మనం స్వీకరించి, పురోగతి చెందుతూ ఉన్నప్పుడు ఇంకా ఇంకా 'వారి' నుంచి దానిని పొందటానికి ఉద్యమిస్తాము. అది శాశ్వతమైనది, శాశ్వతంగా మనలో ఉంటుంది. "మన జీవిత పరిధి మరియు కేంద్రం రెండూ కలిసి ఒకే పాయింట్‌గా మనలో అయిపోయి మన కుటుంబంలో ఉంటుంది. కాని 'మాస్టర్' కయితే ఆ కేంద్రమే కుటుంబంగా ఉండి, దాని పరిధి (చుట్టుకొలత) సమస్త విశ్వాన్ని చుట్టూరా ఆవరించి ఉంటుంది. (అనగా మన ప్రేమ పరిమితమైనది అయి ఉండగా దివ్యప్రేమ విశ్వవ్యాప్తంగా ఉంటుంది) 'వారి' జీవితానికి, మన జీవితానికి భేదం ఇదే.

మాస్టర్ వాతావరణం గురించి చెప్పారు. ఒకసారి 'మాస్టర్' ఒక అభ్యాసి గృహంలో బసచేసినపుడు, 'వారు' ఆ రాత్రి అంతా విశ్రాంతి లేకుండా గడిపినందువలన ఉదయానికి బాగా అలసిపోయారు. రెండవరోజు, వారు సమీపంలోని ఒక హొటల్ గదిలోకి బసమార్చుకోగా ఆ రాత్రి మాస్టర్ సుఖంగా నిద్రించారు. నిద్ర లేచాక మాస్టర్ ఇలా చెప్పారు: "ఇక్కడ చూడండి, వేలకొలది జనం వచ్చిపోతూ ఉండే హొటల్‌లో మనం ఉన్నాం, అయినా కూడ ఇక్కడి వాతావరణం ఆ ఇంటి వాతావరణం కంటె బాగుంది, పవిత్రంగా ఉంది. ఒక హొటల్ గదిలోని వాతావరణం పరిశుభ్రంగా ఉండగా ఒక ఇంటి వాతావరణం స్థూలంగా, అపరిశుభ్రంగా ఉండటం సిగ్గుపడవలసిన విషయం కాదా? ఆ ఇంటిలో ఉంటున్న వారిని గురించి ఏమని చెప్పాలి. వారు ఉంటున్న పరిసరాలను పూర్తిగా మలినపరచి పాడుచేసిన విధంగా వారు తమ జీవితాన్ని మలచుకోవటం చాలా సిగ్గుపడాల్సిన విషయం. వాస్తవం చెప్పాలంటే, ఈ ప్రపంచాన్ని, మనం దీనిలోకి ప్రవేశించినపుడు ఎలా ఉందో అలా ఉంచటం మన కనీస కర్తవ్యం. అంతేకాని దానిని పాడుచేసి వినాశనం చేయటం కాదు. ఈ ప్రపంచాన్ని మనం చూసినప్పటిదానికంటే ఉత్తమంగా నిలపటానికి గట్టిగా ప్రయత్నించాలి. మనతో సంబంధం కలిగి ఉన్న ప్రతి దానిలోను ఎంతో కొంత బాగుపరిచే విధంగా మన జీవితాలను మలచుకోవాలి. మనం తాకే ప్రతిదీ దివ్యత్వం పొందాలి." కొన్ని సందర్భాలలో నేను సత్సంగ్ ఇవ్వడానికి వెళ్ళినపుడు, అది ప్రారంభించటానికి ముందుగా అక్కడి వాతావరణాన్ని తప్పనిసరిగా నిర్మలీకరణ చేయాల్సిన అవసరం కలిగింది.

సూక్ష్మ అవగాహనకు (Sensitivity) పెంపొందిచుకోవటానికి అవసరమైన పరిజ్ఞానాన్ని అభివృద్ధిపరచు కోవాలని 'మాస్టర్' మనకు నిర్దేశించారు. ఏమి జరుగుతున్నదో తెలుసుకోవటానికి సంసిద్ధంగా ఉండాలని 'వారు' మనల్ని హెచ్చరిస్తూనే – "చాలమంది ధ్యానం చేస్తారు. కాని ధ్యాన సమయంలో మన వ్యవస్థలో ఏమి జరుగుతున్నదో తెలుసుకోలేనటువంటివారు చాలా మంది ఉన్నారని చెప్పటానికి నేను విచారిస్తున్నాను. ఇలా ఎందుకు జరుగుతోంది? ఎందుకంటే, జరుగుతున్న దానిని వారు పరిశీలించకపోవటమే. ప్రతి ఒక్కరూ ట్రాన్స్‌మిషన్ (ప్రాణాహుతి) విషయంలో అది జరుగుతున్నప్పుడు శ్రద్ధగా ఉండి, వ్యవస్థ మీద అది ఎలా పనిచేస్తూ ఉందో గమనించాలి. అప్పుడు ధ్యానం యొక్క అసలైన సంతృప్తి కలగ నారంభిస్తుంది. ఆ వ్యక్తి అనుభూతి చెందినా చెందకపోయినా కూడా ఆ ట్రాన్స్‌మిషన్ తన పని నిర్వహించి, తన బాధ్యతను ముగిస్తుంది. అసలు మనం ఏమి పొందామో మనం తెలుసుకోగలిగినప్పుడే మనకు అసలైన ఆనందం లభిస్తుంది" అని వివరించారు.

'మాస్టర్' చూడటానికి చాలా సామాన్యంగాను, విధేయులుగాను, దేనినీ త్రోసిపుచ్చనివారుగాను కనిపిస్తారు కాని, వారి పనితనంలోని పరిపూర్ణత్వం చాలా ఆకట్టుకునేదిగాను, సాటిలేనిదిగాను ఉంటుంది.

## 25

"మనం ఎప్పుడూ. అందరమూ కూడా మాస్టర్‌తో సంబంధం కలిగి ఉన్నాం కనుక, అభ్యాసులకు, ప్రిసెప్టర్లుకు సాధన గురించి, మిషన్ గురించి తమ కర్తవ్యాలుగాని, బాధ్యతలుగాని తెలియజెప్పాల్సిన అవసరం లేదనుకుంటున్నాను, నేను. 'మాస్టర్' ఇచ్చిన శక్తితో, 'మాస్టర్' నిర్ణయించిన విధానంలోనూ ఎటువంటి మార్పులేకుండా ప్రిసెప్టర్ ఇదివరలో తను నిర్వహించినట్లుగానే ఇప్పుడు కూడా నిర్వహిస్తూ ఉన్నాడు. నూతన అభ్యాసులు కూడా ఈ సహజమార్గ విధానంలో ఇప్పడు కూడా బాగా ఆనందింపజేయబడుతున్నారు.

మన 'మాస్టర్' శాశ్వతమైనవారు అయినట్లుగానే మన విధానం (సిస్టమ్) మరియు దాని ప్రభావం కూడా శాశ్వతమైనదే. దీనికి విరుద్ధమైన భావాలు / ఆలోచనలు కల్పించుకోవటంవలన మన కారణంగా అది అపార్థానికి గురవుతుంది. మాస్టర్ ఎప్పుడూ కూడా మనల్ని సానుకూలమైన ఆలోచనలను (Positive thinking) పెంపొందించుకోమన్నారు. ఎందుకంటే, సందేహాలు, కలవరపాట్లు మన ఆధ్యాత్మిక సాధనకు విషతుల్యం కనుక.

క్రమశిక్షణ అనేది ఏ సంస్థకయినా ఆత్మ వంటిది అని మనకు తెలుసు. మన ప్రియతమ మాస్టర్ ఆ విషయాన్ని లెక్కలేనన్నిసార్లు చెప్పినందున మనలో ప్రతి ఒక్కరమూ దానిని అలవరచుకోవాలి. అందుచేత మన 'మాస్టర్' ఆశించిన విధంగా మనందరమూ జీవించటానికి ప్రయత్నించటం మన విధిగా నేను భావిస్తున్నాను.

మనలో చాలామంది అనుభవం ప్రకారంగా, మన పూజ్య మాస్టర్‌గారి ఇంటికి చేరగానే ఒక ప్రత్యేకమైన వాతావరణాన్ని అనుభూతి చెందుతూ, ఒక విధంగా పూర్తిగా ఇల్లు, ఆఫీసు సంగతి మరచిపోతారు. మళ్ళీ

ఆశ్రమం విడిచిపెట్టగానే జ్ఞాపకం చేసుకుంటారు. “ఇది ఒక దివ్య కానుక. అది మనల్ని, ఎక్కడైతే ఏదీలేనటు వంటిదిగా ఉంటుందో అటువంటి ప్రత్యేక స్థితి కలిగినటువంటి ఉనికికి మనల్ని తీసుకువెళ్తుంది. ఇటువంటి స్థితిలో దైవానికి సామీప్యతానుభూతితో ఆ భక్తుడు (అభ్యాసీ) పరమానంద స్థితిలో అక్కడ ఉంటాడు. ఆ సామీప్యత దానిని మాన్పేగుణం కూడా కలిగి ఉంటుంది. అది ఒక రకంగా కృపా కానుక. దాని వలన షరుతుల్లేని ఉనికి అసాధ్యమే అయినా అది మన స్వంత ఉనికిలోను, జ్ఞానంలోను నిలిచి ఉంటున్నది వాస్తవం.”

‘బసంత్’ ఉత్సవ సందర్భంలో కలిగే వాతావరణం సాటిలేనిది. మాస్టర్ ఈ విధంగా చెప్పారు: “ఇటువంటి వాతావరణాన్ని ఉత్సవం జరిగిన తర్వాత మీరు చూడలేరు. ఆ మూడు రోజులు, ఒక దుప్పటి లేదా పందిరి వంటిది ఈ ఇంటి మీద పరచినట్లుగా ఉంటుందని నేను చెబుతున్నాను. ఉత్సవం ముగిశాక, లాలాజీ ఆ దుప్పటి యొక్క ఒక మూల పట్టుకొని లాగివేసినట్లుగా అవుతుంది. ఆ మూడు రోజులు అక్కడ ఉండేది ఒక దివ్య వాతావరణం. అది లాలాజీ సాహెబ్ కృప. అది చాలా పవిత్రమైనది, బాగా ఆధ్యాత్మికమైనదే కాకుండా, మరో ప్రపంచంలో జీవించినట్లుగా ఉంటుంది.”

మన పూర్వీకులు, ప్రార్థనలకు, ధ్యానానికి ప్రత్యేకించి ఒక గదిని నియమించుకొనమని సూచించారు. దానిలోని ఉద్దేశ్యం ఏమిటంటే, ఆ గది సాధారణ జీవన కార్యకలాపాలకు ఉపయోగపడకుండా, పవిత్రంగా ఉండాలని. “మాస్టర్ బోధన ఇంకా విస్తరించి ఒక స్వచ్ఛమైన, పవిత్రమైన విశ్వం యొక్క చివరి అంచులదాక ఉంటుంది. దానినిబట్టి సమస్త విశ్వం ఒక ప్రార్థనా మందిరంగా ఉంటుంది. పూర్వీకుల ఉద్దేశ్యం పరిమితమైనది. అది ఒక ఇంటిలో ఉన్న స్థలాన్ని మాత్రమే పవిత్రంగా ఉంచాలని చెప్పి, మిగిలిన ఇల్లు అంతా అపవిత్రంగా ఉన్నా ఫర్వాలేదన్నట్లుగా ఉంది. ఇది సరిపోదు అని ‘మాస్టర్’ చెబుతున్నారు. మన స్వంత హృదయంలో దానిని ఒక బిందువుతో ప్రారంభించవచ్చు. అక్కడ నాటినటువంటి పవిత్రతా బీజం మొలకెత్తించబడి, వ్యక్తగత మానవుని శరీర వ్యవస్థ నుంచి బాహ్యంగా విస్తరింపజేయాలి. అలాగే ఇంటి నుంచీ వెలపలకి, ఇంకా పైకి ప్రపంచం ఉపరితలానికి, చిట్టచివరకు సమస్త విశ్వానికే విస్తరిల్లి ఆ పవిత్రత యొక్క బాహువుల్లో ఇమిడిపోయే విధంగా మనం దానిని పెంచాలి.” ఇది ఎంత అసలైనది, విశాల దృక్పథంగలదో కదా!

కొన్ని సందర్భాలలో మనం ఒక క్రొత్త ప్రదేశానికి వెళ్ళినపుడు మనం కొన్ని చికాకులు పడతాము. దానికి భయభ్రాంతులు కారణం కావచ్చు. ధ్యానంలో కూర్చున్నప్పుడు, అది ఊపిరిసలపనట్లుగానో, ఇంక ఏదైనా అసౌకర్యంగానో అనిపిస్తుంది. దానికి మాస్టర్ ఈ విధంగా చెప్పారు: “ఇది దానంతట అదే జరగటమేకాక సునిశిత జ్ఞానం కలిగిన వ్యక్తికి (Sensitive person) ఇది రెండవ స్వభావంగా ఉంటుంది. అప్పుడు మాస్టర్ కటాక్షించి, శక్తి నిచ్చినట్లయితే, నీవు ఆ స్థలాన్ని శుద్ధి చేయవచ్చు, మాస్టర్ కృప ఆ స్థలంలో ప్రవహిస్తున్నట్లుగాను, అక్కడ ఉన్న సంస్కారాలనన్నింటినీ కడిగివేస్తున్నట్లుగాను ఊహించుకోవాలి. ఇక అంతే, అది ఎంత సులభమో కదా! అయితే అందుకుగాను విశ్వాసం మరియు దృఢ సంకల్పం ఉండి తీరాలి.”

పర్యావరణ ప్రాముఖ్యాన్ని గురించి మాస్టర్ చాలా గట్టిగా చెప్పారు. **"ఇప్పుడు నీవు ఇక్కడ ఉన్న పర్యావరణాన్ని చూస్తున్నావు. ఇది అసాధారణమైనది. ఇది అసాధారణంగా ఉందని అభ్యాసులందరూ అనుభూతి చెందుతారు. అది లాలాజీ సాహెబ్ కృప. ఇటువంటి పర్యావరణంలో అతితక్కువ కాలంలో ఆధ్యాత్మికంగా ఎదగటానికి అవకాశం కలుగుతుంది. నీవు ఎక్కడికి వెళ్ళినా ఇటువంటి పర్యావరణాన్నే సృష్టించుకోవాలి. అది చాలా సులభం. అప్పుడు నిన్ను బాహ్యాలోచనలు ఇబ్బందిపెట్టకుండా ఉండటం గమనిస్తావు.** అది ఒక ఈతగాడు ప్రత్యేక దుస్తులు ధరించినట్లుగా ఉంటుంది. అతనికి కావలసిన పర్యావరణాన్ని తన వెంట తీసుకొని అతడు సముద్రపు లోతుల్లోకి దూసుకుపోతాడు. ఆ విధంగా అతనికి సముద్రమంటె భయం ఉండదు."......**వారు వెళ్ళిపోగానే వాతావరణమంతా మారిపోతుంది. ఈ విధంగా ఎందుకు జరిగింది అని మాస్టర్‌ను ప్రశ్నించగా, వారు నవ్వుతూ ఇలా చెప్పారు: "అవును, నీవు గమనించినట్లుగా మార్పు ఉంది. కాని అది నా తప్పు కాదు. నేను ఎక్కడికి వెళ్ళినా అటువంటి వాతావరణాన్నే సృష్టిస్తాను. కాని నేను ఆ ప్రాంతం వదలి వెళ్ళాక జనం దానిని భగ్నపరిస్తే దానికి నేనేమి చేయాలి? అదే వాతావరణాన్ని నిలుపుకోవటానికి మనం మన ఆలోచలను నియంత్రించుకోవాలి.** ఆలోచనలు వాతావరణాన్ని కల్పిస్తాయి......ఉద్రేకం, కోపం తొలగించుకోవాలి. అలాగే వాంఛలను కూడా. ఎందుకంటే, ఇవన్నీ వాతావరణాన్ని భంగపరుస్తాయి. ఒకవేళ ఇలా జరిగినప్పటికి, దానిని మళ్ళీ ధ్యానంతోను, సక్రమ ప్రవర్తనతోను మార్చవచ్చు."

**వాతావరణ ప్రాముఖ్యతను గురించి మాస్టర్ చెప్పినవాటిల్లో ఇది ఒక మచ్చుతునక మాత్రమే. దీనినంతటినీ వివరించేది వారి ఋతువాణి (Voice Real), అయినా కూడా 'వారు' ఎంత సాదాగా, వినయంగా ఉన్నారో కదా!**

"భౌతిక జీవనం కనుక మనల్ని దారి తప్పించి, లక్ష్యానికి దూరంగా నడుపుతున్నట్లయితే, ఈ భౌతిక జీవనంలో మనం సరియైన పంథాలో జీవించకపోవటమనేది ఖచ్చితంగా మన తప్పు మాత్రమే. అప్పుడింక మనం చేయవలసిందల్లా, మళ్ళీ మన మార్గంలోకి మళ్ళడమే. అది ఎలా అంటే, **మనం జీవితానికి సరియైన "సమతూకం" పునరుద్ధరణ చేయాలి. తద్వారా మన మనుగడ యొక్క రెండు భాగాలు ప్రశాంతంగా ఉండి, సమతుల్యత ఏర్పడుతుంది. అప్పుడు సాధారణ మానవుడు పరిపూర్ణ మానవుడుగా తయారుకావటానికి ముందడుగు వేస్తాడు."**

"చాలామంది మానవులు మృగాలుగా తమ జీవితం ప్రారంభిస్తారని, వారిని సరైన మానవులుగా తీర్చిదిద్దటం సాధనలో మొదటిమెట్టు అని మాస్టర్ చెప్పారు. ఆ మృగతుల్యమైన మానవుడు ధ్యాన సాధన ద్వారా అసలైన మానవుడుగా తయారవుతాడు. ఆ సాధన అతని మానసిక ప్రవృత్తులను క్రమబద్ధీకరించి మళ్ళీ ఆ భౌతికస్థాయికి తీసుకొనిరావటానికిగాను సావకాశం కల్పిస్తుంది. కనుక దానిని మనస్సుతో ప్రారంభించాలి."

మాస్టర్ ఇంకా ఈ విధంగా చెప్పారు: "ఎవ్వరైనాగాని ఏ ఒక్కని జీవితాన్నైనాసరే, మానవ వ్యవస్థ యొక్క అన్ని పనితనాలను "సాధారణీకరణ" గావించటానికి క్రమబద్ధం చేయగలదు. దానితో ఆ వ్యక్తి

పరిపూర్ణ మానవునిగా తయారవుతాడు. "సాధారణీకరణ" అను మాట ఈ సందర్భంలో చాలా ప్రముఖమైనదిగా ఉంటుంది." మనం సంకల్పించుకుంటే, మాస్టర్ సహాయం, మార్గదర్శకత్వం ఎల్లప్పుడూ ఉంటాయి. అయితే ఇక్కడ 'సంకల్పం' (Willing) అను మాటకు లోతైన అర్థం ఉంది. అది కేవలం 'వారి' సహాయానికి అంగీకరించి తదుపరి చర్యలన్నింటినీ మరచిపోవటం కాదు. మిషన్‌లో చేరటానికి సమ్మతించి యాంత్రికంగా పనులు చేయటమూ కాదు. ఈ సంకల్పం యొక్క భావన (Willingness) మాస్టర్ సంపూర్ణ శరణాగతిని నిర్దేశిస్తుంది. "ఒక్క దెబ్బతో సామాజిక కుసంస్కారాన్ని మాస్టర్ కూలదోయటమనేది ప్రధానాంశం కాదు, అలాగే సామాజిక పేరుప్రతిష్టలూ ముఖ్యంకాదు. మరి ఇంకేమిటి? ఆఖరికి విద్య కూడ అవసరమే. ఇంక విజయానికి కావలసినదంతా మాస్టర్ మార్గదర్శకత్వాన్ని అభ్యాసీ సమ్మతించటంలోను, పరిశోధనా దృష్టి లేకుండా మార్గంలో సాగిపోవటమే. ఆదర్శప్రాయమైన అభ్యాసీ యొక్క దృక్పథం ఎలా ఉండాలి? మాస్టర్ మాటల్లో అది –"అతడు దుస్తులు ధరింపజేసేవాని చేతిలో ఒక మృతునిలాగా ఉండాలి. అభిప్రాయాలు ఏమీ లేనివాడుగా, పూర్తిగా ఎటువంటి ప్రతిఘటనలేనివాడుగానూ ఉండాలి. మాస్టర్ యొక్క ఆధ్యాత్మిక శక్తులను శారీరికంగా గాని, మానసికంగా గాని ప్రతిఘటన చేయనటువంటి వాడైన అభ్యాసీ ఆదర్శవంతమైన వస్తువుగా పరిగణించబడతాడు.

"అభ్యాసీ యొక్క గత ఆలోచనలను, చేసిన పనులను విస్మరించి, 'వారు' కేవలం అతని సమ్మతిని మాత్రమే కోరతారు... గతమే మనల్ని వర్తమానంలోకి తీసుకువచ్చింది. అంతకుమించి చేయటానికి దానికి శక్తిలేదు. వర్తమానంలో మనం చేసేది మాత్రమే మన భవిష్యత్తు. కనుక ఇప్పుడు మన జీవన విధానం మార్చుకోవటం ద్వారా భవిష్యత్తును మార్చటానికి వీలవుతుంది. అందుచేతనే మాస్టర్, గతాన్ని గురించి ఏమాత్రమూ ఆలోచించవద్దనీ, వర్తమానం గురించి మాత్రమే ఆలోచిస్తూ ముఖ్యంగా కార్యోన్ముఖం కావాలని బోధిస్తూ ఉంటారు. మానవులు తన చుట్టూ సృష్టించుకున్న అధికారం, ధనం, పేరుప్రతిష్టలు, విద్యలాంటి బూటక భవంతులన్నింటినీ మాస్టర్ కూల్చివేసినట్లుగానే మనం కూడా వీటన్నింటినీ మన స్వంత మానస దృక్పథం నుంచి ధ్వంసం చేయాల్సి ఉంది. కనుక సమస్త మానవాళిపట్ల, దానికి చెందిన ఏ భాగంపట్ల గాని ఒక మానవమాత్రునిగా ఈ సహనం దాల్చి దానిని జీర్ణించుకుని ఆచరించవలసి ఉంటుంది. ఇంకా ఆ విధంగా మానవ లక్షణాలన్నింటినీ వాటి కూకటి వ్రేళ్ళతోసహా నిర్మూలించటంలో మాస్టర్ చాలా దయామయుడుగాను, దైవ సమానుడుగాను ఉంటారు. సృష్టికర్తకు అందరూ ఒక్కటే అయినందున ఇది 'వారి' దివ్యజ్ఞానం యొక్క కానుక అవుతుంది." ఈ ఏకత్వమును గురించి వేదికలమీద మాట్లాడిన దానికి, 'వారి' రక్షణలో స్వయంగా అనుభూతి చెందిన దానికి మధ్యగల భేదం మనం తెలుసుకోగలుగుతాం. ఇటువంటి విశ్లేషణల నన్నింటినీ వదిలేసి ఎవరైతే మార్పుచెంది ఎదుగుతారో, ఆ విధంగా వారి దర్శనం, చైతన్యం ఉంటాయి. ఇటువంటి ఉన్నతికి సమాంతరంగా మరో సదవకాశం కూడా కల్పించబడింది. అది ఏమిటంటే, ఇతరులకు, మార్పు చెందటంలో శ్రమించువారికి మరియు ఉన్నతిని కోరుకుంటున్నవారికి సహాయపడటం. ఆ విధంగా మాస్టర్ మౌనంగా చేసే పనిలో 'వారు' ఒక సంస్కరణకర్తగా మనం గ్రహిస్తాం. ఈ విధంగా చేసే పనిలో ఒకరిని ప్రార్థించటంగాని, విమర్శించటంగాని అలాగే త్రోసిపుచ్చటంగాని ఏమీ

లేకుండా.... తమంతటతాముగానే గోప్యంగా, మౌనంగా చేసుకుంటూ, అదే విధంగా ఇతరులచేత, ఇతరుల కొరకు జరిపించే విధంగా చేస్తారు. మాస్టర్ వినయంగాను, మౌనంగాను, ఎటువంటి ప్రచారం లేకుండాను ఈ విధంగా పని చేస్తారు –అయితే ప్రకృతి యొక్క శక్తి, జ్ఞానం వంటి అనంతమైన వనరులు –'వారు' ఒక దివ్య పురుషుడు అయి ఉండటం మూలంగా వారిని వెన్నంటి ఉండటంతో అది సాధ్యపడుతుంది.

మనం ఆచారాలు, సంప్రదాయాలు మరియు మతపరమైనవాటికి చెందిన మాటలను ఉపయోగించ టానికి అలవాటుపడి అటువంటి మాటల భావమే సరియైనదని భావిస్తూ ఉంటాము. మాస్టర్, తన మామూలు ధోరణిలోను, సరళంగాను, ఊహకందని విధంగాను, అలా అనుకరణకు వీలులేని విధంగా ఈ విధంగా చెప్పారు: "దానిని మీరు ధర్మం అనుకుంటున్నారా? మీ సోదర మానవులైన పేదవారికి అన్న వస్త్రాలు సమర్పించటం ధర్మ(గుణ)ం కాదు. అది మీ బాధ్యత. మానవులుగా మనం, బాధిత సోదర సోదరీమణులను ఆదుకోవటం మన బాధ్యత. దీనిని ధర్మం అని చెప్పుకోవటం చాలా సిగ్గుచేటు." వారు దానికి జోడిస్తూ – "ఒక వ్యక్తి నిజంగా ఏ ఒక్క కానుకనైనా ఇవ్వగలిగి ఉండకపోయినట్లయితే అతడు ఏరకంగాను ఏ ఒక్క పని చేయటానికీ అర్హుడుకాడు" అన్నారు.

అయినా కూడ, "మాస్టర్ ఎన్నడూ 'కావాలి' (Want) అను మాట ప్రయోగించలేదు, దాని స్థానంలో 'అవసరం' (Needs) అను మాటను మాత్రమే ఉపయోగించారు. దీనినిబట్టి ఈ రెండు మాటల మధ్య ఏదో భేదం ఉందని తెలియపరుస్తుంది. 'కావాలి' అనటంలో మౌలికంగా భౌతికమైన ఉనికి కొరకు (అనగా బ్రతుకుతెరువు కోసం) అయి ఉండగా 'కోరటం' అనేది కోరికలతో సృష్టింపబడినదిగాను, ఒక రకంగా అవసరానికి మించినదిగాను లేదా ఉనికి కొరకు అవసరం కానిదిగాను అవుతుంది."

కొన్ని సందర్భాలలో, మాస్టర్ అడిగిన వివరణలకు దాతలు సమాధానం ఇచ్చినప్పటికీ విరాళాలను మాస్టర్ నిరాకరించారు. దాతల యొక్క స్థితిగతులు, ఆదాయం, వారి మీద ఆధారపడి ఉన్నవారు– ఇటువంటి వాటిని గురించిన వివరాలు 'వారు' అడిగేవారు. విరాళాలను ఎందుకు నిరాకరించారు అని ప్రశ్నించినపుడు 'వారు' చెప్పిన మాటలు – "కొంతమంది నిజాయితీతో సంస్థకు తోడ్పడాలనుకుంటారు. నిజంగా వారు అందుకు తగిన వారై ఉంటే, (ఆ ఖర్చును భరించగలిగినవారై ఉంటే) వారిచ్చే దానిని అంగీకరిస్తాను. నాకు విరాళం ఇవ్వదలచినవారిలో కొంతమంది వారి దాతృత్వంతో నన్ను మెప్పించదలచినదిగా ఉంటుంది (నవ్వుతూ చెప్పారు). ఆ విరాళం హృదయం నుంచి ఇవ్వబడకుండా పర్సు నుంచి ఇవ్వబడుతుంది. అటువంటి సందర్భాలలో నేను దానిని నిరాకరిస్తాను." దీనినిబట్టి మనం అర్థం చేసుకోవాల్సింది, విరాళం అనేది మాస్టర్‌పట్ల, మిషన్‌పట్ల అభ్యాసీకి ఉండే ప్రేమకు నిదర్శనంగా ఉంటుంది. కనుక **దాత యొక్క ప్రేమకు చిహ్నంగా మాత్రమే మాస్టర్ (బాబూజీ) విరాళం తీసుకోవటానికి అంగీకరిస్తారు.** దీనికి సాదృశ్యంగా– వారు పెద్ద మొత్తంలో విరాళాలను తిరస్కరించిన సందర్భాలు విన్నాం. ఇంకొక సందర్భంలో ఇది కూడా విన్నాం: ఒక అభ్యాసీ అయిన ఆమె, తన కళ్ళల్లో నీళ్ళు నింపుకుని, సిగ్గుతో తటపటాయిస్తూ అతివినయంగా స్వల్ప మొత్తాన్ని విరాళంగా స్వీకరించమని అభ్యర్థించినపుడు, మాస్టర్ అందుకు అమితానందంతో వెంటనే అంగీకరించారు. ఈ విషయాన్ని వారు కొన్ని నెలల తరబడి అందరికీ వివరిస్తూ ఉండేవారు. అంత చిన్న

మొత్తాన్ని అర్పించినందుకు ఇంత గొప్పగా ఎందుకు చెబుతున్నారు అని ప్రశ్నించినపుడు –మాస్టర్ ఈ విధంగా వివరించారు – **ఒక ధనికుడు పెద్ద మొత్తం సమర్పించినట్లయితే అదేమంత గొప్ప విషయం కాదు, అది అతని సంపదలో అల్పభాగమే. అలాకాకుండా ఒక శ్రమజీవి పొదుపు చేసిన స్వల్ప ధనాన్ని అభ్యాసీగా సమర్పించినట్లయితే అది అభ్యాసీ యొక్క సంపూర్ణ పొదుపుగా గుర్తించబడుతుంది. దాని వెనుక దాగి ఉన్న త్యాగం, ప్రేమ వెల్లడవుతాయి. అందువలన దానికి 'వారు' బాగా విలువ నిచ్చారు.**

ఇప్పుడు మరొక సందర్భాన్ని జ్ఞాపకం చేసుకుందాం: బాగా వయస్సున్న వ్యక్తి ఒకరు షాజహాన్‌పూర్‌లో మాస్టర్‌ను కలుసుకోవటానికి వచ్చాడు. సంభాషణవశాత్తు అతడు తాను ఒక సంఘ సేవకుడిగా పరిచయం చేసుకున్నాడు. మాస్టర్, అతడు సంఘ సేవాపరుడైనందుకు అతనికి సంతోషం వ్యక్తంచేస్తూనే, అతడు అసలు ఏమి చేస్తాడు అని ప్రశ్నించారు. దానికి సమాధానం ఇస్తూ అతడు, గ్రామాలలో సభలు నిర్వహిస్తాననీ, అక్కడ ఆపన్నులకు దుస్తులు పంచుతూ పెద్దస్థాయిలో బీదలకు అన్నదానం కూడా చేస్తానని చెప్పాడు. సంఘసేవను పురస్కరించుకుని అతనికున్న దృష్టిని తెలుసుకుని విస్తుపోతూ ఈ విధంగా చెప్పారు: "ఇది సరైనదికాదు. ఒక మానవమాత్రుడిగా నీ సోదర, సోదరీమణులకు బట్టలు లేనివారికి బట్టలు, ఆకలిగా ఉన్నవారికి ఆహారం సమకూర్చటం నీ బాధ్యత. దీనిని నీవు సంఘసేవగా పేర్కొనటం దురదృష్టకరం. అసలైన సంఘసేవ ఇది కానేకాదు. నీకు ఎప్పుడైతే నీ సోదర సోదరీమణులను సాక్షాత్కారమనబడు నిజమైన లక్ష్యానికి చేర్చటానికి నీవు ఏమైనా చేయగలిగితే, అది సంఘసేవ అనబడుతుంది." అతడు అక్కడి నుండి వెళ్ళిపోయాక మాస్టర్ ఈ విధంగా వ్యాఖ్యానించారు: "చూడండి! మన విలువలు ఎలా పతనమయ్యాయో. మన దేశం, ఎప్పటినుంచో ఆధ్యాత్మిక విలువలకు, మన దేశీయుల ఔదార్యానికి పేరుప్రఖ్యాతలు పొందింది. ఇప్పుడైతే మనం ఈ విధంగా తయారయ్యాం. నేను చెబుతున్నది ఏమిటంటే, ఇప్పటికి కూడ, భారతదేశంలో మీరు చూసినంత మర్యాద ప్రపంచంలో మరెక్కడా చూడలేరు. **లాలాజీ దయవలన భారతదేశం మళ్ళీ సమస్త మానవాళికి ఆధ్యాత్మిక నాయకత్వస్థాయికి ఎదుగుతుంది."**

ప్రేమ గురించి మనం లోతుగా ఇదివరలో అధ్యయనం చేసి ఉన్నాం, మరి ఇప్పుడు ఈ మహా ఆత్మ, స్వల్ప విషయంలో కూడా అత్యంత శ్రద్ధబూని ప్రయోగిస్తున్న మాటలు – పైపైన చెప్పేటటువంటివి కాకుండా హృదయాంతరాళం నుంచి సవినయంగాను, ప్రేమతోను, సున్నితమైనవిగాను ఉంటాయి. కాబట్టి, మనం సాలోచనగా ఆలోచించి, 'వారు' తలచినట్లుగా పూనుకున్నట్లయితే మన పురోగతి సహజంగానే శీఘ్రగతి నందుతుంది.

సామాన్యంగా మానవుడు తన స్వంత విరుద్ధవ్యక్తిత్వం కలిగి ఉంటాడు. అయితే వ్యక్తికీ – వ్యక్తికీ మధ్య మారుతూ ఉండవచ్చు. అతని బాహ్యమైన 'నేను'కు ఆంతరికమైన 'నేను'కు మధ్య వారధి ఎంత ఇరుకుగా ఉంటే, అంత మంచిది. తను ప్రార్థించేదాన్ని కనీసం కొంత మెరుగ్గానైనా పొందగలిగితేనే అతడు ఆచరణకు పూనుకుంటాడు. ఒక రకంగా చెప్పాలంటే, "మాస్టర్ స్వంత గృహావరణంలోనే ఎవ్వరైనా చూడవచ్చు. 'వారి' సిద్ధాంతాలు ఖచ్చితంగా అమలుపర్చబడతాయి. మాస్టర్ తాను బోధించే వాటికి సజీవ ఉదాహరణలుగా నిలిచి, అవే మనకు సూచనలిచ్చినట్లుగా ఉంటుంది." సందర్శకులకు ఏర్పాటుచేసిన వసతి అతి సాధారణంగా

గాను, సౌకర్యవంతంగానూ ఉంటుంది. 'మాస్టర్' నుంచి వ్యక్తిగతంగా సేవలు పొందినట్టివారు చెప్పేదానినిబట్టి– అక్కడ ఉన్న పరిస్థితులనుబట్టి, వారిపై కురిపించిన ప్రేమాభిమానాల వెల్లువ వారికి ఆశ్చర్యం కలిగించింది. అది సామాన్యమైన వంటకాలతో రుచికరంగాను, పోషకాహారంగాను ఉంది– అది మెప్పుకోసం కాదు– బాగా నచ్చాలనీ కాదు. మెప్పించే రుచులూ కాదు– ఆ విధంగా ఏమాత్రం డాంబికం (డాబు – దర్పం) లేకుండా ఉందని చెప్పారు." సాత్వికమైన ఆహారం, ప్రకృతి మన జీవనం ఎలా ఉండాలో నిర్దేశించిన విధంగా మనం జీవించటానికి తోడ్పడుతుంది. శరీరం యొక్క మనుగడకు, ఆరోగ్యవంతంగా నిలుపుకోవటానికి భుజించేదే ఆహారం కాని మరేదీకాదు. ప్రత్యక్ష ఉదాహరణ ద్వారా 'మాస్టర్' బోధించిన ఈ గుణపాఠం చాలా విలువైనది. మనం గమనించవలసింది – వారు బోధ చేయరు. సూటిగా సలహాలు చాలా అరుదుగా ఇస్తారు, కారణాలు మనకు తెలిసినవే. ఒకానొక సందర్భలో, వారు చెప్పారు: "ఇలా చూడండి! నేను శరీరానికి సామాన్యమైన ఆహారాన్ని ఇస్తాను కాని ఆత్మకు నేను దివ్యాహారాన్ని సమకూర్చుతాను. '––' నేను వారి ఆత్మకు పూర్తి బాధ్యత వహిస్తాను, అయితే శరీరాన్ని వారే స్వయంగా సంరక్షించుకోవాలి."

**"మాస్టర్ మానవాళికి ఇచ్చే సందేశం––"ప్రకృతి ననుసరించి సహజంగా ఉండండి" అని. ఇతరులకు ఏవిధంగా జీవించాలి అని చెబుతారో 'వారూ' అలాగే జీవనం చేస్తారు. కృత్రిమ విధానాలు అనవసరమనీ, అది ప్రమాదకరమనీ, మోసపూరితమనీ, మాస్టర్ భావిస్తారు. మన ఆతిథ్యం మన విధానాలకు తగినట్లుగా ఉండాలి. అతిథ్యం, ఆకర్షణీయమైన ఆతిథ్యం అప్పు తెచ్చిన ధనంతో నిర్వహించటం వంటివి వంచనతో కూడినదిగా ఉండి, ఇతరులను మెప్పించటానికి చేసేవిగా ఉంటాయి. ఇవి అసత్యంగాను, అవాస్తవికంగాను ఉండి, సత్యత్వానికి (రియాలిటీ) అవరోధాలుగా నిలుస్తాయి. ఇది మనం నేర్చుకోవల్సిందీ, అందరికీ తెలియజేయవల్సిన నీతి పాఠం (లేదా గుణపాఠం)."**

**'వారి' ప్రకటనలో ఎంత ప్రగాఢమైన సత్యం దాగి ఉందో చూడండి! "నీ స్వంత గృహంలో నీవు ఒక అతిథివి మాత్రమేనని భావించు. అప్పుడు నీ సమస్యలన్నీ దూరమవుతాయి. నీ భార్యాబిడ్డల్ని దైవం నీకు అప్పగించిన ఒక ట్రస్టు ఆస్తిగా పరగణించు. వాళ్ళు నీ వాళ్ళు కాదు. వాళ్ళు నీ భార్యయూ కాదు, నీ బిడ్డలూ కారు; వాళ్ళు నీ ట్రస్టు క్రింద, నీ సంరక్షణలో ఉన్నారు. నీవు దీనిని అర్థం చేసుకో! స్వాధీనంలో కలిగి ఉండటమనే భావంలేకుండా పోవాలి.** 'ఈ వస్తువు నాది' అని నీవు తలంచినప్పుడే ఆ పోగకోట్టుకోవటం కూడా ఉంటుంది." దీనినంతటినీ ద్రిగమింగటానికి మనకు కష్టమనిపించవచ్చు. మామూలుగానే 'మాస్టర్' చెప్పిన పరిష్కారం ఒక్కటి ఉంది. ఈ పాత్రను 'మాస్టర్' సూచించిన విధంగా, కృత్రిమంగానూ, సిద్ధాంతరీత్యానూ, నిజాయితీతోను మనం నిర్వహించాలి. 'వారు' ఆశించిన స్థాయికి ఎదగటానికి మనకు 'వారు' బలం చేకూర్చుతారు. మాస్టర్ ఇంకా ఈ విధంగా చెప్పారు: **"గృహస్థ జీవితం ఒక ముఖ్యమైన శిక్షణా క్షేత్రం; ఎందుకంటే, ఇక్కడ మనం ఒక నిజమైన ధర్మగుణం, నిజమైన ప్రేమ, నిజమైన వైరాగ్యం యొక్క శిక్షణ పొందుతాము అని చెప్పేవారు. అటువంటి గృహస్థాశ్రమంలో మాత్రమే మనల్ని గురించి మనం ఆలోచించుకునేముందు ఇతరుల గురించి ఆలోచించటం నేర్చుకుంటాము. అది చాలా ముఖ్యమైనదే కాకుండా చాలా సులభమని నేను చెబుతున్నాను. అందుకు మనస్సును మళ్ళించండి."**

కొంతకాలం క్రిందట మాస్టర్ ఒక అభ్యాసీతో ఈ విధంగా చెప్పారు: "చూడు, నీవు ఎప్పుడూ నా పాదాల చెంతనే ఉంటున్నావు – వాటిని నొక్కుతూగానీ లేక మరొకటిగానో.....నేను బయటికి వెళ్ళే ముందు నా చేతి కర్రను అందిస్తున్నావు; ఇదంతా అనవసరం; దీనికి బదులు నాపట్ల నీవు ప్రేమను పెంచుకుంటే మంచిది." దాని ఉద్దేశ్యం ఏమిటి? అది పూర్తిగా మనకు లాభం చేకూర్చటానికేనని మరచిపోకూడదు.

**మాస్టర్ చాలా వినయమంతులు అయి ఉండి కూడ, ఎంత సూక్ష్మంగా, క్రియాశీలంగా ఉండేవారో! వారు మన పురోగమనంలోనూ, మనలోనూ ఉన్నారు. మనకు ఏమాత్రమైనా కృతజ్ఞత ఉండినట్లయితే, 'వారు ఆశించినదాని స్థాయికి ఎదిగే ప్రయత్నంలో మనం అందుకు తగ్గ ప్రయత్నాలన్నీ చేపట్టాలి.**

"మాస్టర్‌కు తన భక్తులపట్లగల అవ్యక్తగత ప్రేమ, ప్రత్యేకించి ఏ ఒక్కరిపట్లనోకాదు, అద్భుతకృత్యాల ద్వారా వెల్లడి చేయబడలేదు కాని ఆ ప్రేమ ప్రతి చిన్న విషయంలోను, ప్రాముఖ్యతలేని దానిలోను, తరచుగా గుర్తించలేనిదిగా ఉంటూనే వాటి వెనుక దాగి ఉండి, వినయపూర్వకమైన నిత్యజీవనక్రమంలో కార్యరూపం దాల్చుతూ ఉండేది." అది ఎలాగంటే– నిద్రిస్తూన్న అభ్యాసికి దుప్పటి కప్పటం, దాని అంచులను కాళ్ళ క్రిందికి సర్దటం, (బసంత్ ఉత్సవ సందర్భంలో నూలుబట్టతో కప్పుకున్న అభ్యాసీకి) తన శరీరంపై ఉన్న ఉన్ని వస్త్రాన్ని తీసి అభ్యాసికి ధరించమని ఇవ్వటం జరిగాయి-- మనలో ఏ ఒక్కరం కూడా ఒక సోదర అభ్యాసి దుస్థితిని గుర్తించలేకపోయినందుకు సున్నిత హృదయం ఉన్న ఏ వ్యక్తి అయినా సిగ్గుపడాల్సిందే-- అందుకు మనల్ని మనమే ఓదార్చుకోవాలి. ఒక ఆలోచనతో--మాస్టర్ నిరుపమానమైన వారు; ఇతరుల అవసరాలను తక్షణం గుర్తించటంలోను, అందుకు స్పందించి తగిన సపర్యలు వెంటనే చేపట్టటంలోను వారికి మరెవ్వరూ సాటిరారు. అటువంటి సందర్భాలు పునర్విమర్శ చేసుకున్నప్పటికీ, అవి క్రొత్తవిగానే అనిపిస్తుంది కాని ఆ విధంగా తిరగ చెప్పుకున్నంతమాత్రాన వారి ప్రేమ ఎప్పుడూ మసకబారదు.

దీనిని గురించి ఇంకా ఏమి చెప్పాలి? ఒక సందర్భంలో మాస్టర్ బసంత్ ఉత్సవానికి వచ్చిన సందర్శకుల కోసం రెండు గ్లాసుల పాలు ఏర్పాటు చేసి ఉంచారు. ఇంతలో ఎవరో వచ్చి మాస్టర్‌కు మరొక గ్లాసు తెమ్మని ఆజ్ఞాపించినపుడు 'వారు' ఎలా బదులిచ్చారో చూడండి: 'నేను పాలు త్రాగలేను" అన్నారు. అది ఎంత దివ్యమైన ఆతిథ్యమోగదా! అయ్యో! ఇదంతా గమనిస్తూనే ఉన్నప్పటికి, వారిని అనుకరించటంలోను, కనీసం వారి సంకేతాలనైనా గ్రహించటంలోను మనం ఎంత బలహీనులముగాను, చేతగానివారముగాను ఉన్నామో చూడండి. ఇటువంటివి, ఇంకా వెలుగులోకి రానటువంటి ఘట్టాలు, ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి ఉన్న ఎన్నో హృదయాలు మాస్టర్‌పట్ల, ప్రేమ బీజాలు నాటారు. మాస్టర్ దివ్యప్రేమను చాటే ప్రతి క్రొత్త మాట మనలో వారిపట్లగల ప్రేమను బలపరుస్తుంది. 'వారి'తో సంబంధం నెరపటానికి వచ్చిన వారందరినీ ఆకర్షించే శక్తి యొక్క రహస్యం ఇదే. మాస్టర్‌తో తమ సాంగత్యం కొన్ని నిమిషాలు మాత్రమే అయినప్పటికీ వారి జన్మల్నింటిలోను మాస్టర్ తమకు తెలిసినవారేనని విశ్వాసం కలిగినట్లుగా చాలామంది చెప్పుకున్నారు...... ఇతరులు తమ అనుచరులు తమతో సంబంధం కలిగి, విడిచిపెట్టకుండా ఉండటంకోసం తమ శక్తిని భయపెట్టటం లేదా ఆశపెట్టటం వంటివి అస్త్రాలుగా ఉపయోగించవచ్చు. **నా 'మాస్టర్'కు ఉన్న ఆయుధం ఒక్కటే, అది సమస్త మానవాళిపట్ల వారి దివ్యప్రేమ; అది ప్రతిఫలం ఏమీ ఆశించదు-- ఒకవేళ 'వారు'**

**ఏదైనా అడిగినట్లయితే, అవి మన హృదయాలుకాక మరేమీ కాదు.** "ఒక సంఘటన మీ ముందుంచుతాను. మాస్టర్ మన కేంద్రాలలో ఒక దానిని సందర్శిస్తున్నప్పుడు, ఒక పెద్దమనిషి చాలామందిని ఆహ్వానించి మధ్యాహ్నం మంచి విందు భోజనం ఏర్పాటు చేశాడు. తనకు నివేదించిన ఆహారంలో కొన్ని ముద్దలు మాత్రమే తిని మాస్టర్ ఒంటిరిగా మరొక గదిలో కూర్చుండిపోయారు. కొద్ది సమయం తర్వాత విందు ఏర్పాటుచేసిన పెద్దమనిషి వచ్చి భోజనం సంతృప్తికరంగా ఉందా అని మాస్టర్‌ను అడిగాడు. **మాస్టర్ నవ్వుతూ, తానేదో బహుకొద్దిగా తిన్నప్పటికీ ప్రతిదీ బాగానే ఉందని సమాధానం ఇచ్చారు. ఇంకా ఏమైనా కావాలా అన్నట్లుగా ఆ పెద్దమనిషి అడిగాడు. మాస్టర్ శాంతంగా నవ్వి, "అవును, నీవు నాకు నీ హృదయాన్ని సమర్పించవచ్చు" అన్నారు. ఆ పెద్దమనిషి దాని భావాన్ని స్పష్టంగా, తగినరీతిలో అర్థం చేసుకోలేకపోయి, ఒక చిరునవ్వు విసిరి ఇతర ఆహ్వానితులను పరామర్శించటానికి వెళ్ళిపోయాడు. వారి ప్రేమయేగాకుండా– వారి దివ్యప్రేమ, రక్షణ మరియు సావధానం లాంటివి అటుంచి కొన్ని సమయాల్లో దురదృష్టవశాత్తు మాస్టర్ స్వర్ణవాక్కుల ఆంతర్యాన్ని తెలుసుకోవటంలో మనం విఫలమవుతాం. ఇదంతా మనకు తెలియకుండా క్రమ్మి ఉన్న ముసుగు ఏమిటి?––కనుక విషయాలన్నింటినీ వారి దృష్టితో చూడటానికి ప్రయత్నించటంతోపాటు, 'వారు' ఆశించిన విధంగా ఉన్నతినంది ఈ వినయరూపమైన మహా ఆత్మకు సంతృప్తిని చేకూర్చుదాం.**

**మాస్టర్ సహాయం అపరిమితమైనది, మార్గదర్శకం లేదా హెచ్చరిక, ఇంకా చెప్పాలంటే సేవ, త్యాగం లేదా ప్రేమ కావచ్చు. 'వారు' సదా మనతోనే ఉంటారు. కాని మనం సామాన్యంగా మన సమస్యల్లో కూరుకుపోయి ఉండటం, వారు చూస్తూ ఉండటానికేనా! ఏ అభ్యాసీ అయినా సరే, ఎప్పుడైనా సరే ఒక చంటి పిల్లవానిలలాగా మాస్టర్‌వైపు తన తల్లివద్దకు దూకినట్లుగా అడుగులు వేసినట్లయితే మాస్టర్ అటువంటి అభ్యాసీని సంరక్షిస్తారు.**

**"మాస్టర్ ప్రేమ స్వచ్ఛమైనది, పవిత్రమైనది కావటం మూలంగా వారి భక్తులందరూ 'వారి'ని 'వారి' కొరకే ప్రేమించగలుగుతారు. మాస్టర్ ప్రేమ ఎంత పవిత్రమైనదీ, ఏమీ ఆశించటువంటిదీ అంటే, అందుకు అభ్యాసులు ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో పవిత్రంగాను, ఎటువంటి ప్రతిఫలాపేక్ష లేకుండాను పురోగతిని సాధిస్తూ ప్రేమను వృద్ధి చేసుకోవాలి.**

ఇటువంటి ప్రేమ అభ్యాసీలో పెంపొందినపుడు, 'బేరసారాలు' (Transaction) యొక్క భావం లేకుండాపోయే దశ ఏర్పడుతుంది. అప్పుడింక ప్రేమకొరకు గాని, లక్ష్యంకొరకు గాని ప్రశ్న తలెత్తదు. ప్రేమ అయితే ఉంటుంది; ఎందుకంటే హృదయంలో **మాస్టర్‌పట్ల ప్రేమలేకుండా జీవించటం అసాధ్యం.** ఇది ఒక నూతనమైనది, ఆశ్చర్యకరమైనది మరియు అందమైనటువంటి విషయమై ఉండగా, ఈ దశలో మాస్టర్‌చేత ప్రేమించబడటం అను భావం ప్రాధాన్యతలేనిదిగా అయిపోతుంది. ఇక ముఖ్యమైనదిగా ఉండేది ఏమిటంటే, మాస్టర్‌పట్ల అభ్యాసీ హృదయంలో ప్రేమ. ఈ ప్రేమ పెరిగి పెరిగి ఒకానొక దశలో – హృదయం బ్రద్దలైపోతుందా అనిపించునట్టి దశ ఏర్పడుతుంది.

**దివ్యప్రేమ యొక్క పెరుగుదలయే, ఏ వ్యక్తికి సంబంధించినదైనా సరే అతని ఆధ్యాత్మిక ఉన్నతిలో మహాద్భుతమని నేను భావిస్తాను. మాస్టర్ ఏమి అనుగ్రహిస్తారను స్వల్ప ఆలోచన కూడా ఇంక ఉండదు."**

ఆ తర్వాత, (సెల్ఫ్) అహం మటుమాయమైపోయి, గురువు మాత్రమే అభ్యాసీ దృష్టిలో నిలిచి ఉండగా, ఆ తర్వాత అతడు తన 'గురువు'లో ఎంతగా లీనమైపోతాడంటే, అతని లక్ష్యమైన ప్రేమ కూడ అతడి నుండి మాయమైపోతుంది. ఆ విధంగా ప్రేమ కూడా స్వయంగా అంతర్థానమైపోతుంది.

"ఎవ్వరైతే ప్రేమిస్తారో వారు, ప్రేమించనివారికంటే ఎక్కువ చూస్తారు. మాస్టర్ తన ప్రేమ దృష్టితో అందరినీ చూస్తారంటే అది ఆశ్చర్యకరమా! ఆకలిగొన్నవాని ఆకలిని, బాధతో ఉన్న బాధను, ఇంకను భక్తిభావంతో అంకితమైపోయిన అభ్యాసీ హృదయాంతరాళంలో, ఆధ్యాత్మిక సాక్షాత్కారం కొరకు దాగి ఉన్న తపనను 'వారు' చూస్తారంటే అది ఆశ్చర్యపోదగినదా! కనుక **ప్రేమ అన్నది ఒక బలీయమైన శక్తి, అది మనకు 'చదవ'గల శక్తి నిస్తుంది, కనుక అది బాగా అర్థవంతమవుతుంది. అలా కాకుండా ఎవ్వరైతే తమ మానసిక శక్తిని ఉపయోగించి ఈ దృశ్యం (Vision) తమలో కల్పించుకోవటానికి ప్రయత్నిస్తారో వారు అపజయం పొందుతారు.**

**ఆధ్యాత్మికతలో వేగవంతమైన పురోగమనానికి మాస్టర్ ఇచ్చే బహుమానం–"మీలోనే ప్రేమను కల్పించుకోండి, అపుడు పురోగమనం పరిశీలించుకోండి. వాస్తవంగా చెప్పాలంటే, ప్రేమ అన్నింటినీ జయిస్తుంది, దానిని ప్రేమ మాత్రమే సాధించగలదు.** ఏదైనా సరే, ప్రతి బలం లేదా శక్తి, అనుకూలం కాని ప్రతిచర్యను ఉత్పన్నం చేస్తుంది. నీవు కోపం చెందినట్లయితే, నీవు కోపాన్ని ప్రసారం చేయగా ఎదుటివ్యక్తి ప్రతిచర్యగా కోపగిస్తాడు. నీవు భౌతికంగా బలప్రయోగం చేసినట్లయితే అటు కూడ అడ్డుకునే ప్రయత్నంతో దాని నుంచి ప్రతిఘటన జరుగుతుంది. అలా కాకుండా నీవు నీ హృదయంలో ప్రేమను కల్పించుకున్నట్లయితే అప్పుడు దానికి ప్రతిగా ప్రేమ మాత్రమే జనిస్తుంది. అప్పుడింక నీ పని అయిపోతుంది! కనుక **ప్రేమను ప్రతిపాదించు. ఆ ప్రేమతోనే మన పూర్వీకులైన ఋషులు అడవులలోసైతం క్రూరమృగాలమధ్య జీవనం చేశారు. నీ హృదయంలో కనుక మాస్టర్‌పట్ల ప్రేమ ఉంటే, అపుడు మాస్టర్ నిన్ను ప్రేమింప నారంభిస్తారు...."**

ఆ విధంగా మనం ఏమి చూస్తామంటే, **మనం ఏదో కొద్దిగానైనా ప్రేమను మాస్టర్‌పట్ల చూపినట్లయితే మాస్టర్ దానికి బదులుగా మనకు దివ్యప్రేమను, అంచెలంచెలుగా పరిపూర్ణంగా అనుగ్రహిస్తారు. మనం ప్రతిదీ గ్రహించకపోయినప్పటికీ, మాస్టర్ తలపెట్టే ప్రతిదానిలోను పరిపూర్ణత్వం ఉంటుంది, అయినా కూడా 'వారు' సాదాగా, వినయంగానే ఉంటారు.**

## 26

**అత్యంత దోషం --భయం**

**ఉత్తమ బహుమానం -- క్షమ**

**నీచాతినీచమైన భావం -- అసూయ**

**అత్యంత అవసరం -- లోకజ్ఞానం**

**అత్యంత ఖరీదైన పనితనం -- అయిష్టత**

**ఘనంగా ఇబ్బందులు సృష్టించేది -- అతివాగుడు**

**అతితెలివైన మనిషి --తనకు సరియైనది అని తోచిన దానిని ఆచరించేవాడు**

**హీనమైన దివాలాకోరు -- దాని ఆసక్తిని కోల్పోయిన ఆత్మ**

**-- బాబూజీ**

# 27

మాస్టర్ ఈ విధంగా చెప్పారు: "ప్రిసెప్టర్ తన పని నిర్వహించినప్పుడు, అది ఎల్లప్పుడు మాస్టర్ పర్యవేక్షణలోనే కొనసాగుతుంది. దానిని నేను ప్రసారం చేసినా, మరెవ్వరు ప్రసారం చేసినా కూడా దానిలోని శక్తి అంతా ఒక్కటే. అయితే అది అభ్యాసి యొక్క అవసరాన్నిబట్టి, ప్రిసెప్టర్ యొక్క సామర్థ్యాన్నిబట్టి ఉంటుంది. అది చాలా బలీయమైన ఒత్తిడి కలిగినది కనుక దానిని జాగ్రత్తగా క్రమబద్ధం చేయాల్సి ఉంటుంది..... ఒకే ఒక్క ట్రాన్స్‌మిషన్ అయినా సరే ఒక వ్యక్తి యొక్క భవిష్యత్తులో చాలా మార్పు తెస్తుంది. సత్తా కలిగిన మాస్టర్ నుంచి ఒకే ఒక్క ట్రాన్స్‌మిషన్‌వల్లనే ఒక వ్యక్తిని అప్పటికప్పుడు మార్పు చేయటం జరుగుతుంది. అయితే శక్తి మాత్రం అదే ఉంటుంది. కాని సంకల్పం తప్పనిసరిగా ఉండాలి. అది గురితప్పనిదిగా ఉండాలి. అప్పుడు దాని ఫలితం అద్భుతంగా ఉంటుంది. నిజం చెప్పాలంటే, ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఆధ్యాత్మిక శిక్షణ నిచ్చేవారు దృఢ సంకల్పం కలిగి ఉండాలి. **మాస్టర్ అయితే శక్తి నిస్తారు కాని, సంకల్పశక్తిని నీకు నీవుగా వృద్ధి చేసుకోవాలి.** ఇంతకూ చెప్పాల్సింది ఏమిటంటే, ఏదైనా సాధనాన్ని అనగా పనిముట్టును ఉపయోగించాల్సివస్తే దానికి శక్తిని సమకూర్చాల్సి ఉంటుంది. నీవు ఒక కర్రను కోయాల్సి వస్తే నేనందుకు ఒక రంపం ఇవ్వగలను. ఆ రంపాన్ని నీ భుజబలంతో కదపాల్సి ఉంటుంది. అప్పుడే ఆ రంపం, కర్రను కోయగలుగుతుంది. కనుక ఒక సాధనమే (అనగా పనిముట్టు) మాత్రమే సరిపోదు. అది బాగా పనిచేయాలంటె **దానికి నీ సంకల్పం యొక్క బలాన్ని ప్రయోగించాలి.** వాస్తవం చెప్పాలంటే, ఆ శక్తిని నేను ప్రసారంచేసినా, లేదా ప్రిసెప్టర్ ప్రసారం చేసినా కూడా ఫలితం ఒక్కటిగానే ఉండాలి. అయితే ఆ ట్రాన్స్‌మిషన్‌కు సంకల్పంతోడుగా లేకపోతే ఆ పని సక్రమంగా జరగదు. కనుక అప్పుడు అభ్యాసీ తారతమ్యాన్ని గ్రహిస్తాడు."

దీనితో మనలో ఒక ప్రశ్న ఉదయిస్తుంది, "గురువు యొక్క పాత్ర ఏమై ఉంటుంది?"- ప్రకృతి కార్యం వంటివి ప్రక్కన పెట్టితే.

"సాధకుని ఆధ్యాత్మిక జీవితంలో గురువు స్థానం ఏర్పర్చుకుని, ప్రాథమికమైనది, నిర్ణయాత్మకమైనది అయి ఉండి, అంతటా నెలకొని ఉండే పాత్రను పోషిస్తాడు. అతడు కేవలం ఒక మార్గదర్శకుడుగా మాత్రమే ఉండి, సాధన ఆరంభించినకాలంలో పరిమిత పాత్రను పోషించినట్లుగా కనిపించవచ్చునుగాని, ఒక స్వచ్ఛమైన గురు-శిష్య సంబంధం పెనవేసుకుంటున్నపుడు, అతని (గురువు) యొక్క భూమిక అధికాధికమవుతూ, సాధకుని జీవితాన్ని హెచ్చుస్థాయిలో చుట్టుముట్టి ఉంటుంది. అది ఎప్పటివరకు అంటె, సాధకుని జీవితం ఉచ్ఛస్థాయికి చెందిన ఆధ్యాత్మికస్థితికి చేరేవరకు, మాస్టర్ మార్గదర్శకత్వంతో, పూర్తిగా అదుపులో ఉండి, నడపబడేటంతవరకు అతడిని పరివేష్టించి ఉంటుంది. నిజమైన గురువు దాల్చే పాత్రలలో ఒకటైనది ఎలా ఉంటుందంటే, అర్పణగావించబడిన హృదయం యొక్క పిలుపుకోసం నిరీక్షిస్తూ దానికి తగిన విధంగా

స్పందించేదిగా ఉంటుంది. అసలు జరిగేది ఏమిటంటే, మాస్టర్ ఒక ఆధ్యాత్మిక స్వభావం కలిగినటువంటిది, నిరంతరం శ్రమించవలసి ఉన్నటువంటి ఒక క్షేత్రాన్ని తయారుచేసి దానిలో అతడిని ప్రవేశపెడతారు. గ్రహింపు ఉన్న ఆత్మలు 'వారి'వైపు ఆకర్షింపబడినందువలన ఆ చేరిక ఒక సూటియైన అధ్యాత్మిక సంబంధం ఏర్పడుతుంది. ఆ గురువు 'వారి' వంతు పనిగా, ఆధ్యాత్మిక గ్రాహకాలను యధాతథంగా నిలిపినపుడు, ఎప్పుడైతే ఆ గ్రాహకం తనను గ్రహించగల వ్యక్తి తటస్థపడినపుడు, ఆ సమాచారాన్ని గురువుకు చేరవేస్తుంది. అప్పుడు 'వారు' వెంటనే ట్రాన్స్‌మిషన్ ద్వారా అభ్యాసీని తీర్చిదిద్దటం ప్రారంభిస్తారు. గురువుకు అభ్యాసీకి మధ్య భౌతికమైన సంబంధం చాలా ఆలస్యంగా కలుగుతుంది. మాస్టర్ నాతో చెప్పారు –**"లాలాజీ కనుక నాకు ట్రాన్స్‌మిషన్ ఆరంభించి ఉండకపోయినట్లయితే, కనీసం ప్రార్థన కూడ నాచేత జరపబడి ఉండేది కాదు. 'వారి' ట్రాన్స్‌మిషన్ మాత్రమే నాలో ప్రేరణ కలిగించి, ఆధ్యాత్మిక మార్గంమీద నన్ను నిలబెట్టింది" అని తమదైన వినమ్రత శైలిలో చెప్పారు.**

"అలహాబాద్‌లో చేసిన బహిరంగ ఉపన్యాసాలలో, డాక్టర్ కె.సి. వరదాచారిగారు ఇలా చెప్పారు: "నా మాస్టర్ సమాజంలోని అన్ని కోణాల నుంచి 'తన' మనుషుల్ని ఎంచుకోగలరు. 'ఎంచుకోవటం' అను మాట మనకు నడిపించటముగా అనిపించినప్పటికీ ఆ శబ్దాన్నే ప్రయోగించాను. తన ఉపన్యాసంలో ఇంకా మాస్టర్ ఏమి చెప్పారో కూడా చెప్పారు –"నేను ఒక మనిషిని ఎంచుకోవటంతోపాటు, అతడిని నావైపు తీసుకుని, నేను అతనికి అంకితమవుతాను." దీనినిబట్టి మనం నేర్చుకునే మొట్టమొదటి పాఠం ఏమిటంటే, ఎవ్వరైతే ఆధ్యాత్మికమార్గ జీవనాన్ని అనుసరించటానికి ఇష్టపడతారో, తనను ఒక గురువుకు తనను అప్పగించుకోవాలని నిజంగా కోరుకుంటారో, అటువంటివారు అనుదినమూ ప్రార్థనలో కూర్చుని, దానిలో ఆ సర్వేశ్వరుని ప్రార్థించటంలో అటువంటి గురువుకోసం అర్థించాలి. ఆ గురువు అప్పుడు అతనికి స్వయంగా అతడు సిద్ధంగా ఉన్నప్పుడు చేరువౌతాడు. ఇప్పుడు అది గురువు యొక్క మొట్టమొదటి పాత్ర అవుతుంది. అప్పుడు అతడు అందుకు తగిన రంగాన్ని ఏర్పాటు చేస్తాడు. అతడు ప్రత్యేకించిన ఆ రంగంలో తన ఆధ్యాత్మిక శక్తిని, అర్హత కలిగిన హృదయాల్లో మాస్టర్ యొక్క శక్తి వెంటనే రూపాంతరం చెందించే పనిని ప్రారంభిస్తాడు. తనపైన మాస్టర్ జరిపిన చర్యను అభ్యాసీ గ్రహించలేనివాడుగా ఉంటాడు. ఇప్పుడు భూమిలోపల ఆ బీజం అంకురించి, దాని మొలక భూమి వెలుపల ఉన్న వైభవోపేతమైన కాంతిలోకి తలెత్తుతుంది. ఇది సృజనాత్మక చర్య యొక్క స్వభావమై ఉండి, రహస్యంగా జరపబడి, అందరి దృష్టికి రానటువంటిదిగా ఉండి, కేవలం ప్రకృతికి మాత్రమే తెలిసినదిగా ఉంటుంది. ఇప్పుడు సృజనాత్మక దశ ముగిసిపోయి, పని యొక్క పెరుగుదల స్థాయి ఆరంభమవుతుంది."

## 28

"అద్దంలాగా ఏ హృదయమైతే స్వచ్ఛంగా ఉంటుందో దానిలో భగవంతుని వైభవం ప్రతిబింబిస్తుంది."

"భగవంతుడు హృదయం యొక్క అవుసరం ద్వారా మాత్రమే స్పందిస్తాడు కాని మనస్సు ద్వారా కాదు. అవుసరం హృదయం నుంచి కలుగుతుంది. కోరిక మనస్సు నుంచి కలుగుతుంది."

"భగవంతుని సృష్టిని నీవు ధ్వంసం చేయలేవు. నీవు సృష్టించినదానిని మాత్రమే నీవు ధ్వంసం చేయగలవు."

**"నీవు ఒక పని చేస్తున్నప్పుడు, దానిని నీవే చేస్తున్నవానిగా భావించినట్లయితే, దానిలోని శక్తి నీవరకే పరిమితమై, బయటకు పోదు. ఎప్పుడైతే నీవు చేస్తున్నవానిగా ఉండి కూడా అది నీవుగా కాదని భావించినపుడు, అది దైవకార్యంగా భాసించి ఇతరులకు ఉపయోగపడటానికి బహిర్గతమవుతుంది."**

"క్రమశిక్షణ ప్రాపంచిక వ్యామోహాల మూలాన్ని క్రమబద్ధం చేస్తుంది. నైతికమైన సిద్ధాంతాలతో హృదయాన్ని భద్రంగా ఉంచుతుంది, ఉపయోగకరమైన పరిజ్ఞానంతో మనస్సును వికసింపజేస్తుంది. దాని లోలోపలనే ఆనందాన్ని సమకూర్చుతుంది."

**"సహకారం మరియు శరణాగతి రెండూ కవలపిల్లలు."**

# 29 శరణాగతి

**"శరణాగతి ఒక సాధనమేకాని లక్ష్యం కాదు."**

**"సహజమార్గ సాధనకు అత్యంత ఆవశ్యకమైనది శరణాగతి.** వాస్తవానికి అది ఉపాసన యొక్క సారాంశం. సాధన ద్వారా అభ్యాసీ చేసేది ఏదైనా, దాని వెనుక దాగి ఉన్న ప్రయోజనం ఇదే. ప్రతి సాధన యొక్క సాధారణ ప్రయోజనం సాక్షాత్కారంగానే చెప్పబడింది. దానిని భగవంతునిలో ఐక్యం కావటంగా భావించుకోవచ్చు. ఏమీ లేకుండా అయిపోయే భావాన్ని అది తెలుపుతుంది. ఇంకొక విధంగా చెప్పాలంటే, **మన వ్యక్తిత్వం అనేది లేకుండాపోవటమే సాక్షాత్కారం అని చెప్పవచ్చు."**

"మన శరణాగతి దిశగా ఒకదాని తర్వాత మరొకటి చొప్పున అంచెలంచెలుగా అనేక మెట్లు ఎక్కవలసి ఉంటుంది. మన దైనందిన జీవితంలో పరమపురుషుడైన మాస్టర్ (బాబూజీ) యొక్క ఇచ్ఛకు లోబడి ఆత్మ నివేదనతో ప్రారంభిస్తాము. ఒక విధంగా సమస్తమూ 'వాని'కి సమర్పణ చేయునట్లుగా మొదలుపెట్తాము. పరిస్థితుల ననుసరించి మనపై అసాధ్యమైన సందర్భాలలో ఒత్తిడి కలిగినప్పుడు మాత్రమే ఆ సమర్పణను అన్వయించటం తగదు. నిస్పృహకు గురైన సందర్భాలలో, మనం అటువంటి ఆలోచనకు తప్పనిసరిగా అవకాశం ఇవ్వవలసి వచ్చినప్పుడు అది ఒక రకంగా ఓదార్పుగానే ఉండాలి. సరియైన అర్థంలో చెప్పాలంటే, సమర్పణమన్నది మానవ ప్రయత్నాలలో ఆది నుంచి అంతం వరకు జరిగేదిగా ఉండాలి. సమర్పణ అంకితభావంతో ముందడుగు వేస్తుంది. మన ఆలోచనలు, క్రియలు వానికి అంకితం చేసి, ఒక దివ్యాదేశమైన కర్తవ్యంగా తలంచి మన కార్యకలపాలన్నిటినీ కొనసాగిస్తాము."

**"ఆత్మ సమర్పణ (శరణాగతి) అనేది మనవి అనుకున్న వాటినన్నింటినీ పూర్తిగాను, మరింక వాటితో సంబంధంలేకుండా ఉండునట్లుగాను ఆ దివ్య మాస్టర్‌కు అర్పించివేయటమే అవుతుంది.** ఎవరికైనా తాను ఆ విధంగా సమర్పించిన జ్ఞానం ఉన్నట్లయితే అతడు వాస్తవంగా ఆ విధంగా శరణాగతుడైనట్లు కాదు. ఇంకా చెప్పాలంటే, శరణాగతిని ఆచరించటానికి స్వప్రయత్నాలు చేసినట్లయితే అవి నిజమైన ఫలితాలనివ్వవు. కనుక మనలో శరణాగతి భావం పెంపొందాలంటే, అందుకు తగిన మార్గాలు, విధానాలు చేపట్టాల్సి

ఉంటుంది. ధ్యానం, దానితో అనుబంధమైన నిరంతర స్మరణ ఒక్కటే అందుకు తగిన మంచి విధానం మరియు గురితప్పనిదిగా ఉంటుంది."

సర్వోత్కృష్టుడైన ఆ మాస్టర్ (Supreme Master) పట్ల, అంకిత భావం, విశ్వాసం మరియు భక్తి పెంపొందించుకోవటం ద్వారా, మనం 'అతని'కి సన్నిహితులుగా అయినందువలన మన దృష్టికి అన్యవిషయాలు ఏవీ కూడా ప్రాధాన్యతలేనివిగా అయిపోతాయి. ఇది మాస్టర్ అభీష్టానికి ఒక ఆత్మ సమర్పణ (Self-surrender) అవుతుంది. మరో విధంగా చెప్పాలంటే, శరణాగతికి నాందిగా అవుతుంది. విశ్వాసం పెరుగుతున్నకొద్దీ మానసిక డోలాయమానం (ఊగిసలాట) ఆగిపోయి మనల్ని నిలకడ స్థితికి తీసుకువస్తుంది. "కాలక్రమంలో, మనం ఏదో ఉన్నత శక్తి, మన మనస్సును అన్నింటికి దూరంగా తొలగించి మనల్ని శాసిస్తున్నట్లుగా అనుభూతి చెందుతాము. శరణాగతి (ఆత్మ సమర్పణ) అనగా మన వ్యక్తిత్వమంటూ ఏమీ లేకుండాపోయి మాస్టర్ యొక్క అభీష్టానికి పూర్తిగా అంకితమైపోవటమేకాని ఇంకేమీ కాదు. ఇటువంటి స్థితిలో శాశ్వతంగా నిలకడ ఏర్పడినట్లయితే, అది ఏమీ లేకుండాపోవటమను దశ (State of Negation) ఆరంభంకావటానికి దారితీస్తుంది. ఎప్పుడైతే మనం స్వయంగా ఆ పరమపురుషుడైన మాస్టర్ (బాబూజీ)కు సమర్పితమైపోతామో, అప్పుడు ఒక అత్యున్నతమైన దివ్యశక్తి ప్రవాహాన్ని 'వారి' నుంచి మనం ఆకర్షించటం మొదలవుతుంది. ఈ దశలో ఒక మానవుడు ఏది చేసినా, ఏది ఆలోచించినా కూడ అది మాస్టర్ ఇచ్ఛ ప్రకారంగానే ఉంటుంది. ఈ ప్రపంచంలో ఏదీ తనదికానట్లుగాను, ప్రతిదీ మాస్టర్ యొక్క పవిత్ర ట్రస్టుకు సంబంధిచినదిగాను, ప్రతిదీ మాస్టర్ తలపెట్టినట్లుగా తను నిర్వహిస్తున్నట్లుగాను అనుభూతి చెందుతాడు."

మాస్టర్ (బాబూజీ) ఒకసారి ఈ విధంగా అన్నారు: "ప్రతి ఒక్కరు తన కష్టాల్ని, బాధల్ని, నిరాశలను నాకు అర్పిస్తారు కాని ఏ కొద్దిమంది మాత్రమే తమ సుఖసంతోషాలను, ఆరోగ్యాన్ని నాకు అర్పిస్తారు." మనం తప్పులు చేస్తాం. బాధలో ఉన్నప్పుడు మాత్రమే మన కష్టాలను పంచటానికి ప్రయత్నిస్తాం. అలా కాకండా, వారి అజ్ఞాతహస్తంతో 'వారు' మనకు చేకూర్చిన సహాయానికి మనం కృతజ్ఞులమై ఉండాలి కూడ. ఆ విధంగా కష్టాలు, బాధల నుండి, ఆరోగ్యం, సంతోషం నుండి పాలుపంచుకోవటమే కాకుండా, మనకు బలం చేకూర్చేది, రక్షణ కల్పించి కష్టాలలో నిలద్రొక్కుకునేటట్లు చేసేటటువంటి 'ప్రేమ'ను కూడా మనకు పంచటం గమనించదగ్గ విషయం. పైన చెప్పినట్లుగా 'శరణాగతి' కొరకు చేసే సాధనలో సూటిగా చేసే ప్రయత్నాలు సత్ఫలితాల నివ్వవు, అని తేలింది కనుక, ప్రతిదీ సమర్పించటానికి కలిగిన సంకల్పం మన చైతన్యస్థాయిలోనే (Conscious level) ఉంటుంది. కాని వాస్తవానికి అది 'వారి' ట్రాన్స్‌మిషన్ ద్వారానే క్రమక్రమంగా పరిపూర్ణత కల్పించుకుంటుంది. ఇంకా అటుపైన దశలలో ఉండేదంతా మనం ఏమీ లేకపోవటమే (Negation), అనగా మనం చేసేది ఏమీ లేకపోగా అంతా 'వారు' చేసేదిగానే ఉంటుంది. నిరంతర స్మరణ అనేది ప్రారంభంలో మళ్ళీ మళ్ళీ జ్ఞాపకం చేసుకోవటమే అయినప్పటికీ, హృదయంమీద ఆవరించబడిన అనేకానేక ప్రాపంచిక సంస్కార పొరలు ట్రాన్స్‌మిషన్ ద్వారా తొలగించినపుడు మాత్రమే మనం నెమ్మదిగా అంచెలంచెలుగా పురోగమిస్తాం. ప్రాపంచికమైన విలువలు మనల్ని ఆకర్షించవు, **ఆ దివ్యప్రకాశం (Divine Light) మన అంతర్నేత్రాలతో 'వాని'ని దర్శించటానికి, మన హృదయంలో వారిని అనుభూతి**

**చెందటానికి దివ్యదృష్టిని (Divine sight) కల్పిస్తుంది. నిర్భయం (Fearlessness), ఆత్మ విశ్వాసం (Self-confidence) అనుసరిస్తాయి,** బాహ్యమనస్సు (External mind) యొక్క శక్తి వేగంగా తరిగిపోతుంది, అప్పుడు ఆంతరిక మనస్సు (Inner mind) బాగా శక్తివంతమై ఆ లక్ష్యం యొక్క జ్ఞాపకాన్ని సమకూర్చుతుంది. అతని వెనుదిరగని ఇచ్ఛాశక్తి (Invincible will-power) నిరంతరం సచేతనంగా ఉండి, ఆ దివ్యధారను (Divine flow) శాశ్వతంగా మన హృదయంలోకి రప్పించటానికి కృషిచేస్తూ ఉంటుంది. ఈ దిశలో జ్ఞాపకం నిలకడగా ఉంటుంది. దివ్య మాస్టర్ యొక్క వాస్తవిక స్వభావం మన హృదయంలో ఒక స్థిరరూపాన్ని కల్పించసాగుతుంది. **ఎప్పుడైతే మనం 'నిరాకారం' (Formless) అనుభూతి చెందటం ఆరంభమవుతుందో అప్పుడు పరిమితులన్నీ పటాపంచలైపోయి, ఆ దివ్య మాస్టర్ యొక్క నిజరూపం (Divine Master's real form), (సారూప్యత), దర్శనమవుతుంది; ఆ దివ్య స్థితిలోకి వ్యాపించటానికి అది దారితీస్తుంది.** దానివలన స్మరణ యొక్క సార్థకతను (Essence of Remembrance) కూడా అధిగమించి, 'అతడి'ని జ్ఞాపకం చేసుకోవాలన్న జ్ఞాపకం కూడా ఇంక లేకుండాపోతుంది." ఇలా ఎందుకంటే, '**ఎవ్వరు**' అయితే ఇప్పటివరకు స్మృతిలో ఉన్నారో, వారు స్వయంగా దర్శనమివ్వాలని సంకల్పించటంవలన, 'అతడే' స్వయంగా తన స్వహస్తాలతో ఊతమిచ్చి స్మరణ అను త్రాడు పట్టుకుని మనల్ని తనలోనికి గుంజకుంటూ ఉంటాడు. అతనిదే అయిన ఆ జ్ఞాపకం (స్మృతి) మనకు తెలియకుండానే అతనికి సమర్పితమైపోతూ ఉంటుంది. అప్పుడింక మనం 'మాస్టర్' చెప్పిన "జ్ఞాపకం అనేది ఇంకా కలగనటువంటిది" అనే దానిని మరోసారి సమీక్షించుకోవాల్సి ఉంటుంది.

ఇది ఇలా ఉన్నప్పటికీ, మనం నిజాయితీతో హృదయపూర్వకమైన ప్రేమ మరియు భక్తితో మాస్టర్‌తో అనుసంధానమై ఉండి సాధన చేయాల్సి ఉంటుంది. "నీవు చేస్తున్న పనిని నీవే చేస్తున్నట్లుగా దృష్టిలో నిలుపుకుని నీవు ఏ పనిని చేస్తున్నటికీ అది సక్రమమైనది కాకపోగా నీవు శరణాగతి స్థాయికి దూరంగా ఉన్నట్లే." ఈ అంతిమస్థితిని పొందటానికి అతిసులభమైనది, అతి ఖచ్చితమైన విధానం –నీకు నీవుగా పరమపురుషుడైన మాస్టర్ (బాబూజీ) చిత్తశుద్ధితో శరణాగతి నాశ్రయించి నీవు ఒక 'జీవన్మృతుడిగా' అయిపోవటమే. ఈ శరణాగతి భావాన్ని యాంత్రికంగానో లేదా బలవంతంగానో ప్రయోగించటానికి పూనుకున్నట్లయితే అది యదార్థమనిపించుకోదు. అది నీ మనస్సు మీద ఎటువంటి వత్తిడి కలిగించకుండానే నీలో దానంతట అదే కలిగేటట్లుగా ఉండాలి. **"ఎవ్వరైనా తన హృదయాన్ని ఆ దివ్యమాస్టర్‌కు విక్రయించటంగాని అనగా ఒక బహుమతిగానైనా సమర్పించినట్లయితే, ఇంక చేయవలసింది ఏమీ మిగలదు. జీవితం యొక్క అతిప్రియమైన లక్ష్యాన్ని పొందటానికి ఈ చిన్న హృదయంకంటే ఇవ్వదగిన బహుమతి ఇంకేమి ఉంటుంది? (Whatelse except a tiny heart can be the fittest offering for the achievement of the dearest object of life?)"**

"శరణాగతి ఒక అంశమైతే, దానికి ముందుగా సంకల్పం ఉండాలి. వాస్తవంగా చెప్పాలంటే, నా ఉద్దేశ్యంలో ఆ రెండూ ఒక్కటే, అయితే అవి వేర్వేరు రంగుల్లో కనిపిస్తాయి. ఎవ్వరైనా భగవంతుని శరణాగతి పొందాలి అని సంకల్పించుకున్నట్లయితే అతడు భగవంతుని దిశగా ఖచ్చితంగా గమనం

సాగించేటట్లుగా ఉండాలి. ఈ శరణాగతికి క్రమశిక్షణ (Discipline) అనేది ఒక ప్రాథమికావసరం. ఎవ్వరైతే ఆ 'అంతిమం'కు శరణమైపోయారో, వారు ఈ సృష్టి అంతటికీ సమర్పితమైపోయినట్లుగా భావించుకోవాలి. అదే నిజమైన శరణాగతి స్థితి. వాస్తవంగానైతే, ప్రేమ (Love) నుంచి ఐక్యం కావటం ప్రారంభమవుతుంది. శరణాగతి, ప్రేమ మరియు ఆశ్రయం (Love and Dependency) నుంచి ప్రారంభమవుతుంది. శరణాగతి కొరకు ప్రయత్నం చేయకూడదు. ఎందుకంటే, ఆ ప్రయత్నంలో అహం (సెల్ఫ్) ఉంటుంది. ఆశ్రితుడుగా (Dependent) ఉండటమే అసలైన విధానం. కనుక ఆశ్రిత తత్వాన్ని (Dependency) కల్పించుకోవటానికి ప్రయత్నించాలి. సహజమార్గంలో అభ్యాసీ స్వయంగా, సక్రమంగా 'వారి' అభీష్టానికి ఆత్మనివేదన చేసుకున్నప్పుడు, అభ్యాసీ యొక్క సంపూర్ణ బాధ్యత మాస్టర్ మీదనే ఆధారపడి ఉంటుంది. మనం మాస్టర్ కొరకు, మాస్టర్‌చేత, మాస్టర్‌లో జీవించాలి (We should live for Master, by Master and in Master). హృదయం యొక్క శరణాగతిని అతిసులభంగా కార్యోన్ముఖం చేయటానికి, సంకల్పం ఒక్కటి చాలు. ఆ సంకల్పం ఎంత ఉన్నతమైనదిగాను, స్వచ్ఛమైనదిగాను ఉంటే దాని పని తీరు అంత బాగా ఉంటుంది. ఆ చైతన్యం యొక్క అగాధంలో గుర్తింపవీలుకానంత స్వల్ప పరిమాణంలో ఉన్న (Insignificant volume in the deeper cores of consciousness) ఆ సంకల్ప బీజం, శాఖోపశాఖలుగా విస్తరించిన ఒక వృక్షరాజంలాగా త్వరగా వృద్ధి చెందుతుంది."

**"శరణాగతి అంటె తన అహం యొక్క సంపూర్ణ పరిత్యాగం (Resignation of Self) తప్ప ఇంకేమీ కాదు. సంపూర్ణంగా ఏమీలేకపోవటం (Complete Negation) అంటే, మనం పూర్తిగా భగవంతునిలో ఐక్యమైపోయి, మనల్ని మనంగాని, 'వాని'ని (దైవం)గాని గ్రహించలేకపోవటం."**

"తనలో పూర్తిగా శూన్యత్వాన్ని సృష్టించుకొన్న మానవుడు ఎంత అత్యంత శక్తివంతుడవుతాడంటే, అతని సంకల్పం యొక్క స్వల్ప కదలికయైనా సరే, ఉన్నత ఫలితాలను కలిగిస్తుంది."

**"నీవు శరణాగతుడు కావటం మంచిదే. కాని ఆ భావం ఏమాత్రమూ ఉండకూడదు."**

"ఎవ్వరైనాగాని తను స్వయంగా అభ్యాసానికి గట్టిగా అనుసంధానించబడి ఉండాలని అనుకున్నట్లయితే దానిని ప్రభావితంచేయు ఏకైక మార్గం ఏమిటంటే, అతడు స్వయంగా ఆ అంతిమంతో సంబంధం ఏర్పరుచుకోవాలి. ఇంకొక విధంగా చెప్పాలంటే, ఎవ్వరైతే స్వయంగా ఆ అంతిమంతో సంబంధం కలిగి ఉండి పరిపూర్ణ స్థితిని పొంది ఉన్నారో అటువంటివారితో అనుబంధం కల్పించుకోవాలి. నీవు ఎప్పుడైతే స్వయంగా ఆ విధంగా అనుబంధం కల్పించుకున్నావో, అప్పుడు ఆ మహాపురుషుడు నిన్ను తన హృదయానికి హత్తుకున్నాడు అని అర్థం చేసుకోవాలి. దాని లోతుల్లోకి వెళ్ళటానికి నీవు చేసే ప్రయత్నం, నీవు అంతిమంవైపు ప్రయాణించే మార్గాన్ని ఎంచుకున్నట్లుగా అర్థం చేసుకోవాలి. శరణాగతి అను పదం దీనినే స్ఫురింపజేస్తుంది. ఆ శరణాగతి మాత్రమే పరిపూర్ణతను సాధించుకోవటానికి అత్యంత విశ్వసనీయమైన మార్గం. నీవు ఏదైనా పని చేస్తున్నావంటే, దానిని నీవు చేస్తున్నావనుకుంటున్న జ్ఞానం కలిగి ఉన్నంతవరకు, అది సక్రమమైనది కాకపోగా, నీ అహం యొక్క భావం కూడా అక్కడ ఉన్నందువలన, నీవు ఆ శరణాగతి స్థాయికి ఇంకా దూరంగా ఉన్నట్లుగానే భావించాలి. శరణాగతి, స్పృహలో ఉన్న అహం యొక్క భావనకు అతీతమైనది.

ముందు వెనుక ఆలోచనలు ఏమీ లేకుండా ప్రతిదీ దానంతట అదే సందర్భానుసారంగా జరిగిపోతూ ఉంటుంది.”

“నీవు నిజంగా శరణాగతి పొందినపుడు, ఇంక చేయవలసినది ఏమి ఉంటుందంటే, ఏమీ లేదు అని నా నమ్మకం. ఇటువంటి దశలో నీవు ఆ సత్పదార్థంతో ఎల్లప్పుడూ అత్యంత సామీప్యతను కలిగి ఉంటూ ఉండగా, ఆ దివ్యప్రకాశం యొక్క ప్రసారం నీలోనికి నిరవధికంగా ప్రవహించసాగుతుంది.”

“నేను శరణాగతినిగాని, సహకారాన్నిగాని, ఆత్మ నివేదననుగాని, సత్పదార్థాన్నిగాని లెక్కచేయను. నేను కేవలం మాస్టర్‌ను చూడాలని కోరుకుంటాను, వారిపైనే విశ్వాసం ఉంచి, ‘వారి’లోనే జీవించాలని అనుకుంటాను. అలా కొంతకాలమయ్యాక, నీవు నీ మాస్టర్‌ను ఆ విధంగా ప్రేమించినట్లయితే, నీ మాస్టర్ నీలోనే ఐక్యమైపోతాడు.”

కనుక ఇప్పుడు మనం ఆ మొదటివాక్యం, “శరణాగతి ఒక సాధనమేగాని అదే మన లక్ష్యంకాదు (Surrender is the means and not our goal)” అను దానిని పునఃసమీక్షించుకోవాలి. “అన్వేషించు దానిని, దానినే తప్ప మరేదీ కాదు” (Seek THAT and THAT alone and nothing else) అన్నట్లుగా మనం ప్రేమ (Love), భక్తి (Devotion) మరియు ఆశ్రయ భావం (Dependency)తో నిజాయితీగా, క్రమంతప్పకుండా సాధన ద్వారా అన్వేషించాలి.

# 30

“దేని ద్వారానైతే మనం ఆ మార్పులేని (Unchangeable) దానిని అనగా శాశ్వతమైనదానిని సాక్షాత్కరింపజేసుకుంటామో అదే అసలైన అధ్యయనం. అంతేగాని **చదువు (Reading) ద్వారాగాని, విశ్వాసం (Beleving) కలిగి ఉండటం ద్వారాగాని లేదా తర్కం (Reasoning) ద్వారాగాని కాకుండా అధిచైతన్య గ్రాహ్యం (Super-conscious perception) ద్వారానే సాక్షాత్కరింపజేసుకోవటం సంభవమవుతుంది. దానిని అపరిపక్వస్థితిలో పొందినప్పటికీ, సాధకుడు ఆ సాగర తీరం చేరటానికి ఇంకా మున్ముందుకు పోవల్సియే ఉంటుంది.** ఆ శీతలగాలిని కొంత సమయం అనుభవించిన తర్వాత, ఆ సాధకుడు, ఆ అనంతసాగర గర్భంలోకి దూసుకువెళ్ళి, శాశ్వతమైన సుఖం, ఆనందం యొక్క అసలైన స్థితిని పొంది, అనుభవిస్తాడు”

“అభ్యాసం లేదా వివేకం ఒక మానవుడ్ని పరిపూర్ణునిగా తయారుచేయలేవు. అయితే **సక్రమంగా చేకూరిన సాక్షాత్కారం మాత్రమే అతడిని స్వచ్ఛమైన యోగి లేదా సెయింట్‌గా తయారు చేస్తుంది.”**

ఆ విధంగా చూసినట్లయితే, **మిషన్ పుస్తకాలు చదవటం ఒక ఎత్తు అయితే, దానిని సరైన రీతిలో గ్రహించుకోగలగటం మరొక ఎత్తు; అయినా కూడా మనం మాస్టర్‌ను సంతృప్తిపరచాలంటే, ఆ స్థితిలో లయంకావటం వృద్ధి చెసుకోవటమే కాగలదు. కనుక పూజ్య గురువర్యులు ‘వారు’ ఆశించిన స్థాయికి మనం ఎదిగేటట్లుగా మనకు మార్గదర్శకులుగా ఉండుగాక!**

“సాధన యొక్క ప్రారంభంలో మనం మన సోదర సోదరీమణులకు సేవ చేస్తున్నట్లుగా భావిస్తాం. మనం ఎదిగినకొద్దీ, మనం మన మాస్టర్ని సేవిస్తున్నట్లుగా భావించుకుంటాం. ఇంకా ముందుకు వెళ్ళిన

తర్వాత, మనం సేవ చేస్తున్న విషయమే మనకు తెలియదు. తాను ఎవరికి సేవ చేస్తున్నారో, ఎందుకు చేస్తున్నారో మాస్టర్‌కు తెలియదు. వారు తన మాస్టర్‌ను సేవిస్తున్నట్లుగా చెప్పను కూడా చెప్పరు. సేవ అను భావం ఒక్కింతైనా 'వారి'లో కలగదు."

"ఏదైనా చెప్పబడింది అంటే, అది పరిమితిని గురించి మాత్రమే. మాస్టర్ ప్రేమిస్తారు, కాని ప్రేమిస్తున్నట్లుగా 'వారి'కి తెలియదు. మాస్టర్ ఉనికిని వ్యక్తం చేయగలిగినటువంటిది ఒకే ఒకటుంది, **అది శాశ్వతత్వం కొరకు వెలువడే ప్రేమ యొక్క దివ్యప్రవాహం; అది ఎంత అధికంగానంటే, దానికి ఆరంభం, అంతమూ ఉండవు."**

"ఎవ్వరైనాగాని, అతడు కలలో ఉన్నంతసేపు అది అతనికి అవాస్తవంగా అనిపించదు. అదేవిధంగా, మనం ప్రాపంచికమైన స్వప్నలోకంలో ఉన్నంతవరకు, అది మిధ్యగా అనిపించదు. మనం మేల్కొన్నపుడు లేదా ఆ స్వప్నలోకం నుంచి బయటపడినపుడు (కల చెదిరినపుడు) మాత్రమే మనకు ఆ స్వప్నం అవాస్తమని అనిపిస్తుంది. అదే విధంగా మనం భౌతిక చైతన్యం యొక్క పరిధి నుంచి అధిగమించిపోయిన తర్వాతనే మనకు ఈ భౌతిక ప్రపంచం మిధ్యగా తోస్తుంది."

"శక్తిని మనం కలిగి ఉన్నాం, కాని దానిని స్వాగతించే తత్వం మనకు లేదు. మన స్వంత ప్రపంచం నుంచి మనం బయటపడనంతవరకు, మనం దైవప్రపంచంలోకి అడుగుపెట్టలేము."

"ఇతరులకు ప్రయోజనం కలుగుతుందనే ఉద్దేశ్యంతో నేను అభ్యాసులకు శక్తిని సమకూర్చుతాను. వాస్తవానికి పనిచేసిది వారు కాదు, ఆ శక్తి మాత్రమే పని చేస్తుంది. నేను వారిని తరగతిగదిలో ఇతరులను సక్రమంగా అదుపుచేసేవారుగా భావిస్తాను. ఎందుకంటే, వారు విద్యార్థులకు శిక్షణనిస్తూ దానితోపాటు వారు కూడ ఉత్తమంగా తీర్చిదిద్దబడతారు."

**"సహజమార్గ విధానంలో ఉన్న ఒక అద్భుతం ఏమంటే, ఈ విధానంలో శిక్షణ పొందిన అధ్యాపకుడు, అతడు స్వయంగా తగినస్థాయికి ఎదిగి ఉండకపోయినప్పటికీ, ట్రాన్స్‌మిషన్ ద్వారా అభ్యాసులకు ఆ దశానుభవం కలిగించగలుగుతాడు. దీనిలోని రహస్యం ఏమిటంటే, ట్రాన్స్‌మిషన్ ద్వారా అభ్యాసీకి ఏదైనా అందించగలుగుతున్నది వాస్తవానికి స్వయంగా అధ్యాపకుడు కాదు. కాని ఆ పరమ పురుషుడైన మాస్టర్ (బాబూజీ) దానిని స్వయంగా నిర్వర్తిస్తాడు. ఆ విధంగా ఆ అధ్యాపకుని యొక్క వ్యకిగత పరిమితులు ఆ అభ్యాసీ మీద ఎటువంటి ప్రభావం కల్పించలేవు. అభ్యాసీ తనకు వచ్చే ట్రాన్స్‌మిషన్ ఆ అంతిమం నుంచి నేరుగా వస్తున్నట్లుగా స్పష్టంగా గ్రహించగలుగుతాడు. అయితే ఆ ఉపాధ్యాయుడు మాత్రం, ఆ విధంగా వచ్చేటటువంటి దివ్య ప్రవాహాన్ని అభ్యాసీకి తరలించేటట్లుగా తన సంకల్పాన్ని మెరుగుపర్చుకోవాలి."**

## 31

**"మాస్టర్, ఏ విషయాలు లేదా విలువలను మనం కలిగి ఉండాలి అని చెప్పి, అవి తప్పనిసరి అని సూచించినవి ఏమిటి? ఆ విధంగా చెప్పినవి మూడే మూడు – అవి మాస్టర్, మిషన్ మరియు విధానం."**

**"కలిగి ఉండాల్సినది మాస్టర్, నిజమైన అభ్యాసీ దానిని ఎప్పుడూ కోల్పోవకూడదు. మాస్టర్ దాల్చిన భౌతికరూపం, అది తాను ఉన్నాను అని ధృవపర్చటానికే. 'వారు' తన ఉనికిని తెలియజేసి, తన సహాయం,**

**మార్గోపదేశం కొరకు తన దరిజేరమని ఆహ్వానించటానికి మాస్టర్ సృష్టించుకున్న రూపమది. మనకు కనిపించే భౌతిక మాస్టర్ కంటె అసలైన మాస్టర్ భిన్నంగా ఉంటాడు. ఈ అసలైనవాడు వినాశనం లేనివాడు, శాశ్వతుడు. ఒకసారి మనం 'వానిని' పొందగలిగామంటే మరి పోగొట్టుకోవటమంటూ ఉండదు. మన నుంచి వేరు కాకుండా శాశ్వతంగా 'వారి'ని మనతో బంధించుకోవటం మనం చేయాల్సిన పని."**

"**వారి** మిషన్ సంగతి ఏమిటి? అది ఎటువంటి పదార్థం కాదు, కాబట్టి నశింపు కలిగిన వస్తుధర్మాలు దానికి అన్వయించవు. అవును, అయితే మనం భవనాలు, షెడ్లు వంటి వాటిని 'మిషన్'గా భావించినపుడు, అది సంభవమే. **'వారి మిషన్' వాస్తవమైనది, అది జీవితంలో ఒక మిషన్, అనగా ధ్యేయం / ఆశయం దృక్పథం కలిగినదిగా ఉంటుంది. ప్రతి మనిషికి ఒక జీవితాశయం ఉంటుంది. మరైతే 'వారి' దృక్పథం / ఆశయం (మిషన్) ఏమిటి? ఎక్కడైతే సృష్టిక్రమమంతా శాంతి ప్రశాంతతలతో వారి కృప, కటాక్ష వీక్షణాలలో ఒక ఆధ్యాత్మిక జీవనం గడపబడుతుందో అటువంటి ఆధ్యాత్మికతకు అనుగుణంగా ఒక నూతన ప్రపంచాన్ని సృష్టించటమే దాని ఆశయం. అదే 'వారి' మిషన్ (దృక్పథం). ఎప్పుడైతే మనం 'వారి' ఆశయాన్ని మనదిగా స్వీకరించి, 'వారి' పనిలో మనం భాగస్వామ్యం వహించుతామో అప్పుడు అంచెలంచెలుగా మనం 'వారి'లాగా అవుతాము. మనం చేసే పనిలో పరిపూర్ణత్వం ఉన్నప్పుడే ఇది సాధ్యపడుతుంది. అంతా మాస్టర్‌దే అనుకుంటే సరిపోదు. మాస్టర్ యొక్క మిషన్ కూడా తనదే అన్నట్లుగా ఉండాలి. ఎందుకు? ఎందుకంటే, ఒక మిషన్ అనగా ఆశయం లేకుండా మాస్టర్ మనతో ఇక్కడ ఉండేవారు కాదు. అటువంటి మహాత్ముడు ఏ ఉద్దేశ్యమూ లేకుండా మన ఈ ప్రపంచాన్ని కనికరించరు. కనుక మాస్టర్‌ను 'తమ' మిషన్ నుండి వేరు చేయలేము. ఒక విధంగా 'వారే' 'వారి' మిషన్, కనుక వారిని స్వాగతించేటపుడు 'వారి' పనిని కూడా మనదిగా స్వాగతించాలి. ఇది అనివార్యమవుతుంది.**

"వీటిని పొందిన తర్వాత, పొందవలసిన వాటిలో మూడవది సులభంగాను, సహజంగాను, అర్థమయ్యేటట్లుగాను ఉంటుంది. అదియే – విధానం. మాస్టర్ 'తన మిషన్'ను ఎలా నిర్వహిస్తారు? దానికి సమాధానం ఏమిటంటే, అందుకుగాను **ఒక బోధనా వ్యవస్థ, ఒక సాధనాసరళి రెండూ కలిపి విధానం అనబడుతుంది.** ఇది తమ స్వంత పనిని చేయటానికి 'వారు' సంకల్పించుకున్న స్వంత విధానం. వారి పనిని స్వీకరించిన మనకు ఆ విధానం 'మనది' కావాలి. కనుక మాస్టర్ నిర్దేశించినదానిని మనం పూర్తి చేసినట్లవుతుంది. ఆ విధంగా **నిజాయితీగాను, మనస్ఫూర్తిగాను ఇవి నావి, నావి అని స్వీకరించిన ఆ మూడే మూడు విషయాలు, కేవలం ఈ జీవితానికే పరిమితం కాకుండా శాశ్వతంగా నిలిచేవి – మాస్టర్, మిషన్ మరియు విధానం.**

**"వాస్తవానికి ఈ మూడూ ఒకటే. అవి ఒక త్రయంగా ఏర్పడతాయి. తన మిషన్ లేకుండా మాస్టర్ ఉండడు. ఇది 'వారి' మిషన్ అయినందున, దాని కొరకే వారు మన మధ్యన భూమి మీదకు దిగి వచ్చారు. దానిని నెరవేర్చటం కోసం, వారికి విపరీత శక్తులు, నైపుణ్యం ఉన్నాయి. ఈ రెండింటి సంయోగమే 'విధానం'. కాబట్టి ఈ మూడింటిని వేర్వేరుగా భావించటం అవివేకం. ఏదో ఒక దానిని స్వీకరించి మిగిలినవి రెండింటినీ స్వీకరించకపోవటం అంతకంటె అవివేకం. మనం ఆ మూడింటిని ఒక్కటిగానన్నా తీసుకోవాలి లేదా ఒక్కటే మూడుగా కనిపిస్తోందని భావించాలేతప్ప మరో విధంగా ఆలోచించే అవకాశమే లేదు."**

“సాధారణ జీవితంలో కూడా మనలో చాలామందిమి ఈ తప్పుచేస్తూ ఉంటాము –అది ఈ ప్రాపంచిక ధోరణిలో వాస్తవికంగా ఒకే ఒక్కటి అయిన దానిని విభజించి దాని ఫలితానికి గురవుతూ ఉంటాము. దుర్యోధనుడు చేసిన విషాదకరమైన తప్పిదం ఏమిటంటే, భగవంతుడిని అతని బలగాన్ని వేరుగా అంచనావేసి, కేవలం బలగాన్నే స్వీకరించాడు. తత్ఫలితంగా తెలివైన అర్జునుని చేతిలో పరాభవం చవిచూశాడు. అర్జునుడు ప్రదర్శించిన తెలివితేటలు ఏమిటంటే, భగవంతుడు ఎక్కడ ఉంటాడో అన్నీ ‘వాని’తోనే ఉంటాయని గ్రహించి భగవంతుని సహాయాన్నే అర్థించాడు. ఆధ్యాత్మిక జీవనంలో, మాస్టర్, వారి మిషన్ మరియు వారి విధానాలనే సర్వోన్నతమైన దివ్యత్వపు సంకలనంగా గ్రహించాలి.”

**“సోదర సోదరీమణులారా! కనుక మనం మాస్టర్‌ను మాత్రమే స్వాగతించి అంతటితో ఆగిపోయే పనికిమాలిన చర్యను చూస్తున్నాం. అన్ని విధాలుగాను వారిలాగే తయారుకావాలనేది మన లక్ష్యంగా ఉండాలి. అనగా వారిలాగా పనిచేయటం, వారిలాగా బోధించటం, వారిలాగా బాధ్యతను చేపట్టటం జరిపి చివరకు వారివలెనే ఆధిపత్యాన్ని పొందాలి. ఈ విధంగా వారిలాగే మనం అయ్యేందుకు మన ఆధ్యాత్మిక కృషి దోహదపడాలి. దీనికిగాను మనం వారి పనికి, వారి బోధనకు, వారికి పూర్తిగా హత్తుకుపోయేటట్లుగా మన గుర్తింపు పూర్ణరూపం దాల్చాలి. అటువంటి గుర్తింపు మాత్రమే ‘లయావస్థ’ అనబడుతుంది.”**

**‘వారు’ భౌతికంగా ప్రస్తుతం మన మధ్యలేకపోయినప్పటికీ, వారు అంతమొందనివారు, శాశ్వతులు అనీ, మాస్టర్ ఆ అంతిమసత్యం, అంతిమ చైతన్యం అని చెప్పటం మరవరాదు.** మనం ‘వారి’ని, వారి కృషిలోని స్వచ్ఛతను, పవిత్రతను, వారి మిషన్ మరియు వారి విధానాలను, వారి ఆశీస్సులు మరియు కృపాకటాక్షాలతో అర్థంచేసుకోవటానికి పూనుకోవాలి. అల్ప విషయాలను గురించిన చర్చలతో కాలం, శక్తిని వృథా చేయకుండా మనకు కృపతో అనుగ్రహించబడిన ఈ రాజమార్గం నుంచి మనం వైదొలగిపోకుండా ఉండాలి.

మనమందరమూ కూడా ఈ వ్యాసంలో వ్రాయబడినదానిని నామమాత్రంగా చదివి, ఆనందించి, అర్థంచేసుకోవటమే కాకుండా, ప్రత్యక్ష సాధన ద్వారా వారి కృపతో ఉత్తమ ఫలితాన్ని పొందునట్లుగా చేయమని నేను మాస్టర్‌ను సవినయంగా వేడుకుంటున్నాను.

## 32

పూజ్య మాస్టర్ ఈ విధంగా చెప్పారు– “ప్రారంభంలో, ప్రాచీన భారతదేశంలో, ఈ విధానం ఎటువంటి ప్రచారం లేకుండా గోప్యంగా ఉంచబడింది. పరిస్థితులనుబట్టి, కొంతకాలం గడిచాక, ఋషులు తమ శిష్యులలో ఏ కొద్దిమందికో బోధించారు. అటువంటివారిలో, మరికొంతమంది అసలు బోధించలేకపోయారు. కాలం గడుస్తున్నకొద్దీ మార్పులు జరిగి వాటి ప్రభావం చూపాయి. కాలక్రమంగా, ఆ విధానం అంతరించి పోయింది. వాస్తవం అంతర్థానమైపోయి దాని వ్యతిరేక భావాలు పుట్టుకొచ్చాయి. అనేక భేదభావాలు, గొప్పతనం, అల్పత్వం అనేవి ఏర్పడి, ప్రజలు అత్యంత అల్పమైన ఆ విజయాలతోనే సంతృప్తిపడుతూ, ఆ విజయమే సంపూర్ణమైనదిగా భావించారు. సరస్సులో పడవ కనిపించకుండా మునిగిపోయింది. ఆఖరికి పరిశీలకులకు కూడా దాని సంగతి అంతేననిపించింది. అందరూ ఆ సరస్సును చూసి ఆకర్షితులయ్యారే

కాని ఏ ఒక్కరికే మహాసముద్రం గురించిన ఆలోచన రాలేదు. ఆ విధంగా వారు దానివరకే పరిమితమైపోయి నందు వలన, దాని స్థూలపరిణామాలు అనగా శారీరక అభిరుచులు, వ్యవస్థలపట్ల అభిరుచులు ఆరంభమై చివరకు అత్యంత ప్రాధాన్యత, విపరీత స్థాయిలో అలుముకున్నాయి.

అప్పుడు అహం యొక్క బంధనం పొడసూపి అది గట్టిగా పాతుకుపోయింది. దానితో జనం తమకుతామే, నిజానికి వారందుకు అర్హులు కాకపోయినప్పటికీ గొప్పగా భావించుకోవటం మొదలుపెట్టారు. దీనితో పోలిన భావాలే మన ప్రిసెప్టర్లు కొంతమందిలో మొలకెత్తి, ఈ వ్యాధి అంతరించవలసిందిపోయి ఇంకా వ్యాపించసాగింది. వారికి శక్తిని సమకూర్చటమంటే నాకు ఇబ్బందిగా తయారైంది. శక్తి స్వయంగా తను దైవాన్ని పొందటానికి, ఇతరులకు కూడా మేలు చేకూర్చటానికై ఉంది; కాని అటువంటివారిలో స్వలాభానికి ఉద్దేశింపబడుతున్నట్లుగా ఉంది. ఇతరులకు తప్పుగా బోధించటంతోపాటు వారి స్వంత ఆచరణ గురించి చర్చించటం మొదలుపెట్టారు. వారు ప్రిసెప్టర్లుగా అయిన తరువాత కూడా అభ్యాసులుగానే కొనసాగుతారన్న విషయం వారు మరచిపోతున్నారు. ధ్యాన సాధనకు నిశ్చయించబడిన అసలైన నియమాలకు, విధానాలకు తమ స్వంత భావాలను జొప్పించటం ప్రారంభించి, తమ స్వంత సాధనలో మార్పు చేసిన విధానాలను అభ్యాసులకు శిక్షణ నివ్వటానికి పూనుకుంటున్నారు. కొంతమంది ప్రిసెప్టర్లు ఒక విధంగాను, మరికొందరు మరొక విధంగాను బోధిస్తున్నారు. ఆ అంతిమం చేరటానికి సాధనగా నిర్ణయించబడిన అతిసున్నితమైన ఆజ్ఞలలో సూక్ష్మాతి సూక్ష్మమైన మార్పులు చేర్పులు జరిగినట్లయితే తీవ్రపరిణామాలు కలుగుతాయని వారు గ్రహించలేకపోతున్నారు. ఆ అనంతాన్ని చేరగలిగినట్లుగా ఇంతవరకు ఎవ్వరైనా ప్రకటించారా? ఆ సత్పదార్థం యొక్క రవ్వంతైనా పొంది ఉంటే, దాని ముందు ఈ ప్రపంచపు సౌభాగ్యమంతా కూడా సరితూగదు. వారికి శక్తిని కూడా ఇచ్చిన మాట వాస్తవమే, దాని ఉపయోగించాలని వారు అనుకున్నారు, కాని వారి స్వార్థంతోను, అహంకారంతోను దానిని పాతిపెట్టారు. ఇది నాకు రెండు విధాలుగా భారమవుతుందని వారు ఎప్పుడూ ఆలోచించలేకపోయారు. (ఆధ్యాత్మిక ఉన్నతికొరకు వారిని పురోగమింపజేయటం ఒకటైతే, రెండవది వారు స్వయంగా కల్పించుకుని బలపరుచుకున్న అహం నుంచి వేరు చేయటం.) వారి ఈ చిన్న తప్పిదంతో, నాకు ఎంత పని పెరుగుతుందో వారికి తెలియదు– బహుశా దానిని హర్షించే స్థితిలో కూడా వారు లేరన్నమాట. వారి అహంపట్ల వారికి ఉన్న విశ్వాసమే వారి బలిమిగా భావించనారంభించి, దానిలోనే బంధించబడిపోయారు. ఈ స్థితిలో వారు ఎంత గాఢంగా మునిగిపోయారు అంటే, దాని నుంచి వారికి విముక్తి కలిగించాలని ప్రయత్నించినట్లయితే అది ఇనుము నుంచి గుగ్గిళ్ళు తయారుచేస్తూన్నట్లుగా ఉంటుంది. వారు 'శక్తి' అను మాటను మాత్రం నేర్చుకున్నారు, కాని అదేమిటో దానిని వారు తెలిసికొనలేక పోయారు, అర్థం చేసుకోవటానికి ప్రయత్నమైనా చేయలేకపోయారు. ఆ శక్తిని ఇతరుల మేలుకొరకు ఎలా ప్రయోగించాలో కూడా గ్రహించలేకపోయారు. ఇంకా కొద్దిమంది అయితే ఉడికించిన బియ్యాన్ని పప్పుగా (dhal) అపార్థం చేసుకుని, ఆ తికమకలోనే ఆనందం పొందసాగారు. దారి తప్పారు అని చెప్పటానికి వారిని గురించి ఇంతమాత్రం చెప్పితే సరిపోతుంది; వారు తమ ధర్మాన్ని త్యజించి దూరంగా వెళ్ళిపోయినందున, మళ్ళీ వారిని దారిలోకి రప్పించటం చాలా అసాధ్యమవుతోంది. నేను చేసిన కృషికి పొందిన బహుమానం ఇదే. అటువంటివారిని నేను ఏమనాలి? ఇది నా ఖర్మ, అదృష్టం అని మాత్రమే చెప్పుకోవాలి!

మిషన్‌కు చెందిన అన్ని కేంద్రాలు లాలాజీ మహరాజ్‌కు చెందినవే కాని ఎవరో ఒక ప్రత్యేక వ్యక్తికి చెందినవి కావు; మనమంతా వారి ఆజ్ఞ ప్రకారం, వారి సలహా ప్రకారమే బాధ్యత నిర్వర్తిస్తున్నాము. ఇటువంటి వ్యక్తులు ఇప్పటికీ స్వయంగా మార్పుచెందకపోయిన కారణంగాను, వారి సహాయం కొరకు నేను నిర్ణయించుకున్న ప్రయత్నాలతో సహకరించలేకపోయిన కారణంగాను, సద్గురు కటాక్షంతో వారు పొందగలిగిన సముద్రాన్ని, వారు తమ అమాయకత్వంతో ఆ సముద్రాన్ని పొందలేకపోయారు అని వారిని గురించి చెప్పాల్సి వస్తోంది. మిషన్ అభ్యాసులు, ప్రిసెప్టర్లు ఈ పురాతన ప్రబోధాన్ని ఆచరించాల్సి ఉంది.

'నాది' అని చెపకోతగ్గది నాకు ఏమీలేదు; అలా ఉన్నది ఎంత స్వల్పమైనా అది నీదే.

--"మన అందరి మంచి కొరకూ అంతా దీనిలోనే ఉంది."

మనం స్వయంగా క్రమశిక్షణ పాటించి, 'వారి'తో సహకరించకపోయినట్లయితే మాస్టర్‌ను ఎంత బాధగా గాయపరుస్తుందో మనం సులభంగా అర్థం చేసుకోగలం. వారంలో ఒక్కసారి సత్సంగ్ జరపాలి, ప్రతి అభ్యాసీ వారంలో ఒక్కసారిగాని, రెండుసార్లుగాని వ్యక్తిగత సిట్టింగులు తీసుకోవాలి (కనీసం చిన్న బృందాలుగా అయినా సరే). సిట్టింగ్ ఇస్తూన్న సందర్భంలో, మాస్టర్ తన ఎదుట ఉండి సిట్టింగ్ ఇస్తూ ఉన్నట్లుగా అనుభూతి చెందాలి. ఈ విషయంలో "దీనిని నీవు చేస్తూన్నట్లుగా భావించినట్లయితే, సమస్య ఉత్పన్నమవుతుంది" అని ప్రిసెప్టర్ జ్ఞాపకం ఉంచుకోవాలి. కొన్ని కేంద్రాలలో ఒక నూతన అభ్యాసీ పరిచయం కాబడినపుడు, మూడు వ్యక్తిగత సిట్టింగులు ఇవ్వకుండా –ఒకే ఒక్క సిట్టింగ్ అది కూడ కొంతమంది పాత అభ్యాసులతోపాటుగా ఇచ్చి, మరుసటి రోజు నుంచి సత్సంగ్‌లో పాల్గొనవలసిందిగా ఆదేశించినట్లు తెలియ వచ్చింది. మరికొన్ని కేంద్రాలలో "గైర్హాజరు"గానే సిట్టింగులు ఇవ్వబడినట్లుగా అభ్యాసుల ద్వారా తెలిసింది. సూక్ష్మంగా చెప్పాలంటే, ప్రిసెప్టర్ మాస్టర్‌కు బాధ కలిగిస్తున్నారని, తన బాధ్యతను మనస్ఫూర్తిగా నిర్లక్ష్యం గావిస్తున్నారని చెప్పక తప్పదు. ఇంకా ఏమిటంటే, ప్రిసెప్టర్‌కు ఇవ్వబడిన 'శక్తి', దానిని ఉపయోగించనందున అది ఘనీభవించిపోతుంది. అందుచేత మనం ఆత్మశోధన చేసుకుని, తగిన విధంగా మార్పు చెందాలి.

## 33

అభ్యాసుల్లో సౌశీల్యం గురించిన ఎటువంటి లోపమూ ఉండరాదని నేను కూడా కోరుకుంటాను, కాని నేను అలా తలంచి ఏమి లాభం! వారిలో అందరిపట్ల మనమంతా ఒక్కటే అను భావం లోపించి ఉంది. దానిని సరిదిద్దుకోవటానికి వారు తమకు తాముగా ఏమీ చేయరు. నా అంతర్గత శక్తులను ఉపయోగించి, వాటిద్వారా అవసరమైనదంతా వారి ఉన్నతికి నేను మాత్రమే చేయాలని వారు అనుకుంటారు. వారు ధ్యాన సాధనలో నిమగ్నం కావటానికిగాని, వారు అనునిత్యం ధ్యానం చేయటానికిగాని, వారికి ఉన్నతిని కల్పించటానికిగాని, అన్నింటికీతోడు ఈ ఆచరణలో వారిని క్రియాశీలంగా చేయటానికిగాని నా శక్తులనే ప్రయోగించినట్లయితే ఇంక వారికి తమంతట తాము చేయవలసింది ఏమీ ఉండబోదని భావిస్తారు. వారు తమ జీవితంలోని ఏ ఒక్క విషయంలోను, అలవాట్లలోను ఎటువంటి కనీస మార్పును కూడా వారికి బోధించబడిన విధంగా కోరుకొనటమే కాకుండా అందుకు ఎటువంటి సాధన కూడా చేయరు. వారిలో ఎటువంటి లోపం కనిపించినా గాని, లేదా వారి ఆధ్యాత్మిక పురోగతిలో ఎటువంటి ఆటంకం కలిగినాగాని,

అందుకు బాధ్యత, నింద నావే అవుతాయి! నేను ఇంకొక ఇబ్బందిని కూడా ఎదుర్కొంటున్నాను. జనం యొక్క సహకారం లేకపోయినప్పటికీ వారిపట్ల నాకు సానుభూతి ఉంది. నేను ఎప్పుడూ వారికి సహాయపడటానికే శ్రద్ధ వహిస్తాను. కనుక వారు వెల్లడించిన కోరిక ననుసరించి, నాపట్ల వారికి ఉన్న గౌరవభావాన్ని పురస్కరించుకొని, అది కనీస మర్యాదపూర్వకంగానే ఉన్నప్పటికీ, వారికి ఏది చేయటానికైనా నేను సిద్ధపడతాను. వారు దానిని స్వీకరించి జీర్ణించుకోవటానికి సిద్ధంగా ఉన్నాసరే, లేకున్నా సరే, నేను నా ఆధ్యాత్మికత నంతటినీ నిండు గరిటెలు గరిటెలుగా వారికి వడ్డించాలని నేను కోరుకుంటూ ఉండగా నేను ఇంకేమి చేయగలను? నేను వారిలో ఇంకా ఎంత నింపాలని పరిశీలించినపుడు, నాకు మతిపోయింది. అప్పుడు నేను దానినంతటినీ ద్రవరూపంలో కరిగించి వారిచేత త్రాగించాలనుకుంటాను. అయితే ఆ విధంగా త్రాగ గలిగినవారు కూడా ఒకరిద్దరుకంటె ఎక్కువమంది కనిపించరు. నా జీవితంలో దక్కిన అదృష్టం ఇదే కదా! ప్రతి ఒక్కరి పని విజయవంతంగా సాధించబడాలి అనేది నా తీవ్రమైన కోరిక. ఎవ్వరి కృషి కూడా వృథాపోదు, అయితే ఎవ్వరికైనా కృషి చేయటానికి తలపడటమే కష్టమనిపిస్తుంది. ఇంతగా చెప్పినప్పటికీ, ఎవ్వరూ పట్టించుకోరు. తమ మాతృభూమికి తిరిగి చేరకుండా లక్షలకొలది జన్మలు గతించాయి. దాని అవసరం ఇప్పటికైనా వారిలో కనిపించకపోవటం చాలా విచారకరం. ఏ ఒక్కరూ కూడా దాని కొరకు కనీసం అడుగువేయటానికి సంసిద్ధం కానప్పుడు, నేను ఏమి చేయగలనో, ఏమి చేయాలో, నాకు బోధపడటం లేదు.

నా సహచరులపట్ల నా హృదయపుటంచులదాక ప్రేమ నిండి ఉంది. నేను వారికి చేయగలిగిన సేవ ఎంతగా చేసినప్పటికీ, అది నాకు తృప్తి కలిగించటంలేదు. వారిలో అధికులు కనీసం నాకున్న ఆధ్యాత్మిక స్థితినైనా అతి తక్కువ సమయంలో పొందాలని నా హృదయం ఎప్పుడూ శ్రద్ధాసక్తులతో తపిస్తోంది. ఇది త్వరగా జరగాలని, ఎక్కువ మందికి త్వరగా ఈ సందేశం చేరాలి అను సంకల్పంతో నేను చాలామంది ప్రిసెప్టర్లను నియమించాను. వారి ద్వారా జన బాహుళ్యం తమ పనికి పూనుకోవటానికి చైతన్యవంతం చేయబడి, వారి శీలం, గుణం మరియు ప్రవర్తన మార్చుకొని సరిదిద్దుకుంటారని ఉద్దేశించాను."

## 34 ఆలోచనలు

"మన విధానంలో అభ్యాసీ తన హృదయంమీద, అక్కడ దివ్యప్రకాశం ఉందని భావించి ధ్యానం చేయాలి అని సూచించటం జరిగింది. అంతేగాని అది ఒక ఎలక్ట్రిక్ బల్బులాగానో లేదా ఒక కొవ్వొత్తిలాగానో ఉన్నట్లుగా దర్శించకూడదని నిర్దేశించబడింది. ఒకవేళ ఆ విధంగా చూసినప్పుడు ఏదైనా కాంతి కనిపించినట్లయితే అది వాస్తవమైనది కాకుండా అది అతని ఊహాజనితమైనదిగానే ఉంటుంది. కాంతి ఉన్నది అను భావంతో, దాని అడుగున దివ్యత్వం ఉందను భావం కలిగి ఉండి ముందుకు సాగాలని అభ్యాసీకి సలహా ఇవ్వబడింది. మనం పొందవలసిన ఆ సూక్ష్మమైన దాని మీద మనం ధ్యానం చేయటంవలన ఏమి జరుగుతుంది?"

హృదయం మీద ధ్యానం అను ఈ విధానంలో ఆ హృదయంలో దివ్యప్రకాశం ఉందని అనుకోవటమే. ఈ విధంగా నీవు ధ్యానం ప్రారంభించినపుడు ఆ దివ్యప్రకాశం మాత్రమే నిన్ను ఆకర్షిస్తున్నట్లుగా

భావించుకోవాలి. ధ్యానంలో ఒకవేళ ఇతరమైన ఆలోచనలు నిన్ను వేధిస్తూ ఉంటే వాటిని గురించి పట్టించుకోవద్దు. అవి వస్తే రానివ్వవచ్చును కాని నీ ధ్యానం నీవు కొనసాగించాలి. నీ భావాలను, ఆలోచనలను ఆహ్వానించని అతిథులుగా వ్యవహరించాలి. ఇలా చేసినప్పటికీ అవి నిన్ను బాధిస్తూ ఉన్నట్లయితే, అవి నీవికాకుండా బాబూజీవిగా భావించుకోవాలి. ధ్యానం యొక్క ఈ విధానం చాలా ప్రయోజనకరంగా ఉండటమేగాక నీవు కోరుకున్న ఫలితాన్ని సాధించటంలో అపజయాన్ని ఎదుర్కొనదు. ఉదయం సహజరీతిలో ఒక గంటసేపు సులభమైన భంగిమలో కూర్చోవాలి. నీవు ధ్యానం మాత్రమే చేయాలి కాని, ధ్యాన సమయంలో సామాన్యంగా వచ్చేటటువంటి భావనలతో కుస్తీపట్టకూడదు. ఏకాగ్రత అనేది దానంతట అదే కలుగుతుంది, అది ధ్యానం యొక్క సహజ ఫలితంగా ఉంటుంది. ధ్యానానికి బదులుగా ఏకాగ్రత మీద దృష్టి సారించి, మెదడు మీద ఒత్తిడి కల్పించినట్లయితే అది అపజయానికి దారి తీస్తుంది.

నా అభిప్రాయం ప్రకారం, హృదయంలో గుండె చప్పుడు వినిపించే చోటు మీద ధ్యానం చేసినట్లయితే, అది సులభంగాను, లాభదాయకంగాను ఉంటుంది. హృదయం మీద ధ్యానంలో ఒక గొప్ప తత్త్వజ్ఞానం ఇమిడి ఉంది. హృదయం అనేది రక్తాన్ని ప్రసరింపజేసే కేంద్రం. అది శుద్ధి చేయబడిన రక్తాన్ని శరీర భాగాలన్నింటికీ మరియు అతి చిన్న కణాలకు కూడా ప్రసరింపజేస్తుంది. ఇప్పుడు మనం హృదయాన్ని ఒక ధ్యాన కేంద్రంగా ఎంచుకున్నాం. దాని మూలంగా మన శరీర వ్యవస్థలో ప్రవహించే రక్తమంతా ప్రభావితమవుతుంది. మన స్వంత ఆలోచనలు మరియు క్రియల కారణంగా ఏర్పడిన స్థూలత్వం క్రమంగా కరిగిపోసాగుతుంది. హృదయం మీద ధ్యానం ఆచరించే విధానం ద్వారా తొలిరోజు నుంచే ఈ తొలిఫలితాన్ని పొందసాగుతాం. ఇది ఒక (Nucles) కేంద్రకమై ఉండి, అది నిర్దేశించిన దిశగా ఉద్వేగపూరితమైన కదలికను (Vibrant motion) ఉత్పన్నం చేస్తుంది. మేధస్సుకు ఇది ఒక కార్యక్షేత్రమై ఉండి, మనం విచక్షణా జ్ఞానాన్ని (Discriminating faculty) పెంచుకోవటానికి ఒక సాధనంగా / పనిముట్టుగా (Instrument) పని చేస్తుంది. ఆ దివ్యశక్తిని (Divine engergy) రాబట్టుకోవటానికి ఈ స్థానంలో ఆ సూక్ష్మశక్తి (Subtle force) పని చేస్తుంది. ఏదో విధంగా దానికి కనుక మన ఆలోచన తోడైతే, లేదా మనం ఆ విధంగా దానికి శిక్షణ నిచ్చినట్లయితే, అది సరియైన దానిని వడకట్టి దానిని సత్యత్వంవైపు మరలిస్తుంది. దానితో సమస్య పరిష్కారమవుతుంది. అసలు ధ్యానంతో ఎందుకు మొదలుపెట్టాలని జనం ప్రశ్నించవచ్చు. దానికి సమాధానం చాలా సులభమైనది, సూటియైనది. అది ఏమిటంటే, ధ్యానం ద్వారా మనంతట మనం ఒక స్థానం వద్ద కేంద్రీకరించుకుని మన వ్యక్తిగత మనస్సు, తను అలవాటు చేసుకున్నటువంటి చంచల స్వభావాన్ని విడిచిపెట్టుంది. ఈ ఆచరణ ద్వారా మన వ్యక్తిగత మనస్సును సక్రమ మార్గంలో నిలిపి అది తన అలవాట్లను మార్చుకునేటట్లుగా చేయటం జరుగుతుంది. ఈ విధంగా చేసినప్పుడు మన ఆలోచనలు సాధారణంగా పెడదారిపట్టవు. చేతనం (Animate), అచేతనంలకు (Inanimate) మధ్యగల సంబంధాన్ని స్పష్టంగా తెలియటానికి ఈ హృదయం మాత్రమే ఒక బిందువు (Point). ఈ కారణంచేతనే ధ్యానం హృదయం మీద చాలా ప్రయోజనకరమని చెప్పవలసి వస్తుంది. ఇంకా చెప్పాలంటే, మనస్సుకు హృదయమే ఒక కార్యక్షేత్రంగా ఉన్నందున, హృదయమే దానిని సరిదిద్దవలసి ఉంటుంది. కనుక ఊర్ధ్వంగా గాని లేదా

అధోముఖంగా గాని (అనగా పైకిగాని, దిగువకుగాని) శక్తి ప్రవాహం జరిగేది హృదయం నుంచే కనుక, ధ్యానానికి హృదయమే అత్యంత తగిన స్థానం అవుతుంది. అందుకు తగినది హృదయం తప్ప మరేది కానేకాదు.

ఎప్పుడైతే ఆ మాతృస్థానానికి తిరిగి వెళ్ళాలి అను ఆలోచన మానవునిలో కలిగిందో, అప్పుడు అతనికి ఆ అదృశ్య స్థానానికి (Latent space) చేరటానికి తగ్గట్లుగా చైతన్యం కల్పించుకోవల్సిన అవుసరం ఉంటుంది. అతడు దానికి తగిన మార్గాన్వేషణ ప్రారంభించాడు. చిట్టచివరకు, ఆ పరిపూర్ణత్వంతో (Absolute) పోల్చినపుడు ఆ అంతర్గత చలనం (Latent motion) ఏదైతే దానికి సంబంధించి ఉన్నదో అది, సత్యత్వం పొందాలి (Ideal of Reality) అని కోరుకున్న లక్ష్యానికి కొంత స్థూలనమైనదిగా (Grosser) అర్థం చేసుకున్నాడు. ప్రళయకాలంలో సంభవించే విధంగా తనలో ఒక విధమైన కుదింపు లేదా ఉపసంహారణ (Contraction or withdrawal) కల్పించుకోవాలని, అతడు నిర్ణయించుకోవటానికి కారణమైంది. విశ్వమంతటా వ్యాపించి ఉన్నట్లుగానే మానవునిలో స్వార్థం ఆవరించి ఉంది. ఎప్పుడైతే కుంచించుకుపోవటం (contraction) ప్రారంభమవుతుందో అప్పుడు ప్రళయం సంభవిస్తుంది. అదే విధమైన కుదింపు (contraction) మానవునిలో, అతని వ్యక్తిగత ప్రళయానికి దారితీస్తుంది. అనగా అతడు తన స్థూలస్థితి (State of grosseness) నుండి సత్యస్థితికి (Real state) పయనం ఆరంభిస్తాడు.

## అభిప్రాయం నుంచి ఆలోచన (Idea into Thought)

ఏ మంచి ఉద్దేశ్యమైతే క్రమంగా ఆలోచనకు దారితీస్తుందో, అటువంటి దానిని ఒక గుర్తింపు (Identity)గా భావించవచ్చునని నేను అనుకుంటున్నాను. దానికి సరియైన నిర్వచనం చెప్పటం చాలా కష్టం. ఆ మూలం యొక్క తత్త్వాన్ని మన అవగాహనలోకి తెచ్చుకోవటం అని ఒక విధంగా ఎవ్వరైనా భావించవచ్చు లేదా ఆ మూల తత్త్వం యొక్క స్థూలరూపంగానైనా ఊహించవచ్చు. కాదు, ఇంకొక విధంగా చెప్పాలంటే, ఆ సత్యత్వం (రియాలిటీ) ఒక స్థూలమైన దానితో కప్పబడి ఉన్నట్లుగానైనా భావించుకోవచ్చు. ఆ స్థూలరూపంలో ఉన్నటువంటి దానిలో ఇంకా అంతుబట్టనిది ఏదో ఉందనీ, అది ఒక రూపం దాల్చటానికి కారణభూతమవుతుందని, మన హృదయంలో ఒక అభిప్రాయాన్ని కల్పిస్తుంది. కనుక దానివైపు నుంచి, దానికదే ఒక కారణం కలిగి ఉంటుందని, ఎవ్వరైనా గాని నిర్ధారణ చేసుకోవచ్చు. దానికి సంబంధించిన కారణం మరియు ఫలితం ఏ విధంగా జరుగుతూ ఉంటాయి అంటే, చివరకు ఆ సందర్భం యొక్క జ్ఞానం కూడ మన అవగాహనకు అందని స్థాయికి చేరిపోతుంది. తార్కికంగా (Logically) చూస్తే దీనికి కూడా ఏదో కారణం ఉంటుందని చెప్పవచ్చు. అయితే అది మానవుని అవగాహనకు అంతుచిక్కనిదిగా ఉంటుంది. కనుక నిశితంగా పరిశీలించినమీదట, దానిని ఒక గుర్తింపు (Identity) అని పేర్కొన్నట్లయితే సరిపోతుంది. శరీరం దాల్చిన ప్రతి ఆత్మ ఏదో ఒక గుర్తింపు కలిగి ఉండాలి. అది ఉన్నతమైన స్థాయిలో శ్రేష్ఠమైనదిగాను (Finer), సునిశితమైనదిగాను (Subtler) ఉండాలి. ఆ గుర్తింపు ఎంత సునిశితమైనదిగా (Subtler) ఉంటే, అటువంటి మానవుడు తన జీవితకాలంలో చాలా శక్తిమంతుడుగా ఉంటాడు.

"గుర్తింపు (Identity) అనేది మహాప్రళయ కాలంవరకు నిలిచి ఉంటుంది. ఆ గుర్తింపు (Identity) తన వ్యక్తిత్వాన్ని లేదా తన గుర్తింపును ఆ సమయంలో (ప్రళయకాలంలో) కోల్పోయి ఒకే ఒక సామూహిక వ్యక్తిత్వంలో (Common Identity) లయమైపోతుంది. ఈ సామూహిక వ్యక్తిత్వం (Common Identity) అనేది తదనంతర సృష్టికార్యానికి తోడ్పడుతుంది. ఆ విధంగా పరిసమాప్తమయ్యేది వ్యక్తిత్వమే (Individuality) కాని గుర్తింపు (Identity) మాత్రం కాదు. ఈ విధంగా ఎందుకంటే, "మూలం" (Root) లేదా "కేంద్రం" (Centre) లోని నిగూఢ చర్యయే (Dormant action) అందుకు కారణం. అక్కడ 'ఉండటం' (Being), 'లేకపోవటం' (Non-being) అను వాటికి భేదం నామమాత్రంగా (Nominal) ఉంటుంది."

**సృష్టికొరకు కలిగిన ఆలోచన (Thought of Creation):** సృష్టి జరగకపూర్వం, పరిపూర్ణత్వం (Absolute) మాత్రమే ఉండేది, అప్పుడు కాలం యొక్క చర్యయే తలెత్తలేదు. ఆ 'మూలం'లో (Base) ఎప్పుడైతే సృష్టి కొరకైన ఆలోచన చోటుచేసుకొన్నదో, అప్పుడు అక్కడ మరొకటి ఏదీ లేనేలేదు. అక్కడ కలిగిన చలనం ఫలితంగా అది ముందుకు సాగిపోతూ ఒక శక్తిగా రూపాంతరం చెందింది. అది ఆ చర్యకు (Action) ప్రేరణగా అయ్యింది. అయితే ఏదైనా ఒక చర్య (Action) జరగాలి అంటే దానికి ఒక క్షేత్రం (Field) లేదా (Base) ఆధారం ఉండాలి. ఇప్పుడు కొద్ది విరామం, మొదట ఆలోచనకు (Original thought) తర్వాత ఉన్నదానికి అనగా కారణానికి క్రియకు (Cause and Action) మధ్య ఆ విరామం ఉండనే ఉంది. దీనిని సరిగ్గా అన్వయించాలంటే, దానిని వ్యవధి (Duration) లేక కాలం అని చెప్పవచ్చు. ఇది క్రియకు కార్యక్షేత్రంగా (Field of Action) ఉపయోగపడ్తుంది. ఆ విధంగా సమయం, శక్తిలోకి ఇమిడిపోయి, సృష్టి (Creaion) దిశగా తదనంతర చర్యలను చేపట్తుంది.

సర్వసాధారణంగా ఒక ఆలోచన, దీర్ఘంగా కలిగినపుడు, విరామం లాంటిది ఏర్పడి, అది అత్యధిక శక్తి కలుగుతుంది. కేంద్రం విషయానికి వస్తే, అక్కడ సరియైన సమత్వం (Perfect uniformity) ఉండటం వలన గాఢం (depth) అనే ప్రశ్నే తలెత్తదు. ఆ కేంద్రం (Centre) లేదా పరబ్రహ్మం (Ultimate Brahman), పరిపూర్ణమే (Absolute) అయి ఉన్నప్పటికీ, **మేధస్సు (మైండ్)** కలిగి ఉండని కారణంగా, శక్తిధాటి యొక్క గమనవేగం గురించిన ఉద్దేశ్యంకాని (Idea of velocity of force), మేధస్సు యొక్క సూటి చర్యగాని (Direct action of the mind) అక్కడ లోపించి ఉంటాయి.

ఆ విధంగా ఆలోచనకు (Thought), క్రియకు (Action) మధ్య ఏదైతే నెలకొని ఉన్నదో అది శక్తి, దానినే సమయం లేదా కాలం అని చెప్పబడింది. అదే శక్తిని మనవంతు వాటాగా పొంది ఉన్నప్పటికీ అది మన పరిమితమైన సత్తాకు తగినట్లుగా ఉంటుంది.

**ఆలోచన యొక్క ధాటి (Force of Thought):** వాస్తవం ఏమంటే, ప్రతి గ్రంథి (Knot) వద్ద నెలకొని ఉన్న స్థితులను సాక్షాత్కరింపజేసుకోవటమే 'జ్ఞానం' అనబడుతుంది. ఇంకా చెప్పాలంటే, ఈ గ్రంథులనేవి అసంఖ్యాకంగా ఉంటాయి కనుక, అభ్యాసీ యొక్క సామర్థ్యాన్నిబట్టి ఆ విధంగా పొందే జ్ఞానం కూడా పలురకాలుగా ఉంటుంది. ఏ ఒక్కరినైనా 'జ్ఞాని' అని చెప్పాల్సివస్తే, అతని అనుభవస్థాయిని పరిగణించకుండాను

లేదా అతడు పొందిన జ్ఞానం యొక్క పరిమితిని అంచనా వేయకుండాను, అతడు జ్ఞాని అని చెప్పటం అర్థరహితమే అవుతుంది. ఎప్పుడైతే మనం ఆ పరమానందస్థితిని (Condition of enlightenment) మన పూర్తి అవగాహనకు తెచ్చుకుంటామో అప్పుడు ఆ పరమానందం యొక్క వాస్తవ దశ (Real state of enlightenment) మనలో కలుగుతుంది. దాని ఫలితాన్ని మనలో ఇముడ్చుకున్న తర్వాత మనం దానిలో విలీనం కావటం జరుగుతుంది. ఎప్పుడైతే మనం ఈ దశను కల్పించుకొని, దాని చైతన్యంలో విలీనమైపోతామో అప్పుడు దానిని మనం పూర్తిగా అర్థం చేసుకుని, ఆ స్థాయికి తగిన 'జ్ఞాని'గా (Enlightened) తయారవుతాము. ఒకవేళ మనం బలవంతంగా ఈ జ్ఞానాన్ని ఆలోచన ద్వారా పొందటానికి ప్రయత్నించినట్లయితే, అది ఆలోచన యొక్క వాస్తవికత కాకుండా కల్పితమైనదిగాను, స్వచ్ఛమైనది కానట్లుగాను ఉంటుంది. ఒక దశ యొక్క వాస్తవిక జ్ఞానం అంటే, మనం ఏ దశలోనయితే లీనమైపోయామో దానితో సమానమైనదిగా ఉండాలి. వివిధ దశలలో మనం ఈ జ్ఞానం ఎటువంటి సహాయం సమకూర్చుతుంది అంటే, మనలో అంతిమ సాక్షాత్కారం కొరకైన అన్వేషణకు ఒక తపనను ఉత్పన్నం చేస్తుంది.

**మన ఆలోచనల సంస్కారాలు (Impressions of thoughts):** "కోర్కెల విరమణ అనేది సంస్కారాలు ఏర్పడకుండా ఆగిపోవటం అని అర్థం చేసుకోవాలి. ఇంక చేయాల్సింది ఏమిటంటే, గతంలో ఏర్పడిన సంస్కారాలను (భోగ్) అనగా వాటి ప్రభావాన్ని అనుభవించి మన జీవితకాలంలో వాటిని తొలగించుకోవాలి. మనలో ఆలోచనలు మరియు కర్మల యొక్క సంస్కారాలను ఈ కారణ శరీరం (Casual body) నుంచి తొలగించుకోవటానికిగాను, ప్రకృతి మనకు వాటిని భోగించే (అనుభవించే) క్షేత్రాన్ని కల్పించి, ఆ విధానంలో మనకు తోడ్పడుతుంది. ఎప్పుడైతే ఈ సంస్కార వలయాలు కరిగిపోతాయో అప్పుడు మనం మన ఉనికి యొక్క ఉత్తమ రూపాన్ని (Finer forms of existence) దాల్చుతాం."

'ఆలోచనలు అనేవి విపరీత ప్రభావం కలిగినవిగా ఉంటాయి. అవి ఒక పరిమిత స్థాయి నుంచి అపరిమిత స్థాయికి చేరతాయి. ఆ విధంగా ఎగిసినటువంటివి వాతావరణంలో సుడులు తిరుగుతూ ఉంటాయి. అవి ప్రతికూలతలు (Repercussions) కల్పిస్తూ ఉంటాయి. అందుచేత ఎప్పుడు కూడా మనం సానుకూల భాషలోనే (Positive language) మాట్లాడాలి. అది ఎలాగంటే –"నేను అబద్ధమాడను" అని చెప్పటానికి బదులు "నేను నిజమే మాట్లాడుతాను" అని చెప్పాలి.

ఆలోచనలకు కూడా జీవం ఉండి అవి ఇతరుల జీవితాల మీద పని చేస్తాయి. మనం మన ఆలోచనల ద్వారా విషజంతువులైన తేళ్ళను, సర్పాలను ఉత్పత్తిచేసి ఇతరులను బాధించటం చాలా విచారకరం. ఇటువంటి పరిస్థితుల్లో అవి ఆధ్యాత్మికతకు వినియోగపడకుండా, దివ్యత్వానికి దూరం చేస్తాయి. కాలానుగుణంగా మనం మార్పుచెంది, ఇతరుల మంచికోసం సద్వినియోగపడాల్సి ఉంటుంది. ఇది ఆధ్యాత్మిక ప్రగతికి ఒక ఉపసేవలాంటిదిగానే భావించాలి.

ఆలోచనలు పూర్తిగా దైవపరంగా ఉన్నప్పుడు అవి తప్పనిసరిగా మూలాన్ని (Source) తాకుతాయి. అవి దోషపూరితంగాను, మోసపూరితంగాను ఉన్నట్లయితే, సాక్షాత్కారం కూడా అదే విధంగా తీసికట్టుగా ఉంటుంది. కనుక స్థూల విధానాలు, స్థూల ఫలితాల నిస్తాయి.

మన ప్రతి మానసిక స్థితుల్లోను, అలాగే ప్రతి భౌతిక కార్యకలాపాల్లోను భగవంతుణ్ని దృష్టిలో నిలిపి ఉంచుకోవాలి. మనం ప్రతిక్షణం, ఆ అత్యంత శక్తి స్వరూపుడైన (Supreme Power) భగవంతునితోనే సంబంధం కలిగి ఉన్నట్లుగా, మనం ఏ పని చేస్తున్నప్పటికీ, ఆ నిరవధిక ఆలోచనయే (Unbroken chain of thought) కలిగి ఉండాలి. ఆ విధంగా మనం చేసే ప్రతి చర్యలూ, పనులూ భగవంతుడు మనకు నిర్దేశించినవిగానే భావించుకుంటూ, వారికి మనం శక్త్యానుసారం సేవ చేయవలసి ఉందని గ్రహించి, దానిని దివ్య కర్తవ్యంలో ఒక భాగంగా పరిగణించుకున్నట్లయితే అది సులభంగా సాధ్యపడుతుంది.

ఆధ్యాత్మిక యాత్రలో, గురువు ఒక ఉన్నత దివ్యశక్తిగా (Supreme Divine Force) ఆలోచన కలిగి ఉన్నట్లయితే అది ఆధ్యాత్మికంగా చాలా సహాయకారిగా ఉంటుంది. ఆ గురువు స్వయంగా అంతిమ స్థితి యొక్క సాక్షాత్కారం (Ultimate State of Realistion) పొంది దానిలో విలీనమైవాడై ఉంటే, నీవు అతనిని ఒక మానవాతీతునిగా (Super-human) భావించి అతని మార్గదర్శకత్వం మీద ఆధారపడి ఉండాలి. నీ నిత్యజీవితంలో ఎంత తీరికలేకుండా ఉన్నప్పటికీ, నీవు ప్రతిదానినీ నీ మాస్టర్‌కే అంకితం చేస్తూ జీవనం సాగిస్తున్నట్లయితే, అది ముమ్ముందు ఎటువంటి సత్ఫలితాల నివ్వగలదో ఊహించుకోవచ్చు. నీవు ఏదైనా పని చేస్తున్నపుడు, దానిని నీకు నీవుగా కాకుండా నీ మాస్టర్‌కొరకు చేస్తున్నట్లుగాను లేదా మాస్టర్ తన కొరకే స్వయంగా చేసుకుంటున్నట్లుగాను, చివరకు ధ్యాన సమయంలో కూడా మాస్టర్ స్వయంగా తన కొరకే ధ్యానం చేసుకుంటున్నట్లుగాను భావించుకున్నట్లయితే అది అద్భుత ఫలితాలను ఇస్తుంది. అదే విధంగా నీ ప్రతి దినసరి చర్యల్లోనూ దానిని అమలు చేసుకోవచ్చు. నీవు కనుక ఈ భావాన్ని పెంపొందించుకుని, **నీ స్థానంలో మాస్టర్ అన్నీ చేస్తున్నట్లుగా తలంచుతూ ఉన్నట్లయితే, అది నీవు నిరంతర స్మరణలో ఉన్నట్లుగానే కాకుండా, నీవు నిర్వహించు పనులు ఏవైనాకాని, అవి నీకు సంస్కారాలు ఏర్పడనీయవు సరికదా దానితో నీవు ముమ్ముందు కూడా సంస్కారాలకు బలికాకుండా అవుతావు.**

**ఆధ్యాత్మికతలో నిరంతరం స్మరణ అనేది ఒక ప్రత్యేక అంశం. నీ విరామ సమయంలో ఇంటివద్ద ఉన్నా, ఆఫీసులో ఉన్నా, అలాగే వీధిలో ఉన్నా, మార్కెట్‌లో ఉన్నా కూడా మాస్టర్ (బాబూజీ) సర్వవ్యాపి అనీ, సర్వత్రా ఉన్నాడనీ, నీవు 'వారి' ఆలోచనలోనే ఉన్నట్లుగా భావించుకుని దృఢ నమ్మకంతో స్మరించటమే ఆ నిరంతర స్మరణను అలవర్చుకునే విధానంగా ఉంటుంది. నీవు అదే ఆలోచనతో అవకాశం ఉన్నంతసేపూ ఉండటానికి ప్రయత్నించాలి.**

**హృదయం మీద ధ్యానం చేయటమే మన మిషన్‌లో ఆచరించే విధానం.** ఈ విధానాన్నే పతంజలి మహర్షి కూడా ప్రతిపాదించాడు. **దానిలో గొప్ప వేదాంత రహస్యం దాగి ఉంది. ప్రాపంచిక విషయాలలో మనం నిరంతరం లగ్నమై ఉన్నట్లుగా గ్రహించగలం.** మనం ఏ పని చేస్తున్నప్పటికీ, కొంచెం విరామం చిక్కగానే మన ఆలోచనలు రెక్కలు విప్పుకుని విహరించినట్లుగా అవుతుంది. మనం నిరంతరం గందగోళంలోను (Tumult), అస్తవ్యస్తంగాను (Dis-order) ఉంటాము. మన వ్యక్తిగత మనస్సు అటువంటి ఆలోచనలకు అలవాటుపడినందువలన గందరగోళంలో దారి తెన్నూ తెలియకుండా (Topsy-turvy) అయిపోయాము. మన ఆచరణలో మనం చేసే పనులు, ఆలోచనలు ప్రాధాన్యత కలిగి ఉంటాయి. **ఎప్పుడైతే**

**మనం స్వంత ఉద్దేశ్యాలతోను, అనేక ఆలోచనలతోను అంటిపెట్టుకుని ఉంటామో, అప్పుడు అవి మన అనుభవాల మీద మరియు జ్ఞానేంద్రియాల మీద సంస్కారాలు కల్పిస్తాయి. అప్పుడు ఆ జ్ఞానాలన్నీ భ్రష్టుపట్టి పెడదారి తీస్తాయి. మన ఇంద్రియాలమీద, జ్ఞానం మీద కల్పించిన ఈ మచ్చలు వాటిని శిలలాగ జటిలంచేసి బుద్ధి లేదా జ్ఞానం లేకుండా చేస్తాయి. దీనిలో ఆత్మ పాత్ర ఏమీలేదను మాట నిస్సందేహమే, అయినా కాని, మనం అటువంటి అడ్డంకులు, ముసుగులు కల్పించి పట్టుపురుగు గూడు కట్టుకుని ఉన్నట్లుగా చేస్తాము. ఆత్మ ఉంది అనుకోవటం తప్ప మనం దాని వంక తొంగి చూడం.** మన దురాలోచనలు, దుష్కర్మల ఫలితంగా మన విచక్షణా జ్ఞానాన్ని (Sense of Discrimination), అసలైన దృక్పథాన్ని (Right cognition) నాశనం చేస్తాం. ఈ విధమైన స్థూలత్వస్థాయికి చేరినవారు, ఈ రాజయోగ శిక్షణపట్ల అభిరుచి కలిగి ఉండరు. ఈ కారణంగానే మనం చెప్పేదానిని జనం పెడచెవిని పెట్టారు. హఠయోగమునకు చెందిన ఎటువంటి సాధన కూడా నిజమైన సాక్షాత్కారాన్ని కల్పించలేదు. ఎందుకంటే, ఆజ్ఞాచక్రం తర్వాత ఇంకా ఎన్నో దశలు దాటవలసి ఉంటుంది. కనుక **రాజయోగం మాత్రమే తుదికంటూ దారి చూపిస్తుంది. కేంద్రం (సెంటర్) చేరటానికి మరో విధానం ఏదీ లేదు.** ఆ కేంద్ర శక్తి మనలోనే ఉంది, కాని అది మన దుష్కర్మల ఫలితంగా మాపుచేయబడింది. ధ్యానంలో మనం దానినే ఉపయోగిస్తాం. కనుక **మనం ధ్యానం చేస్తున్నపుడు, మనం కలిగి ఉన్న ఈ కేంద్ర శక్తియే అమలులో ఉంటుంది.** అయితే ఈ పనికి మనం ప్రకృతి యొక్క శక్తితో సహజమైన రీతిలో ముందుకు సాగుతాం. దాని శక్తితో విచ్ఛేదనం కావించబడిన దోషాలన్నిటినీ అది చెల్లాచెదురు చేస్తుంది. దీనిని మాటల్లో వర్ణించటం సాధ్యం కాదు, కాని అభ్యాసీ మాత్రమే దానిని అనుభూతి చెందగలడు.

మన ప్రాపంచిక వ్యవహారాలు గాడ్లీ రీజియన్‌లో వాతావరణం మీద ఎటువంటి ప్రభావం చూపుతాయో మనం సరిగ్గా అర్థంచేసుకోలేకపోతున్నాం. అది **మన హృదయం యొక్క ఆంతరిక అనుభూతులతో మిళితమైనపుడు, మన కార్యకలాపాలు ఆ అనంతంలో (Cosmos) సంస్కారాలను కలిగించి మానవ మనస్సును ప్రభావితం చేస్తాయి.** అవి విశ్వాంతంరాళ శక్తి (Cosmic engergy) యొక్క చర్యతో ఇంకా ఇంకా బలపడతాయి. "ఎప్పుడైతే అవి మానవుల యొక్క హృదయాలను తాకుతాయో, అప్పుడు ఇంకా ఆలోచనలు అధికంగా ఉత్పన్నం చేయటం ఆరంభిస్తాయి. ఈ విధంగా మనం జన్మించినప్పటి నుండి ఆ విశ్వ తత్త్వాన్ని మలినపరుస్తున్నాం. ఆ కారణంగానే మనం ఒక క్షణమైనా ఆలోచనలు లేకుండా ఉండలేకపోతున్నాం. ఎవ్వరైతే ఆ విశ్వశక్తిని దాటిపోతారో అప్పుడు వారింక దాదాపు ఆలోచనా రహితులుగా అయిపోతారు. ఒక మానవుడు తన పనిని, అది ఎటువంటి స్వభావం కలిగినదే అయినా, తాను మామూలుగా చేసుకుంటూ పోతున్నప్పుడు, అనగా అది హృదయం మీద ఎటువంటి సంస్కారాన్ని కల్పించనటువంటిదిగా ఉండి, దానివలన స్వయంగా అతనికిగాని, విశ్వ తత్త్వానికిగాని (Cosmos) హాని కలిగించదు. అందువల్లనే శ్రీకృష్ణ పరమాత్మ, ప్రతి పనిని తన కర్తవ్యంగా భావించి చేయాలని నొక్కి చెప్పాడు. మనం ఈ విధంగా జన్మించినది మొదలు మలినపరుస్తున్న ఆ విశ్వ తత్త్వాన్ని, వాటినన్నింటి నుంచి నిర్మలం చేయటానికి, ప్రకృతి (Nature) మరియు ఆ అనంత దివ్య శక్తి (Supreme Force) పనిచేయాల్సి వస్తోంది."

**పరిపక్వమైన ఆలోచన ఏమిటి?** అంటే– "ఒకే ఒక్క లక్ష్యం, ఒక్క దైవం మరియు ఒకే ఒక్క విధానం"కు కట్టుబడి ఉండటమే.

**మనసులో ఆలోచనలు ఎందుకు కలుగుతాయి?** దీనికి సమాధానం: అసలు ఆలోచనలంటూ ఏమీ కలగకపోయినట్లయితే, మనం పూర్తిగా స్వచ్ఛమైన సమతుల్య స్థాయికి చేరినట్లవుతుంది, దానితో శరీరం వదిలివేసినట్లవుతుంది."

**ఆలోచనలు ఎలా ఏర్పడతాయి?** దీనికి సమాధానం: మన మనస్సు ఆ మూలమైన దివ్య మనస్సు (Big Mind or Divine Mind) నుంచి ఆవిర్భవించింది. అది ఎంతగా కలుషితమైపోయినప్పటికీ, స్వచ్ఛత (Purity) దానిలో ఎప్పుడూ ఉంటుంది. ఈ స్వచ్ఛత (Purity), ఆ దివ్య మనస్సుతో (Divine Mind) సంబంధం కలిగి ఉన్నందువలన, అది ఎటువంటి కళంకాన్ని ఆపాదించుకోవటానికి ఇష్టపడదు. ఇటువంటి మాలిన్యాలన్నీ ఆ విధంగా తిరస్కరించబడి విసరి వేయబడిన కారణంగా, అవి ఆలోచనల రూపంలో తలెత్తి మనల్ని ఆ విధంగా అనుభవింపజేస్తాయి."

**ఆలోచనకు (Thought), దివ్యాలోచనకు (Intuition) మధ్యగల తారతమ్యం ఏమిటి?** దీనికి జవాబు: "మనం ఉద్దేశ్యపూర్వకంగా కల్పించుకున్నది ఆలోచన (Thought) కాగా, ఆ ఆలోచన యొక్క హద్దు నతిక్రమించి వచ్చేది దివ్యాలోచన (Intuition) అవుతుంది."

**మనం ఆలోచనా రహిత స్థితిలో ఉన్నప్పుడు అనుభూతి కలుగుతుందా?** దీనికి జవాబు: "అవును. ఈ స్థితి దాదాపు పశుప్రాయంగా ఉంటుంది. అది పరిస్థితినిబట్టి స్పందించటం జరుగుతుంది. **పూర్తిగా ఆలోచనా రహితంగా ఉండటమనేది సాధ్యపడదని నేను వివరిస్తున్నాను.** అప్పుడింక జీవనం కోల్పోవటమే అవుతుంది. మనం చేయాల్సింది, ఆ ఆలోచన యొక్క స్వభావాన్ని మార్పు చేసుకోవటమే. ఒకసారి ఒకతను వచ్చి అతడిని ఆలోచనా రహితంగా చేయమని కోరాడు. నేను దానిని ఒక హాస్యధోరణిలో స్వీకరించి ఇలా చెప్పాను: దానికి ఒక షరతు పెట్టాను. అది ఏమిటంటే, అతడు కనుక నన్ను ఆలోచనాపరమైన స్థితిలో నిలపగలిగితే, అప్పుడు నేను అతడిని ఆలోచనా రహిత స్థితిలో నిలుపుతాను అని చెప్పాను."

**ధ్యాన సమయంలో, మనం ఆలోచనల మూలంగా అంతరాయం కలిగినపుడు, మళ్ళీ హృదయంలోని దివ్య ప్రకాశం మీద ధ్యానం చేయటానికి ఎలా మరలిపోవాలి?** దీనికి జవాబు: "దానికి ఒకే ఒక మార్గం ఉంది. నీ హృదయంలో ప్రకాశం ఉంది అను ఆలోచన నుంచి మరో దిశగా నీ ఆలోచన మళ్ళింది అని నీవు గ్రహించినప్పుడు, వెంటనే నీ హృదయంలోని దివ్యప్రకాశం ఉంది అను ఆలోచన కల్పించుకోవాలి. ఇందుకుగాను బలప్రయోగం పనికిరాదు. మనం ఆలోచనలను నిర్లక్ష్యం చేయాలని మాస్టర్ చెప్పారు. **ధ్యాన సమయంలో ఆలోచనలవలన మనకు అంతరాయం కలుగుతున్నది అని మనం అభిప్రాయపడుతున్నాం అంటే, అటువంటి వాటికి మనం ఊతమిచ్చి మనకు భంగం కల్పించటానికి శక్తి నిచ్చినవారం అవుతాము. వాటికి స్వయంగా శక్తి అంటూ లేదు. వాటిని నిర్లక్ష్యం చేసినట్లయితే వాటంతటవే తొలగిపోతాయి. వాటిని ఆహ్వానించని అతిథులుగా (Uninvited guests) వ్యవహరించమని మాస్టర్ చెప్పారు. వాటిపట్ల శ్రద్ధపెట్టకుండా ఉంటే అవే తొలగిపోతాయి.**

"నేనింకా చెబుతాను. మన దురాచనలతోను, తప్పుడు పనులతోను, ఈ సమస్త ప్రపంచాన్ని పాడుచేస్తున్నది మనమే. ప్రతి ఆలోచన కూడా వాతావరణంలో దాని సంస్కారాన్ని కల్పిస్తుంది. దానిని ఎవ్వరైనా గ్రహించగలిగితే, ఆలోచనలు వాతావరణంలో మేఘాల కంటె కూడా ఎక్కువగా పరిభ్రమిస్తున్నట్లుగా గుర్తించగలరు. **నీవు ఒక వధశాలకు గాని, ఒక చర్చికిగాని లేదా ఒక దేవాలయానికి గాని వెళ్ళినపుడు ఆ భేదాలన్నీ స్వయంగా గ్రహించగలవు. ఆ రెండు స్థానాలలోను ఉన్న వ్యత్యాసం ఆ ఆలోచనలదే. మనం ఈ భూమి మీదకు వచ్చినపుడు ఉన్నదానికంటె ఇంకా మంచి స్థాయిలో దానిని నిలపడమే మన కర్తవ్యం. అపుడు మనం ప్రకృతితో సహకరించినవారమవుతాము.** ఇప్పుడు మనం ప్రకృతికి విరుద్ధంగా సంచరిస్తున్నాం. కనుక వినాశానికి కారణమవుతోంది."

**"ఈ ప్రపంచంలో జన్మించినవారు ఎవరైనా సరే దుఃఖాలను అనుభవించాల్సిందే. దానిని ఎవ్వరూ తప్పించుకోలేరు. వీటి నుంచి తప్పించుకోవటం కోసమే మనం తపస్సు నాశ్రయిస్తాం.** ఋషులైతే వారు స్వయంగా దీనికే అంకితమైపోయారు. ఈ దుఃఖాలను అధిగమించాలి అంటే మనం పవిత్రమైన ప్రకృతి యొక్క దివ్యాలోచనల మీద దృష్టి నిలపటం తప్ప మరో మార్గంలేదు. నదీ ప్రవాహాన్ని కాలువలు చీల్చుకుని దానిని బలహీనపరుస్తున్నట్లుగానే మన ఆలోచనలు ఆ దివ్యప్రవాహాన్ని చెల్లాచెదురు చేస్తున్నాయి. నదికి సంధానించి అనేక కాలువలు కనుక త్రవ్వబడినట్లయితే అది సుడులు తిరుగుతూ ప్రవహించ లేదు. మన విషయంలోను అదే వర్తిస్తుంది. **మన ధ్యేయాలు (Ideas), ఆలోచనలు (Thoughts) రెక్కలు విప్పుకుని విహరించటంవల్లనే మన ముఖ్యాశయం బలహీనపడిపోతోంది. పూజ నిర్వహించే సందర్భంలో వీటన్నింటినీ మనం సమీకరించి ఒకే ప్రవాహంగా ఏకీకరణ గావిస్తాం. ఏ మూల ధార నుంచినైతే అనేక చీలికలు ఏర్పడ్డాయో, ఆ ఆలోచనలన్నీ కూడా అదే వరవడి (Force) కలిగి ఉంటాయి. కనుక మనం అవలంబించే విధానం ద్వారా మనం విశాల విశ్వంలోకి గాఢంగా పోతాం. నీటి ఉరవడి కనుక దాని బలంతో నీటిని అన్ని వైపులకు విస్తరింపజేసినట్లుగానే, 'దాని' దిశగా వెళ్ళే మన విస్తరణ పవిత్ర ఆలోచనవైపు సాగుతుంది. దాని ఫలితంగా, అనవసర విషయాలన్నీ ఆ ముఖ్యమైన దివ్య ధారవైపు మళ్ళి, మన ముఖ్య లక్ష్యం, గమ్యం అయిన ఆ సర్వేశ్వరునివైపు (Almighty) ప్రవహించసాగుతాయి."**

"విద్య **(Education)** అనేది కేవలం మేధస్సు పెంపుదలకొరకు **(Expansion of brain)** మాత్రమే **ఉపయోగపడుతుంది. కాని సంస్కృతి (Culture) అనేది అతి ప్రాముఖ్యమైన మానసిక వికాసానికి (Expansion of mind) ఉపయోగపడేదిగా ఉంటుంది.** అది మన ఆలోచనా ప్రవాహాలను, ప్రవర్తనను అదుపులో పెట్టుంది. హృదయమనే పుస్తకాన్ని నిశితంగా చదవకుండా, కేవలం పుస్తకాలను మాత్రమే చదవటం నిరర్థకం / నిష్ప్రయోజనం. నేను గొప్ప విద్యావంతుడను కాదు కనుక బహుశా 'విద్య' అను పదానికి సరియైన అర్థాన్ని అపార్థం చేసుకుని ఉండవచ్చు. నేను అమాయకత్వపు దశలో జన్మించి ఉన్నాను కనుక నేను అలాగే ఉండి ఉండవచ్చు. కాని **ఎప్పుడైతే నేను నా హృదయ పుస్తకాన్ని అధ్యయనం చేయటానికి తెరచానో, అప్పుడు దానిలో నేను ఒకే ఒక పదం 'అమాయకత్వం'ను మాత్రమే చదవగలిగాను."**

"జనం ఏకాగ్రతను సాధించటం కోసం ప్రయత్నిస్తారు. ఎందుకంటే అది వారి భావాలకు సంతృప్తి నిస్తుంది. ఆధ్యాత్మిక సాధనలో దాని ఉపయోగంలేదు అని స్పష్టంగా చెప్పవచ్చు. ఏకాగ్రత అనేది ఆలోచనలను అణచిపెట్టటానికి చేసే ప్రయత్నం. మాంత్రిక విద్య, వశీకరణ విద్య మన అందుబాటులోకి వచ్చిన తర్వాతనే ఈ ఏకాగ్రత యొక్క తలంపు మన మనస్సులో కలిగింది. ఎందుకంటే, ఆలోచన యొక్క భౌతిక శక్తి దీనిలో సర్వ విధాల ఉపయోగించబడింది. అది ఆధ్యాత్మిక ప్రయోజనానికి ఎంతమాత్రం సహాయపడదు. అయితే అది ఒక వస్తువు యొక్క స్వభావాన్ని, గుణగుణాలను మాత్రం విశ్లేషణ చేయగలుగుతుంది కాని లక్ష్యసాధనలో అది ఏ విధంగాను ఉపయోగపడదు. కనుక భగవంతుని పొందటానికి అది సాధనం (Instrument) కానేకాదు. ఇంకొక విధంగా అది సత్యత్వాన్ని (Reality) దూరంగా ఉంచుతుంది. **ధ్యానం యొక్క మూల ధర్మం ఆధ్యాత్మికత; కాని ఏకాగ్రత యొక్క ధ్యేయం 'అహం'కు చెందినదిగానే ఉంటుంది. నీవు ఏకాగ్రత కొరకు ప్రయత్నిస్తున్నావు అంటె, ఖచ్చితంగా 'నీవు' అక్కడ ఉన్నావు. అదే నీవు ధ్యానం చేస్తున్నావు అంటే, నీవు ఏదో ఉన్నతమైనదాని కోసం నిరీక్షిస్తున్నావు. ఆ విధంగా అప్పుడు నీవు నీ గురించిన భావం లేకుండా ఉంటున్నావు."**

"సామాన్యంగా ఆలోచనలు అవి పతనం కావటానికే వస్తూ ఉంటాయి. గత సంస్కారాలు తొలగిపోవటం ద్వారా త్వరగా ఎదగటానికి ఆస్కారం కలుగుతుంది." "సత్యత్వం (Reality) నుంచి ఆవిరైపోయేటటువంటి స్థితి కలిగినది ఆలోచన." మనం ఆలోచనారహిత స్థితిలో ఉన్నప్పుడు, అనుభూతులంటూ ఉంటాయా? "అవును. అది దాదాపు ఒక జంతు స్థితి వంటిది – అది కేవలం ప్రేరణలకు స్పందించటం వంటిది. పూర్తిగా ఆలోచనారహిత స్థితి అసాధ్యం అని నేను చెబుతున్నాను. అప్పుడింక జీవించి ఉండటం జరగదు. కనుక మన ఆలోచనల యొక్క స్వభావాన్ని అనగా రూపు రేఖలను తప్పనిసరిగా మార్చటమే మనం చేయాలి.

**మాస్టర్ ఇంకా ఏమి చెప్పారంటే, మానవమాత్రులకు ఇవ్వబడిన శక్తిని చూసి 'వారి'కి ఆశ్చర్యం కలిగింది అన్నారు. "అదంతా కూడా ఇచ్ఛాశక్తిని తగిన విధంగా ఉపయోగించటంలోనే ఉంది." ఇంకా ఏమన్నారంటే, "మాస్టర్‌తో సంపూర్ణ లయావస్థను సక్రమంగా కలిగి ఉన్న వ్యక్తి ఎవ్వరైనా సరే, తన ఇచ్ఛాశక్తిని ప్రయోగించినట్లయితే అతడు మరో ప్రపంచాన్ని సృష్టించగలడు– అనగా అది ఎలా ఉండాలి– దాని పరిసరాలు ఎలా ఉండాలి, ఆలోచనల స్వభావం ఎలా ఉండాలి– ఇటువంటివన్నీ కూడా కల్పించబడతాయి.** నేను కనుక ఇది చేయశక్యమే అని చెప్పినట్లయితే నమ్మేవారు ఎవరున్నారు? అయితే అది తప్పనిసరిగా జరుగుతుంది అనేది కూడా ఉంది." ఈ విధంగా 'వారు' చెప్తూనే, 'వారు' తమ కుడిచేతి చూపుడు వ్రేలితో తమ హృదయంవైపు చూపించారు."

"అతనికి అతడే సాటి" అనే ఆలోచన ఏ ఒక్కనిలో కలుగుతుందో అది మనల్ని ఒక స్థితికి చేర్చుతుంది– అది ఎటువంటిదంటే, జ్ఞానం దానంతట అదే కలిగినపుడు, అది అజ్ఞానం అవుతుంది. అప్పుడింక కోరికల నివాసం అంతా కూడా నిర్మూలించబడిపోతుంది; వ్యక్తిత్వం అనే పాత్ర, దానిలో మరేదీ ఉంచదానికి వీలుకాకుండా బ్రద్ధలైపోతుంది."

"నేను ఇతరులకు సేవచేయాలను తలంపును పెంపొందించుకున్నాను కనుక అశాంతి మరియు మానసిక ఒత్తిడిని కలిగించునటువంటి ఆలోచనలు, కర్మలతో ఎవరైతే సతమతమవుతున్నారో అట్టివారికి సేవచేయటానికి మంచి విధానాల కొరకు నేను ఎప్పుడూ అన్వేషిస్తూ ఉంటాను."

"మన స్వంత ఆలోచనలు మరియు చర్యలు (కర్మలు) మూలంగా బాధలను అనుభవించేది మనమే. దీనిని బాగా అర్థం చేసుకోవాలి. ఒక్కసారి కనుక మనం ఆలోచనకు గురయ్యామంటే, దానిని అనుసరించి క్రియ జరుగుతుంది. ఆ ఆలోచనా ఫలితంగా క్రియ జరిగి, దాని ఫలితం ఏర్పడుతుంది. బాహ్యంగా దేని ప్రమేయం లేకుండా స్వంతంగా కలిగిన కర్మల ఫలితానికి నేను మాత్రమే బాధ్యుడనవుతాను. ఇది మౌలికమైన సత్యం, దీనిని మనం గుర్తించి అర్థం చేసుకోవాలి. ఎప్పుడైతే మనం ఆ నగ్నసత్యాన్ని గ్రహించగలమో, అప్పుడింక భగవంతునికి భయపడాల్సిన అవసరం ఉండదు. అంతేకాకుండా ఆ భగవంతుడు ఇవ్వలేనటువంటి వరాలకోసం ఒక బిచ్చగానివలె దీనాతిదీనంగా వేడుకోవాల్సిన పని ఉండదు. మనం కోర్కెలు కోరటంగాని, బానిసలాగా దీనంగా అర్థించాలనిగాని భగవంతుడు తలపెట్టడు. అలా ఎందుకంటే, 'అతని' అపారమైన దయ, దాక్షిణ్యం, దివ్యకృప సర్వదా సర్వత్రా వ్యాప్తమవుతూనే ఉన్నాయి. భగవంతుడు తాను అనుగ్రహిస్తూ ఉన్నట్లుగా స్వయంగా తెలిసి అనుగ్రహించడు. అదే కనుక జరిగినట్లయితే, 'అతడు' మానవుని కంటె ఉన్నతుడు కాబోడు.....ఒక సామెత చెప్పినట్లుగా "ఎడమచేయి ఏమి చేస్తున్నదో కుడి చేతికి ఏమీ తెలియనటు వంటిది"గా ఉంటుంది. ఇది ఒక సాధారణ మానవునికే అన్వయించటం జరిగినప్పుడు, ఆ సర్వేశ్వరుని విషయంలో ఇంక ఎంత గొప్పగానో అన్వయించవలసి ఉంటుంది."

"మనం విముక్తి గురించి పదే పదే చర్చించుకుంటూ ఉంటాం– ఇంతకూ ఆ విముక్తి దేని నుంచి? ఆ విముక్తి అనేది – నానుంచి నాకు విముక్తి, నా ఆలోచన నుంచి విముక్తి, నా కర్మల నుంచి విముక్తి– అది ఎప్పటి నుంచి అంటే, ఇప్పటివరకు అనంతకాలం నుంచి, లెక్కలేనన్ని జనన మరణాలు ఏవైతే నన్ను స్వయంగా బానిసగా చేశాయో వాటి నుంచి విముక్తి. నాకు నేను బానిసను గాని, ఏ దైవానికిగాని, ఏ దయ్యానికిగాని, నరకానికిగాని, స్వర్గానికిగాని బానిసను కాను. నన్ను ఎవరైనా బందీగా చేశారు అంటె, ఆ విధంగా చేసుకున్నది నేనే. **ఎవ్వరైనా నన్ను బాధిస్తున్నారు అంటే, మరెవ్వరో కాదు నన్ను నేను బాధించుకుంటున్నాను. ఇది అక్షరాల యదార్థం, కాని ఇప్పటివరకు చెప్పబడలేదు. బహుశా ఇది హిందూ సాహిత్యంలో ఎక్కడో తప్ప మరెక్కడా ప్రస్తావించబడలేదు. అదేమిటి అంటే – "మిత్రమా! నీ స్వంత రక్షకుడవు నీవే లేదా నీ స్వంత వినాశకుడవు నీవే. వాటిని వదిలించుకుంటే నీకు నీవుగా ఉంటావు."**

మనలో గొప్ప విషయం ఏమిటంటే, చిట్టచివరగా కలిగే ఆలోచన, మనల్ని లక్ష్యం దిశగా నడిపిస్తుంది. ఆలోచన చివరకు సత్యత్వం (రియాలిటీ) యొక్క రూపం దాల్చుతుంది, అది మర్మరహితంగా ఉంటుంది. ఇంకా చెప్పాలంటే, ఉధృతమైన ఆలోచన యొక్క శక్తితో దైవంతో మన సంబంధం కల్పించుకుంటాం.

**సృష్టి, స్థితి, లయానికి మూలకారణమైనది ఆ 'ఆలోచన' మాత్రమే.** అది మానవునిలోనికి దిగివచ్చి అతని ఉనికిలో ఒక భాగస్వామిగా అయిపోయింది. మనలో ఉన్న శక్తిని సక్రమంగా వినియోగించుకున్నట్లయితే, జరగవలసిందంతా జరిగిపోతుంది. ఆలోచనకు ఉన్న బలం ఆ మూలంలో ఉన్నటువంటిదే అయినప్పటికి,

అది మానవునిలో అతని స్థాయికి తగినంతమాత్రంగానే ఉంటుంది. మనం ఉన్నతంగా ఎదుగుతున్నకొద్దీ అది ఇంకా శక్తిని సంతరించుకుని, వేర్వేరు పరిమితుల్లో, వేర్వేరు రకాలుగా మనం మనుగడకొరకు ఉపయోగపడుతుంది. అనగా లక్ష్యం దిశగా మన ప్రయాణంలో అది రకరకాలుగా ఉంటుంది. వీటినే బంధనాలు అంటాము. ఇవి మనం కనీసం సత్యత్వంవైపు తొంగిచూడడానికి కూడా ముసుగులాగా క్రమ్ముకుని ఉంటాయి.

కొందరు తమ స్వంత ఆలోచనలతో సతమతమైపోతూ ఉండగా మరికొందరు దైవకృపతో వికాసం చెందుతారు.

సాధారణంగా జనం తమ స్వంతానికి చెందినవి, కటుంబానికి చెందినవి మరియు సమాజానికి చెందిన ఆలోచనల కారణంగా ఉన్నతిచెందకుండా నిలిచిపోతారు. 'వారు' చేపట్టదలచిన కార్యాల కొరకు ఎన్నో ప్రణాళికలు రచిస్తూ ఉంటారేకాని, వారు తమ మనస్సును బాగుచేసుకొనటానికిగాని, లేదా దాని స్థితి సరైన మార్గంలోకి మరలించటానికిగాని ఎప్పుడూ శ్రద్ధపెట్టరు. ఈ విషయం మీద వారి దృష్టి మరల్చటం అత్యవసరం అవుతుంది కదా! ఇతరులకొరకు సేవ చేయాలను దృక్పథం మంచిదే, అయితే ఎవ్వరైనాగాని ముందుగా తన ఉన్నత నైతిక ప్రవర్తన గురించి దృష్టిపెట్టటం మంచిదవుతుంది. ఈ విధంగా మానసిక సమతుల్యత పునరుద్ధరించబడి, ఎవ్వరికైనాగాని అన్ని విషయాలలోను తీవ్రంగా సహాయపడటానికి ఉపయోగపడ్తుంది. దీనిని భగవంతుని యొక్క అత్యుత్తమ బహుమతిగా పరిగణించవచ్చు.

ఎవ్వరైనా ఒక్కరిలో కలిగిన ఆలోచనలుగాని, కల్పించుకున్న ఆలోచలనుగాని బ్రహ్మాండ మండలంలో తేలియాడుతూ, శక్తిరూపం దాల్చుతాయి. అవి మానవుని స్వభావాన్నిబట్టి, అతని సామర్థ్యాన్నిబట్టి ఒక్కొక్కప్పుడు మానవుని హృదయాన్ని తాకుతూ వాటి సంస్కారాలను కల్పిస్తూ ఉంటాయి. అప్పుడు అతడు కనుక వాటిపట్ల శ్రద్ధ కలిగి ఉండకపోతే, వాటి ప్రభావం కోల్పోయి చివరకు ప్రభావంలేకుండా అయిపోతాయి. వాటికి కనుక మనం ప్రాధాన్యత ఇవ్వని విధంగా అలవర్చుకున్నట్లయితే అవి మనల్ని ఏ విధంగాను ప్రభావితం చేయలేవు.

అప్పుడు మన ఆలోచన అను సూత్రంతో మన ఇచ్ఛాశక్తిని అనుసంధానం చేసి ఆరంభ స్థానం నుంచి ఆ సర్వేశ్వరుని దిశామార్గంలో పయనిస్తాం. ఆ ఇచ్ఛాశక్తి వ్యక్తిగత మనస్సు నుంచి ఉత్పన్నమై, అది మన మార్గాన్ని స్పష్టం చేస్తుంది. మనం ఒక విషయాన్ని సంకల్పంచేసి సంధించాలను ఉద్దేశ్యం కలిగి ఉంటే దానికి సముచిత స్థానం ఆ వ్యక్తిగత మనస్సు మాత్రమే. ఆ శక్తి దినాదినాభివృద్ధి చెందుతూ ఉంటుంది. అదే విధంగా మన వ్యక్తిగత మనస్సు కూడా, పైకిపోవాలను ఉద్దేశ్యం కలిగి ఉండటంవలన చాలా బలిష్టమైపోయి, చెడు శిక్షణ యొక్క ప్రభావాన్ని తొలగించుకొనసాగుతుంది. దాని మూలంగా రెండు రకాల ప్రయోజనం కలుగుతుంది. ఒకరకంగా వ్యక్తిగత మనస్సును నిర్మలంచేస్తూనే, మానవ లక్ష్యాన్ని చేరువ చేస్తుంది (అందుబాటులోకి తెస్తుంది).

మనస్సును క్రమబద్ధీకరించటానికి లేదా చక్రాలను శుద్ధి చేయటానికిగాను మనం మన ఆలోచనా శక్తిని సక్రమంగా వినియోగిస్తాం. ఎవ్వరైతే మన పురోగతికి అవరోధాలైన సంస్కారాలను, బంధనాలను

తొలగించి, మన ఆధ్యాత్మిక జీవనాన్ని సక్రమంగా ఉండేందుకు తమ శక్తిని మనలోనికి ప్రసారం చేయగలిగినట్టి, శక్తివంతుడు, సమర్ధవంతుడు అయిన మాస్టర్‌గా ఉంటారో అటువంటివారి మార్గదర్శకత్వంలో మన పని జరుగుతుంది.

**"క్రమంగా అభివృద్ధి చెందుతున్న మన ఇచ్ఛాశక్తిని తోడు చేసుకున్న ఆలోచన, మానవజీవిత లక్ష్యాన్ని సాధింపజేసుకోవటంకోసం మనస్సును నిర్మలం చేసుకోవటానికి ఉపయోగపడుతుంది.** ఈ సందర్భంలోనే నీవు ఆ శాశ్వత శాంతి మరియు బ్రహ్మానందముల సముద్రంలోకి దూకుతున్నట్లుగా గ్రహించగలుగుతావు. అప్పుడు నీ ఆలోచన ఇంకా బలీయమైనప్పుడు, అది ఆ మహాసాగరపు అలల మధ్య శాశ్వతంగా నివసించటానికి సమాయత్తమవుతోంది. అప్పుడు దిగువన ఉన్న ప్రతి ఒక్కటి కూడా అంతరించిపోతున్నట్లుగా అనిపిస్తుంది. అప్పుడింక నీవు కల్పించుకున్న ఆలోచన మినహా మరే ఆలోచనా ఉండదు. ఎప్పుడైతే నీవు క్రింద ఉన్న వాటిని చూడలేకపోతావో, అప్పుడు వాటితో నీ సంబంధాన్ని కలిగి ఉండవు. కొంతకాలమయ్యేసరికి నీ కంటికి లక్ష్యమే స్పష్టంగా గోచరిస్తూ ఉంటుంది, కాని, నీవు నిజంగా, ఖచ్చితంగా నిర్ణయించుకున్న లక్ష్యం కాకుండా మరేమీ నీ దృష్టిలో ఉండదు. ఇప్పుడు నీవు ప్రాపంచిక సంబంధాల నుంచి విముక్తుడవుతావు. నీవు వాటిని చూస్తూ ఉన్నప్పటికీ వాటిని గురించి నీకు పట్టదు. ఇదే స్వభావంగల ఉద్దేశ్యంతో నీవు ఉన్నంతకాలం ఇదే పరిస్థితి కొనసాగుతూ ఉంటుంది. కొంతకాలం గడిచాక, నిద్రలో ఏమీ తెలియని స్థితిలో ఏదో దురద కలిగినట్లుగా అనుభూతి చెందుతున్నవానిలాగా ఎటువంటి దిగులు లేకుండా మైమరచి ఉన్న వానిలాగా నీకు అనుభవమవుతుంది.

ఉదయం సమయంలో నాకు, నా స్థితికి మధ్య ఏదో ఒక ఆలోచనా తెర ఉన్నట్లుగా అనిపించింది. ఆ తెరను చింపిపారవేసినట్లయితే, నేను ఆ ఏకత్వంలోనికి వచ్చి ఆ ప్రత్యేక స్థితిలో విలీనమైపోయే వాడినని అనిపించింది.

**ఆలోచన అనేది సత్యత్వానికి తుప్పు వంటిది. మాటలకు మూలకారణం ఆలోచనయే. ఆలోచనలు పవిత్రమైనవిగా ఉంటే, మాటలు కూడా పవిత్రంగా ఉండి ప్రభావం కలిగించేవిగా ఉంటాయి.**

మనస్సులోని దివ్యాలోచన, అవధుల్లేని మహాసాగరంలో ఈదుతూనైనా ఉంటుంది లేదా, అంతులేని నిరామయమైన వ్యాపకంలోగాని విహరిస్తూ ఉండి చివరకు పొందాల్సిన ముత్యాల మాతృకను (మూలం) పట్టుకొనడానికే నిమగ్నమై ఉంటుంది. లయావస్థ లేదా సంపూర్ణ మమైక్యం కొరకే ఆలోచన మొగ్గుచూపుతూ ఉంటుంది. మానసిక వికాసం దినదినాభివృద్ధి చెందుతూ ఉంటుంది.

ఏది ఏమైనాగాని ప్రాపంచిక విషయాలలో భేదమంటూ ఉండదు. ప్రతి దానిలోను జోక్యం కలిగి ఉంటూనే నేను వాటికి అంటనట్లుగా అనిపిస్తుంది. నేను మానవమాత్రులను పరిశీలించినప్పుడు, వారి ఆలోచనలు ఊర్ధ్వంగా అనగా భగవంతునివైపుకు బదులు అధోముఖంగా అనగా ప్రాపంచిక విషయాలవైపు మొగ్గుచూపుతున్నట్లుగా గమనించాను. వారి మీద ఉన్న అభిమాన కారణంగా, నేను వారి ఆలోచనలను ఊర్ధ్వంగా మలచాలని కోరుకుంటాను. అందుకు తగిన సాహసమైతే నాకు ఉంది కాని, శక్తి మాత్రం తగినంతగా లేదు.

ఆలోచనలు, అప్పుడు ఉన్న స్థితిలో మమేకమైపోయినట్లుగా అనిపిస్తుంది. నేను కోరుకున్నదీ ఇదే, జరిగినదీ ఇదే కాని ఆ మమేకం అనేది నేను ఊహించినంతగా లేదు. తెలియకపోవటం అనేది తప్పనిసరిగా ఉంటుంది. దాని సమాంతరంగా అనగా తెలియకపోవటం ఎంతగా ఉంటుందో, తెలిసి ఉండటం కూడా అంతగానూ ఉంటుంది.

ఆంతరిక స్థితి మాత్రం సందేహాస్పదంగాను, నిలకడలేనిదిగాను ఉంటుంది. అందులో కలిగే నిమ్నభావాలుగాని, ఉద్వేగాలుకాని, స్వగతంలో ఎటువంటి మార్పులు కలిగించలేవు కనుక మార్పులు చేర్పులు ఏవీ అనుభవానికి రావు. అప్పుడు ఆలోచన యొక్క పరిస్థితి ఎలా ఉంటుంది అంటె, గంగా నది నీటి మీద తేలియాడిపోతూ ఉన్న గడ్డి, గాదంలాగా ఉంటుంది. అవి, ఆ నది నీటికున్న పవిత్రత దృష్ట్యా ఆ విధంగా తేలియడుతూ కూడా దానిని మలినపరచలేవు.

మా గురువుగారి ద్వారా, వారికి ఉన్న అనంతమైన, అపరిమితమైన శక్తి ఏదైతే ఉందో, అది నాకు ఇవ్వబడిన స్థానం మీద నా ఆలోచన కేంద్రీకరించబడి ఉంది. అది ఇప్పుడు నా ఆలోచనకు బలం చేకూర్చి, నా ఆలోచనను దానివైపు ఆకర్షిస్తూ ఉంది. **నా ఆలోచనతో నా గురువుగారిని వెదకటానికి ప్రయత్నిస్తూ ఉంటే మైళ్ళకొలదీ ప్రయాణించినప్పటికీ అంతుచిక్కటంలేదు. అది గురువుగారి అనంత శక్తితో మమేకమై ఉన్న కారణంగా, అది ఎప్పుటికీ సాధ్యపడదు. ఒకటి రెండు సార్లు మాత్రం ఏమి జరిగిందంటే, నేను విచారకర స్థితిలో ఉన్నప్పుడు, నా మనస్సును క్రమ్మి ఉన్న పరదా వంటిది తొలగించబడి, ఆలోచన సూటిగా గురువర్యునితో అనుసంధానమైపోయినట్లుగా అనిపించింది.**

# 35 చేయతగినవి - చేయతగనివి

ఖచ్చితంగా చెప్పాలంటే, సహజమార్గంలో మనకు ఆచరించదగినవి, ఆచరించదగనివి అంటూ ఏమీ లేవు. ఒక స్వచ్ఛమైన అభ్యాసీ, అతి సరళమైన రీతిలోను, నిజాయితీతోను, ప్రేమ, భక్తితోను, సమస్తమూ మాస్టర్‌కే అర్పించి, వారి మీదే ఆధారపడి ఉంటూ, పది నియమాలను పాటిస్తున్నవాడై ఉంటాడు. కనుక ఇంక ఇతర నియమాలేవీ ఉండవు. ఒక పరిమితమైన ఎత్తుకు ఎదిగాక ఆకర్షణ సూత్రాలేవీ పనిచేయవు. అదే విధంగా మనం పైన చెప్పిన వాటినన్నింటినీ అమలుచేస్తూ వాటిని అధిగమించిన తరువాత ఇంక ఎటువంటి నియమ నిబంధనలకు కట్టుబడి ఉండము. ఎప్పుడైతే మనం ఆ పరిధి నుంచి బయటపడటం లేదా ఆ పరిధిలో ఇమడకపోవటం జరిగినప్పుడు అన్ని సమస్యలు ఉత్పన్నమవుతాయి. అంతేకాదు, అప్పుడింక అనేక నియమాలు, కఠినాతి కఠిన నియమాలను ఎదుర్కొనవలసి రావటం, వాటికి లోబడి ఉండటం దుస్సహము అనిపిస్తుంది. అక్షరమాల కూడా తెలియనటువంటి ఆ బంగారం లాంటి భూతకాలంలో, అంతా పవిత్రత నెలకొని ఉండి, ఆధ్యాత్మిక విలువలు ఒక వ్యక్తి ద్వారా మరొక వ్యక్తికి అలాగే ఒక వంశం నుంచి మరొక వంశం అనగా వంశ పారంపర్యంగా ప్రాణాహుతి ద్వారా నిర్వర్తించబడేవి. ఎప్పుడైతే మానవుడు ప్రాపంచిక వ్యామోహాల మోజులోపడ్డాడో అప్పటినుంచి పతనం ప్రారంభమైనది. మాటలు,

వేదాలు, ఉపనిషత్తులు, గీత, మొదలైనవన్నీ లిఖించబడ్డాయి. వేదకాలంలో ఆలయాలు కూడా ఉండేవి కావు. ఆ తరువాత భగవంతుణ్ని స్మరింపజేసేందుకు గుళ్ళు, విగ్రహాలు నిర్మించబడ్డాయి. ఆ విధంగా చివరకు ఆ విగ్రహాలనే దైవంగా ఆరాధించే స్థితికి దిగజారిపోయాం. "మహానుభావులు అకారణంగా జన్మించరు" అన్నట్లుగా లాలాజీ మహానుభావుడు మన మధ్య అవతరించి బాబూజీని అనుగ్రహించి, చివరకు బాబూజీలోనే లయమైపోయారు. బాబూజీని, వారి సహజమార్గాన్ని, దాని సరళత్వాన్ని మన మందరం ఎరిగిన వారమే. దానితోపాటు ప్రాణాహుతి, దానికి ప్రాణప్రదమని, అది దానికి ముఖ్య సాధనమని, తద్వారా మానవుణ్ని మానవత్వం నుంచి దివ్యత్వంతో సమకూర్చటమేనని కూడా మన అందరికి తెలిసిన విషయమే. 'వారు' ఆణిముత్యాల్లాంటి పుస్తకాలు ఎన్నో వ్రాశారు. వారి ప్రాణాహుతి నుంచి, ఆ గ్రంథాల సారాంశం నుంచి మనం లబ్ధి పొందాల్సి ఉంది. అటువంటి మహానుభావునికి మనం మనస్ఫూర్తిగా అర్పితం కాదలచుకుంటే, మనం అంతశ్శోధన గావించుకుని 'వారి'ని శిరసావహించుదాం.

**1. ఉత్తర ప్రత్యుత్తరాలు (లేదా సమాచార వినిమయం):** ఏదైనా పని జరగాలంటే సమయం, దూరం వంటివి కొంత అడ్డుగా ఉంటాయి. అలాగే మన శారీరిక వ్యవస్థలో ప్రతి కణం నుంచి, ప్రతి నాడి నుంచి ప్రయాణించాలన్నా కొంత సమయం, దూరం పరిగణించాల్సి ఉంటుంది. మన కారణ శరీరం మీద ఏర్పడి ఉన్న స్థూలత్వం వైదొలగాలన్నా కూడా సమయం పడ్తుంది. అలాగే ఉత్తరం వ్రాసిన వారి నుంచి అది ఉద్దేశించబడినవారికి చేరటానికి కూడా కొంత పరిమిత కాలం పట్తుంది. అవి వార్తలను తెలపటానికి, భావాలను తెలియపర్చటం మరియు తెలుసుకోవటానికి, అందుకు తగిన వివరణలు విశ్లేషించుకోవటానికి ఉపయోగపడుతుంది. వీటితో (ఉత్తరాలతో) పాటుగా టెలిఫోన్, మొదలైన ఇతర సమాచార వ్యవస్థలు కూడా ఉపయోగపడతాయి. ముఖ్యంగా ఒక సహజమార్గ అభ్యాసీకి, ఉత్తరాలకు స్పందించి జవాబు ఇవ్వటం అనగా అందిన రోజు కాకపోయినప్పటికీ కనీసం ఒకటి, రెండు రోజుల్లోనైనా జవాబు వ్రాయటం సముచితంగా భావించబడాల్సి ఉంటుంది. ఉత్తరాలకు జవాబు వ్రాయటంలో కాలయాపన చేయటమనేది సోమరితనం క్రిందకు వస్తుంది. మన సహజమార్గ విధానంలో ఇది సమ్మతించబడదు / సమ్మతం కాదు. అది కాలాన్ని హరించి వేస్తుంది. కనుక ఉత్తరాలకు వెంటనే జవాబు ఇవ్వకపోవటం హర్షణీయం కాదు సరికదా అసలు జవాబు వ్రాయకపోవటం గురించి ఏమి చెప్పాలి!

**2. పరస్పర అవగాహన:** దురదృష్టవశాత్తు ఒక కేంద్రంలో పది మంది అభ్యాసులు ఉన్నారనుకుంటే కనీసం పది భిన్నాభిప్రాయాలు ఉంటాయి. ఎలాగంటే ఒక అభ్యాసీ ఒకే విషయంమీద వేర్వేరు సందర్భాలలో వేర్వేరు ప్రతికూల భావాలు కలిగి ఉంటాడు. మనం మన మాస్టర్‌ను, మిషన్‌ను, విధానాన్ని గుర్తుంచుకోవాల్సిన అవసరం లేదా? "మనిషిగా పుట్టటమే ఒక వరమై"నప్పుడు మానవుడు తన జీవిత లక్ష్యాన్ని గుర్తించి కాలం వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలి. అతడు తన శక్తియుక్తుల్ని అల్పవిషయాల మీద ఛిన్నాభిన్నం చేయకూడదు. సాధారణ పరిస్థితుల నుంచి విషయాలు విభేదించవచ్చు. అయినప్పటికీ చట్టాన్ని మన చేతుల్లోకి తీసుకుని, మనం ఇష్టమొచ్చిన రీతిలో ప్రవర్తించకూడదు. **సమస్యలు సరైనవే అయితే, అది సక్రమమైన ప్రార్థన ద్వారానే పరిష్కరించబడతాయి అని మాస్టర్ నొక్కి చెప్పారు.** అలాకానప్పుడు వాటిని,

దానికి సంబంధించిన వారికి నివేదించుకోవాలి. **మనం మిషన్‌లో చేరినది ఒకే ఒక్క ప్రయోజనం కోసం – అదేమిటంటే, మాస్టర్‌లో లయావస్థ పొందటం కొరకే.** అంతేకాని ఇతర విషయాలు, మనల్ని మన లక్ష్యం నుంచి పెడదారిపట్టించకూడదు. మనం మన మాస్టర్‌ను జ్ఞాపకం చేసుకుంటూ, వారి సహనాన్ని, అణకువను, సమాదరణ వంటి వాటిని మనస్సులో నిలుపుకుని, 'వారి'తో సరితూగేటట్లుగా ప్రయత్నించాలి. ఈ సందర్భంలో ఒక సంఘటన పునఃస్మరించుకుందాం –ఒకసారి పూజ్య మాస్టర్‌గారు ఒక సభాప్రారంభానికి ఆహ్వానించ బడ్డారు. అది షాజహాన్‌పూర్ పట్టణంలోనే. 'వారు' అందుకు అంగీకరించారు కూడా. తర్వాత, మాస్టర్ తనను సమావేశ ప్రారంభానికి ఆహ్వానించలేదు! అని 'వారు' చెప్పినట్లుగా నేను విన్నాను. దాని అర్థం ఏమిటో అని నాకు ఆశ్చర్యం కలిగింది. ఇంతకూ అసలు సంగతి ఏమిటంటే, 'వారు' మన నుంచి ఆశించేది కేవలం నోటి మాటగా కాకుండా, అది మన హృదయాంతరాళం నుంచి వెలువడే ప్రేమైక ఆహ్వానం మాత్రమే. దీనినిబట్టి మాస్టర్ ఎంత సీదాసాదాగాను, ప్రేమాదరణతోను, బాల్యదశలోని అమాయకత్వంతో ఉంటారో మనం గ్రహించగలం. అంతేకాదు, 'వారు' మన నుంచి ప్రేమ మినహా మరేదీ ఆశించరు కూడా. అంతేగాకుండా మన క్రమబద్ధత లేకపోవటాన్ని, అనుబంధం చెందలేకపోవటాన్ని కూడా 'వారు' మన్నించి, గతాన్ని మరచి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, లక్ష్యం సాధించటానికి కృతనిశ్చయంతో ముందుకు సాగిపోవాలని హెచ్చరించారు. మనం అర్హులం కాకపోయినప్పటికీ 'వారు' మనల్ని అనుగ్రహించారు. మన హృదయాలను శోధించి, మనం సంసిద్ధంగా లేకపోయినప్పటికీ వాటిని సంస్కరించటానికి ప్రయత్నించారు. మనం గాఢనిద్రలో ఉన్నప్పటికీ కూడా, దానిని ఆసరాగా తీసుకుని తమ పనిని నిరాటంకంగా నిర్వహించారు. ఆహా! 'వారి' త్యాగం ఎటువంటిదో కదా! మన మధ్యన ఉదయించి, మనల్ని సరిదిద్ది, మన మాతృస్థానానికి చేరటానికి మార్గోపదేశం చేసిన అటువంటి మహాత్ముని మనం ఎలా మరచిపోగలం. 'వారు' భౌతికంగా మన మధ్య లేకపోవచ్చునుగాక, అది జ్ఞాపకం వస్తే బాధకరమే అవును గాక! కాని వాస్తవానికి అది కాదు, ఎందుకంటే, మాస్టర్ కేవలం శ్రీ రామచంద్రజీనే కాదు, 'వారు' శాశ్వతులు; ఈ పృథ్విపై ఈ సరళమైన సహజమార్గాన్ని ఆవిష్కరించటానికే ఉదయించారు. మానవుడు ఆఖరికి చేరవలసిన గమ్యస్థానాన్ని ఎలా చేరాలో మార్గోపదేశం చేయటానికే అవతరించినప్పటికీ, 'వారు' ఎవరో వారుగానే ఉన్నారు.

కనుక ఈ దివ్య పురుషుని మనం సదా స్మరణలో నిలుపుకొని, 'వారు' ఆశించిన స్థాయికి ఎదగటానికి బాగా శ్రమించుదాం.

"లయావస్థ కలగకుండా మానవుడు సత్యజీవనం కొనసాగించలేడు"

"దివ్య ప్రకృతితో కూడిన పవిత్ర మనస్సులోనే ప్రేమ పెంపొందుతుంది. మనల్ని మనమే గుర్తించలేకపోయినప్పుడు మాత్రమే మనం ఆ అజ్ఞాతుని గుర్తించగలుగుతాం."

"'నేను' (అనగా అహం) ఉన్నంతవరకు, గురువు అక్కడ ప్రత్యక్షం కాదు, గురువు అక్కడ ఉన్నప్పుడు, 'నేను' (అనగా అహం) అక్కడ ఉండదు. ప్రేమమార్గం చాలా ఇరుకైనది, అక్కడ ఇద్దరిని ఇముడ్చుకోలేదు."

మీ అందరినీ నిజమైన అభ్యాసులుగా ఎదుగునట్లు మాస్టర్ ఆశీర్వదించుగాక!

# 36. ఆలోచనలు

"నా మెదడులో ఒక పాయింట్ జాగృతమైనట్లుగా అనిపించసాగింది, కాని బలహీనంగా ఉన్నట్లనిపించింది. అక్కడ అత్యంత నిశ్శబ్దం నెలకొని ఉంది. నా కార్యాచరణ యొక్క పరిధి అంతులేని విశాల వ్యాపకంలో ఉంది. అప్పుడు అనంతమైన శక్తి నాకు అనుభవమైంది. అది పునరుద్ధారకుడైన నా మాస్టర్‌దేనని, అది నాకు అనుగ్రహించబడి నాకు ఊతమిస్తోందని, విశ్వాసం కలిగింది. మాస్టర్ నన్ను ముందుకు నడిపిస్తూ, బలహీనంగా ఉన్న పరిస్థితుల్లో శక్తిని పూరిస్తూ ఉన్నట్లు అనిపించింది. ఈ స్థితిలో కొన్నాళ్ళు కొనసాగుతూ ఉండగా, నీటి విరేచనాల రోగ స్థితి కలిగి చివరకు అది కలరా మహమ్మారిగా రూపుదిద్దుకొని దాదాపు నన్ను మరణం దరిదాపులకు చేరేటంతగా దిగజార్చింది. ఆ సమయంలోని ఆ స్థితి అభివందనలకు అర్హమైనదిగా అనిపించింది. హృదయానికి ఇటువంటి ఉపశమనం (ఓదార్పు) ఆఖరికి దేవతలకు కూడా దక్కదు అని మాస్టర్ నిబ్బరంగా చెప్పారు. అప్పుడు భార్యాబిడ్డల రక్షణ గురించిగాని, తల్లిదండ్రుల యొక్క ప్రేమ గురించిగాని, అలాగే స్వంతానికి లేదా దైవం గురించిన అలోచనగాని ఏమీ లేకపోయాయి. ఒక విధంగా చెప్పాలంటే, నేను పూర్తిగా ఆలోచనారహితంగా అయిపోయి పరిపూర్ణ శాంతిని అనుభూతి చెందాను. నా సుస్తీ సమయమంతా 'వారు' నా ప్రక్కనే ఉండటం అనేది నా గురు కటాక్షమే. ఒకవేళ నా జబ్బును తీసివేయమని వారిని కోరుకుంటున్నానేమోనని వారి విధేయుడైన నన్ను రెండుసార్లు అడిగారు. నేను స్వయంగా ఏమీ సమాధానం ఇవ్వలేదు. నా కలరా ప్రభావం తగ్గిపోయిన తర్వాత కొన్ని రోజులకు నా స్థితి కుదుటపడింది. నాలో ఒక నూతన ఆధ్యాత్మిక జీవనం అనుభవమైనందుకు శతాధిక ధన్యవాదాలు. ఆ పాయింట్ వద్ద అనుభవానికి వచ్చిన బలహీనత పూర్తిగా మాయమైపోగా, 'వారి' ఆశీస్సుల ఫలితంగా నేను నా అనారోగ్య స్థితికి పూర్వం ఉన్న స్థానం నుంచి కొన్ని మైళ్ళ దూరం సాగిపోయాను. సంకల్ప వికల్పాలు కలగకపోగా ఒకవేళ ఏదైనా కోరిక వంటిది కలిగినప్పటికీ దానిని ప్రకృతియే నెరవేర్చింది. నేను ప్రేమతత్వాన్నే కలిగి ఉన్నాను. ఎటువంటి సమస్య ఎదురైనా కూడా అది పరిష్కరించబడింది. ఆ విధంగా స్థితి మరొక వంక తిరిగి ఇటువంటి విషయాల ఆలోచనలు (అనగా సంకల్ప వికల్పాలు లేకపోవటం, ఆధ్యాత్మిక చిక్కులన్నీ వాటంతట అవే పరిష్కరించబడటం, అలాగే ఏదైనా ఆలోచన కలిగి అది నెరవేరటం వంటివి) నా హృదయం నుంచి పూర్తిగా మాయమైపోయాయి."

"ఆ శాశ్వతత్వం నుంచి మండుతున్న ఆ దివ్యాగ్ని ఇంకనూ చల్లారలేదు. సృష్టికార్యం జరిగినపుడు, అంతర్నిహితమై ఉన్న (దాగి ఉన్న) ఆలోచన కార్యరూపం దాల్చి, సూక్ష్మాతి రేణువులు వేడెక్కాయి. ఆ విధంగా ఆ మొదటి నుంచే ప్రాథమిక చర్య ఆరంభమైంది."

"సూర్య కిరణాలు మధ్యాహ్న సమయంలో భూమి మీదకు సూటిగా పడుతున్నందువల్లనూ, అవి దగ్గరగా ఉన్నందువల్లనూ వాటివలన కలిగే ప్రభావం కూడా సూటిగానే ఉంటుంది. సూర్యుని నుంచి కలుగుతున్నట్లుగా అనిపించే ఆ ఉష్ణం వాస్తవాంగా ఆ రేణువుల ద్వారా సంక్రమిస్తున్న ఉష్ణమే. అందుచేత మనం మిట్టమధ్యాహ్నం ధ్యానం చేసినట్లయితే, మన ఆలోచన మనకు తెలియకుండానే ఆ కేంద్రం లేదా అంతిమంతో అనుసంధానమవుతుంది."

“ముఖ్యంగా హిందువులకు పవిత్రత గురించిన ఆదర్శం, నిజంగా చాలా ఉన్నతమైనది. అది ఇప్పుడు దిగజారిపోయిన పరిస్థితుల్లో ఉన్నదంటే, కేవలం ఆలోచనవరకే పరిమితమైపోయింది. దానికి సంబంధించిన మూలసూత్రాలన్నీ తెరమరుగైపోయి, కేవలం స్నానం మరియు శుభ్రత వరకే పరిమితమైపోతాయి. పవిత్రత యొక్క ముఖ్యోద్దేశ్యం ఒక ఆలోచన మీద ఆధారపడి ఉంది. అది ఏమిటంటే, మనం ప్రవేశించవలసిన ఆ శాశ్వతత్వం మరియు పవిత్రమైన ఉనికి పూర్తిగా ఎటువంటి కాలుష్యాలకు ఆస్కారం లేనటువంటిది. అది పరిపూర్ణంగా పవిత్రమైనది.”

“ఆ అత్యున్నత స్థాయిలోని పవిత్రతను పొందటానికిగాను మన దృష్టి సారించబడినందువలన, దానిని మనం బాహ్యపద్ధతుల్లో అనుకరించటం ప్రారంభించాం, ప్రత్యేకించి శారీరిక శుభ్రత విషయంలో. ఆ ఉద్దేశ్యం కొరకు అవలంబించిన బాహ్య విధానాలు, మనస్సు మీద ప్రభావం చూపటం కారణంగా ఆంతరిక పవిత్రత కూడా వృద్ధి చెందనారంభమైంది. ఈ నిరంతర విధానం, మన లక్ష్యం మీద గట్టిగా దృష్టిపెట్టుకున్న కారణంగా అందుకుతోడుగా నిలిచి, ఆ పరమ పవిత్రతను పొందటానికి అవకాశం కల్పించింది. ఈ విధానం బాగా వేగవంతంగా జరిగినందువలన వాస్తవమైన పవిత్రత అన్నింటిలోనికి ప్రవహించి తద్వారా మనస్సు పవిత్రత చెంద నారంభమైంది. దానితో మంచి ఆలోచలను కల్పించి, మనం కొనసాగించదలచిన ప్రయత్నానికి తోడ్పడింది. ఆ విధంగా మనం రెండు విధాలుగా లబ్ధిపొందాము.”

“నేను స్నానం చేస్తున్న సమయంలో, నా పూజ్య మాస్టర్‌ను అనుకరించాలి అని ఒక ఆలోచన కలిగింది. నాకు తెలియకుండానే నేను వారి ఆంతరిక స్థితిని అనుకరించానని లాలాజీ వెంటనే తెలియజేసారు. ఇటువంటి సామర్థ్యం మరెవ్వరికీ లేదు. ఇంకొక ఆలోచన కలిగింది– ఏమంటే, ఫతేఘర్‌లో సమాధి ప్రక్కన పాట పాడటం నిషిద్ధం. కనుక ఈ ఆదేశాన్ని పాటించవలసిందేనా? అని. అపుడు లాలాజీ ఇలా చెప్పారు: ఎప్పుడైనా సరే, ఎవ్వరైనా ఒక ప్రదేశానికి వెళ్ళినప్పుడు, అతడు మాస్టర్ లేదా ఆ ప్రదేశం పర్యవేక్షకుని (Superintendent) ఆదేశాన్ని, అది మంచిదైనా చెడ్డదైనా సరే పాటించాల్సి ఉంటుంది. నీ ప్రదేశంలో నిర్వహించే సత్సంగ్‌లో ఇది నిషిద్ధం కాదు. నీలో ఉన్నతమైన విషయాలు పొడసూపినపుడు, ప్రజలు నిన్ను ఆమోదించాలి. నీ హృదయం అందుకు తగిన విధంగా స్పందిస్తుంది. సత్సంగీకులు, నీవు వారిలో ప్రవేశపెట్టిన ఆలోచన ప్రకారం నడుచుకుంటారు.”

“నేను ‘వారి’ నుంచి చాలామంది అభ్యాసులు, వారి అభిమాన భక్తులతో సహా, లాలాజీ మరణించారని, మరికొందరైతే వారికింక ‘వారి’ (లాలాజీ)తో సంబంధంలేదని తలచినట్లుగా విన్నపుడు నేను దాదాపు మూర్ఛిల్లినంతగా అయ్యింది.”

“నీవు ఈ సమస్త విశ్వానికి ఏకైక మాస్టర్‌గా చేయబడ్డావు. ఏమేమి జరిగినా అవి నీ ద్వారానే జరుగుతాయి; ఆ కాంతిని మొట్టమొదట పరిగ్రహించేవాడవు నీవే; అయితే ఇదే అంతంకాదు. అది ఇంకా బహుదూరంగా ఉంది. ఇప్పుడు ఇంక నేనేమి చెప్పాల్సి ఉంది నీకు? నీ గురించి నాకు తెలిసిన ఖ్యాతిని ఒక్కసారిగా కుండ బ్రద్దలుకొట్టినట్లుగా విప్పిచూపాలని నాకు అనిపిస్తోంది. నీలో అసలైన స్థితిని కల్పించిన తర్వాత ఈ విషయం మీద నీకు ఇంకా వివరంగా తెలుపుతాను. అందుకుగాను ఇప్పటికే పునాది వేయటం

జరిగింది.” లాలాజీ నాకు దిగువస్థాయికి దిగివచ్చే అలవాటును కల్పించుకొనమని సలహా నిచ్చారు. అలా ఎందుకంటే, ఆ విధంగా నేను దిగిరాకపోతే ఆధ్యాత్మిక శిక్షణ నివ్వటం నాకు సాధ్యపడదు కనుక. ఆలోచనల స్థితి ఏమీలేకపోయినప్పుడు వివక్షత అనగా తారతమ్యం, (Discrimination) ఏర్పడుతుందని ‘వారు’ నాకు సంకేతమిచ్చారు. “ఇదే విషయాన్ని కనుక నేను ప్రతి ఒక్కరికీ చెబుతూపోతూ ఉంటే నీ గొప్పదనం ఎలా నిరూపితమవుతుంది? క్రింది స్థాయికి దిగిరావటమంటే, అది పతనం కాదు. అది ఎవ్వరైనా సరే తనంతట తానుగా ఒక నిర్ణీత లక్ష్యం కొరకు, కోరుకున్న స్థానంలో తనను నిలుపుకోవటానికి మాత్రమే. ఎవ్వరినైనా సరే సరైన మార్గంలో పెట్టటానికి అన్ని రకాల ప్రయత్నాలు చేయాల్సి ఉంటుంది.”

“నిన్ను నీవు ఒక సామాన్య వక్తిగా పరిగణించుకుంటున్నావా? ఒక చిన్న ఆలోచన కనుక ఉత్పన్నమైతే అది వినాశనాన్ని కల్పిస్తుంది. ఆలోచనలో అపారమైన శక్తి దాగి ఉంది. ఒకవేళ మనస్సు ఏదైనా చెడువైపుగా ఆలోచించినట్లయితే, వెంటనే ఒక మంచి ఆలోచనను కల్పించుకున్నట్లయితే సమతుల్యత (Balance) ఏర్పడుతుంది. నీకు సంబంధించిన వారి శ్రేయస్సు కొరకు ప్రార్థనచేయి, ఒకవేళ నీలో ఏదైనా చెడు ఆలోచన వారిని గురించి కలిగినప్పటికీ అది పవిత్రవంతం చేయబడుతుంది. ఆ ప్రార్థన సూటిగా హృదయం నుంచి జరగాలి. నీ గౌస్ (మహాత్మదశ, Gous) దశ ముగింపుకు వస్తోంది. నీవు గౌస్–ఉల్–అజామ్ (Gous-ul-Azam) మహనీయమైన ప్రాంతంలోనికి అడుగుపెట్టావు. నీవు ఈ స్థితిలో ఎక్కువకాలం నిలవకుండా చూస్తాను. నీవు నా ప్రేమలో మునిగిపోయావు; అలాగే నేను కూడా నీ ప్రేమలో మునిగిపోయాను. నీవు నన్ను ఎప్పుడూ ఉపేక్షించలేదు, నేను కూడా నిన్ను ఉపేక్షించలేదు (నిర్లక్ష్యం). నా స్వంత స్థితిని నీలో కల్పించిన తర్వాత నా పని ముగిసినట్లవుతుంది. అయితే ఇంతకుపూర్వమే నేను వాగ్దానం చేసినట్లుగా నీ జీవితాంతం నేను నీతోనే ఉంటాను.”

“అభ్యాసీలో గురువుపట్ల ప్రేమ, లయావస్థ ప్రారంభమైనపుడు ఏర్పడుతుంది. కాలక్రమేణా అది వారిద్దరిలోనూ తాము ఒక్కటేనన్న అనుభూతి కలిగేటంతగా పెరుగుతుంది. నీవు నిశితంగా పరిశీలించినట్లయితే – ఫలానా వారిలో అతని దృష్టిని రాబట్టుకునేందుకు సరిపడిన అనుబంధాన్ని గ్రహించగలవు. ఒక సామెత ప్రకారం – తలంపులు చెల్లాచెదరై ఉన్నంతకాలమూ ఏదీ పొందశక్యం కాదు. శిక్షణ యొక్క ఉద్దేశ్యం ఏమిటంటే, అన్ని కోణాల నుంచి ఆలోచనలను ఉపసంహరించి వాటిని ఒకే దిశగా నిలవరించటమే. దానివలన ఆ దిశ నుంచి శక్తి పూర్తిగా వారిలో ప్రవహించసాగుతుంది. శిష్యునికి గురువు యొక్క స్థానం అత్యంత ఉన్నతమైనది. అతడు ఉన్నతం, అధమం అను ఆలోచనతో సంబంధంలేనివాడుగా ఉండాలి. అతని ఆలోచనలన్నీ గురువుమీదనే కేంద్రీకరించబడి ఉండాలి. అసలు నీ మనస్సులో త్రిమూర్తిత్వం (Trinity) గురించిన ఆలోచన ఎందుకు ఉండాలి? నీ దృష్టని నీ లక్ష్యంమీదనే నిలిపి ఉంచుకో. ప్రేమ అనేది ఒక్కరికే చెందుతుంది. నీవు లైలా మజ్నుల కథ చదివే ఉంటావు. దానిలో మజ్ను హృదయంలో లైలాతప్ప మరే ఆలోచనా లేదు. ఆ రోజుల్లో లైలాకు మించిన అందగత్తెలు లేకపోయారంటావా? ఆ కురూపి అయిన నల్లని ఛాయగల పడతి (స్త్రీ) నుంచి ఎటువంటి ఆనందం, మోహం మజ్ను పొందాడో గదా! ఒక్కరికి మించి తన హృదయాన్ని ఎక్కువమందికి అర్పించటమనేది ప్రేమ పరిభాష లేదా సత్ప్రవర్తనకు విరుద్ధం.

**23.07.1945:** మిషన్ యొక్క కార్యకర్తలకు స్వామి వివేకానంద తమ ఆశీస్సులందజేస్తూ, ఇటువంటి సంస్థ కొరకు తలపెట్టి దానిని నెలకొల్పటమనే విషయం– అది దైవేచ్ఛ పూర్వకంగానే కాని, మానవ మేధోసంకల్పితం కాదు అని అన్నారు. "ముందున్న ప్రణాళిక చాలా బృహత్తరమైనది, దానిని నీవు మాత్రమే నీ జీవితకాలంలోను, తర్వాత కూడా నిర్వర్తించవలసి ఉంటుంది. ప్రతి దానినీ సక్రమమైన స్థానానికి చుట్టూ చేర్చటానికి నీకు సంపూర్ణాధికారం ఉంది. ప్రకృతికి విరుద్ధంగా వ్యవహరించటమంటే, అది అక్రమమే అవుతుంది."

**02.01.1948:** **"కొన్ని నియమాలు, కట్టుబాట్లను అనుసరించినపుడు సంస్థ ఎప్పుడూ ఇచ్ఛాపూర్వకంగా ఉంటుంది.** ఈ నియమాలలో ప్రతి ఒక్కటీ అనగా నిలబడటం, కూర్చోవటం వంటివి కూడా చేరి ఉండాలి. సోదరా! అసలు విషయం ఏమిటంటే, **ఎవ్వరైతే నియమం తప్పకుండా ఈ అసలైన సూత్రాలను పాటిస్తారో, వారు అప్రయత్నంగానే ఈ స్థితి కలిగి ఉంటారు. సత్ప్రవర్తన అన్ని సందర్భాలలోను అవసరమైనది."**

**02.03.1945 లాలాజీ: "అది దైవాజ్ఞ. మనం చేయగలిగినది ఏమీ లేదు. ఋషులు భాందవ్యంతో సంబంధం కల్పించుకోరని జ్ఞాపకం ఉంచుకో. ఎవ్వరైనా నిన్ను ఇబ్బందిపెట్టినట్లయితే, అట్టివారిని మోకాళ్ళమీద నిలిచి క్షమాపణ కోరితేనేగాని నేను క్షమించను.**

**18.11.1950:** "మాస్టర్ ఆదేశాలను పాటించటం పూజ కంటే ఉత్తమం."

**04.02.1945:** కేవలం ఆధ్యాత్మికత మాత్రమే ఎక్కువగా ఉపయోగపడదు. దానిని చాలా కొద్దిమంది మాత్రమే గుర్తించగలరు. సాధారణంగా జనం బాహ్య విషయాలు, లక్షణాలనుబట్టియే ఆంతరిక స్థితిని అంచనా వేస్తారు. **ఎవ్వరైనా ఒక వ్యక్తి ఆధ్యాత్మికతంగా పురోగమించినప్పటికీ, అతని సత్ప్రవర్తన సంతృప్తికరంగా లేకపోయినట్లయితే నేను అతడిని స్వచ్ఛమైన వానిగా పరిగణించను.**

**04.02.1945:** షాజహాన్‌పూర్ చేరుకున్నాను. నేను, క్రమపద్ధతిలో ఆధ్యాత్మిక శిక్షణ ఇచ్చే నిమిత్తం ఒక వ్యవస్థను స్థాపించాలి అని లాలాజీ సలహా నిచ్చారు. బాధ్యతాయుతంగా ఉండి నాకు ప్రతినిధిగానో, వారసుడుగానో ఉండునట్టి వారిని నేను తయారుచేయాలని కూడా 'వారు' ప్రతిపాదించారు. 'వారు' ఇచ్చిన సూచనలు ఇవే: "ఎవ్వరైతే ఒక వ్యవస్థను ఏర్పాటుచేస్తారో అటువంటివారు, వారు ఇతరులను ఏ విధంగా తయారుచేయదలచారో అదే విధంగా వారు ముందుగా తయారుకావాలి. నా జీవితాంతం నేను దానినే పాటించాను. **ఇతరులు ఏదైతే చేయాలని నేను అభిలషించానో దానిని ముందుగా నేను చేశాను. ఇక్కడ ఒక విషయం ఎప్పుడూ మరువరానిది ఉంది – అది ఏమిటంటే, బాహ్యంగా గాని, ఆంతరికంగా గాని శిక్షణ ఇచ్చే వానిలో ఏదైనా లోపం ఉన్నట్లయితే, ఆ శిక్షకుని రూపం మీద ధ్యానం చేయునటువంటి అభ్యాసీలోనికి ప్రవేశిస్తుంది. ఎవ్వరి ప్రవర్తనాసరళి అయితే పూర్తిగా, సమతూకంలో ఉండి, ఆధ్యాత్మికతలో అవాంఛనీయమైన వారుగాను, నీతివంతమైన జీవితానికి అపకారులుగాను కాకుండా ఉంటారో అటువంటివారి రూపం మీదనే ధ్యానం చేయాల్సి ఉంటుంది. శిక్షకుడు అటువంటి స్థితిని స్వయంగా కలిగి ఉన్నవాడైతేనే తప్ప, ప్రతి అభ్యాసీకి, రూపం మీద ధ్యానం చేయమని చెప్పకూడదు అని నేను భావిస్తాను.**

**22.02.1945, సా॥ 5.25 సమయం:** ఈరోజు నుంచి దైవాజ్ఞలు దివ్య సందేశ ప్రకటన రూపంలో సూటిగా నాకు జారిచేయబడునట్టి స్థాయిలో కేంద్రంతో నాకు దగ్గర సంబంధం ఏర్పడినట్లుగా లాలాజీ నాకు చెప్పారు. **"నీకు ఇచ్చిన శిక్షణ యొక్క రకము, విధానానికి మరొక ఉదాహరణ లేదు. అది గొప్ప యోగులకు కూడా ఊహకందనటువంటిది.** వాస్తవం చెప్పాలంటే, నీవు కూడా అందుకు అర్హుడవే. నీవు నా వారసునిగా తగినవాడవు అని నేను నిర్ణయించుకున్న తర్వాతనే నేను నీలో శక్తిని సమకూర్చాను. అటువంటి శిక్షణ ఎవరో ఒక వ్యక్తికి మాత్రమే ఇవ్వబడుతుంది. **శిక్షకునికి, శిక్షణ పొందేవానికి మధ్య సుహృద్భావం లేదా సత్సంబంధం ఉన్నప్పుడే అది సాధ్యపడుతుంది.** ఇది భగవంతునిచేత అనుగ్రహించబడిన కానుక. అది ఒక వ్యక్తి యొక్క స్వప్రయత్నంచేతనో లేదా ఒక వ్యక్తి యొక్క సామర్థ్యంవల్లనో ఫలిస్తుంది."

**24.03.1945 శ్రీకృష్ణ భగవానుడు: "ఇప్పుడు ప్రకృతి అంతా ప్రవహిస్తోంది. కృప యొక్క నది పొంగి పొరలుతోంది. శక్తులన్నీ ప్రతి సెకనులోను దిగిరావాలని ఆజ్ఞాపించబడింది.** ఆ శక్తు లన్నింటినీ భరించగలుగునట్లుగా నీ హృదయాన్ని బలీయంగా చేయగలిగినట్టి సామర్థ్యం నీ మాస్టరుది మాత్రమే."

**26.03.1945:** లాలాజీ నా వీపు తట్టుతూ 'వారు', నా నుంచి కోరుకున్నటువంటి ప్రార్థనయే నేను నివేదించినట్లుగా చెప్పారు. నా ప్రార్థన ఏమిటంటే, "నేను ఇప్పటివరకు నా మాస్టర్‌ను విడనాడలేదు. భవిష్యత్తులో కూడా నేను ఈ విధంగా చేయకుండా ఉండాలని ప్రార్థిస్తున్నాను."

**29.03.1945 స్వామి వివేకానంద:** "నీకు ఇచ్చినటువంటి అనుభవాన్ని వెంటనే అనుభూతి చెంది దానిని పరిశీలించగలిగినటువంటి నీ సామర్థ్యాన్ని నేను అభినందిస్తున్నాను. నేను నీకు ఒక యదార్థం చెబుతాను. **మా యొక్క ప్రతి చర్య / క్రియ మరియు ఆలోచన సూటిగా ప్రకంపనల (Vibration) రూపంలో నీలో మొదటిగా ప్రవేశిస్తాయి. దానినే 'శ్రుతి' అంటారు.** ఆ తర్వాత శబ్దం వెలువడుతుంది. పురాతన కాలంలో మన దేశపు ఋషులు ఆ శ్రుతినే గ్రహించేవారు. అయితే నీ విషయంలో అది భిన్నంగా ఉంది. **నీవు ఆ రెండింటినీ (అనగా శ్రుతి, శబ్దం) అతి తక్కువ విరామంలో (ఒక దానితోపాటు రెండవ దానిని) – దాదాపుగా ఒకేసారి గ్రహిస్తావు."**

**17.04.1945 లాలాజీ: "ప్రజలు నీ సామర్థ్యం గురించి ఏమీ తెలియనంతస్థాయిలో నీవు నీ నిరాడంబరత మాటున దాగి ఉన్నావు. నీతో సంబంధం కల్పించుకుని నీ ద్వారా లబ్ధి (లాభం) పొందుతున్నటువంటివారు దైవానుగ్రహ పాత్రులు అని నేను మరొకసారి చెబుతున్నాను. ఇటువంటి అవకాశం ముందు రానున్న యుగాలలో కూడా కలగబోదు. అంతేకాదు, ఇటువంటి మహా మనీషి కూడా సాదృశ్యం కాబోదు. నీ స్థాయి ఒక అవతార పురుషుని వంటిది. ఉన్నతశ్రేణికి చెందిన ఋషులు సైతం చిత్తశుద్ధితో సవినయంగా నిన్ను తమ ప్రతినిధిగా ఎంచుకున్నారు.** వారు తమ ఆశలన్నీ నీమీదనే పెట్టుకున్నారు. **నేను నా యొక్క ప్రతి అణువణుతోనూ నీలో లయమైపోయి పూర్తిగా అంతర్లీనమైపోయాను. ఇటువంటి (నెగేషన్) అంతర్లీనమైపోయే సంఘటన మరెక్కడా కానరాదు. భవిష్యత్తులో కూడా ఇలా జరుగుతుందని ఆశించలేము.** నీవు కూడా దేనినీ మిగుల్చుకోలేదు. నీ తోటి వారు కూడా నిన్ను అనుకరించాలి."

**25.04.1945 స్వామి వివేకానంద:** "ఇటువంటి ప్రేమను ఎప్పుడూ చూడలేదు. శిష్యులు ఉండవచ్చునుకాని ఈ కోవకు చెందినవారు ఉండరు. ఈ సదవాకాశాన్ని వినియోగించుకోలేకపోతున్న వారిని గూర్చి నేను తరచుగా వ్యధ చెందుతూ ఉంటాను."

**V.R.I.P.** 93: **నా అంతట నేనుగా నా స్వంత విధానంతో నా సమస్యను పరిష్కరించుకున్నాను. అది –పిచ్చితనాన్ని ఒక సాధనంగా ఉపయోగించుకోవటం ద్వారా. ఆ పిచ్చితనం ఏమిటంటే, సాటివానిపట్ల ప్రేమ కలిగి ఉండటం. ఇదే ఇంకెవరికైనా గాని పరిష్కారమార్గం కాగలదు, అయితే అతనికి 'వారి' వంటి మాస్టర్ దొరకాలి. ఆ మాస్టర్ ఎటువంటి తప్పులు చేయనివాడు, మానవాతీతుడు మరియు సత్యవంతమైన దివ్యాంశ కలిగినవాడై ఉండాలి.** ఎవ్వరైనాసరే తమ గురువును దైవంతో సమానంగా ప్రేమించాలి అని వారు చెప్తూ ఉంటారు. నా దృష్టిలో అది అసాధ్యం, ఎందుకంటే, రెండు వస్తువులు సమాంతరంగా (అనగా సరిసమానంగా) ప్రేమించబడవు. మానవ హృదయం, ఎక్కడైనాగాని, ఎవ్వరైనాగాని తలదాచుకోవటానికి ఉపయోగపడు గుడారం వంటిది కాదు. ప్రేమ ద్వైతాన్ని అనగా ఒకరిని మించి అనేకత్వాన్ని అంగీకరించదు. అక్కడ ప్రేమికుడు, ప్రేయసిల ద్వైతానికి కూడా స్థానం లేదు. నేను అక్కడ ఉన్నప్పుడు నీవు అక్కడ లేవు, ఇప్పుడు నీవు అక్కడ ఉంటే నేను అక్కడ లేను. **ప్రేమ మార్గం చాలా ఇరుకైనది, దానిలో ఇద్దరు (నేను, నీవు) ఇమడరు. కనుక ప్రేమ మార్గం అటువంటిది. గురువు, దైవం గురించిన ప్రశ్న తలెత్తినపుడు కూడా ఇదే సమాధానంగా ఉంటుంది. అనగా ఎవరో ఒకరు మినహాయించబడాలి."**

ఇప్పుడు మనం– **"పరిపక్వమైన ఆలోచన ఏది?" అను దానిని గురించి పునరాలోచించుకోవాలి. మాస్టర్: ఒకే ఒక్క లక్ష్యం, ఒకే మాస్టర్ మరియు ఒకే విధానం.**

# 38

**"నిర్భయానికి భగవంతుడు ఒక కేంద్రం, భగవంతునిపట్ల మనకు ప్రేమ ఉండాలి కాని భయం కాదు. ప్రేమ ఉన్న చోట భయానికి తావులేదు. అతడు విశ్వం అంతా వ్యాపించి ఉన్నవాడు, అనంతుడు."**

బాబూజీ మహరాజ్ మూలవిరాట్, మాస్టర్ అనగా బాబూజీ మహరాజ్ ఆ మూలవిరాట్ లేదా మూలాధారం నుంచి శక్తిని పొందుతున్నారు అని గ్రహించినందున లాలాజీ సాహెబ్, బాబూజీలో లయమయ్యారు.

**మాస్టర్‌ను భౌతికంగా చూసి ఉండనటువంటి నూతన అభ్యాసులు ధ్యానంలో కూర్చున్నప్పుడు, వారు వ్యక్తిగతంగా మాస్టర్ తమ ఎదుట ఉన్నారని, సిట్టింగ్ ఇస్తున్నారని భావించుకున్నట్లయితే వారు కూడా ప్రాణాహుతి పొందుతారు.**

వారు హృదయపూర్వకంగా, సమస్త మానవాళి తమ ప్రాణాహుతి పరిధిలోనికి రావాలని, దైవ ధ్యాస కలిగి ఉండాలని సంకల్పించారు. వారి దివ్య ప్రకాశం, దివ్యరూపం వాతావరణం అంతటిలోను వ్యాపించి ఉంది. అది 'వారి' సంకల్పం నెరవేరేటంతవరకు నిలిచి ఉంటుంది.

"ఆ విధంగా మానవ జీవిత లక్ష్యం –"మమ్మల్ని ఆ దశకు చేర్చగల ఏకైక దైవం, శక్తివి" అనేది ఎప్పటికీ మార్పులేనిదిగా ఉంటుంది. సహజమార్గం యొక్క ఉద్దేశ్యం (మాస్టర్ మాకు దానిని అర్థం చేసుకుని,

అంగీకరింపజేసుకొనేటటువంటి జ్ఞానం అనుగ్రహించుగాక) గౌరవింపదగినదైతే, 'మాస్టర్' అను శబ్దం ఆ మూలవిరాట్‌కు –అనగా ఎవరిలోనైతే మనం లయావస్థను పొందవలసి ఉందో వారికి అనగా బాబూజీ మహరాజ్‌కు, ఎవరైతే మనల్ని అంతిమంకు అనగా భగవత్ సాక్షాత్కారాన్ని కంటె ఎగువకు తీసుకు వెళ్తారో వారికి చెందుతుంది. ఈ అర్థంతోనే 'వారి'ని "ఓ మాస్టర్' అని ప్రార్థనలో సంబోధించబడింది. కనుక భూత, వర్తమాన, భవిష్యత్తు అభ్యాసులందరికీ 'వారే' మన లక్ష్యం, 'వారే' మన మాస్టర్.

## 39

**"ఈ ప్రపంచం స్వర్గధామం కావటంలో సందేహం లేదు కాని దాని కోసం మనం చాలా శ్రమించాల్సి ఉంది. అందుకు కావలసిందల్లా దివ్యత్వం మీద సదా మనకు గట్టిపట్టు ఉండటమే.** నేను ఎప్పుడూ నిరుత్సాహ పడలేదు; ఒంటరిగానే శ్రమించాను. దాని ఫలితం ఏమిటో, మనమందరం చూస్తున్నాం. **నా మీద నాకు పూర్తి నమ్మకం ఉంది. మాస్టర్ చేయి నా వెన్ను తట్టుతూ సదా తోడ్పడుతూనే ఉంది. మీ అందరి నుంచీ కూడా నేను అదే ఆశిస్తున్నాను."**

**"నా ముందు ఉన్న లక్ష్యం, జీవిత పరమాశయం నా మాస్టర్‌ను భక్తితో ఆరాధించటం ఒక్కటే. ఇది ఆది నుంచి తుదివరకు (అనగా నా జీవన పర్యంతం) కొనసాగుతూనే ఉంటుంది. నేను నా హృదయంలో 'వారి'ని ఒక ఆరాధ్యంగా నిలుపుకున్నాను. అంతేకాదు, నేను ఇప్పటికీ మరెవ్వరినీ నా దృష్టిలో నిలుపుకోలేదు. భగవంతుడు నా యొక్క ఈ భావాన్ని శాశ్వతంగా మన్నించుగాక!** నేను నా మాస్టర్‌ను తప్ప మరెవ్వరినీ స్వీకరించలేదు; 'వారి'ని కాకుండా మరెవ్వరిపైనా దృష్టి పెట్టాలని కూడా తలంచలేదు. ఒక లెఖ్ఖ ప్రకారం, భక్తునికి ఉండవలసిన ప్రాథమికావసరం ఇది కావటమే కాకుండా, విజయానికి ఇదే మూలంగా ఉంటుంది. వాస్తవానికి అన్ని సాధనల యొక్క సారాంశం కూడా ఇదే. అపజయం ఎదురుకాని విధానమూ ఇదే. దీనినే మన పూజ్య మాస్టర్‌లాగానే పేరుగాంచిన ఋషులు కూడా అనుసరించారు. క్లుప్తంగా చెప్పాలంటే, నా జీవితానికి పునాది ఇదే." "నాకు మాస్టర్ మాత్రమే నా సర్వస్వం. ఎందుకంటే, నాకు దక్కిన మాస్టర్ అటువంటివారు కావటమే. నాకు తెలియకుండానే నా నుంచి శరణాగతి అంటూ ఏదైనా ఉండి ఉంటే, అది నా మాస్టర్‌కు మాత్రమే. వాస్తవంగా చెప్పాలంటే, మాస్టర్ యొక్క రూపం అంటే దైవం కాదు, ఆ భావానికి వెనుక ఉన్నది దివ్యత్వం. కనుక నేను ఆత్మ నివేదన చేసుకున్నది ఆ దివ్యత్వానికే కాని భౌతిక రూపానికి కాదు. **మాస్టర్ రూపాన్నే కనుక నీవు దృష్టిలో నిలుపుకున్నట్లయితే, ఆ దివ్యత్వం వెనుకబడుతుంది.** (ఇది నాకు మాత్రమే. నేను ఎప్పుడూ నా గురించి మాత్రమే బెబుతాను. ఇతరులను ఆ విధంగా చేయమని నేను ఎప్పుడూ చెప్పలేదు.) కనుక ఆ ఆత్మ నివేదనమన్నది ఆ మాస్టర్‌కు కాకుండా ఆ అసలైన అస్థిత్వానికి మాత్రమే."

**"ఈ మార్గాన్వేషణలో, మనం మార్గదర్శి యొక్క సేవా సహాయం అర్థించాల్సి ఉంటుంది. ఆ మార్గం తెలిసి ఉన్నవారు మాత్రమే మనకు మార్గదర్శనం చేయగలుగుతారు. కనుక ఆ మార్గదర్శకులు ఎటువంటివారై ఉండాలి అంటే, ప్రయాణీకులకు సహాయపడుతూ ఆ బాటలో అనేకసార్లు ప్రయాణించినవారుగాను, ఆ గమ్యం చేరేవరకు కూడా వారికి తోడుగా ఉండి నడిపించేవారుగాను అయి ఉండాలి. అటువంటివారు**

**ఆ మార్గానికి మాస్టర్, కనుక వారు మన ప్రయాణానికి మాస్టర్ అవుతారు. మనకు మార్గం చూపేటట్లుగాను, మన గమ్యం చేరేవరకు వారు మనల్ని అనుసరించి వెన్నంటి ఉండేటట్లుగాను మనం వారి వెంటపడాలి. మాస్టర్ యొక్క అవసరం ఇటువంటిది. అయితే మాస్టర్ మనకు ఈ సేవ ఎందుకు చేస్తారు? అని ప్రశ్నించుకుంటే, వారు మనల్ని ప్రేమిస్తున్నారు కనుక. ఆ ప్రేమ మూలంగా మనం దారి తప్పిపోవటంగాని, పడిపోవటంకాని, వాటి మూలంగా విచారపడటంగాని జరగటం వారు చూడలేరు. మనపట్ల వారికి ఉన్న విపరీతమైన ప్రేమ అదే ప్రయాణాన్ని వారు అనేకసార్లు కొనసాగించేటట్లు చేస్తుంది. ప్రయాణీకుల తరతరాలవారికి, ఒకరి తర్వాత మరొకరికి ఆ విధంగా మనందరికీ మన గమ్యం చేరేవరకు దారి చూపడానికి మాత్రమే. కనుక మాస్టర్ శాశ్వతులు, వారు శాశ్వతులుగానే ఉండాలి. ఆ ఒకే ఒక్కరైనవారు ఎవ్వరైతే ఉన్నారో, వారు తమ నివాసం చేరి ఉండి, మార్గం మీద పూర్తి పట్టుగలిగి ఉన్నారో, ఎవ్వరైతే అదే మార్గంలో మరల మరల ప్రయాణించటానికి ఇష్టపడుతున్నారో, ఎవరిపట్లనయితే పూర్తిగా ప్రేమ దృష్టితోనే వారందరినీ ఆ మార్గంలో శాశ్వత స్థానానికి చేర్చాలనే కాంక్ష కలిగి ఉంటారో, వారు మాత్రమే మాస్టర్ కాగలుతారు. వారు స్వగృహమైతే చేరారు కాని అక్కడే ఉండిపోరు. ఆ నివాసం శాశ్వతంగా వారిదే, అయినా కూడా వారు విశ్రాంతి, సౌఖ్యం, తీరిక ఎరుగరు. వారికి శాశ్వతమైన వ్యాపకం (ప్రవృత్తి) దారి తెన్నులు తెలియని ప్రయాణీకులకు, తరతరాలవారికి మార్గదర్శనం చేయటమే. వారు మార్గదర్శనం చేయటానికి ఇంకా ప్రయాణీకులు ఎవ్వరూ లేకపోయినప్పుడు మాత్రమే వారి పనికి ముగింపు కలుగుతుందని చెప్పటానికి నేను సాహసిస్తాను.** అప్పుడు మాత్రమే వారు స్వయంగా తమ నివాసానికి వెళ్ళి విశ్రాంతి తీసుకుంటారు. దానిపై వారికిగల హక్కు ఏనాటిదో! ఆ శాశ్వతత్వం ఏనాటిదో! కనుక మనం వారి విశిష్టతను గుర్తించి, అది మన మంచి కొరకేనని భావించి వారు చెప్పిన దానిని అంగీకరించాలి. అప్పుడు మనం ఎటువంటి బాధలు, వ్యాధులు లేకుండా మన గమ్యాన్ని చేరుకోగలం.

"మాస్టర్‌ను ప్రేమిస్తున్నాము అని మనమందరం చెబుతాం. వారికి సహాయపడటానికి, సేవ చేయటానికి మనకు చేతనైనంతలో అన్ని విధాలా ప్రయత్నిస్తాం. అయితే **వారు మన నుంచి కోరే ఆ ఒక్క విషయం ఏమిటి? అది మన స్వంత ఉన్నతియే. దానికిమించి మన నుంచి వారు ఏమీ కోరుకోరు. వారు ధనం కాని, ఆహారం కాని ఆశించరు, వారికి ఇవేమీ అవసరంలేవు. వారు కోరుకుంటున్నదల్లా మనం ఎక్కడికి ఎదగాలని తాను అభిలషిస్తున్నారో అక్కడకు ఎదగటమేనని వారు చెబుతారు. అదే వారికి సంతృప్తి, 'వారి' ఆకాంక్షకు సాఫల్యం. ఈ విషయంలో మనం మాస్టర్‌కు సహకరించకపోయినట్లయితే, అలాగే వారి సంతోషానికి ఏమీ అర్పించలేకపోయినట్లయితే మనం పూర్తిగా విఫలమైనట్లే."**

**"....మనల్ని సహజమార్గ అభ్యాసులుగా గుర్తింపజేసేది దాని చిహ్నాపు బిళ్ళ (Badge) కాదు.... అది మన స్థితి, మన సౌశీల్యం, మన ప్రవర్తన, మన మనుగడకు సంబంధించినది. ఇవన్నీ సహజమార్గ అభ్యాసీలలో ప్రతిబింబించాలి."**

"దేనిని మాత్రమే మనం పొందాలో, ఎవరిని మాత్రమే దర్శించాలో మనం వారినే దర్శించునట్లుగాను, మాస్టర్ మనకు తమ స్వంతమైన దివ్య జ్ఞానాన్ని సమకూర్చుగాక!

# 40. అబ్బో! మాటలే మాటలు

## (1969లో ప్రచురించబడిన సావనీర్‌లో డాక్టర్ వి. పార్థసారధిగారి ఆంగ్ల వ్యాసానికి అనువాదం)

అక్షరమాల (ఆంగ్లంలో) కేవలం ఇరువది ఆరు అక్షరాలతోనా, అబ్బో! వేలకు వేలుగా ఎన్ని పదాలు ఏర్పడ్డాయోకాని వాటి అర్థాలు తెలుసుకోవటానికి మనం తలపట్టుకుంటున్నాం. ఈ మాటలు మన భావాల్ని వ్యక్తీకరించటానికి, ఒకరి భావాల్ని మరొకరు తెలుసుకోవటానికి అలాగే విషయాన్ని అర్థం చేసుకోవటానికి తోడ్పడుతున్నాయి.

ఈ విస్తృతమైన శబ్ద సముదాయం సహజమార్గం యొక్క అనేక కోణాలను అర్థం చేసుకొనగలుగునట్లుగా సహాయపడ్తుంది. దీనిని ఎలా ప్రారంభించాలంటే –మనం సహజమార్గంలో చేరాము అంటాము. అది సహజమార్గం గురించి ఏదో కొద్దిగానో, "రాజయోగ ప్రభావం" పుస్తకాన్ని చదవటం ద్వారానో లేదా ఎవరో స్నేహితుడు మనల్ని ఆ మార్గానికి పరిచయం చేసే భాగ్యం కల్పించటం ద్వారానో జరుగుతుంది. అదంతా సరే కాని, అసలు విషయం ఏమిటంటే, **దీనికంతటికీ మాస్టర్ మాత్రమే సూత్రధారుడు.** వారు మనల్ని దయతో తమ పరిధిలోనికి ఆకర్షించినందుకు మనం వారికి కృతజ్ఞులమై ఉండాలి. అదే విధంగా, విశ్వాసం ఉండియో లేక విశ్వాసం అంటూ ఏమీ లేకుండానో సహజమార్గాన్ని స్వీకరించటానికి అభ్యంతరం ఏమీ లేకుండా దానిలో చేరతాము. తర్వాత కొంతకాలానికి దానిపట్ల విశ్వాసం, నమ్మకం కలిగి క్రమంగా అభివృద్ధి చెందుతుంది. ఆ తర్వాత మళ్ళీ, మనం ధ్యానం ప్రారంభించాక, దీక్షాభంగాలతో సతమతమవుతూ వాటిని నెట్టివేసి ఏకాగ్రతను నిలుపుకోవటానికి ఇబ్బందిపడ్డాం. ఇప్పుడు మనం దానిని ఏ స్థాయిలో అర్థం చేసుకోవటానికి ఎదిగాము అంటె – **ప్రార్థన వల్లించుకున్నాక, హృదయం స్పందించే స్థానంలో దివ్య ప్రకాశం ఉందని భావించటం మినహా ఇంకా ఏమీ చేయనవసరంలేదని, తర్వాత మాస్టర్ రూపాన్ని దర్శించుకోవటం, ఆ తర్వాత అది కూడా లేకపోవటం, చివరకు మాస్టర్ యొక్క ఉనికి మాత్రం ఉన్నదని భావించుకునే స్థాయికి ఎదిగాము.** ప్రాణాహుతి (ట్రాన్స్‌మిషన్) కొరకు తాను ఆత్మ నివేదన చేసుకుని, ప్రార్థనతో ఒక విముక్త జీవనం పొందాలని కోరుకోవటం నిజంగా ఆదర్శప్రాయం.

డాక్టర్ వరదాచారిగారు వర్ణించినట్లుగా, ప్రాణాహుతి అనేది మానవునిలోని జంతు తత్వాన్ని మచ్చిక చేయటానికి. అభ్యాసీలో దివ్య చైతన్యం పూరించటానికి ప్రాణాహుతి ఒక భూమిక (Introduction). దానిని ఒక దృశ్యంగా చిత్రీకరించాలంటే, **మాస్టర్ మాటల్లో – "నీ సేవకుని మీద నీవు కోపగించుకొని చేయిచేసుకున్నట్లయితే అతను కూడా తిరగబడతాడు. ట్రాన్స్‌మిషన్ కూడా అటువంటిదే." నీలో ఉత్పన్నమైన క్రోథం, నీ సేవకునిలో కూడా అదే తరహాలో, అదే స్థాయిలో ప్రతిచర్యను ప్రేరేపిస్తుంది. అదే విధంగా, సహజమార్గంలో, అభ్యాసీలోనికి కల్పించబడిన ఆ దివ్య చైతన్యం, అతని వ్యవస్థను దివ్యంగా మారుస్తుంది (కారణం, కార్యం), క్రమంగా అతనిలో రూపాంతరీకరణ చేస్తుంది.**

అయినప్పటికీ, ఒత్తిడిలేని ఒత్తిడి (Force-less force), శాంతి లేని శాంతి (Peaceless peace), శరణాగతి (Surrender), సూక్ష్మత్వం (Subtleness), ఉనికి తెలియకపోవటం (Negation) వంటివి, వాటి అర్థం బహిర్గతం కాకముందే, నిదానంగా జీర్ణించుకొనబడి, కలిసిపోవాలి.

వీటిని రేఖా చిత్రరూపంలో వివరించినప్పటికీ మనం వాటి అర్థాన్ని పూర్తిగా అర్థం చేసుకోలేకపోవటానికి కారణం ఏమిటి? ఒక ప్రయోగశాలలో, ప్రయోగం ద్వారా చూసినపుడు ఒకనికి ఏ విధంగానైతే అవగాహన కలుగుతుందో అదే విధంగా మాటలు, భావాల ద్వారా వెల్లడైన అర్థాన్ని గ్రహించే సామర్థ్యం మనకు ఉండాలి. ఒక సంఘటనకు లోనై, దాని ద్వారా నీవు నిర్ణయించుకోవటం వంటిదా ఇది? కానే కాదు. మన **పూజ్య మాస్టర్, తన ట్రాన్స్‌మిషన్ ద్వారా అభ్యాసీకి ఆధ్యాత్మికంగా ఉన్నతి కలిగించే దివ్య చైతన్యాన్ని కల్పించటమే కాకుండా, అతడిని, అతడి ఆంతరికాన్ని ప్రకాశవంతం చేస్తారు. దీనితో అతని ఆంతరిక దృష్టి విశాలమవుతుంది. ఇంకనూ ఈ ఆంతరిక దృష్టి దివ్య చైతన్యంతో పోషించబడినందువలన, సదవగాహన అనగా స్పష్టమైన అవగాహన, బలమైన ఆధారం, ప్రగాఢ విశ్వాసం మరియు నమ్మకం మొదలైనవి వృద్ధి చెందుతాయి.** మనం కోరుకోకుండానే నిదానంగా లభించిన ఈ ప్రకాశం, దేని కొరకైతే మనం తపన చెందుతూ ఉన్నామో అది విభిన్నమైన మాటలను, భావాలను అర్థం చేసుకోవటానికి తగినదిగా ఉంటుంది. సాధారణంగా ఒక  నిఘంటువు (Dictionary) తిరగేసి ఒక మాట యొక్క అర్థాన్ని తెలుసుకోవటంలోను, ఈ సహజమార్గంలో, మనకు తెలియకపోయినా కూడా ఆ మాట యొక్క అర్థం మన మాస్టర్ కృపవలన తెలుసుకోవటంలోనూ చాలా భేదం ఉంది.

ఇలా ఉండగా, అందుకు ప్రతిఫలింగా మన **మాస్టర్‌కు మనం ఏమి ఇస్తున్నాం?** అంటే పొగడ్తలు, పుష్పాలు, ఫలాలు, నమస్కారాలు వంటివి ఇస్తున్నాం. అవి 'వారి' పాదాలను కృతజ్ఞతా పూర్వకమైన భావాలతో తడపకుండా ఉండడం లోపం కాదా? అలా కాదు. మండుతున్న కొవ్వొత్తి అగ్నిలో ఆహుతైపోతున్న ఒక శలభంలాగా, **అభ్యాసీ తన అహంను పూర్తిగా వారికి అర్పింటమే ఆశిస్తారు. చివరకు ఈ పనికి కూడా, ఆ అహంను 'వారి'కి ఎలా అర్పించాలి? అను దానికి కూడా మనం వారి మీదనే ఆధారపడాలి.**

మన పూజ్య బాబూజీ మహరాజ్, మనం పూర్తిగా 'వారి' శరణాగతి సమర్పణను అర్థం చేసుకునేట్లు చేయాలని వారిని సవినయంగా ప్రార్థిస్తున్నాను.

# 41. జీవిత సాఫల్యం

**(1973లో లాలాజీ శత జన్మదినోత్సవం సందర్భంగా ప్రచురించబడిన సావనీర్‌లో డాక్టర్ వి. పార్థ సారథిగారి ఆంగ్ల వ్యాసానికి అనువాదం)**

మతపరమైన మార్గాల ననుసరించేవారు సాధారణంగా విగ్రహాలను ఆరాధిస్తారు. ఆ విగ్రహాలను దైవంగాను లేదా కనీసం దేవుళ్ళకు ప్రతినిధులుగాను భావించి, వారి ద్వారా తమ కోర్కెలు నెరవేర్చబడతాయని వాటిని ఆశ్రయిస్తారు. ఏదైనా ఒక కోర్కె నెరవేరినపుడు, దాని వెంట మరొక కోర్కె, ఆ తర్వాత ఇంకొక కోర్కె పరంపరగా కలిగి, ఆ వ్యక్తి ఆ విధంగా కోర్కెల గొలుసుకట్టులో బందీ అయిపోతాడు. అంతేగాని, భగవంతుని సాక్షాత్కారం గురించిన కోర్కె ఎప్పుడోగాని కలగదు. ఈ విధమైన ఆచరణ, ఖచ్చితంగా అనుసరించ బడినట్లయితే, దాని ప్రయోజనాన్ని సార్థకం చేయకపోగా, ఎటువంటి ఆధ్యాత్మిక ప్రగతిని సమకూర్చలేదు.

**మాస్టర్ ఈ సందర్భంలో సంత్ కబీరు మాటల్ని ఉద్ఘాటించారు – "రాతిని పూజించటం ద్వారా ఎవ్వరైనా దైవాన్ని చేరగలిగితే, నేను ఒక పర్వతాన్నే ఆరాధించటానికి సిద్ధపడతాను. ఈ ప్రయోజనం కొరకు, ప్రపంచ జనాభా అంతటికీ ధాన్యాన్ని మరపట్టే తిరగలి రాయి (Grinding stone) ని పూజించటం ఉత్తమంగా ఉంటుంది." ఇటువంటి సాధనలు దివ్యకాంతి మార్గానికి అడ్డుగా నిలుస్తాయి. విగ్రహాలు 'అనుభవాని'కి పూచీ ఇవ్వలేవని ప్రతి ఒక్కరూ గ్రహించాలి.**

అసలైన ప్రకృతి మహనీయమైనదిగా ఉండి, అది మాత్రమే మన ఉనికికి లేదా మనుగడకు అర్థాన్ని, వాస్తవికతను కల్పిస్తుంది. దివ్య అధిచేతన శక్తి (Divine Super-Consciousness force) ద్వారా మాత్రమే ఎవ్వరైనా దైవాన్ని చేరుకోగలరని స్పష్టంగా చెప్పబడింది. దైవం 'అతని' ద్వారానే తెలుసుకోబడతాడు. అంతకంటె తక్కువ శక్తివలన ప్రయోజనం ఉండదు. మరి ఎటువంటి మాధ్యమాల ద్వారా దైవం తెలుసుకొనబడడు. దైవం స్వయంగా ఎంత సూక్ష్మంగా ఉంటాడో అంత సూక్ష్మంగా అభ్యాసీ కాగలిగినపుడే ఆ దైవ సన్నిధిని చేరటానికి అతడు అర్హుడవుతాడు.

'అతడు (దైవం) ఒక మానవుణ్ని ఎంపిక చేయటమేకాక, అతడిని తనవైపు ఆకర్షించుకొని 'తనంతట తను' అర్పితమవుతాడు.' **కృప అంటే ఇలాగే ఉంటుంది.** అభ్యాసీ ఆ విధంగా దైవకృపను రాబట్టుకున్నాక, అతడు రూపాంతరం చెందటానికి దైవంతో సహకరించాల్సి ఉంటుంది. తెలిసి ఉన్న అడ్డంకులనైతే పరిష్కరించటం తేలికేగాని, తెలియని లేదా స్పృహలో లేని అవరోధాలను తొలగించటం కష్టసాధ్యం. స్పృహ కలిగి ఉండి అంగీకారం ఉన్నప్పటికీ, స్పృహలేని (తెలియనటువంటి) అవరోధాలు కలిగి ఉండే అవకాశం ఉంది.

మాస్టర్ ద్వారా ఒకసారి ప్రాణాహుతి ఇవ్వబడింది అంటే, అది వెంటనే గాని ఆలస్యంగా కాని, అది ఆభ్యాసీ యొక్క అంధకారం (Darkness), అజ్ఞానం (Ignorance) లేదా తమస్సుతో (Tamas) తలపడుతుంది. ఇది సులభమే కనుక ఇది సహజమైనదిగా ఉంటుంది. ఇది సహజం అనగా దివ్యపరమైన సహజత్వం. ఆ సర్వేశ్వరుణ్ని తెలుసుకోవాలంటే ఆ ప్రయత్నం కూడా సహజమైనదిగా ఉండాలి.

నీవు 'తమ్' కు చేరినపుడు నీవు నీ శరీరంలో స్వేచ్ఛగా జీవించగలవు. ఆఖరికి శరీరం ఎటువంటి హద్దుకాని, అవరోధం కాని కల్పించదు. 'ముక్తి మరణానంతరమే కాని జీవించి ఉండగా (విదేహముక్తి) సాధ్యపడదు' అను దానికి విరుద్ధంగా ముక్తి నీవు ఈ శరీర సహితంగా ఉన్నప్పటికీ సంభవమేనని మాస్టర్ అందుకే చెప్పారు. ఈ ప్రపంచంలోని, దరిదాపుల్లోని ప్రపంచాల్లోను పరిపూర్ణత సాధించదలచిన నిశ్చయంతో ఉన్న మనం, వారు ఇచ్చిన బలం (Force), శ్వాస (Breath), దృష్టి (Vision), వినికిడి (Audition) మరియు అంతరాత్మతో (Conscience) మనం మన జీవితాలను గడుపుతాం.

అసలు మన లక్ష్యం ఏమిటి? మనం పొందవలసిన అతడే మన లక్ష్యం. అది అతని ఉనికి యొక్క స్థితి. అది అతని భౌతిక రూపాన్ని పొందటానికి కాకుండా మన ఉనికి యొక్క సారాన్ని, దాని అర్థాన్ని / పరమార్థాన్ని కూడా మనకు ఇచ్చునటువంటి ఆ పరంధాముని చేరటానికే. ఈ ప్రపంచంలో ప్రతిదీ క్షణభంగురం (Transitory), అశాశ్వతముగాను (Evanescent), అలాగే ప్రతి ఒక్కటి అరక్షణీయం (రక్షణలేనిది),

చేజారిపోయేదిగాను కనిపిస్తుంది. దీనినిబట్టి ఉన్నది అను భావం మనకు లేదనిపిస్తుంది. అందుచేత మనం ఈ ఉన్నాము అను జ్ఞానాన్ని పొందాలి, దానిని ఇచ్చేది మాస్టర్. ఒక విధంగా ఆలోచిస్తే, ఆ అంతిమసత్యం ఏదైతే ఉందో అది ఈ ఏమీలేనివాటికి ఉనికిగా ఉండి, మనకు ఉన్నది అను జ్ఞానం కల్పిస్తున్నది ఎవరో– అతడే దైవం. మనం పురోగమిస్తున్నది ఈ గమ్యానికే. ఈ ఉన్నది అను జ్ఞానం మన లక్ష్యం అనగా మన ఉనికి. బాహ్య ప్రపంచంలోగాని, జ్ఞానేంద్రియాలలోగాని (Sense-organs), కదలే అవయవాలలోగాని (Motor-orgnas) గుడుపుతున్న జీవనం, దివ్యప్రకృతిలోని జీవనానికి పోల్చబడదు. సహజమార్గంలో, మాస్టర్ అంతిమ శూన్యంలో లేదా అంతిమ ప్రకృతిలో జీవనాన్ని గురించి చెబుతూ, ముక్తాత్మకు అది మాత్రమే సహజసిద్ధమైనది అవుతుందని చెప్పారు.

ఇంతకుపూర్వం చెప్పినట్లుగానే, దైవం 'అతని' ద్వారానే తెలుసుకోబడతాడు. అందుకే సహజమార్గంలో దివ్యచైతన్యం (Divine Consciousness) ఉపయోగమవుతుంది. అభ్యాసీ సహకారంతో, స్థూలమైన భౌతిక మానవత్వం నుండి, సూక్ష్మమైన దివ్యజీవనానికి అతనిలో మార్పు కల్పించబడుతుంది. ఎటువంటి ప్రయత్నం లేకుండానే అతడు సహజమార్గ దశ ఆదేశాలు అనుసరిస్తాడు. అతడి జ్ఞానేంద్రియాలకుగాని, అతని అనుభవానికి గాని తెలియకుండానే అతనిలో ఎన్నో మార్పులు చోటుచేసుకుంటాయి. మానవునికి సాధ్యమైనంత ఉన్నతంగా మాస్టర్ సహాయంతో అతడు తీసుకొని వెళ్ళబడతాడు. దీనిలో చిట్టచివరి దశ, సెంట్రల్ రీజియన్‌లో పూర్తిగా మాస్టర్ యొక్క దర్శనం పొందటమే. కనుక ఈ విధానంలో హామీ ఇచ్చి అనుగ్రహించబడిన జీవితమే నిజమైన సఫలజీవనం.

# 42. సహజమార్గంలో కొన్ని అనుభవాలు

**(1980లో ప్రచురించబడిన సావనీర్‌లో డాక్టర్ వి. పార్థసారథిగారి ఆంగ్ల వ్యాసానికి అనువాదం)**

"ఏ ఒక్కరిదో అయిన స్వానుభవం, అది జ్ఞాన శూన్యమే అయినప్పటికీ, పుస్తక జ్ఞానం మరియు విన్న జ్ఞానం కంటే వేయిరెట్లు మేలుగా ఉంటుంది" అని లాలాజీ చెప్పారు. పూజ్య మాస్టర్‌కు, పూజ్య సిస్టర్‌కు వారి మార్గదర్శకత్వానికి మరియు ఆశీస్సులకు నా కృతజ్ఞతాభివందనలు తెలియజేయటానికి ఈ కొద్ది పంక్తులు వ్రాయునట్లుగా చేస్తోంది.

"జనులు ఆశించేది లేదా మనస్సు అన్వేషించేది ఏదైతే ఉందో అది దైవం (అనగా ఈశ్వరుడు) గాని, బ్రహ్మంగాని, పరబ్రహ్మంగాని కానేకాదు. నేతి, నేతి, నేతి – అనగా ఇది కాదు, ఇది కాదు, ఇది కాదు! అనేది. మనస్సుగాని, జ్ఞానంగాని దానిని వెల్లడించలేనపుడు నాలుక మాత్రం ఎలా ఉచ్చరించగలదు?" –లాలాజీ.

1977లో ఒక సందర్భంలో నాకు ఇలా చెప్పబడింది –"నీవు ధ్యానంలో తన్మయంగా ఉండిపోయి, దాని స్పృహ లేకుండా ఉన్న నీ స్థితిని చూసి నాకు చాలా ఆనందం కలిగింది. దాని వివరణ ఇలా ఉంది – "మనం ఆ స్థితిలో లీనమైపోయి ఉన్నప్పుడు, మనం ఆ స్థితిలో **సాయుజ్యతను** పొందుతాం. అదే కనుక

మనం ఆ స్థితిలో లీనమై ఉండకపోయినట్లయితే, అప్పుడు **సామీప్యత** యొక్క అనుభూతిని పొందుతామేగాని, **సారూప్యత** మరియు **సాయుజ్యత** యొక్క అనుభూతిని పొందలేము. స్థితిలో లీనమైపోయి ఉన్నప్పుడు మాత్రమే వాటి అనుభూతి పొందటం సాధ్యపడుతుంది."

ఒక రోజున నా శారీరక స్థితి బాగుండలేదు. కడుపులో తీవ్రమైన నొప్పి మరియు మంట వంటివి ఉన్నాయి. ఎందుచేతనోగాని నాకు దానికి తగిన మందు సేవించాలని అనిపించలేదు కాని మాస్టర్‌ను (బాబూజీను) జ్ఞాపకం చేసుకున్నాను. బాధ నుంచి విముక్తి కోరటం సభ్యత కాదు. అందుచేత నేను, తక్షణం 'వారి' యొక్క ఉనికి కోసం తపించాను. ఒకటి రెండు నిమిషాల్లోనే, ఏవో కొన్ని పొరలు నా నుండి రాలిపోతున్నట్లుగా అనిపించింది. దానితో నాకు ఆ బాధ మటుమాయమైపోవటమే కాకుండా అమితమైన ఉపశమనం, శాంతి కలిగాయి. నాకు అప్పుడు ఇలా చెప్పబడింది – "నాకు కూడా అటువంటి అనుభవమే కలిగింది. ఎప్పుడైతే మన ఆలోచన మరియు పనిలో పూజ్య మాస్టర్ (బాబూజీ) యొక్క ఉనికి కనిపిస్తుందో, అప్పుడు మనకు ఈ విధంగా జరుగుతుంది. 'వారు' మనలో ఎల్లప్పుడూ ఉంటారు అను మాట వాస్తవమే కాని, మనం మాత్రం సాధారణంగా మన సమస్యల్లో నిమగ్నమై ఉంటాము. అపుడు 'వారు' కేవలం ప్రేక్షకపాత్ర వహిస్తూ ఉంటారు. ఏ అభ్యాసీ అయినా సరే, ఒక చంటి పిల్లవానిలాగా తన తల్లివద్దకు దూసుకుపోయినట్లుగానే మాస్టర్ దరిచేరినట్లయితే, మాస్టర్ అటువంటి అభ్యాసీ బాగోగులు చూస్తారు. నీవు అటువంటి స్థితిని పొంది పూజ్య మాస్టర్ యొక్క కృపకు పాత్రుడవైనందుకు నేను నిజంగా సంతోషిస్తున్నాను. అతని కృపకు ఎన్నెన్నో కృతజ్ఞతాపూర్వక ధన్యవాదాలు. నీవు మరియు సోదరి, 'వారి' కృపలో మునిగి ఉందురు గాక! వాస్తవంగా మన అభ్యాసం ఎటువంటిదంటే, మనం 'వారి'లో ఆ వలయంలోకాని, దశలోకాని లయావస్థ పొందాలని తపన చెందటానికి బదులు, వారిలో 'లయం' కావటానికే ప్రయత్నం కొనసాగిస్తూ ఉంటాం. ఎవ్వరైతే 'వారు' కావాలనుకుంటారో వారు మాత్రమే 'వారి'ని పొందగలుగుతారు. ఆలోచనలోను, పనిలోను, సూక్ష్మ విధానం అనుసరించినపుడు మాత్రమే, సహజమార్గం యొక్క నిజమైన అవగాహన మరియు సూక్ష్మత్వం సమకూరతాయి."

మాస్టర్ హృదయంలో నాకు ఒక స్థానం దక్కినపుడు నేను, మాస్టర్ మరియు సోదరికి ఒక ఉత్తరం వ్రాసాను (మధురై సావనీర్‌లో వ్యాసం చూడగలరు). ఇప్పుడు అది క్రమంగా కరిగిపోతున్నట్లుగా అనిపిస్తోంది. అప్పుడు ఇలా చెప్పబడింది– "కరిగిపోవుట" అను అనుభవం, అహంను క్షీణింపజేయటమే కాకుండా దానిని త్వరలోనే పూర్తిగా తొలగించి వేస్తుంది. 'మనం మాస్టర్‌లో జీవిస్తాం' అను దాని నుంచి కాకుండా, మన ఆంతరికం వారి నుంచి ఎప్పుడూ వేరు చేయబడదు అని తలపించినపుడు మాత్రమే ఈ స్థితి కలుగుతుంది. ఈ 'కరిగిపోవుట' అను స్థితియొక్క సౌందర్యం ఏమిటంటే, ఈ స్థితి ప్రారంభమైన మరుక్షణం నుంచే అది వృద్ధి చెందుతూ ఉంటుంది."

నేను సిట్టింగ్స్ ఇస్తూన్న సందర్భంలో, పరమానంద సాగరం (Ocean of bliss) యొక్క తరంగాలు అభ్యాసీల గుండా ప్రవహిస్తూ ఉన్నాయి అను ఒక సూచన లేదా ఆలోచన ఇవ్వడం జరుగుతుంది –అది వెంటనే గ్రహింపబడకపోయినప్పటికీ, కనీసం అర నిమిషం లేదా ఒక్క నిమిషంలో దాని సరైన ఫలితం

కలుగుతున్నట్లు నేను గమనించాను. అప్పుడు నాకు ఈ విధంగా చెప్పటం జరిగింది–"నీవు స్వయంగా పూజ్య బాబూజీ ఆదేశమైన - సూచన ఎంత సున్నితంగా ఉంటే, దాని ఫలితం అంత ఎక్కువగా ఉంటుంది– అను దాని వాస్తవాన్ని అనుభూతి చెందుతున్నందుకుగాను నేను నిజంగా ఆనందిస్తున్నాను. విధానం యొక్క సున్నితత్వం, వాస్తవంగా లయావస్థ కలగటం మూలంగా అది మాస్టర్ నుంచి వస్తుంది. అది మాస్టర్ నుంచి వస్తుంది కనుక, అది ఫలితం ఇవ్వనిదిగా ఉండదు. నీ అంతట నీవు స్వయంగా అనుభూతి చెంది ఉంటావు - ఏమిటది అంటే, మన విధానం (సిస్టమ్) ఇంకా ఇంకా తేలికగా అయిపోతూ ఉంటుంది; ఆ తేలికదనం మనలో నిలిచిపోవటానికి వచ్చి, ఆఖరికి మన ఆలోచనలోను, మానసిక సరళిలోను శాశ్వతంగా నిలిచిపోతుంది."

11.02.1979వ తేదీ ఉదయం వేళ, నేను ప్రార్థన మందిరంలో (సత్సంగ్‌కు ముందు) కిటికీలు, తలుపులు తెరుస్తూ ఉండగా, ""చాలా మంచి పని జరుగుతూ ఉంది ఇక్కడ" అని మాస్టర్ (బాబూజీ) అంటూ ఉండటం నాకు వినబడినట్లుగా నేను కల గాంచాను. ఆ మాటలు అంటున్న మాస్టర్ అక్కడ ఎక్కడైనా ఉన్నారా లేక అది నా ఊహయా అని అన్నివైపులా చూసాను. నేను నా కళ్ళను నమ్మలేకపోయాను. ఎందుకంటే, అప్పుడు వారి చుట్టూ కాంతి వలయంతో, మరికొద్ది మంది అభ్యాసులతో ఉన్నట్లు చూసాను. అది కలకాదని భావించి, నేను వారి ముందు మోకరిల్లాను. దానితో ఆ ఆదివారం నేను నిద్రలేచాను.

31.01.1979, 1.02.1979 మరియు 2.02.1979 - అవి బసంత్ పంచమి ఉత్సవ రోజులు. అది అసాధారణమైన సూక్ష్మత్వం (Subtle) కలిగి ఉండి, అపరిమితమైన తల్లీనంతో (Absorption) మాస్టర్ అధీనంలో ఉన్నట్లుగా అనిపించింది. నాకు అప్పుడు చెప్పబడింది - "నీ స్థితి చాలా బాగున్నది, అందుకు మాస్టర్‌కు ధన్యవాదాలు. నేను అక్కడికి స్వయంగా వచ్చి మాస్టర్‌కు ప్రసాదం నివేదించాలని, నిన్ను, సోదరిని ఆశీర్వదించాలని అనుకున్నాను. నీ స్థితికి, 'గొప్ప సూక్ష్మత్వం' (Greater subtleness) అను మాటల్లో చెప్పాల్సి ఉంది; 'సూక్ష్మత్వం' (Subtle) అను మాట సరైనది కాదు అని నేను చెప్పగలను. ఎందుకంటే, ఆ స్థితి ఇంకా సరళంగా ఉంది. దానికి బదులుగా 'సూక్ష్మ గ్రాహ్యం' (Subtle absorption) అని చెప్తే బాగుంటుందనుకుంటాను. ఎందుకంటే, నీ మానసం (మైండ్) ఎటువంటి ప్రయత్నం లేకుండానే దానికదే తన్మయమైపోయి ఉంది. "అభ్యాసులు ఈ బసంత్ ఉత్సవంలో గణనీయమైన మార్పును అనుభూతి చెందారు" అని నీవు వ్రాశావు. **ప్రిసెప్టర్లు కనుక అభ్యాసులపట్ల ప్రేమ కలిగి ఉండి, మాస్టర్ యొక్క కృపలో తమకు తాముగా లీనమై ఉన్నట్లయితే, అభ్యాసులు తమ త్వరిత పురోగమనంతోపాటు మంచి అనుభూతులు పొందగలుగునట్లుగా వారు చేయగలరు. నీకు కలగా చెప్పిన సందర్భాన్ని పురస్కరించుకొని మాస్టర్ ఉనికి, నీలోను, నీ సమీపంలోను ఉన్నదని సూచిస్తున్నట్లుగా చెప్పాలి. 'కొంత మంచి పని ఇక్కడ జరుగుతోంది' అని వినబడిన మాటలు వాస్తవంగా వారి మాటలేకాని, అది కల కాదు."**

ఒక సందర్భంలో నేను ఒక నిమిషంపాటు కోపం చెందాను. నేను ఒకవేళ సంస్కారాలను కుదించుతున్నానేమోనని అనుకుని కొంతసేపు నిరీక్షించాను. అపుడు సంస్కారాలు బహుదూరంగా ఉన్నట్లుగాను, అవి నన్ను తాకటంలేదని తెలుసుకున్నాను. అపుడు, "మాస్టర్ మనకు, సంస్కారాలకు మధ్య ఉన్నారు" అని నాకు చెప్పటం జరిగింది.

ఒక ప్రత్యేక సందర్భంలో – "నీవు మృత్యువుకు భయపడటంలేదని తెలిసి సంతోషించాను. జీవితానంతరం మనం మృత్యువును ఎలా వినియోగించుకుంటామో నీవు ఎరుగవు. **మనం జీవితం యొక్క అసలైన దృక్పథానికి చేరినపుడు మృత్యువు జీవనమవుతుంది"** అని మాస్టర్ నాకు వ్రాసారు.

నా ఉత్తరానికి సమాధానంలో ఏమి చెప్పబడింది అంటే – ఒక అభ్యాసీకి సిట్టింగ్ ఇస్తున్నపుడు 'కోల్పోవటం' అనేది నీవు నీ స్థితిలో సాయుజ్యత కలిగి ఉన్నట్లుగా తెలుపుతుంది. **బ్రహ్మాండ మండలం మరియు పరబ్రహ్మాండ మండలాల స్థితులకు సంబంధించినంతవరకు, ఎవ్వరైనాగాని వాటి చుట్టూ పొరలు కల్పించ వచ్చు. అలాగే తన చర్యలతో ఇంకా స్థూలత్వాన్ని పెంచవచ్చు. కాని అక్కడ లయావస్థ ఉన్నట్లయితే, అది తనంతటతానే ఆ పొరలను తొలగించి, స్థూలత్వాన్ని కూడా మాఫీ చేస్తుంది. ఆ విధంగా ఆ స్థితి యొక్క విశిష్టత నిలపబడుతుంది. ఇందుచేతనే నేను లయావస్థకు ప్రాధ్యాన్యత నిస్తాను. ఇంకా మంచి విషయం ఏమిటంటే, మాస్టర్ తనలోనే నివసిస్తున్నారనీ లేదా ఆదిగురువుకు (Great Master) దారి ఇవ్వదానికని తనుకు తాను కరిగిపోతున్నట్లుగా గాని భావించటం. అప్పుడింక వ్యక్తి మరుగైపోయి, ఆ స్థానంలో ఆదిగురువు (Great Master) నెలకొని ఉంటారు"**

ఈ వైభవాలన్నీ మన మాస్టర్‌కే!

# 43. సహజమార్గంలో కొన్ని అనుభవాలు

**(1982లో ప్రచురించబడిన సావనీర్‌లో డాక్టర్ వి. పార్థసారథిగారి ఆంగ్ల వ్యాసానికి అనువాదం)**

**"ఇతర అనుభవాలన్నీ నశించిపోయిన తర్వాత అంతిమం యొక్క అనుభవం ప్రారంభమవుతుంది.** అభ్యాసీ, తనను తాను, అలాగే దైవాన్ని మరచిపోయినపుడు అంతిమం యొక్క స్థితి కలుగుతుంది. అందుచేత ఉన్నత స్థితికి చెందిన లయావస్థతో సమానత్వం సాధించాలి."

**– Voice Real Vol. II**

మనం ఆ దశకు చేరేవరకు, మనం చెప్పదగినది ఎంతోకొంత ఉంటుంది కనుక ఈ విధంగా వివరిస్తున్నాను.

నేను ఒకరోజు రాత్రి నిద్రాభంగం కలిగి ధ్యానంలో కూర్చున్నాను. అప్పుడు అకస్మాత్తుగా, ఊపిరిసలపని నిశ్చలస్థితి కలిగి, బాగా చెమటలు కమ్మాయి. ఒక్క క్షణంపాటు, నేను మరణిస్తున్నాను అనిపించింది. కాని అలా కాదు, **ఆ విధంగా ముచ్చెమటలు పోయటమనేది మాస్టర్ యొక్క ఉనికిని తెలియజేస్తుంది. సోదరి కస్తూరి నాకు ఈ విధంగా చెప్పారు: "నీవు ఉన్న స్థితికి అది సిద్ధపడటం వంటిది. ఇప్పుడు ఉన్న స్థితి నీవు లేనటువంటిది. మాస్టర్ అక్కడ ఉన్నారు. అభ్యాసులు ఇటువంటి దానితో బాగా లాభిస్తారు."**

బసంత పంచమి రోజున, నేను మాస్టర్‌కు, ఆదిగురువుకు (Great Master) సమీపంగా ఉన్నట్లు అనుభూతి చెంది, వారి ప్రత్యక్షతకు మరియు కృప కొరకు ప్రార్థించాను. దాదాపు వెంటనే చుట్టూరా కాంతి ప్రసరించటం చూసి నేను ఆశ్చర్యానికి గురయ్యాను. అప్పుడు **నిర్మలీకరణ సులభతరంగాను, మాస్టర్‌లో మునిగి ఉండటం బాగున్నట్లనిపించింది. చాలామంది అభ్యాసులు కూడా దీనిని గుర్తించారు.**

**ఒకరోజు ధ్యాన సమయంలో, లోనికి సుతిమెత్తగా ఏదో నింపబడినట్లుగా గ్రహించాను.** తర్వాత అది నా శరీరం వెలుపలికి కూడా వ్యాపించటం నాకు ఆశ్చర్యం కలిగించింది. దానికి **సిస్టర్ కస్తూరిగారు ఇలా చెప్పారు – "అది దివ్యత్వం యొక్క ప్రసారం (Radiation of the Divine). దివ్యత్వానికి చెందిన అణువులు లోనికి నింపబడినప్పుడు, అవి బయటకు కూడా ప్రవహించి చుట్టూరా వ్యాపిస్తాయి. అభ్యాసీ, పనిచేయటానికి యోగ్యుడిగా గుర్తించదగిన స్థితి ఇదే (Permission to work).**" సహజంగానే నాలో ఉత్పన్నమైన ప్రశ్న– "నేను ఈ పరిపక్వత చెందటానికి ఇంత సమయం తీసుకున్నానా?–అనగా 1964 నుంచి 1980 వరకు" అని. దానికి సమాధానంగా ఇలా చెప్పబడింది: "శక్తిని సంగ్రహించుకోవటానికి సంబంధించినంతవరకు, **లయావస్థ సమయం నుండి కాలం లెక్కించాలి కాని పని చేయటానికి అనుమతించ బడిన సమయం (Permission to work) నుండి కాదు.** అతడి శక్తి విలీనం కావాలంటే, సదరు వ్యక్తి 'ఆతని'లో విలీనమైపోతేనే తప్ప మరొక రకంగా కాదు." అదే సందర్భంలో నాకు ఇలా చెప్పబడింది: "ఒక జీవించి ఉన్న వ్యక్తి యొక్క ఆత్మ కాని లేదా విగతజీవుడైన వాని ఆత్మ కాని, లయావస్థ దశకు లేదా స్థానానికి చేరుకోనంతవరకు విముక్తి పొందదు. అప్పుడు మాత్రమే పొందగలిగిన విముక్తి, జీవించి ఉన్న వానిది లేదా విగతజీవుడైన వాని ఆత్మగాని విముక్తి పొందలేదు. కనుక విగతజీవుడైన వాని ఆత్మ కొరకు మనం దీనికోసమే ప్రార్థించాలి."

**విజయవాడ సెంటర్‌కు సంబంధించి సోదరి ఇలా చెప్పారు: "మాస్టర్ యొక్క విరాట్ స్థితి ఇక్కడి వాతావరణంలో ఆవరించి ఉంది. శ్రీకృష్ణ పరమాత్ముని విరాట్ స్థితి భిన్నమైనది. అర్జునునికి తన విరాట్ స్వరూపం చూపించటం కోసం దానిని అతడు ప్రయోగించాడు. అర్జునుడు కేవలం దానిని తిలకించాడుకాని దానిని ఆనందించలేకపోయాడు. అయితే మాస్టర్ యొక్క విరాట్ స్థితి ఏదైతే ఇక్కడ ఆవరించి ఉన్నదో అది దానికి భిన్నమైనది. మనం దానిని చూడటం మాత్రమేకాక చూసి ఆనందించి దానితో లబ్ధిపొందుతాం. అభ్యాసీ అయినవారు, కానివారు, ఈ వాతావరణాన్ని శ్వాస చేసినవారు, దాని ప్రయోజనం పొందుతారు.**

15.05.1980వ తేదీన, నా ఎదుట నేను అత్యంత సూక్ష్మత్వం అనుభూతి చెందాను. ఆ స్థితిలో ఉండటం చాలా హాయిగా అనిపించింది. నేను దానికి చాలా దగ్గరగా ఉన్నాను. సిస్టర్‌గారు ఇలా చెప్పారు: "ఇది ఎలా ఉన్నదంటే, అన్ని విషయాలు నియంత్రించబడినట్లుగా ఉన్నదని నేను భావిస్తున్నాను. ప్రస్తుత స్థితిలో ఇంకా పరిపూర్ణత్వం (Absolute or Real) సిద్ధించలేదు. కాని ఇది నీ స్వంత స్థితి యొక్క ప్రతిబింబం, దానిని నీవు నీ సమక్షంలో అనుభూతి చెందుతున్నావు. ఎప్పుడైతే అహం (సెల్ఫ్) పవిత్రత చెందుతుందో, అప్పుడు అది దేహం కంటే చాలా తేలికైనదిగా అవుతుంది. ఆ విధంగా మన స్వంత స్థితిని, మన శరీరం వెలుపల చూస్తూ, ఆ పరిపూర్ణత్వం (Absolute) మన ఎదుట ఉన్నట్లుగా అనుభూతి చెందుతాము. ఈ విధంగా ఎందుకంటే, ఈ (సెల్ఫ్) అహం 'అతని' ప్రతిబింబం కావటంచేత మనం ఆ విధంగా అనుభూతి చెందుతాము. నీ యొక్క ఈ స్థితిని తెలుసుకుని నేను సంతోషిస్తున్నాను. మీ ఇద్దరికీ తమ కృపను అనుగ్రహిస్తున్న పూజ్య మాస్టర్‌కు నేను కృతజ్ఞురాలను.

**1980 జూలైలో, నేను ధ్యానం ప్రారంభించక ముందే అది ప్రారంభమైంది. నేను ఆపిన తర్వాత కూడా అది కొనసాగింది. అది ఎంతగానంటే, నా మనస్సు కొంతసేపు ఎక్కడో విహరించినప్పటికీ అది మాత్రం నిరంతరాయంగా కొనసాగింది.** నాకు ప్రాపంచిక సమస్యలు ఉన్నప్పటికీ, నేను ఆంతరికంగా చాలా సంతోషంగా ఉన్నాను. **దానిని పురస్కరించుకుని సిస్టర్ నాకు ఇలా వ్రాసారు:** "నీవు వ్రాసిన స్థితులు చాలా బాగున్నాయి. అవి నాకు నచ్చి నీ ఉత్తరాన్ని రెండు మూడుసార్లు చదివాను. ఆ తర్వాత నీకు, సోదరికి ఇంకా మంచి పురోగతిని కల్పించమని బాబూజీని ప్రార్థించాను. **దీనినిబట్టి నీ 'మానసం', 'ధ్యానంలో లయంకావటం' ప్రారంభమైనదని అర్థమవుతుంది. దాని ఫలితమే ఆంతరిక ఆనందం, ఎందుకంటే, 'ధ్యానంలో లయ' అనేది 'మానసం' యొక్క సహజస్థితి. ఒక యోగి అనునతడు ధ్యానం చేయడు, కాని దేనిలోనైతే అతని 'మానసం', 'లయ'లో నిలిచి ఉంటుందో దానిలో అతడు ఆనందానుభూతి చెందుతాడు. ప్రతి అభ్యాసీని ఒక యోగిగా మార్చటమే పూజ్య మాస్టర్ యొక్క ప్రయత్నం. నీవు పూజ్య మాస్టర్‌తో సహకరించినందుకు నేను ఎంతగానో సంతోషిస్తున్నాను. అది నీకు మంచి ఫలితాన్ని ఇస్తుంది."**

"ఒక అభ్యాసీ మద్యం సేవించటం మానివేశాడని నీవు వ్రాసావు. మన ప్రిసెప్టర్లం కనుక సక్రమంగా హృదయ పూర్వకంగా పని చేసినట్లయితే, వారి అభివృద్ధి కొరకు మాస్టర్ (బాబూజీ) చేసే అద్భుతాలు ఎన్నింటినో అభ్యాసులు చూడగలరని నేను (కస్తూరిగారు) చెప్పగలను. మాస్టర్‌కు (బాబూజీ) మనం కృతజ్ఞతను ఎలా తెలపగలం! పూజ్య మాస్టర్ మనతో ఉండి, మనకు మార్గ నిర్దేశనం చేస్తున్నారని చెప్పటానికి ఇదొక దృష్టాంతం."

**నాకు ఏమీ లేకపోవటమనే (నెగేషన్) అనుభూతి కలిగింది. దానిని సిస్టర్ కస్తూరిగారు ఇలా వివరించారు: "నీవు నెగేషన్ యొక్క అనుభూతి చెందినందుకు నాకు ఆనందం కలిగింది. ఈ స్థితి, నీవు నీ 'అహం' ప్రతికూలమయ్యేటంతగా, లోతుగా చొచ్చుకుపోయినట్లు తెలియజేస్తుంది. ఈ స్థితికి సంబంధించి, మాస్టర్ వ్రాసిన దానినిబట్టి అది మరేదో అయి ఉంటుందని, అసలు స్థితి ఇంకా చాలా దూరంలో ఉందని తెలుస్తోంది. అయితే ఎప్పుడైతే, 'వారు' నీకు ఈ స్థితిని అనుగ్రహించటం జరిగిందో, అప్పుడు 'వారు' ఇంకొక స్థితిని కూడా అనుగ్రహిస్తారు, అందుకు నేను ప్రార్థిస్తున్నాను. నీ అనుభూతి గురించి చెప్పాలంటే, అభ్యాసులను ఆచరణాత్మకంగా అనుభూతి చెందగలుగునట్లు చేయటం నిజంగా గర్వించదగినది. మనం ప్రిసెప్టర్లం కనుక అభ్యాసీ కొరకు ఏదైనా చేయదలిస్తే, అప్పుడు అతడు బాగా మునిగి ఉన్న అనుభూతిలో ఉన్నప్పుడు దానిని నింపవచ్చు (transmit) అని మాస్టర్ నాకు ఒకసారి వ్రాసారు. 'వారు' ఇంకా ఏమి వ్రాసారు అంటే, సిట్టింగ్ ఇస్తున్నా ప్రిసెప్టర్ కనుక 'వారి' స్థితిలో పూర్తిగా లీనమై ఉన్నట్లయితే, అది అభ్యాసీకి ఇంకా లాభదాయకంగా ఉంటుంది అన్నారు. ఎందుకంటే, ప్రిసెప్టర్‌లో లయావస్థ ఉన్నట్లయితే, దానితో అభ్యాసీ ప్రయోజనం పొందగలడు."**

9.02.1981న, శరీరం యొక్క ప్రతి రంధ్రం కూడా మాస్టర్ కొరకు నిరీక్షిస్తున్నట్లుగా అనుభూతి కలిగింది. దానికి సోదరి చెప్పిన విషయం – "శరీరం యొక్క ప్రతి రంధ్రం కూడా కన్నుగా అయినప్పుడు, **మనం దైవం యొక్క 'దర్శనానికి' సిద్ధంగా ఉంటాము. ఎప్పుడైతే** మన స్వంత ఉనికి **యావత్తు కళ్ళుగా అయిపోయినపుడు** మనం 'వారి'ని చూడగలగమని చెప్పవచ్చు."

ఏదో సున్నితమైనది తనలోనికి నన్ను సున్నితంగా లాగుతూ ఉంటే నేను అందులోకి జారిపోతున్నాను. ఆ తర్వాత అదే శక్తి, నన్ను సున్నితంగా మళ్ళీ లాగుతూ ఉండగా నేను అలాగే జారుకుంటున్నాను, ఇలా జరుగుతూ పోయింది. దానిని సోదరి ఇలా చెప్పారు: "శరీరం యొక్క ప్రతి రంధ్రం పవిత్రతోను, తేలికదనంతోను మరియు దివ్యకాంతితోను నింపబడినట్లుగా అది సూచిస్తుంది. ఈ స్థితిలో మునిగి ఉన్న తర్వాత కనుక ప్రిసెప్టర్ ట్రాన్స్‌మిషన్ ఇచ్చినట్లయితే, అభ్యాసీ కూడా కొంతమేరకు లాభం పొందుతాడు."

**కొన్ని సందర్భాలలో, నేను ఉదయం పడకమీద నుంచి లేచినపుడు, నాకు తెలియకుండానే ధ్యానం ప్రారంభమై కొనసాగుతన్నట్లుగా నేను అనుభూతి చెందాను. "ఇది, మాస్టర్ నిన్ను పూర్తిగా ఆక్రమించినట్లుగా సూచిస్తుంది" అని సిస్టర్ కస్తూరిగారు చెప్పారు.**

**31.03.1981న నా నెలసరి రిపోర్టుల మీద మాస్టర్ చేసిన వ్యాఖ్య:** "ప్రతి దాని నుంచి కాంతి ప్రసరిస్తూపోతుంది. నీవు సాగిపోతూ ఉన్న ప్రాంతపు అనుభూతుల్లో ఇది ఒకటి". దాని అర్థం ఏమిటో నాకు అంతుబట్టలేదు. అప్పుడు సోదరి ఇచ్చిన వివరణ: "ఇక్కడ కాంతి అనునది మామూలు ప్రకాశం కాకుండా అది 'వారి' ప్రతిబింబం కాగా దానిలో నీవు ఉన్నావు. ఇది దైవానికి సన్నిహితం (సామీప్యం)గా ఉందని చెప్పటానికి నిదర్శనం. ఒకానొక రోజున నీవు పూర్తిగా 'వారి' నిశ్శబ్దంలో మునిగి ఉన్నట్లుగా తెలుసుకోగలుగుతావు అని చెప్పటానికి నాకు సంతోషంగా ఉంది."

ఆమె ఇంకా ఇలా చెప్పారు: "అభ్యాసీ స్వయంగా మాస్టర్‌లో మునిగి ఉండటం ద్వారా ఆ రీజియన్ లేదా కేంద్రంతో తన చొరవ కల్పించుకుంటాడు. ప్రతి రీజియన్ లేదా కేంద్రం అదే విధంగా ఒక కేంద్ర స్థానం కలిగి ఉంటుంది. దివ్యత్వం, దివ్య మాస్టర్‌లో ఒక కేంద్ర బిందువును కలిగి ఉంటుంది. కనుక నీవు మాస్టర్‌లోనే మునిగి ఉన్నట్లయితే, నీవు అప్రయత్నంగానే ఆ పరిపూర్ణ దివ్యత్వంలోనికి వ్యాపిస్తావు. ఎప్పుడైతే మనం లోన బయట కూడా మాస్టర్‌కు సామీప్యత చెంది ఉన్నట్లుగా అనుభూతి చెందుతామో, అప్పుడు తదుపరి మెట్టుకు సాగి, 'వారు' ఎక్కడ ఉంటే మనం అక్కడ ఉన్నట్లుగా అనుభూతి చెందుతాము. ఇటువంటి అనుభూతి వృద్ధి చెందుతూ ఉండగా, దాని తరువాత అంటె దానంతట అదే – మాస్టర్ దర్శనార్థం, 'అతడు' ఎలా ఉంటాడు అని గ్రహించటానికి వీలు కలుగుతుంది. మరి మనం 'అతడి'ని ఎప్పుడు చూస్తాం? 'అతడి'ని ఎప్పుడు సాక్షాత్కరింప చేసుకుంటాం? ఇటువంటి తపన ఆంతరికంలో అంతటా చెలాయిస్తూ ఉంటుంది. ఆ తర్వాత, 'అతడి' స్వరూపం లోన బయట కూడా దర్శనమవుతుంది. ఇదే సారూప్యత దశ. మాస్టర్ నీకు ఈ దశను త్వరలోనే అనుగ్రహిస్తారని, మాస్టర్‌ను నీలో త్వరలోనే దర్శించగలుగుతావని చెప్పటానికి నేను సంతోషిస్తున్నాను."

మాస్టర్ ఎంత దయాపూర్ణులో చెప్పటానికి, సహజమార్గంలో ఎటువంటి మార్పులు చోటుచేసుకుంటాయో చెప్పటానికి ఈ అనుభవాలు నివేదించటం జరిగింది. అయితే ఇవి ఇంతవరకే కాదు. ఇంకా అనేకానేకం ఉండి ఉంటాయి. మాస్టర్‌కు సహకరించటం ద్వారాను, 'వారి' కృపకు పాత్రులు కాగలిగినందుకు, మన పూజ్య మాస్టర్‌పట్ల కృతజ్ఞత తెలుపుకుందాం.

# 44. సహజమార్గంలో అనుభవాలు

## (1977లో ప్రచురించబడిన సావనీర్‌లో డాక్టర్ వి. పార్థసారథిగారి ఆంగ్ల వ్యాసానికి అనువాదం)

'అనంత యాత్ర'కు సంబంధించిన సెయింట్ కస్తూరిగారి అనుభవాలు అద్భుతమైనవి. వాటికి సరితూగేవి మరేమీ లేవు. ఎవ్వరి స్వంత అనుభవాల గురించి ఏమైనా చెప్పాల్సివస్తే కనుక అతిగా అనిపిస్తుంది. ఎందుకంటే, అవి పవిత్రత, గ్రహింపు, ప్రతిస్పందన, మాస్టర్‌పట్ల ప్రేమ, మాస్టర్ కృప మొదలైన వాటి మీద ఆధారపడి ఉంటాయి. అది అలా ఉండగా, పూజ్య మాస్టర్ మరియు పూజ్య సిస్టర్‌గార్ల మార్గదర్శకత్వానికి మరియు ఆశీస్సులకు ప్రతిగా విధేయతతో నా కృతజ్ఞత వెల్లడించటం కోసం ఈ కొన్ని పంక్తులు వ్రాయబడుతూ ఉన్నాయి.

వ్యక్తిత్వంలోను, స్వభావంలోను, ఇతరులపట్ల ప్రవర్తనలోను, ఆహారం మరియు అలవాట్ల నియంత్రణ వంటి వాటిలో మార్పులు నివారించబడ్డాయి. ఎందుకంటే, దారితప్పినవారిని, సన్మార్గంలో ఉంచడానికి, అదే విధంగా మానవునిలోని మృగతత్వాన్ని తొలగించి యధాస్థితికి మన సహకారంతో అంచెలంచెలుగా తీసుకురాడటానికి ట్రాన్స్‌మిషన్ మనందరినీ ఏకతాటిపై నిలుపుతుంది. అయితే ఎప్పుడైతే అభ్యాసీ తన హృదయాన్ని తెరచి ఉంచడో, మాస్టర్‌తో సహకరించడో, 'వారి' కృపకు అర్హతపొందే అవకాశాన్ని తనంతట తాను జారవిడుచుకుంటాడో, అప్పుడు అతని వ్యక్తిత్వంలో మార్పు కలగకపోవచ్చు. దీనిని "పంది ముందు ముత్యాలు విరజిమ్మినట్లు"గా (మూర్ఖులను రంజింప చేయ సాధ్యం కాదు) ఉంటుందని ఎవ్వరైనా చెప్పగలరు. అతని దృష్టి అంతా రంగులమయంగా ఉండి భ్రమలకు లోనవుతాడు. ఇది ఏమైనా మనకు సంబంధం లేనిది. సర్వసాక్షి మాస్టర్‌కు బాగా తెలిసి ఉంటుంది.

దీనికి పోల్చదగినదే అయిన ఒక విషయం మాస్టర్ ఎప్పుడో చెప్పినది ఉదహరిస్తాను. మిషన్‌లో దాదాపు డజను రాళ్ళు ఉండేవి. అనగా అటువంటి అభ్యాసులు ఉన్నారు. వారిలో అత్యంత స్థూలత్వం పాతకుపోయి దేనినీ గ్రహించగలిగేవారు కాదు. అటువంటి వారిలో ఒక్కరి విషయంలో, మాస్టర్ చాలా సహనంతో 2,3 సందర్భాలలో వానిపైన శ్రద్ధపెట్టినప్పటికీ మార్పు కలగలేదు. అప్పుడు మాస్టర్ అతడిని సహజమార్గం విడిచిపెట్టిపొమ్మన్నారు. ఆ అభ్యాసీ చాలా మొండివాడు కావటంతో, ఇటువంటి పరిస్థితుల్లో మాస్టర్ తప్ప మరో దిక్కులేదను ఒక మంచి నిర్ణయానికి వచ్చాడు. అంతేకాని అతడు గుండె నిబ్బరం కోల్పోలేదు. అతని **క్రమబద్ధత, సహనం, విశ్వాసం, భక్తి, సిట్టింగ్స్‌కు సక్రమంగా హాజరుకావటం, నిరాడంబరత** వంటివి మాత్రమే చాలావరకు పెంపొందాయి. రెండు, మూడు సంవత్సారాల తర్వాత, మాస్టర్ మద్రాసులో ఉండగా అతడిని పిలిపించి, అతనిలో కొంచెం మార్పు వచ్చినట్లుగాను, కొద్దిగా ప్రాణాహుతిని గ్రహించగలుగుతున్నట్లుగాను తెలియజేశారు. కనుక **పట్టుదల, నిగ్రహం, మాస్టర్‌పట్ల ప్రేమ ఇవన్నీ ఉన్నట్లయితే "శిలలు కూడా కరుగుతాయి"** అని అ సందర్భం తెలుపుతుంది.

నేను మాస్టర్‌కు సేవ చేయటానికి అనుమతించబడినప్పుడు, అది నాకు క్రొత్త కావటంచేత, ఏదైనా నిర్దేశిత విధానంకాని, మార్గదర్శకత్వంకాని లేకుండా అది ఎలా చేయాలా అని ఆలోచనలోపడ్డాను. దానిని

నేను తక్కువ స్థాయిలో నిర్వహించవలసి వస్తుందేమోనని భయపడి, మాస్టర్‌మీదనే భారంమోపి చేస్తే అది బాగానే జరిగింది. అది ఒక సువిశాల మహాసముద్రమై ఉండగా దాని మధ్యలో నేను ఉన్నాను. నేను మునిగిపోతానేమోనని భయపడ్డాను. అది ఒక కలయో లేక భ్రమయో నాకు తెలియదు. నీరు నన్ను తేలియాడునట్లు పైకినెట్టుతున్నందువలన, నేను మునిగిపోవటంలేదు అని మాత్రం గ్రహించగలిగాను. ఆ తర్వాత, అది మహదానందం యొక్క మహాసాగరం (Ocean of bliss) అని, మాస్టర్ దానిని నాకు అనుభూతి కలిగించ తలపెట్టారని నాకు తెలియజేయబడింది.

కొన్ని సందర్భాలలో, సత్సంగ్ నిర్వహిస్తున్న సమయంలో, నేను ఎప్పుడూ చూసి ఎరుగనటువంటి ముఖాలు నాకు కనిపించాయి. దాని అర్థం, ఉన్నత శ్రేణికి చెందిన ఆత్మలు, మాస్టర్ ఆశీస్సులు పొందటానికని ఆ విధంగా హాజరవుతూ ఉంటాయని నాకు వివరించటం జరిగింది.

ఒకటి లేదా అంతకుమించిన సందర్భాలలో, నా తర్వాత మన ప్రార్థన మళ్ళీ రెండుసార్లు చదవబడినట్లుగా నాకు వినిపించింది. మన మాస్టర్‌చేత శక్తి పూరించబడిన అటువంటి ప్రార్థనలు, అదే ఆత్మలచేత, పవిత్ర స్థలాలకు వచ్చినపుడు పునఃస్మరించబడతాయి అని వివరించబడింది.

కొన్ని సమయాల్లో, అభ్యాసీ యొక్క స్థితిని పరిశీలన చేస్తున్నపుడు, కొన్ని అనుబంధ రూపాలు మనకు కనిపిస్తాయి. అటువంటిదే అయిన ఒక సందర్భంలో, ఒక సర్పం చుట్టచుట్టుకొని కొంతసేపు ఉన్నట్లు కనిపించింది. అభ్యాసీతో, అతడు ఏదైనా సర్పదేవతను ఆరాధించాడేమోనని అడిగినపుడు, అతడు –మెడలో సర్పం ఉన్న శివుణ్ని ఆరాధిస్తూ ఉండేవాడినని చెప్పాడు. ఇంకొక సందర్భంలో, అభ్యాసీని ప్రక్షాళన చేస్తున్నపుడు ఒక కత్తి ఉన్నట్లుగా కొంతసేపు కనిపించింది. తర్వాత దానిని గురించి విచారించగా, ఆ అభ్యాసీ విపరీతంగా అపరాధ పరిశోధనకు సంబంధించిన కథలు, చాలా ఆసక్తితో చదువుతూ ఉండేవాడు అని తెలుసుకున్నాను.

ఒకసారి, నేను ఒక అభ్యాసీకి వ్యక్తిగత సిట్టింగ్ ఇస్తున్నపుడు, నా ఛాతీలో భరింపశక్యంకాని బాధను అనుభవించాను. నేను నా జీవితంలో అప్పటివరకు అటువంటి తీవ్రమైన బాధను ఎప్పుడూ అనుభవించి ఉండలేదు. అది అభ్యాసీ యొక్క స్థూలత్వ కారణంగానని భావించటానికి సిద్ధపడ్డాను. గత్యంతరంలేక, దాని నుంచి ఉపశమనం కోసం మాస్టర్‌ను ప్రార్థించాను. అది ఒకవేళ నా శరీరానికి సంబంధించినదేమోనని భయపడ్డాను. ఒకవేళ అది నా అనర్థానికి కారణమైనది అయినప్పటికీ, అది కూడా మంచికేనని, అది మాస్టర్‌కు సేవ చేస్తున్నపుడు గదా అని సరిపెట్టుకున్నాను. ఆ సమయంలో, ఆ బాధ భరించలేనంతగా ఉండేసరికి నా కళ్ళు తెరిచాను. అప్పుడు తక్షణమే ఆ బాధ మాయమైపోయింది. బాధ నుంచి ఉపశమనం కలిగిన తర్వాత మళ్ళీ నేను ప్రాణాహుతి నిచ్చాను, బాధ క్రమంగా హరించిపోయింది. అప్పుడు నేను ఆ బాధ నా శరీర దారుఢ్యానికి చెందినది కాకుండా, ఆ అభ్యాసీ మూలంగానే అని నిర్ధారించుకున్నాను. అప్పుడు నేను మాస్టర్‌ను ప్రార్థించి, అభ్యాసీని ప్రక్షాళన చేయటం ప్రారంభించాను. ఆ బాధ తగ్గినప్పటికీ, నేను అలసిపోయిన కారణంగా దానిని నిలిపివేశాను. తర్వాత అభ్యాసీని సంప్రదించగా, మిషన్‌లో చేరిన తర్వాత ఇన్ని సంవత్సరాలుగా అతడు ఇంత ఆనందం ఎప్పుడూ పొంది ఉండలేదని అతడు చెప్పాడు.

ఈ సంఘటన జరిగిన రెండు నెలల తర్వాత, ఒక ఎగజిమ్ముతున్న ఒత్తిడి నా నుంచి వెలువడుతూ మరొక అభ్యాసీలోకి ప్రవేశించి, 'అగ్ని' స్థానంలో నిలిచింది. ప్రక్షాళన బాగా సాగిపోతూ ఉండగా, ఆఖరి దశలో పెనుభారం పూర్తిగా దిగిపోయినట్లుగా అయ్యింది. ఆ అభ్యాసీని ప్రశ్నించినపుడు, అతడు ఇటువంటి అత్యంత తేలికదనం, ప్రశాంతత అంతకుముందు ఎప్పుడూ అనుభవించలేదని చెప్పాడు. దానితోపాటు, ఒక పెద్ద భారం కూడా అతని నుండి తొలగిపోయినట్లు చెప్పాడు. ఈ రెండు సంఘటనల్లోనూ, ఆ ఒత్తిడి చాలా తీవ్రంగా ఉండి, ఆ భారాన్ని తొలగించగలిగింది.

ఈ సెంటర్‌లో కొంతమంది సభ్యులు, ఒక బాబా యొక్క అనుయాయులు ఉండేవారు. వారు అతడిని విడిచిపోతారని తెలుసుకొని అతనిచేత శపించబడినట్లుగా నాకు చెప్పారు. వారిలో ఒకరికి నేను సిట్టింగ్ ఇస్తూన్నప్పుడు, అది ముగిసిన తర్వాత, బాబాతో అతనికి సంబంధించిన అనేక సంఘటనలు అతని దృష్టికి వచ్చినట్లు, మాస్టర్ వాటి అవశేషాలన్నింటినీ తొలగించివేసినట్లు, అవి అన్నీ కూడా అంచెలంచెలుగా పూర్తిగా తొలగిపోయినట్లు చెప్పాడు.

కొన్ని సందర్భాలలో, సన్నని ఇసుకరేణువులు వా తల వెనుక, రెండు నిమిషాలపాటు నిర్విరామంగా చిమ్మబడినట్లు నాకు అనుభవమయ్యింది. అది, భగవంతుని కృప తరలిరావటమని తర్వాత తెలుసుకున్నాను. ఈ విధంగా జరిగిన తర్వాత అటువంటివారిలో అంతకుపూర్వం కంటె ఎక్కువ బలం అనుభవానికి వస్తుంది.

ఒక ఆదివారం సత్సంగ్‌లో, ఒక పెద్ద మంట లేదా పెద్ద వెలుగు, వేడిలేనిది, హాలు అంతటా మిరుమిట్లుగొల్పుతున్నటు వంటిది కనిపించింది. దాని అంచుల్లో అక్కడక్కడ పసుపు రంగు వంటిది కనిపించింది. దాని అర్థం ఈ విధంగా వివరించబడింది: "ఎవ్వరైనా గాని, ఎప్పుడైనా మంటను చూసినట్లయితే, అది అతనికి దైవంచేత అనుగ్రహించబడిన వైభవానికి సంకేతం. అనగా ఆ మంట (లేదా వెలుగు) ముందున్న ఉన్నత మెట్లుకు చెందిన మార్గాన్ని నీకు, ఇతరులకూ ఎప్పుడూ ప్రకాశవంతంగా చేస్తుంది. అది పూజ్య మాస్టర్‌కు ఆంతరికంగా ఉన్న సామీప్యతకు చెందినదిగా ఉంటుంది."

నాకు తెలియకుండానే మాస్టర్ యొక్క జ్ఞాపకం నిరవధికంగా ఉన్నట్లు అనిపించింది. "పూజ్య మాస్టర్‌తో నీ ఆంతరిక సంబంధం ఏర్పడింది అనడానికి ఇది నిదర్శనం" అని తెలియచేయబడింది.

మరొక సందర్భంలో, శరీరమంతటా నాడి శబ్దం అనుభవమైంది. "దివ్య సంబంధం ఏర్పడినది అనటానికి ఇది సంకేతం, అయితే ఇది దివ్య సంబంధం యొక్క శాశ్వత స్థితికాదు. ఇదే శాశ్వతంగా నిలిచినపుడు, ఆ ప్రకంపనాలు ఉండవు" అని దీనిని వివరించబడింది.

ధ్యానం లోతుగా ఉండి, ఒకానొక దశలో అది ఆనందానికి గాని, విచారానికిగాని స్పందించనట్లుగా అనుభూతి చెందాను. దానికి అర్థంగా ఇది చెప్పబడింది– "ఇటీవల నీవు సూక్ష్మస్థితుల అనుభూతి చెందుతున్నావు. ఎవ్వరైనా ఆంతరికంలో తీవ్రమైన ఆధ్యాత్మిక స్థితిగుండా దాటినపుడు, అలాగే ఎవ్వరికైనా జ్ఞానేంద్రియాలు ఆంతరికంగా జీవించ నారంభమవుతుందో అపుడు సూక్ష్మత్వం ఇంకా ఇంకా వృద్ధి చెందుతుంది. మాస్టర్ కటాక్షంతో మనం ఆ సూక్ష్మత్వం యొక్క హద్దుదాటిపోగా దివ్య స్థితి యొక్క నూతన శకం ఆవిష్కరించబడే ఒకానొక సందర్భం వస్తుంది. అప్పుడు మనం విరాట్‌గా కావటం ప్రారంభమవుతుంది.

"నీవు ప్రేమ మరియు సత్యత్వ మార్గాన్ని అనుసరిస్తావు కాని, నీ మనస్సును పరిపరి విధాలుగా ఆలోచింపనీయవు." మాస్టర్ నాకు చెప్పిన ఒక కథ జ్ఞాపకం ఉంది. అది – "పాండవుల అరణ్యవాస ఆఖరి దశలో వారు హిమాలయాలకు వెళ్ళినపుడు, ఒక రోజున యుధిష్టరునితో (ధర్మరాజు) ద్రౌపది –"భగవంతునితో సృష్టించబడిన ఈ పర్వతాలు, సరస్సులు, వృక్షాలు కలిగిన ప్రకృతి ఎంతో రమణీయంగా ఉంది" అని చెప్పింది. అప్పుడు యుధిష్టరుడు ఇలా చెప్పాడు: "ఈ సృష్టికి కారణమైన 'అతని'కి మనం ధన్యవాదాలర్పించాలి. మనం భగవంతుడినే ప్రేమించాలి. ఎందుకంటే, ప్రేమింపబడటానికి 'ఆతడు' మాత్రమే అర్హుడు. అందుచేత, **'ఆతడి'ని పొందటానికి మాత్రమే మనం తపన కలిగి ఉండాలి. మనం భగవంతుడిని భగవంతుడిగానే ప్రేమించాలిగాని 'ఆతడు' సృష్టించనవాటిని కాదు."**

అప్పటికే ధ్యానం కొనసాగుతూనే ఉండగా అప్పుడు వింతైన వస్తువు ఏదో నన్ను అలుముకున్నట్లు అనిపించింది. దాని అర్థం నాకు ఈ విధంగా చెప్పబడింది: "ఇదొక మంచి సంకేతం. అనగా నీ **ఆంతరికం, ఆధ్యాత్మిక తల్లి– అనగా మాస్టర్ అధీనంలోకి తీసుకోబడింది. కనుక ఎటువంటి దుష్పరిణామాలు నీ దరిచేరవు. దాని మూలంగా అభ్యాసులు కూడా మంచిగా అనుభూతి చెందుతారు."**

**"ఇప్పుడు ఆంతరికంగా నీవు లీనం కావటం (absorbancy) మరియు సూక్ష్మ స్థాయి (subtler level) ప్రారంభమయ్యాయి. స్వభావాలన్నీ వెలుపలకంటే ఆంతరికంగానే కరిగిపోతున్నాయి. దీని తర్వాత ఒక ఉన్నత స్థితి యొక్క ఆగమనాన్ని ఇది సంకేతపరుస్తుంది."** ఒక విశేషమైన ప్రశాంతత నెలకొని ఉంది. **దాని వివరణ ఈ విధంగా చెప్పబడింది: "ఇది ప్రశాంతత కాదు. ఇది ఒక సమతుల్యస్థితి అయి ఉండి, దివ్య మాస్టర్‌లో విలీనం కావటం వృద్ధి చెందటం వంటిది. ఇది అభ్యాసీకి చాలా మంచిదవుతుంది."**

**ఒక విధంగా చెప్పాలంటే, ఇటీవల ఇదివరకు మాదిరిగా కాకుండా, మాస్టర్ షాజహాన్‌పూర్‌లో ఉన్నట్లుగాను, అక్కడికి బహుదూరంగా నేను విజయవాడలో ఉన్నట్లుగాను నాకు అనిపించటం లేదు. నేను వారిని చూసి చాలా కాలమయ్యింది కూడా. అయినప్పటికీ, వారు నాకు సమీపంలో ఉన్నట్లుగాను, నేను వారిని ఈరోజు ఉదయంగాని, నిన్నగాని చూసినట్లుగాను అనిపించసాగింది. దానికి వివరణ: "నీవు మాస్టర్‌కు దూరంగా లేనట్లు భావిస్తున్నందుకు సంతోషిస్తున్నాను. దీనినిబట్టి స్థలం, కాలం గురించిన జ్ఞానం కలిగినదైనటువంటి ఆంతరిక సరిహద్దు తొలగించబడినట్లుగా తెలుపుతుంది. ఆ విధంగా ఆంతరిక బంధనాలు త్రెంపబడిన కారణంగా మనం మాస్టర్‌కు దగ్గరగా చేర్చబడతాము. అప్పుడింక బాహ్యబంధనాలు కూడా బలహీనపడసాగుతాయి.** మాస్టర్ సర్వత్రా ఉన్నారని మనం విన్నాం. మనం ఎప్పుడైతే మాస్టర్‌కు చేరువైపోయామో అప్పుడు మనం కూడా స్వయంగా అటువంటి స్థితిలో కలిసిపోవటం మూలంగా మాస్టర్ లేదా దైవం సర్వవ్యాపి అని స్పష్టపడుతుంది. ఒక దశలో, నీవు ఎవ్వరికైనా దూరంగా ఉన్న పట్టణంలో నివసించేవానికి సిట్టింగ్ ఇచ్చినపుడు, నీవు కొంచెం దూరమని భావించి ఉండవచ్చు. అయితే ఎప్పుడైతే ఈ దూరానికి చెందిన సరిహద్దు రేఖ త్రెంచి వేయబడిందో, అప్పుడు నీకు, అభ్యాసీకి మధ్యగల దూరాన్ని నీవింకా పట్టించుకోవు. నీవు ఇంకొక మంచి విషయం కనుగొంటావు. అది ఏమిటంటే, **నీవు మాస్టర్‌ను ఎప్పుడు జ్ఞాపకం చేసుకుంటే, అప్పుడు 'వారు' నీకు సమీపంగా ఉంటారు."**

మాస్టర్ హృదయంలో నేను స్థానం కలిగి ఉన్నట్లుగాను, అక్కడ నాకు ఒక రకమైన రక్షణ ఉన్నట్లుగాను అనుభూతి చెందాను. ఆ విషయంపట్ల నాకు బాగా విశ్వాసం ఉంది. ఒకవేళ అది భ్రమయేమోనని (భ్రాంతి) భయపడ్డాను. ఈ విషయమై 'వారి'కి తెలపటానికి నా విశ్వాసం బలవంతం చేసింది. "నీ విషయమై నీవు అనుభూతి చెందుతున్నది చాలా మంచిది మరియు వాస్తవమైనది. కరిగిపోవటం ప్రారంభమైనట్లుగా అది తెలియజేస్తుంది. అయితే ఒక్క విషయం ఉంది, ఏమిటంటే **నీవు ప్రక్షాళన విధానాన్ని ఖచ్చితంగా ప్రతిరోజూ అమలుచేయాలి" అని మాస్టర్ జవాబిచ్చారు.**

ఇక్కడ ఒక అభ్యాసీకి సిట్టింగ్ ఇస్తూ ఉండగా (మొదటి అంతస్తులో), మాస్టర్ క్రింది భాగంలో, డైనింగ్ టేబుల్‌వద్ద నా పళ్ళెంలో అన్నం తింటున్నట్లుగా కనిపించింది! నా కళ్ళను నేను నమ్మలేకపోయాను, అయినప్పటికీ అదే దృశ్యం కొంతసేపు స్థిరంగా ఉంది– అది కూడా "వారు మామూలుగా నేల మీద కాళ్ళు మడిచి కూర్చుని ఉండే భంగిమలో". నాకు మాస్టర్‌పట్ల ఎంతో కృతజ్ఞత కలిగింది, కాని నేను ఏమి చేయగలను? ఆ మరుసటి రోజు నేను మాస్టర్‌కు ప్రసాదం నివేదించాను. దీనికి ఇలా చెప్పటం జరిగింది: **"అభ్యాసీ ఎప్పుడు దృష్టిపెట్టినా మాస్టర్ యొక్క సర్వప్రత్యక్షత, అత్యున్నత దశ ఆరంభమైనపుడు కలుగుతుంది. ఇది ఆ స్థానాన్ని అభ్యాసీ దాటటమో లేదా దాని పరిమితుల బంధనాన్ని త్రెంచివేయటమో జరగటాన్ని తెలియజేస్తుంది. అభ్యాసీ యొక్క పవిత్రమైన భక్తి అతని ఆంతరికంలో ఫలించినపుడు, మాస్టర్‌చేత ఈ బంధనం త్రెంచివేయబడుతుంది. అతడు దేనిలో చూసినప్పటికీ ఇది ప్రతిబింబిస్తుంది. ఎప్పుడైతే అభ్యాసీ యొక్క అంతర్నేత్రం మాస్టర్‌లో లీనమైపోతుందో, అప్పుడది బాహ్య విషయాలపైన కూడా ప్రతిఫలిస్తుంది. ఆ విధంగా ఈ సహజమైన విధానం అనగా సహజమార్గం, అత్యున్నతమైన దానిని సాక్షాత్కరింపచేసుకోవటం సంభవం కావటమే కాకుండా, కేవలం మాస్టర్‌పట్ల భక్తి విశ్వాసాలతో సాధ్యపడుతుందని స్పష్టం చేస్తుంది. బంధనాలన్నీ కూడా ఒక్కటొక్కటిగా వాటంతట అవే ప్రయత్నం లేకుండా ధ్యానం ద్వారా తెగిపోతాయి. మాస్టర్ యొక్క వైభవాన్ని తిలకించటంలో ఇదే తొలిమెట్టు."**

# 45. శ్రీ బాబూజీ మహరాజ్

**(1990లో ప్రచురించబడిన సావనీర్‌లో డాక్టర్ వి. పార్థసారథిగారి ఆంగ్ల వ్యాసానికి అనువాదం)**

మాస్టర్, తమ "వారు మహాసముద్రాన్ని కోల్పోయారు (They have lost the Ocean)" అని వ్రాసిన దానిలో సత్ప్రవర్తన (Character) గురించి చాలా ఎక్కువగా ప్రస్తావించారు. "ఆధ్యాత్మికతకు చెందిన పరిధిలో, సత్ప్రవర్తన కలిగి ఉండటం ముఖ్యస్థానం వహిస్తుంది. అది ఆధ్యాత్మికత విలువల ప్రాముఖ్యత కంటే ఏమాత్రం తీసిపోదు. మన పూజ్య లాలాజీ మహరాజ్, ఆధ్యాత్మిక ఉన్నతికి చెందిన రంగంలో సత్ప్రవర్తన యొక్క ప్రాముఖ్యతను గురించి ఎప్పుడు కూడా గట్టిగా హెచ్చరించారు. **ఒక సందర్భంలో 'వారు' (శ్రీ లాలాజీ మహరాజ్) ఈ విధంగా వ్రాసారు: "నేను ప్రతి మానవునికి చెప్పేది ఏమిటంటే – ప్రతి సత్యాన్వేషి ప్రారంభంనుంచే తన సత్ప్రవర్తనను కాపాడుకుంటూ దాని స్థితిని ఇంకా మెరుగుపర్చుకోవటానికి**

**బాగా ప్రయత్నించాలి. ఇతరులకు అభ్యంతరకరమైన మాట ఏదీ కూడా ఎవ్వరి నోటి నుండి వెలువడకూడదు. ఇతరులకు బాధాకరమైన విషయాలలో ఎటువంటి ప్రమేయం కలిగి ఉండకూడదు. నేను సత్ప్రవర్తనను ప్రేమించినంతగా ఆధ్యాత్మికతను కూడా ప్రేమించను. ఒక సత్యాన్వేషి 'ధృవపథం' చెందగలిగినప్పటికీ, అతనిలో సత్ప్రవర్తన లోపించినట్లయితే అతడు నిజమైన దివ్య జ్ఞానాన్ని అర్థం చేసుకొనలేదనే నేను భావిస్తాను."**

ఈ ప్రస్తావనకు చివరగా బాబూజీ ఈ విధంగా చెప్పారు: "మిషన్ యొక్క అన్ని కేంద్రాలు లాలాజీ మహరాజ్‌కు చెందినవే కాని, ఏ ప్రత్యేక వ్యక్తికి చెందినవి కావు. మనం 'వారి' ఆజ్ఞలు, సూచనల ప్రకారం నడుచుకుంటూ ఉన్నాం. ఇటువంటి వ్యక్తులు ఇప్పటికీ స్వయంగా మార్పుచెందకుండాను, వారి సహకారం సమకూర్చకుండాను, నేను వారికి సహాయపడటానికి ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయినట్లయితే, వారు సద్గురుకృపతో పొందినటువంటి మహాసాగరాన్ని తమ మూర్ఖత్వంతో ఆ మహాసాగరాన్ని పోగొట్టుకున్నారు అని చెప్పాల్సి ఉంటుంది. **మిషన్‌కు చెందిన అభ్యాసులు, ప్రిసెప్టర్లు,** పురాతన బోధన అయిన– **'నాకు నాదంటూ ఏదీ లేదు. స్వల్పంగా ఏదైనా ఉన్నట్లయితే అది నీదే' అను వాక్యాన్ని ఆచరణలో పెట్టాలి."**

పూజ్య బాబూజీ మహరాజ్ ఎన్నో విషయాలు చెప్పారు. 'వారు' మనకు శక్తిని, గ్రహించవలసిన వాటిని అర్థం చేసుకొనగల సామర్థ్యాన్ని, దానిని జీర్ణించుకొని అమలుపర్చే కార్యసాధనను, తమ కృపతో అనుగ్రహింతురు గాక! **"నా ఉనికి శాశ్వతమైనది"** అని 'వారు' చెప్పారు.

**"ఎవ్వరైనా గాని వినయ విధేయతలతో మెలగాలి. శాంత స్వభావం మాత్రమే ఆధ్యాత్మికతకు అవసరమైనదిగా ఉంటుంది. హృదయం ఎంత సున్నితమైనది అంటే, అత్యంత అల్పమైన వాయుచలనానికి కూడా అది తలవాల్చుతుంది."**

"అసూయ అనేది హృదయ దౌర్బల్యానికి పేరు. ఎవరైతే ఈ లోపం కలిగి ఉంటారో, అటువంటివారు తమ హృదయ మండలాన్ని విడిచిపెట్టిపోయినట్లుగాను, తన పురోగమనం నిలిచిపోయినట్లుగాను భావించుకోవాలి."

"మంచి మాటలతో ఉప్పొంగిపోవటంగాని, అయిష్టమైన మాటలతో కృంగిపోవటంగాని జరగనటువంటి తత్వాన్ని అలవర్చుకోవాలి. అయితే ఇతరుల మనోభావాలను కించపరచేటట్లుగా అటువంటి మాటలు ప్రయోగించకూడదు."

"ఈ ప్రపంచంలోకి ప్రవేశపెట్టబడిన వారందరూ 'వారి'నే ఎంపిక చేసుకున్నారు. దీనిలో పక్షపాతంగాని, వివక్షతగాని లేదు. ఉన్నదల్లా నీవు ఎంతగా ఆశిస్తావో అంత మొత్తంలో 'వారి' సహాయం సమకూరటమే."

"టన్నులకొద్దీ జ్ఞానం కంటె, ఒక్క గింజంత పరిమాణంలో సాధన ఉత్తమం. నీవు నిర్ణయించుకున్న దానిని అమలుపర్చాలి. ప్రపంచమంతా నీకు వ్యతిరేకంగాను, నీ కుటుంబీకులు నిర్లక్ష్యంగాను వ్యవహరించినప్పటికీ బాధపడవద్దు. దృఢ నిశ్చయం కలిగి ఉండాలి. చివరకు సూర్యుడు బ్రద్దలై ఆకాశం విరిగిమీదపడినా కూడా, నీవు స్వీకరించిన మార్గాన్ని విడిచిపెట్టవద్దు."

"చేయవలసిన సాధనలకు సిద్ధపడి, అహం మరియు అహంతో కూడిన భావాలను విదిలించుకొని విశ్వాసం, నమ్మకంతో ఆధ్యాత్మిక క్షేత్రంలోకి అడుగుపెట్టాలి."

**"గురువు యొక్క ఆసరాను తుదికంటూ విడిచిపెట్టకూడదు. గురువుపట్ల భక్తి అన్ని అనర్థాలకు పరిష్కారమవుతుంది."**

**"ప్రార్థన నిర్మలమైనది. అది భక్తికి సంకేతం. ప్రార్థన అనునది ఎప్పటికైనా అనంతునికి చెందినదై, అతడు నిన్ను అనంతానికి చేర్చటానికై ఉంటుంది."**

**"ప్రార్థన ఒక యాచన వంటిది అయి ఉండగా, ధ్యానం అనేది పొందటానికైనదిగా ఉంటుంది. ఎవ్వరైనాగాని, నిజమైన ప్రార్థన ద్వారా భగవంతునితో తన సంబంధాన్ని నేరుగా నెలకొల్పుకోవాలి."**

"దివ్య వైభవం చాలా ముఖ్యమైనది. దానిని నిలుపుకోవాలి. సర్వేశ్వరుడు సృష్టించిన దానిని మనం భంగపరచకూడదు. 'అతని కృపను' సమస్త ప్రపంచం భాగస్వామ్యం పొందేటట్లుగా చూడాలి. **అందరి క్షేమం కాంక్షించువాడే నిజమైన మానవుడు."**

"నీవు స్వయంగా దైవంవైపు మ్రొగ్గకుండా ఉంటే, దైవం నీకు అనుకూలంగా తయారుకాడు."

"బాధను దివ్య మాస్టర్ యొక్క కానుకగా భావించి దానిని అనుభవించటానికి మనం సిద్ధంగా ఉండాలి. మనం ఈ జన్మలోనే కాకుండా అంతకు ముందు అనేక జన్మలలో కూడా మాస్టర్‌కు చెందినవారమే అయి ఉన్నాము" అలా ఎందుకు? ఎందుకంటే, ఇప్పటివరకు మన మీద గూడుకట్టుకుపోయిన సంస్కారాలు 'వారు' మాత్రమే తొలగిస్తారు కనుక.

"యోగికి సలక్షణాలు కలిగి ఉండటం చాలా ముఖ్యం, అవి లేకపోయినట్లయితే అతడు ఒక గాడిదేకాని యోగి కాడు."

"భగవంతుడు ఒక్కడే అని విశ్వాసం ఉన్నవాడు, ఆ భావంతోనే 'అతడి'ని ఆరాధించాలి. విగ్రాహారాధన గాని మరి ఎటువంటి ఇతర నిరర్థక ఆరాధనలకు గాని ఎల్లప్పుడూ దూరంగా ఉండాలి."

"భగవంతుడు స్వయంగా వాని ద్వారానే గుర్తించబడాలి. అంతేగాని ఎటువంటి ఇతర మాధ్యమాల ద్వారా 'అతడు' గుర్తించబడడు."

"ఎవ్వరైనా గాని జీవితాంతం మిషన్‌పట్ల విశ్వాసం కలిగి ఉండి మాస్టర్‌కు పూర్తిగా అర్పితమైపోయి, మిషన్ యొక్క సిద్ధాంతాలకు కట్టుబడి ఉండేవాడుగా ఉండాలి."

"నేను ఇప్పటికీ నా మాస్టర్‌ను వదలిపెట్టలేదు. విడిచిపెట్టటానికి భవిష్యత్తులో కూడా మొగ్గుచూపకుండా ఉండాలని ప్రార్థన చేస్తున్నాను. మాస్టర్ ఆజ్ఞలను శిరసావహించటం, పూజకంటే చాలా ఉత్తమం."

"శిష్యునకు గురువు యొక్క స్థానం అత్యున్నతమైనది. మాస్టర్ కాకుండా ఇతర ఆలోచన ఏదైనాసరే అది అక్రమమే. శిష్యునకు 'తన గురువు'కు మించిన నిధి లేదు."

"మనం అనేక గురువుల వెంటపడకుండా, ఒకే ఒక్క గురువు మీద విశ్వాసం కలిగి ఉండాలి. ఆలోచనలన్నీ గురువులోనే కలిగి ఉండాలి. నీవు 'అతని' లోనే లీనమై ఉండటానికై ప్రయత్నించాలి. మాస్టర్ (గురువు) ద్వారా మాత్రమే దైవకృప లోనికి ప్రవహించటం సాధ్యపడుతుంది."

"లక్ష్యంమీదనే నీ దృష్టి నిలపాలి. ప్రేమ అనేది ఒక్కరిపట్లనే ఉండాలి కాని, ఒక్కరిని మించి మరెవ్వరికీ హృదయ మర్పించటం ప్రేమ సూత్రానికి విరుద్ధం."

**"ప్రేమ ద్వారానే ఏదైనా సాధించబడుతుంది. ధ్యానం కాని, ఇతర సాధనలు కాని దీనికి సాటిరావు."**

"నీ గురువును గౌరవించటం నేర్చుకోవాలి. నిజమైన ప్రేమికుడు, తనతో ప్రేమించబడే దానినితప్ప మరి దేనినీ చూడడు, అదే అతనికి సర్వస్వంగా ఉంటుంది."

మనం ప్రార్థన చెప్పుకునేటప్పుడు, బాబూజీని ఉద్దేశించి చెప్పుకుంటాం; ప్రార్థనలోని ఆఖరి పంక్తి, **"నీ సహాయంలేక నిన్ను చేరలేము" అను విషయాన్ని నిరంతరం జ్ఞాపకం చేస్తూ ఉంటుంది.** మనం సర్వదా 'వారి'కే అనుసంధానమై ఉండి, వారి పనుల్లో తోడ్పాటునిస్తూ, మనం మన ఆధ్యాత్మిక పురోగమనంలో ముందుకు సాగిపోతూ ఉంటాము. 'వారి' సంకల్పంలోనే మనం సదా నిమగ్నమై ఉండాలి. అప్పుడు రెండు విధాలుగా అనగా ప్రిసెప్టర్ మరియు అభ్యాసీ ఇద్దరూ పూర్తిగా ఉన్నతి చెందుతారు. "ధ్యానం శాశ్వతత్వం (రియాలిటీ) మీద శ్రద్ధ నిలపటం, చురుకుతనం, మంచి శ్రద్ధ ఉండాలికాని నిర్లక్ష్యం తగదు. ధ్యానంలో చైతన్యవంతమైన ప్రయత్నం ఉండాలి." **ప్రిసెప్టర్, తను కూడా ఒక అభ్యాసీ అని జ్ఞాపకం ఉంచుకోవాలి. అతడు కూడా నిత్యం ధ్యానంచేస్తూ, స్వయంగా ప్రక్షాళన చేసుకోవాలి. క్రమం ప్రకారం మరొక ప్రిసెప్టర్‌వద్ద సిట్టింగ్ తీసుకుంటూ ఉండాలి. అది ఎందుకంటే, అతని పని యొక్క ప్రభావం, అతని పవిత్రత, నిజాయితీ, క్రమబద్ధత, మాస్టర్‌తోటి సహకారం, మాస్టర్ (బాబూజీ) మీద ఆధారపడి ఉండటం, మాస్టర్‌లో లయావస్థ, సునిశిత జ్ఞానం, సంసిద్ధత, ఇచ్ఛాశక్తి, మాస్టర్‌కు హృదయంలో తాను తొలగి మాస్టర్‌కు ఎక్కువ స్థానం ఇవ్వటంవంటి మీద ఆధారపడి ఉంటుంది.** సెయింట్ కస్తూరిగారు 'ప్రిసెప్టర్' అను వ్యాసంలో ఉదహరించినట్లుగా మనం 'వారి' పాదాలకు కట్టబడిన గజ్జెలు వంటివాళ్ళం. ఒక ఆరితేరిన కళాకారుడు, తన కాళ్ళకు కట్టబడిన అనేక గజ్జెలనుంచి తన అభీష్టం ప్రకారం ఏదో ఒక గజ్జెను మాత్రమే పలికించినట్లు, అనగా **అనేకమంది అభ్యాసుల నుంచి ఏ ఒక్కరినో ప్రిసెప్టర్‌గా చేస్తారు.** ఆ గజ్జె కనుక ఆ నర్తకుడు పలికించిన స్వరం తనవల్లనే అనుకున్నట్లయితే అది దాని స్వంత స్వరంలాగే ఉంటుంది. అనగా మాస్టర్ చేత స్పందింపబడిన ప్రిసెప్టర్ ఆ ఘనత తనదే అనుకున్నట్లయితే అది అతని సత్తాకు తగినట్లుగానే ఉంటుంది. ఆ చిరుమువ్వ అప్పుడు తన మాస్టర్ అనగా నర్తకుడు ఆ రవళి / సవ్వడి కల్పించినట్లుగా ఏమాత్రం గుర్తించలేదు. దాని ఫలితం ఎలా ఉంటుందంటే, తన ప్రియతమ మాస్టర్ పాదాలకు కట్టబడిన ఆ మువ్వల దండ క్రమంగా వదులైపోతుంది. ఆ విధంగా అది వదులైపోయి చివరకు జారిపడిపోయి, మృదువైన మాస్టర్ పవిత్రపాదలను నొప్పించసాగుతుంది. ఈ విధమైన చేటు దానికి తెలియనిదానిగానే ఉంటుంది. ఆ విధంగా గ్రుచ్చుకున్న నొప్పిని తాను ఎంతకాలం నిర్మలీకరణచేస్తూ, మెరుగుపర్చవలసి ఉంటుందో అని మాస్టర్ (బాబూజీ) స్వయంగా బాధపడటం నేను తరచుగా గమనించాను. మాస్టర్ పవిత్ర పాదాలనుంచి పట్టుసడలించుకోవటం మూలంగా కలిగే మరొక అసౌకర్యం లేదా దుష్ఫలితం ఏమిటంటే– అభ్యాసీ అను నతడు సూక్ష్మగ్రాహ్యతను పొందలేడు; శాశ్వత ఆంతరిక పవిత్రత, హృదయం యొక్క సున్నితత్వం, తద్వారా మధురమైన వాక్కును......పొందలేకపోతాడు." ఆ విధంగా, హృదయపూర్వక ఆత్మ నివేదన, ప్రేమ మరియు ఆశ్రయం – అనగా మాస్టర్‌కు సంపూర్ణ శరణాగతి, మాస్టర్‌కు సహకారం సమకూర్చుతూ ఉంటాయి. మాస్టర్ మార్గదర్శకత్వం మనకు తెలియనిదిగానే ఉంటుంది. అయినా కూడా మాటల ద్వారానో,

వ్రాత ద్వారానో ఎంతో కొంత మార్గోపదేశం చేస్తారు. వీటన్నింటికీ మించిన ఇంకొక విషయం ఏమిటంటే, **ప్రిసెప్టర్ కనుక చురుకైనవాడైతే, అతడు మాస్టర్‌ను పట్టుకుంటాడు. అతడే కనుక మందకొడి అయితే, 'అతడు' (మాస్టర్) ప్రిసెప్టర్ ముందు ఉండి, అతనిలో ఏదైనా లోపం ఉంటే దానిని అతనికి తెలియజేస్తారు. మాస్టర్ ఎంత చురుకుగాను, సావధానంగాను ఉంటారు అంటే, ప్రిసెప్టర్ సిట్టింగ్ ప్రారంభించకముందే 'వారు' (మాస్టర్) పని ప్రారంభిస్తారు. వారు ఆంతరిక బలాన్ని చేకూర్చి, సిట్టింగ్స్‌లో ఆధ్యాత్మిక విషయాలను చొప్పించి గ్రహింపజేస్తారు. సిస్టర్ కస్తూరిగారు చెప్పినట్లుగా – ప్రిసెప్టర్ ఆ 'శక్తి' తనకు పిలవగానే అందేదికాదని అనగా –"నీ సహాయంలేక మేము ఎప్పటికీ నిన్ను దరిజేరలేము" అని అర్థం చేసుకుంటాడు.**

**"ప్రక్షాళనా విధానం జరుగుతూ ఉండగా, మాస్టర్‌కు ఒకసారి –స్థూలత్వం కూడా బాగా పెరిగిపోతున్నట్లు అనుభవమయ్యింది. అలా ఎందుకని? దానికి వారు చెప్పిన వివరణ: సూక్ష్మత్వం పొందటానికి 'వారు' సూక్ష్మాతి సూక్ష్మమైన విధానాన్ని చూపిస్తూ ఉండగా, అభ్యాసులు యాంత్రికంగా నిర్మలీకరణ విధానాన్ని అనుసరిస్తున్నారు.** అదే కనుక మాస్టర్ సర్వత్రా ఉన్నారని, తన ఎదుటనే ఎల్లప్పుడూ ఉన్నారనే భావన చేసినట్లయితే, అప్పుడు ఆ దివ్యశక్తి దిగివచ్చి, అతనిలోని అనవసరమైన వాటిని తొలగించి అతడిని పవిత్రం చేస్తుంది. అప్పుడు అడ్డంకులన్నీ మాయమైపోయి, అభ్యాసీని పవిత్రంగా మారేటట్లుగాను, మాస్టర్‌కు అంకితమైపోయేటట్లుగాను చేస్తుంది. **సహజమార్గంలో ప్రక్షాళనా విధానం యొక్క మూలసూత్రం ఇది. ఇది ఆశించిన ఫలితాలను ఇస్తుంది. ఆ విధంగా యాంత్రికంగా నిర్మలీకరణ చేసే స్వభావం తొలగిపోతుంది.**

దీనితో నిర్మలీకరణ విధానానికి ఇంకా ముగింపు కాదు. ఈ పవిత్రత చెందిన స్థాయిలో, మాస్టర్ గురించిన **దివ్యచైతన్యానికి (Divine Consciousness) ఇంకా తపన ఉంటుంది.** బాబూజీ సంతృప్తి కొరకు, అభ్యాసికి తనకు తోచిన విధంగా పని చేయటంకాని, ఆలోచించటంగాని చేసే తలంపు ఉండకపోవటమేకాక, **మాస్టర్ అతడి నుంచి ఏమి ఆశిస్తున్నారో దానిని చేయటానికి, ఆలోచించటానికే పూనుకుంటాడు.**

అభ్యాసీ కనుక సావధానంగా ఉండి, తన సూక్ష్మస్థితిని నిలుపుకోవటానికి ప్రయత్నించటమే కాకుండా, నిత్యజీవితంలో **తన ప్రతి చర్యలోనూ, మాస్టర్‌ను జ్ఞాపకం ఉంచుకొనగలిగినట్లయితే, అపవిత్రమైన వన్నీ నిరోధించబడుతూ పవిత్రత నిలిచిపోతుంది. ఉద్దేశ్యంపట్ల ఇప్పుడు శ్రద్ధ క్రమంగా పెరుగుతూ ఉంటుంది.** ఇప్పుడు అతడు తన నిజ స్థితికి స్వయంగా అభినందించుకుంటూ, మాస్టర్ యొక్క దృష్టిని ఎక్కువగా ఆకర్షించటానికి తనను అర్హునిగా భావిస్తాడు. నిర్మలీకరణ అనేది ఆలోచన, వాక్కు మరియు కర్మల యొక్క పవిత్రతకు అవసరమైనదిగా ఉంటుంది. ఇది వృద్ధి చెందిన తర్వాత, దృష్టిలోను, ప్రవర్తనలోను పవిత్రత చేకూరి, అది రోజంతా దైవకృప దిగి రావటానికి అనుకూలిస్తుంది. ఈ విధంగా నిర్మలీకరణ స్థిరం కాబడినపుడు, కలుషితం **(Pollution) అనుదానికి స్థానం ఉండదు."**

**"నేను నా మాస్టర్‌ను ఇప్పటివరకు విడిచిపెట్టలేదు. భవిష్యత్తులో కూడా అటువంటి దానికి తలొగ్గకుండా ఉండాలని నేను ప్రార్థన చేస్తున్నాను. మాస్టర్ ఆజ్ఞలను శిరసావహించటం పూజకంటే ఉత్తమమైనది."**

# 46. సహజమార్గ విశిష్టత

**(1974లో ప్రచురించబడిన సావనీర్‌లో డాక్టర్ వి. పార్థసారథిగారి ఆంగ్ల వ్యాసానికి అనువాదం)**

అంతుబట్టని దాని అంతురాబట్టటం అసాధ్యం. అయినప్పటికి, సాక్షాత్కారానికి చెందిన సులభం, సహజం మరియు ఆచరించదగిన మార్గాన్ని సవివరంగా చెప్పటానికి అంతు అంటూ ఉండదు. అయినప్పటికీ ఈ ఉత్కృష్ట మార్గానికి చెందిన కొన్ని పరిశీలనలు వివరించటానికి ప్రయత్నం జరిగింది.

పూజ్య మాస్టర్, గురువులు అనుబడువారిని ఈ క్రింది తరగతులుగా వర్గీకరించారు:

1. వృక్షాలను, జంతువులను, రోగాలు మొదలైనవాటిని ఆరాధించమని బోధించువారు అల్పస్థాయికి చెందిన గురువులు.

2. పూర్తిగా పుస్తక జ్ఞానం మాత్రమే కలిగిన గురువులు.

3. దైనినైతే వారు చేస్తున్నారో లేదా చేసి ఉన్నారో, దాని మంచిచెడులు పట్టించుకోకుండానే ఇతరులను ఆచరించమని చెప్పే గురువులు.

4. భగవంతుని కృపను అనుభవించి, ఇతరులను ఉద్ధరించటానికి ఆ కృపను వినియోగించు సామర్థ్యం కలిగినటువంటి ఉన్నత శ్రేణికి చెందిన గురువులు.

5. **తమ ప్రత్యక్ష అనుభవాల ఆధారంగా ఉన్నతమైన ప్రోత్సాహాలను కల్పిస్తూ ఇతరులకు మార్గోపదేశం చేయునటువంటి అత్యుత్తమ గురువులు. అటువంటి గురువులు చాలా అరుదుగా ఉంటారు. ఎందుకంటే, వారు ఆ అసలు లేదా మూలంతో (Original) సదా అనుసంధానమై ఉంటారు. ఆ అంతిమానికి సంబంధించి ఉండి ఈ కోవకు చెందిన వారిలో మాస్టర్ ఒకరు.**

'వారి' ఆశీస్సులు, మార్గదర్శకత్వం మనకు దక్కినందుకు మనం అదృష్టవంతులం. 'వారు' మన తప్పులను క్షమించి, మన నుంచి కొద్ది సహకారం మాత్రమే ఆశిస్తారు. **మాస్టర్ మాటల్లో: "నాకు అవకాశం ఇచ్చినట్లయితే జనం ఉన్నతంగా ఎదగటానికి వారికి సేవచేయటానికి నేను సర్వదా వేచి ఉంటాను" అని చెప్తూ ఉంటారు.** ట్రాన్స్‌మిషన్ ఇవ్వగల వారి సామర్థ్యానికి దూరం, సమయం, స్థితులు ఏవీ కూడా పరిమితులు కల్పించలేవు. **"మనం స్వేచ్ఛను స్వేచ్ఛ ద్వారానే పొందగలం"** (అనగా విముక్తిని మన బంధనాల నుంచి విముక్తం కావించుకోవటం ద్వారానే అని అర్థం చేసకోవచ్చు) అని మాస్టర్ ఖచ్చితంగా చెప్పారు. **ఆత్మకు శాశ్వత స్నేహితుడు మాస్టర్. చిట్టచివరకు మాస్టర్ స్థితికి సరిసమానమైనదానికి చేరుకుని, ప్రాపంచిక ఫలాలతో తేలియాడకుండా, 'వారి'లోనే లయం కావటమనేది మాస్టర్ యొక్క చేయూత మరియు మార్గదర్శకత్వంతో మాత్రమే అని భక్తుడు గ్రహించగలిగేటట్లు చేయబడతాడు. 'వారు' అభ్యాసీపైన తమ నిరంతర పరిశీలన, పర్యవేక్షణ నిలిపి ఉంచుతారు. మాస్టర్‌కు మనం యోగ్యులైనవారిగా ఉండాలంటే, మనం మంచి భక్తులం అయినటువంటి సంతోషాన్ని వారికి సమకూర్చవలసి ఉండదా?**

**మాస్టర్ నిరాడంబరత్వం కంటె నిరాడంబరుడు, విధేయుతకు మించిన విధేయుడు. ఒక గురువు యొక్క గొప్పదనాన్ని పరిశీలించాలి అంటే అది అతని పుస్తక జ్ఞానం మీదగాని, ధారాళమైన వాక్కునుబట్టిగాని**

**ఉండదు. చివరకు అతని శిష్యగణం నుంచి పొందుతన్న గౌరవాన్నిబట్టీ కాదు. అలాకాకుండా, అతడు ఆధ్యాత్మిక మార్గంలో సాధించిన ఫలితాలనుబట్టి, ఆత్మను దైవంవైపు చైతన్యపర్చగలిగిన సామర్థ్యాన్నిబట్టి అతని గొప్పదనం గుర్తించబడాలి.**

**డాక్టర్ కె.సి. వరదాచారిగారు చెప్పిన మాటలు: "మానవత్వంపట్ల కలిగిన అత్యంత అభిమానంచేత, దైవం తనకు తానుగా మానవరూపం దాల్చి, సాక్షాత్కారం కొరకు తపన చెందేవారిని ఉద్ధరించటానికి మార్గదర్శకత్వం చేకూర్చాలని అనుకుంటాడు. అటువంటి మహాపురుషుడు కలిగి ఉన్న సమర్థతలు చాలా అద్భుతంగా ఉండి, సామాన్య మానవుల దృష్టికి అగోచరమైనవిగా ఉంటాయి."**

ఈ మార్గంలో మాస్టర్ మరియు ప్రాణాహుతి అన్నీ ఉన్నాయి. గురువు ద్వారా ప్రాణాహుతి ఇవ్వబడకుండా ఆధ్యాత్మిక క్షేత్రంలో ఉన్నత శిఖరాలను చేరుకోవటం సాధ్యపడదు. ఈ సాధనను వ్యాప్తి చేయటంలో ఉద్దేశ్యం ప్రపంచమంతా ప్రయోజనం పొందటానికే. అది అణగారి ఉండటానికి, పురోగతని అడ్డుకోవటానికి వ్యతిరేకమైనది. మానవుడు స్థూలత్వస్థాయి నుంచి, సూక్ష్మ దివ్యమానవునిగా మార్పు చెందుతాడు. ఎప్పుడైతే అభ్యాసీ హృదయంలోనికి దివ్యచైతన్యం పూరించబడుతుందో అప్పుడు సంస్కారాల పొరలు తొలగిపోతున్నట్లుగా ఉంటుంది. దాని ఫలితంగా తేలికదనం, ప్రశాంతత కలుగుతాయి. ఈ విధానం చాలా సరళమైనదిగాను, సహజమైనదిగాను ఉండి చివరకు దివ్యంగా మార్పు చెందించేదిగా ఉంటుంది. ఇది కుల మతాల ప్రసక్తి లేకుండా ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటుంది. అది సమానత్వాన్ని (Moderation) చేకూర్చుతుంది. **ఈ సమానత్వం (Moderation) గురించి విశదంగా అర్థంచేసుకోవాలి అనుకుంటే, ప్రతి కణం వెనుక దివ్యశక్తి దాగి ఉన్నదని గుర్తించాలి. సాధారణంగా మానవతత్వం, దివ్యతత్వం మీద ఆధిక్యం కలిగి ఉంటుంది. దాని మూలంగా మనం మనలో ఉన్న దివ్యశక్తిని కాంచలేకపోతాం. ఇది మానసిక క్షోభకు కారణం కావటమే కాకుండా అసమానత్వం (Immoderation) అవుతుంది. దీనిని గుర్తించి మార్పు చెందించటం ద్వారా మనం చైతన్యవంతం చేయబడతాం. శరీరంలోని ప్రతి ఒక్క క్రియ కూడా ఆ సర్వోన్నతుని శక్తితో (Full force of Supreme) జరపబడుతుంది. ఆ దివ్య ప్రవాహం మరియు దివ్యంతో కూడిన చర్యలను అడ్డుకునే స్థూలత్వాన్ని తొలగిస్తుంది. ఈ స్థూలత్వం (Grossness) స్థూల (Gross) రూపంలోనే కాకుండా సూక్ష్మ (Astral), కారణ (Causal) మరియు ఇతర రూపాల్లో కూడా తొలగిస్తుంది.**

**సర్వేశ్వరుని (Supreme) సంకల్పశక్తి ప్రతి మనిషిలోను ఉంది. అయితే దానిని ధ్యానంతో చైతన్యం చేయాల్సి ఉంటుంది. అది ఎవరిచేత సాధ్యపడుతుంది అంటే, ఎవరైతే ఆ ప్రత్యేక దశకు (అనగా అసలైన మూల ఆధ్యాత్మికత స్థితి) చేరినవారై ఉండి, ఆ శక్తిని మానవ జీవనంలోకి ప్రవేశపెట్టగలిగినవారివల్లనే సాధ్యమవుతుంది. ఇదే ప్రాణాహుతి యొక్క ప్రాముఖ్యత.**

**ఆ అత్యున్నత పరిమితుల స్థానం అనగా కేంద్ర స్థానాన్నికి ఈ దేహంతో ఉండియే చేరుకోవటం, పూజ్య బాబూజీ కనుగొన్న విధానంతోనే మొట్టమొదటగా సాధ్యం చేయబడింది.**

అన్ని సాధనలు మనకు సహజసిద్ధంగానే సమకూరుతాయి. మనలోనే స్థావరం కల్పించుకున్న ఆ అంతిమ చైతన్యం (Ultimatate Consciousness) యొక్క మూల లక్షణాలు అయిన 'యమ' మరియు

‘నియమాలు’ మనలో చోటుచేసుకున్నాయి. మనకు తెలియకుండానే దశ నియామలను మనం పాటిస్తున్నట్లుగా గ్రహించగలుగుతాం. **మన ఆత్మోన్నతి సులభంగాను, శీఘ్రంగాను జరగటానికి మాస్టర్ ఆ విధంగా నిర్దేశించారు.**

**కొన్ని సమయాల్లో మాస్టర్‌గారి హుక్కా వాసన అనుభూతి చెందుతాము. దానినిబట్టి వారు ఎల్లప్పుడూ గమనిస్తున్నారని తెలుస్తుంది. ఆ విధంగా వారి సర్వవ్యాపకత్వాన్ని (Omnipresence) అనుభూతి చెందుతాము. కాబట్టి ఈ మార్గం సులభమైనది, సూక్ష్మమైనది కావటంతోపాటు ప్రతి ఒక్కరూ సాధన చేయటానికి తేలికైనదిగా ఉంటుంది.**

మనవుణ్ని రూపాంతరం చేయటానికి ప్రాణాహుతి ద్వారా దివ్యశక్తి ఉపయోగించబడుతుంది. ఆ **దివ్యశక్తి మరణించిన వాటిని మళ్ళీ జీవింపజేస్తుంది.** ప్రాణం అనేది ఉంటే పెరుగుదల సాధ్యపడుతుంది. దీని మూలంగా మన విధానం ఇతర విధానాలతో ఏకీభవించదు.

**దైవానుభూతిని మన విధానం, సహజమైనరీతిలో లేదా సహజసమాధిలో కల్పిస్తుంది. అంతేగాని సంప్రజ్ఞత లేదా అసంప్రజ్ఞతవలన కాదు.** సహజసమాధి అనగా సత్యత్వంతో సంబంధం కలిగి ఉండటం– అది నిరంతరాయంగా, **నిర్వికల్ప సమాధి** వంటి వాటిలో మనం ధ్యానంలో ఉన్నప్పుడే కాకుండా, మనం ఏ పని చేస్తున్నప్పటికీ కూడా ఆ సంబంధం అలాగే నిలిచి ఉంటుంది. ఈ సహజ అవస్థ మన ప్రతి అభ్యాసీలోను నెలకొల్పబడుతుంది. దాని వలన అతడు ఫలితాన్ని గురించి ఆలోచించకుండా తన విధులు నిర్వర్తిస్తూ ఉంటాడు. అలాగే నిరంతరం సత్యత్వంతో (రియాలిటీతో) సంబంధం కలిగి ఉంటాడు. తద్వార ఆ **సత్యత్వం (రియాలిటీ)** స్వయంగా అతనిలోనికి ప్రవేశించి, దాని మార్పులేని స్థితిలో అతనికి అండగా నిలుస్తుంది.”

**శ్రీకృష్ణుడు, “ఫలితాలతో సంబంధం లేకుండా నీ పనిని నీవు చేయాలి”** అని చెప్పాడు. ప్రాణాహుతిని తమ ప్రయోగానికి సాధనంగా తీసుకుని మాస్టర్ దీనిని ఆచరణలో పెట్టారు. ఇది మాస్టర్ కనిపెట్టిన గొప్ప విశేషం. దానితో ఏ ఒక్కరో కాదు, ప్రతిఒక్కరూ దానిని అనుసరించి, **అతడు నిజమైన సాక్షాత్కారం మరియు దైవంతో నిజమైన అనుసంధానం కలిగి ఉన్నాడో లేదో స్వయంగా గ్రహించవచ్చు.**

జ్యోతిని గురించి కొన్ని దురభిప్రాయాలు మనం తరచుగా వింటూ ఉంటాం. మన విధానంలో, మనం ఒకేసారి మూడు పనులు చేస్తూ ఉంటాం. అవి ఏమిటంటే, అంతిమ సత్యాన్నే మన లక్ష్యంగా ఎంచుకుని, హృదయ మండలంలో దివ్యకాంతి ఉన్నట్లుగా భావించి ధ్యానం చేస్తాం. మాస్టర్ అనగా వాస్తవానికి స్వయంగా మానవరూపంలో ఉన్న అంతిమ చైతన్యం (Ultimate Consciousness). అటువంటి వాడైన అతడు, తన దరిజేరే ప్రతి ఒక్కరికీ శక్తిని, అంతిమాన్ని ప్రేమించగల సామర్థ్యాన్ని సమకూర్చే పనికి పూనుకుంటాడు. మన భౌతిక జీవనంలో ఉండే కాంతి నిజంగా కొంత భారంగా ఉండి, అది దేనినీ తేలిక చేసేదిగా ఉండదు. అదే కనుక మనం దివ్య ప్రకాశం యొక్క అనుభూతికి వస్తే, మన దేహం చాలా తేలికగా ఉన్నట్లుగాను, అసలు శరీరమే లేకుండా పోయినట్లుగాను అనిపిస్తుంది. కాబట్టి జ్యోతి అనేది మనలోనే ఉత్పన్నమైనదిగా అర్థమవుతుంది. మన విధానంలో, ఈ సరిక్రొత్త వరవడి (New Force) మన హృదయం

నుంచి పని చేస్తుంది. ఎప్పుడైతే దైవం మనలో ప్రవేశిస్తాడో అప్పుడు మన బాధ్యతలు అన్నీ తీసుకోబడతాయి. మన శరీర వ్యవస్థలో ప్రవేశించే ప్రకంపనాలను (Vibrations) మనం గ్రహించగలుగుతాం. అప్పుడు మన ఆంతరిక ప్రకాశాన్ని ఉజ్వలం చేసుకోవటానికి ప్రారంభిస్తాం.

ఆంతరికమైనవి, బాహ్యమైనవి అయిన భావాలను పవిత్రవంతంగా చేయటానికి, అంతిమంలో ఉన్న విషయాల యొక్క స్వభావాన్ని అలవర్చుకోవటానికి సహజమార్గం, సూక్ష్మాతి సూక్ష్మమైన ధ్యానాన్ని ప్రతిపాదిస్తుంది. ఈ పవిత్రత హృదయ మండలంలో నిర్మలమైన ప్రశాంత ధ్యానానికి అనుకూలిస్తుంది. మనో మండలం (మైండ్ రీజియన్) శక్తిని సమకూర్చుతుంది. కేంద్రమండలం (సెంట్రల్ రీజియన్) గోప్యతను కల్పిస్తుంది (అంతర్నిహితంగా ఉండేటట్లు చేస్తుంది). అన్ని గ్రంథులూ, చక్రాలు దివ్యత్వంతో కూడినవై ఉండి, అవి కేంద్రమండలంలో సచేతనంగా ఉంటాయి. కనుక ఎవ్వరైతే ఈ కేంద్రమండలానికి చేరుకుంటారో, వారు తమ భౌతికదేహసహితంగా ఆ కేంద్రంలో ఈదగలుగుతారు. ఇతర యోగ మార్గాలలో ఇది అసాధ్యం. ఎందుకంటే, వారు ఆ గ్రంథులను, చక్రాలను విప్పటానికి ప్రయత్నిస్తారు. ఒక విధంగా చెప్పాలంటే, ఇది భౌతిక ఉనికి కోసం కొంతవరకు అవసరమైన స్థితులు. **ఈ మండలంలో ప్రవేశించాలంటే, మాస్టర్ యొక్క శక్తి మాత్రమే సహాయపడుతుంది.** ఆ కేంద్రం చేరటానికి ఎంత ఎక్కువ ప్రయత్నం ఉంటుందో అంత ఎక్కువగా మాస్టర్ సహాయం, మార్గదర్శకత్వం అవుసరమవుతాయి.

ఒక దీక్షాపరుడైన సత్యాన్వేషి, మానవుడిగా ఈ అత్యున్నత స్థానాన్ని పొందాలంటే అది మాస్టర్ సహాయంతోనే సాధ్యపడుతుంది.

మాస్టర్ సదా మనపై దయ నిలుపుగాక!

# 47. జీవిత ప్రయోజనం

**(1978లో ప్రచురించబడిన సావనీర్‌లో డాక్టర్ వి. పార్థసారథిగారి ఆంగ్ల వ్యాసానికి అనువాదం)**

రాళ్ళు రప్పలుకు చలనం లేదు, జీవమూ లేదు. వాటి వాడకంవలన అవి వాటి రూపం కోల్పోతాయి, అరిగిపోతాయి. మొక్కల విషయానికి వస్తే వాటికి జీవం ఉంది. భూమి నుంచి ఆహారం తీసుకొని పుష్పాలు, విత్తనాలు ఉత్పత్తి చేస్తాయి. వాటికి కనుక సంగీతం ఆలాపింపచేసినట్లయితే, కొన్ని రకాల మొక్కలు, వృక్షాలు ఎక్కువ పుష్పాలు, బాగా పరిమళభరితమైనవి విరగబూస్తాయని, ఎక్కువ దిగుబడి నిస్తాయని, ఆరోగ్యవంతంగా కూడా ఉండి వాటి నాడీమండలం కొంతవరకు ప్రభావితమవుతుందని ఇటీవల వింటున్నాము. సహజంగా చూసినట్లయితే మొదటివి అనగా **రాళ్ళు,** రెండవరకం మొక్కల కంటె చాలా స్థూలత్వం కలిగినవై ఉంటాయి. **జంతువులకు** సంబంధించినంతవరకు **కొన్ని సాధు జంతువులుగాను, కొన్ని క్రూర మృగాలుగాను ఉంటాయి.** ఈ క్రూరత్వం కలిగినవి సాధుజంతువుల కంటె సహజంగా ఎక్కువ స్థూలత్వం కలిగినవిగా ఉంటాయి. అవి చలనం కలిగినవై ఉంటాయి. పోషణలో ఉన్న జంతువులయితే వాటికి ఆహారం సమకూర్చటం ద్వారాను, అలాకానివి ఆహారం కోసం వేటాడి – ఆహారం తిని తమ జాతి జీవాలను ఉత్పత్తి చేస్తాయి; వాటి

నాడీ మండలం, మొక్కల్లో కంటె ఎక్కువగా అభివృద్ధి చెందినదిగా ఉంటుంది. వీటన్నింటికీ మించి మానవుడు ఉన్నాడు. అతని నాడీమండలం బాగా అభివృద్ధి చెందినదై ఉంటుంది. అతడు చదవగలడు, వ్రాయగలడు, భావాలను వ్యక్తం చేయగలడు – ఆ విధంగా జీవితంలో అన్ని రకాలుగా పురోగమించి, ఎన్నో విషయాలను వెదకి పట్టుకున్నాడు లేదా అన్వేషించాడు. ఇంకా ఎన్నో విషయాలను కనుగొన్నాడు. అతడు బాగా తెలివిగలవాడు, సంస్కరించబడినవాడు, విద్యావంతుడు, ఆరితేరినవాడు అను విషయాలను ప్రక్కన ఉంచితే అతడు కూడా ఆహారం తింటాడు, జీవిస్తాడు, మరణిస్తాడు; ఆ విధంగా చూస్తే అతడు **పుట్టుకరీత్యా జంతువులకంటే అధమం కాకపోయినా, అధికుడు మాత్రం కాదు. జంతువుల కంటే మానవుడు అన్ని విషయాలలోను అగ్రగణ్యుడై ఉన్నాడు కనుక ఈ భూమి మీద అతని జీవితకాలంలో పొందగలిగింది ఏమిటి?** ఇది ప్రశార్థకం. మానవునిగా జన్మించటం ఒక గొప్ప వరం అని చెప్పబడుతుంది. అతడు కనుక ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొనకపోయినట్లయితే, అతడు ఇంకా స్థూలత్వం చెంది ఆఖరికి జంతు సమానుడవుతాడు. మానవునికి, ఈ జీవితం అను కానుక ఎటువంటిదంటే, అతనికి గతాన్ని మరిపించి, భవిష్యత్తు గురించి ఆశను కలిగిస్తుంది. కాంతి అనేది కానరానిది అయినా కూడా అది మానవునికి వస్తువులను చూడగలుగునట్లుగా చేస్తుంది. దైవం మానవుడిని 'అతడి'ని తప్ప మిగిలినవాటి నన్నింటినీ చూడగలిగిన స్పృహను కల్పిస్తాడు. ఒక చిత్రకారుడు ఒక తెల్ల కాగితం మీద ఉన్నతమైన పర్వత శిఖరాలను గాని లోతైన లోయలనుగాని చిత్రించి మనకు చూడగలిగేటట్లు చేస్తాడు. ప్రపంచంలోని ఈ క్రియాశీల భావాలన్నీ, మెదడుకు బయట నుంచి మాత్రమే జ్ఞానేంద్రియాలకు తెలియజేయబడుతున్నట్లుగా అనిపించినప్పటికీ, వాస్తవంగా లోపల ఉన్న మెదడు నుంచే అవి చూపబడతాయి. ఆలోచనలకు, ఈ భౌతిక ప్రపంచం స్పష్టంగా బాహ్యమైనదికాగా, ఆలోచనలకు స్పృహ లేదా చైతన్యం ఆంతరికమైనది. జ్ఞానేంద్రియాల ద్వారా ఆ స్పృహ / చైతన్యం కల్పించబడినపుడు మాత్రమే ఆ ప్రాపంచిక దృశ్యం గ్రహించబడుతుంది. ఇంతకూ, సూక్ష్మంగా ఆలోచిస్తే, జీవిత ప్రయోజనం ఏమిటి?

దివ్యత్వం లేకుండా మావనాళికి మనుగడ ఉండదు. దానికి భిన్నంగా, దివ్యత్వంతో మానవాళి ఆధ్యాత్మికంగా ఉన్నతి చెంది ఇంకా ఎక్కువగా దివ్యత్వాన్ని ఆపాదించుకుంటాడు. దివ్యత్వం అనేది దైవం గురించిన పుస్తకాలకు, వ్రాతలకు మరియు ఉపన్యాసాలకు సంబంధించినది కాదు. 'అతడు' బాహ్య చక్షువులకు కనిపించడు. 'అతడు' కేవలం అనుభూతి ద్వారానే సాక్షాత్కరిస్తాడు. 'అతడి'ని పొందాలంటే, వ్యక్తిగా తన స్వయంకృషి సరిపోదు. అందుకు గురువు సహాయం అవసరం. ఇటీవల చాలామంది గురువులుగా చలామణి అవుతున్నారు కనుక, మనం ఎంచుకునే గురువు శ్రేష్ఠమైనవాడుగా ఉండాలి. ఆ గురువు ఎటువంటివాడై ఉండాలంటే, అతడు ఆ సత్యమార్గంలో పూర్తిగా ప్రయాణించినవాడుగాను, అంతిమంతో విలీనమైనవాడుగాను, మానవుడు చేరవలసిన అత్యున్నత గమ్యానికి చేర్చగలిగిన సమర్థుడుగాను నిరూపించబడిన గురువు మాత్రమే స్థూలత్వం చెంది ఉన్న మానవుణ్ని దివ్యరూపునిగా మార్చగలడు. ఒక పసివాడు నానావిధములైన జీవిత చలనంలో ఏవిధంగానైతే తన తల్లి మీద ప్రేమ, విశ్వాసాలతో ఆధారపడి ఉంటాడో అదే విధంగా ఒక సత్యాన్వేషి (Aspirant) దివ్యతల్లి అయిన గురువును ఆశ్రయిస్తాడు. ఇంతకూ చెప్పాల్సింది ఏమిటంటే,

మానవుడు తన జీవనవృత్తినిగాని, కుటుంబ బాధ్యతలనుగాని త్యాగం చేయాల్సిన అవసరంలేదు అని గ్రహించాలి.

మానవుడు తన భౌతిక ఉనికిలో తలమునకలైపోయి, అన్ని ఉద్రేకాలకు, కోరికలకు గురవుతున్నాడు. ఆ భౌతిక తాపత్రయంతో అతడు ఇంకా ఎక్కువగా వాటికి బానిసగా అయిపోతున్నాడు. అసూయాద్వేషాలు, కోపతాపాలు, గర్వం వంటివి అతడిని పవిత్రాచరణ నుంచి దృష్టి మళ్ళిస్తున్నాయి; అతడిని కించపరుస్తున్నాయి. అనుచిత ప్రవర్తన, అనవసరమైన కోర్కెలు, మూర్ఖపుటాలోచనలను దివ్యత్వ నియమాల ననుసరించి విడనాడాలి. కనుక మానవుడు తన పాత్రను మంచిగా పోషించాలంటే, అతడు ధర్మమార్గాన నడుస్తూ, నిదానంగా ఉద్రేకాలకు, కోరికలకు తలొగ్గనివాడుగా తయారుకావాలి. **దైవంమీద దృష్టి నిలపాలి, తను చేసే ప్రతి పనిలోను దైవం యొక్క ఉనికిని తలపింపచేస్తూ, తన క్రియలకు ఫలితం గురించి ఆలోచించకుండా, 'అతని'కే సమర్పితమైపోయి ఉండాలి.** దైవం గురించి తెలుసుకోవాలంటే, దైవంగానే కావాలిగాని, దైవాన్ని చూడటం కాదు. మేధావంతులైన విగ్రహారాధకులు, వారి సాధనలు ఆధ్యాత్మిక అవగాహనకు పరిష్కారం చూపలేకపోయాయి. ఈ ప్రపంచమే ఒక సన్యాసుల స్థావరం అయి ఉండగా, జీవన స్థితుల్లో కలిగే మార్పులు, ఆ సన్యాసుల క్రమశిక్షణ మరియు ఆధ్యాత్మిక విద్యకు చెందినవిగా ఉంటాయి. అది ఏమి జరిగింది అనేది కాకుండా ఎలా జరిగింది అనేది ముఖ్యం. బాహ్యంగా ఈ ప్రపంచంలో జీవిస్తూనే ఆంతరికంగా సంబంధం లేకుండా ఉన్నప్పుడు ఆధ్యాత్మికత తెలుస్తుంది. ఆ అనంతమైన సత్పదార్థం మార్పులేనిది. దైవం అనువాడు భయంతోగాని, మోసపూరితంగా గాని ఎక్కడో దూరాన ఉండి, ఆరాధించబడేవాడు కాదు; నిగూఢంగా చూడదగినవాడు, అది ఏ ఒక్కరి హృదయంలోనైనా విశ్వాసం, భక్తి మరియు ప్రేమతోనే. కనుక పతనం కాకుండా, తప్పించుకోవటానికే కాకుండా, **ఆధ్యాత్మిక మార్గంలో మానవునికి సాధ్యపడిన అత్యున్నత స్థానానికి ఎదగటానికి మాత్రమే.** అది కూడా అతి తక్కువ నిరోధకాలతో, అతి సులభమైన రీతిలో, ఎటువంటి అనుబంధాల బంధనాలు లేకుండా **ఆ స్థానానికి ప్రతి ఒక్కరు చేరి తీరాల్సిందే.** అతడు అందుకు తగినవాడుగా నిరూపించబడినపుడు, జనన మరణాల చక్రభ్రమణం నుండి తప్పించుకున్నప్పుడే అది సాధ్యం.

ఇది **మానవునిలోనికి ప్రాణాహుతి (Transmission) యొక్క దివ్యచైతన్యం (Divine Consciousness) కల్పించటం ద్వారా, అతని ఆత్మను క్రమ్ముకుని ఉన్న స్థూలత్వ పొరలు ఛేదించబడతాయి, నిద్రాణమై ఉన్న సత్యాన్వేషణ శక్తులు మేల్కొల్పబడతాయి, మానసిక ఒత్తిళ్ళు తగ్గించబడతాయి, క్రుంగుబాటుతనం తొలగించబడుతుంది, అడ్డంకులు, చిక్కులు నివారించబడి, ఆత్మ యొక్క యాత్ర ఆరంభమవుతుంది. (ఈ యాత్ర భౌతికంగా జరిపే యాత్ర లేదా ప్రయాణం వంటిది కాదు). ఆ విధంగా ప్రారంభమైన ఆత్మ యొక్క యాత్ర అంచెలంచెలుగా ఒక అదృశ్య సహాయ హస్తంతో సామీప్యత, సాలోక్యత, సారూప్యత మరియు సాయుజ్యత స్థితుల గుండా కొనసాగించబడుతుంది. ఇంతకూ అతడు చేయవలసింది మాత్రం, ఉదయం, సాయంత్రం హృదయపూర్వకమైన ప్రేమ, భక్తి మాస్టర్‌పట్ల కలిగి ఉండి ధ్యానం చేయటం, మాస్టర్ మీద, విధానం మీద విశ్వాసం కలిగి ఉండి, తనకు చెందినవన్నీ అనగా బంధనాలన్నింటినీ త్యజించాలి. ఇది సహజమార్గం; దైవ సాక్షాత్కారానికి సహజమైన విధానం; ఉత్తరప్రదేశ్‌కు చెందిన షాజహాన్‌పూర్‌లోని పూజ్య**

**శ్రీరామచంద్రజీ మార్గదర్శకత్వంలో ప్రవేశపెట్టబడింది. జ్యోతి ఇప్పటికే వెలిగించబడింది. హృదయంలో భక్తి ఉన్నవారు దీనిని పొంది మేలు చేకూర్చుకోవాలి. ఇటువంటి సందర్భానికి సరిపోలిన అవకాశాన్ని సమీప భవిష్యత్తులో ఆశించలేము. ఇటువంటి మహాపురుషుడు మరల మరల దివి నుంచి దిగిరాడు. ఇటువంటి ప్రయోజనం కొరకు ఇంతకుపూర్వం దిగివచ్చిన వారెవ్వరితోనూ వీరు సరిపోల్చబడరు. ప్రకృతి యొక్క ప్రగాఢ ఇచ్ఛయే అందుకు కారణమయ్యింది. దివ్యకృప ధారాళంగా ప్రవహిస్తోంది. ఇటువంటి కాలం ఇంకా కొన్ని వేల సంవత్సరాలకు కూడా పునరావృతం కాకపోవచ్చు. "ప్రతి ఒక్కరు తన అంతానికి సిద్ధపడి రావాలి" అని మాస్టర్ చెప్పారు. దాని అర్థం ఏమిటంటే, అతడు అనగా అభ్యాసీ అత్యున్నత ఆధ్యాత్మిక స్థాయికి వీలైనంత త్వరలో చేరుకోవాలని, అతని అంత్యకాలంలో పశ్చాత్తాపం చెందకూడదని ఉద్దేశ్యం.**

**మానవుడు భౌతిక సిరిసంపదలు, ఆడంబర ఆనందాలు, గర్వం అన్నీ పొందవచ్చును కాని అవి వచ్చిపోయేవి అనగా అశాశ్వతం అని అతనికి తెలుసు. భౌతికంగా అతడు ఈ ప్రపంచాన్ని విడిచిపెట్టాక అవన్నీ తోడు రావు అని కూడా అతనికి తెలుసు. మంచిగా జీవించలేకపోయినట్లయితే ఈ జీవితం ఎందుకు? 'అతని'కి (అనగా దైవానికి) అంకితం చేయబడినది, 'అతని' కొరకే జీవించినది, 'అతని'లోనే, 'అతడి'చేతనే జీవించబడినదే మంచి జీవితం. అది ఎందుకంటే, దానివలన మానవుడు సంస్కారాలనుంచి మరు జన్మల నుంచి విముక్తుడవుతాడు. అతని లక్ష్యంవైపు, మాస్టర్‌లో (దైవంలో) లయం కావటానికి యాత్ర చేస్తాడు. ఇదంతా అంతర్నేత్రానికే కాని బాహ్య నేత్రానికి కనిపించదు. జీవితంలో కనుక ఉత్తమంగా జీవించలేక పోయినట్లయితే, ఆత్మ తన దేహత్యాగం తర్వాత తాను ఈ భూమి మీద చేసిన తప్పు తెలుసుకుంటుంది, అయితే దానిని పునరుద్ధరించుకోవటానికి కాలం చెల్లిపోతుంది. కనుక మాస్టర్ ఈ అంధత్వం (మాయ) నుంచి మనకు కనువిప్పు కలిగించి, మనం చేసిన తప్పిదాలను కాలం తీరకముందే గ్రహించగలుగునట్లుగా చేయుగాక!**

ఆఖరి మాటగా చెప్పాలంటే, ఆ మూలం (Source) అనగా అంతిమం చేరటానికి దీక్షతో బాగా శ్రమించటమే జీవిత ప్రయోజనంగా భావించాలి. దానికి అనగా ఆ విధంగా **అక్కడికి చేరటానికి సహజమార్గం అతి దగ్గర దారిని చూపుతుంది, అందుకు ప్రతిఫలం ఏమీ ఆశించదు.** అది కుమిలిపోకుండా చేయునది కాకుండా చలనం కల్పించేదిగా ఉంటుంది. అది నిగ్రహశక్తి, ఆటపాటలులేని భావ సమైక్యతతో కూడిన సమతుల్య స్థితిని (equipoise, equanimity and equilibrium) పునరుద్ధరిస్తుంది. మన శారీరక కార్యకలాపాలన్నీ సక్రమంగా నిర్వర్తించబడతాయి, మానసిక ధోరణులు క్రమబద్ధీకరించబడతాయి, బాహ్య ప్రపంచం మీద వ్యామోహం లేదా అభిరుచి క్రమంగా తొలగించబడుతుంది. అది భౌతిక జీవనంలోను, ఆధ్యాత్మిక జీవన మార్గంలోను సమతుల్యతకు స్థానం కల్పిస్తుంది. ఆంతరిక బంధానాలన్నీ తెగిపోయి, కాలం, దూరాల పరిధి తొలగిపోతుంది. **మీకు మాస్టర్ దూరంగా ఉన్నారని అనిపించదు.** అలాగే మాస్టర్‌ను చూసి చాలా కాలమైంది అని కూడా మీకు అనిపించదు. భౌతికంగా ఆలోచించే అపవిత్రతకు వ్యతిరేకమైన పవిత్రత కాకుండా అసలైన పవిత్రత ఏర్పడుతుంది. **ఈ పవిత్ర స్థితి ఎటువంటిదంటే, అది మలినం**

**కాబడదు. అలాగే కాలుష్యం చెందదు. అది వాటికి అతీతంగా ఉంటుంది. కనుక అప్పుడు క్రొత్త సంస్కారాలేవీ ఏర్పడవు. అహంభావం నశించిపోతుంది. అప్పుడు మీరు వైభవోపేతమైన వలయాల (Rings of splendour) గుండా దూసుకుపోతూ, వానిలో లయమైపోవటానికి సన్నద్ధమవుతారు. అలా ముమ్మందుకు, అనుభూతిని చెప్పటానికి అవకాశంలేని ప్రాంతాల (రీజియన్స్) గుండా సాగిపోయి మీరు ఆ అనంతానికి చేరువౌతారు. ఆ అనంతం అంటే, అది అంతం ఉన్నదానికి అతీతంగా, అతిదూరంగా ఉంటుంది. ప్రతి అడుగులోను మాస్టర్‌పైన ఆధారపడి ఉండటం జరుగుతుంది. ఇవి మాత్రమే కాదు. ఇవి సహజమార్గానికి చెందిన అతికొద్ది దృష్టాంతాలు మాత్రమే.**

నిశితంగా చదివే వారికి, ఇది సహజమార్గం యొక్క ముఖ్య సూత్రాలు మరియు ఆచరణ గురించిన సంక్షిప్త సమాచారంగా కొంతవరకు అవగాహన కల్పిస్తుంది. **అదే కనుక నిజమైన అభ్యాసీకయితే, మాస్టర్‌పట్ల ప్రేమ మాత్రమే ముఖ్యమని చెప్పాల్సి ఉంటుంది.** దీని రహస్యం ఏమిటంటే, అది సమస్యలన్నింటినీ పరిష్కరింపజేస్తుంది, అన్ని విషయాలను సులభసాధ్యం చేస్తూ, మాస్టర్ కృపను తనకు అనుగ్రహింపబడేలా చేస్తుంది.

ఈ విశిష్టమార్గంలో మాస్టర్ మనకు తోడుగా నిలిచి ఉండునట్లుగా చేయగాక!

# 48. సహజమార్గం - దాని సరళత్వం

**(ఆగష్టు 10, 1986వ తేదీ తిర్‌పూర్‌లో ఫౌండర్స్ డే సందర్భంగా ప్రచురించబడిన సావనీర్‌లో డాక్టర్ వి. పార్థసారథిగారి ఆంగ్ల వ్యాసానికి అనువాదం)**

సహజమార్గం సులభమైనది, సహజమైనదిగా ఉండి భగవత్ సాక్షాత్కారానికి ఆచరణాత్మకమైన మార్గాన్ని విశదం చేస్తుంది. అది చాలా సరళం, నిరాడంబరం అయినదిగా ఉండి, ఎటువంటి ప్రచార మేళవింపులేనిదిగా ఉంటుంది. నిరాడంబరం అనగా దుస్తులులోను, భావప్రకటనలోను, సంభాషించటంలోను ఇంకా జీవనసరళిలోను అవలంబించేదిగా అనిపించవచ్చు. అలా కాకుండా– **"నిరాడంబరత అనేది ప్రకృతి యొక్క అసలైన స్వభావం.** అది, పరిపూర్ణత్వంలో (Absolute) దాగి ఉన్న స్థితిలో ఉన్న దానికి ప్రతిబింబమైనదిగా ఉంటుంది. అది అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. ఖచ్చితంగా చెప్పాలంటే, అది అంతిమం యొక్క అత్యంత స్వచ్ఛమైన రూపం. వాస్తవంగా ఇది ప్రకృతి యొక్క జీవపదార్థం (Life-substance of Nature). ఈ స్థానం నుండే క్రియాత్మకం కావటం ప్రారంభమవుతుంది, అది అసలైన మూలం (Absolute). **ప్రకృతి యొక్క స్వచ్ఛమైన శక్తి ఏదైతే దాగి ఉందో (అంతర్నిహితంగా) దానిని మీరు స్వయంగా అల్లుకున్న గూడును ఛేదించుకుని మళ్ళీ స్వంతం చేసుకోవాలి.** ప్రతి ఒక్కరికీ ప్రత్యక్షంగా ఉన్న ఆ ప్రకృతి యొక్క నిరాడంబరతను ఆదర్శంగా తీసుకుని, మీరు తలపెట్టిన లక్ష్యాన్ని పొందటానికి తగిన విధంగా మీరు సిద్ధం కావాలి. అది ఏ విధంగానంటె, అన్ని జ్ఞానేంద్రియాలు కలిసికట్టుగా అయిపోయి, దానితో గత సంస్కారాలన్నీ మసకబారిపోయిన తర్వాత ఎలా ఉంటుందో ఆ విధంగా తయారుకావాలి. అప్పుడు మాత్రమే మీరు స్వయంగా 'అతిని'వైపు స్వచ్ఛంగా మీ దృష్టిని మరల్చినట్లు భావించుకోగలరు."

దృఢమైన అభిప్రాయాలు, గాఢంగా పాతుకుపోయిన ఆలోచనలు ఆధ్యాత్మికతకు భంగం కల్పిస్తాయి. "ఆధ్యాత్మికమార్గంలో ఉన్నవారు ఎవరైనా మానసికంగాను, ఆత్మికంగాను (ప్రవర్తనలోను) చాలా సరళంగా ఉండాలి. ఆఖరికి అతడు తన అనుభూతి యొక్క భారాన్ని కూడా తర్వాత కలిగి ఉండనట్లుగా ఉండాలి. వాస్తవంగా, **ప్రగాఢమైన సంకల్పానికి ఇదే అసలైన రహస్యమని మీకు ఈరోజు నేను బహిర్గతం చేస్తున్నాను.** అది అలా ఉండగా, ఏదైనా ఆలోచన లోపల స్థానం కల్పించుకున్నపుడు, దాని ప్రభావం ఉంటుంది. ఈ స్థితిలో స్థిరంగా ఉండటం జరిగినపుడు అది ఒక ఉన్నత శ్రేణికి చెందిన ప్రయోజనంగా ఉంటుంది."

ప్రక్షాళన విషయంలో, మాస్టర్ ఏమంటారంటే, అనవసరమైన విషయాలన్నీ వ్యవస్థ నుంచి బయటకు పొగ లేదా ఆవిరి రూపంలో శరీరం వెనుకభాగం నుండి తొలగిపోతున్నాయని భావించుకోవాలి అని. నిజంగా అది చాలా చిన్న విషయం, సులభం కూడా. అయితే ఈ విధానం యొక్క అంతర్గత భావం మాత్రం చాలా గొప్పదిగాను, అర్థం చేసుకోవటానికి కష్టమైనదిగాను ఉంటుంది. నేల మీద ఉన్న సూదిని బొటన వ్రేలు, చూపుడు వేళ్ళ మధ్య నుంచి తీయాలి కాని, క్రేన్ యంత్రంతో ఎంతమాత్రం పనికిరాదు. దురదృష్టవశాత్తు దీనినే మనం ఆచరిస్తున్నాం. అక్కడ భావ నిర్దేశం ఉంది, **మానవ సంకల్పం పనిచేస్తుంది, విధానం ఉంది. అంచెలంచెలుగా జరిగే ప్రక్రియ ఉంది మరియు ఫలితం ఏమిటో మన దృష్టికి వచ్చింది.** ఇది చెప్పటం చాలా సులభమే. అయినా కూడా, సంవత్సరాల తరబడి కాలం గడిచినా కూడా, అభ్యాసీ ఏమనుకుంటాడు అంటే, "మాస్టర్ అప్పుడప్పుడు మార్గదర్శనం చేస్తున్నారు" అని. అంతేగాకుండా అభ్యాసీగా తను ఇంకా శిక్షణ పొందుతూ, మాస్టర్ యొక్క మార్గదర్శకత్వం పొందాలి అనుకుంటాడు. ఇది అంతులేని కథ. 'వారి' మార్గదర్శకత్వం లభించటంలో సందేహం లేదు. అభ్యాసీ అయినవారు, సావధానంగాను, సూక్ష్మగ్రాహిగాను, గ్రహించగలిగిన నేర్పుగలవానిగాను ఉంటే, నిస్సందేహంగా 'అతని' మార్గదర్శకత్వాన్ని పొందుతాడు. **అభ్యాసీ తనను తాను చివరివరకు అభ్యాసీగానే ఉండటానికే నిశ్చయించుకోవాలి.**

**"వినయ విధేయతలు కలిగి ఉండటంలోనే గొప్పదనం ఉంది.** కనుక ప్రతి అభ్యాసీ విధేయతను అలవర్చుకోవాలి. ఏ ఒక్కరైనాగాని తనను తాను వినయపూర్వకంగాను, అల్పునిగాను భావించుకున్నపుడే గౌరవనీయుడుగాను, ప్రముఖుడుగాను ఎదుగుతాడు. **గర్వం సాధించలేనిదానిని వినయం సాధిస్తుంది.** నా జీవితానుభవంలో గమనించిన దానినిబట్టి, ఆధ్యాత్మిక మార్గంలో పక్షపాతం ((Partiality), అసూయలే (Prejudice) అవరోధాలు కల్పిస్తాయి. దానినే ఒక రకంగా అహంకారం అని చెప్పవలసి ఉంటుంది. అందుచేత ఎవ్వరూ కూడా సద్గుణాలైన ఈ వినయ విధేయతలకు దూరం కాకూడదు. **భగవంతుడు ఏ కులానికిగాని (Caste), జాతికిగాని (Creed), వర్గానికిగాని (Society) చెందినవాడు కాదు కనుక మనిషికి మనిషికి మధ్య భేదం ఉండకూడదు. అందుచేత అహంకారం, గర్వం విడనాడాలి.** ఎవ్వరైనాగాని ఈ సద్గుణాన్ని అలవర్చుకొనకపోయినట్లయితే, అతడు విధిని, ధర్మాన్ని చివరకు ఆధ్యాత్మికతను కూడా వీడి వక్రమార్గం పట్టినట్లే. లాలాజీ కూడా ఈ సత్ప్రవర్తనకు అధిక ప్రాధాన్యత నిచ్చారు."

కొన్ని విషయాల గురించి మిడి మిడి జ్ఞానాన్ని సంపాదించుకొని, ఆధ్యాత్మిక అంశాలమీద ధారాళంగా ఉపన్యసించటానికి, తర్కంలో విజేతగా నిలవటానికి పుస్తకాలు దోహదం చేయవచ్చునుగాని, వాటి ద్వారానే ఆధ్యాత్మికత ఆచరణ అనేది అసంభవం అనకతప్పదు. ఖచ్చితమైన అవగాహన అనేది ఆచరణాత్మకమైన

విధానంలో శిక్షణ పొందిన తర్వాత మాత్రమే కలుగుతుంది. ఈ విషయంలో జ్ఞానం లేదా మేధస్సు అప్రాధాన్యమని నిరూపించబడతాయి. **జ్ఞానం అనేది కేవలం మెదడుకు సంబంధించినదికాగా సత్యత్వం (రియాలిటీ) అనేది ఆత్మకు చైతన్యం కలిగించేదిగా ఉంటుంది.** కనుక జ్ఞానానికి ఆ సత్తా లేదు. ఆధ్యాత్మిక విజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలలో, వివిధ ఆధ్యాత్మిక దశలలో మానసిక స్థితిని గురించి చదివి వాటి పరిచయం పొందుతామేగాని, ఆచరణాత్మక ఫలితాలకు సంబంధించినంతవరకు మనం వాటికి దూరంగా ఉంటాము.

ఈ సులభం, గురితప్పనిది అయిన ఈ సహజమార్గంలో, మానవునికి సాధ్యపడినంతలో అత్యున్నతమైనది, **మాస్టర్‌లో లయావస్థ. ఈ సరళమైన, ఏకైక విధానాన్ని ఉపయోగించుకుని ప్రయోజనం పొందటం మన వంతు.** మనం కనుక మాస్టర్‌పట్ల ప్రేమ మరియు భక్తితో సక్రమంగా సాధనచేస్తూ, మాస్టర్‌మీదనే ఆధారపడినట్లయితే, మనస్సు క్రమబద్ధీకరించబడుతుంది; చక్రాలు శుద్ధి చేయబడతాయి. భంగపాటు కల్పించే చిక్కులు, చికాకులు, భయాందోళనలు చెదరగొట్టబడి, లక్ష్యం చేరటానికి మార్గం సుగమం అవుతుంది.

**"మీ యొక్క అంతిమ గమ్యానికి అనగా మానవ సాధ్యమైన అత్యున్నత స్థానానికి నడిపించగలిగేది రాజయోగం అంటే రాజయోగం మాత్రమే.** అప్పుడు అక్కడ మీరు ప్రకృతితో సత్సంబంధం కల్పించుకుని దానిలో మీ పరిపూర్ణమైన స్వచ్ఛరూపాన్ని పొందుతారు. మరి ఎటువంటి రూపంగాని, సాధనగాని అటువంటి ఫలితాన్ని సాధించిపెట్టలేవు. మీరే కనుక అత్యున్నతమైన స్థానాన్ని ఆశించినట్లయితే, ఈ విజ్ఞానాన్ని ఆశ్రయించటం అత్యవసరం."

# 49. ఓ! మాస్టర్

**(మార్చి / మే 1983లో సహజమార్గ్ పత్రికలో ప్రచురించబడిన డాక్టర్ వి. పార్థసారథిగారి ఆంగ్ల వ్యాసానికి అనువాదం)**

ఇప్పుడు చెప్పవలసింది ఏమిటంటే, నేను మన పూజ్య మాస్టర్‌ను గురించి ఏవో కొన్ని మాటలైనాగాని చెప్పటానికి తగినవాడను కాకపోవచ్చు. ఎందుకంటే, **మాస్టర్ స్వయంగా మనం 'వారి'ని చూడటానికి వెళ్తున్నామేకాని వాస్తవానికి 'వారి'ని చూడటంలేదు అని చెప్పేవారు.** మనం 'వారి'ని చూస్తాము, ఎలాగంటే మన బాహ్య చక్షువులతో వారిని చూడటానికి ఆరాటపడతాం, కాని **'వారి'ని మన అంతర్నేత్రాలతో 'వారి' దర్శనం పొందటానికి శ్రమించము. పవిత్రమైన హృదయంతోను, ప్రేమ మరియు భక్తితోను, ఒక అభంశుభం తెలియని వ్యక్తి ఒక ఖాళీ భిక్షాపాత్రలో (అనగా హృదయంతో), 'వారి'లో ఐక్యమైపోవాలను కోర్కె మినహా మరెటువంటి కోర్కెలేనివానిగా 'వారి' ద్వారంవద్ద సహనంతో వేచి ఉండాలని మాస్టర్ మన నుంచి ఆశిస్తారు. ఈ విధమైన సాధన 'వారి' ద్వారాన్ని గట్టిగా తట్టుతుంది. అప్పుడు 'వారు' మనల్ని స్వాగతిస్తారు. "దైవం నీలో ఉన్నాడు, కాని నీవు 'ఆతని'లో లేవు."** "లాలాజీ మహరాజ్ ఎప్పుడు కూడా ఆదర్శవంతమైన సత్ప్రవర్తన అలవర్చుకోవాలని చెప్పేవారు. జీవన విధానం అతినీతివంతంగా ఉండాలి.

ఆ విధంగా తయారుకానట్లయితే, అన్నిటికంటె శ్రేష్టమైనది, పొంద దగినది అయిన ఉత్తమ ఆధ్యాత్మికతను పొందటానికి ఏ వ్యక్తీ సమర్థవంతుడు కాలేదు" అని చెప్పారు. **కనుక ఈ విధమైన పవిత్ర మార్గాన్ని అనుసరించటం గురించి కేవలం వినటమో లేక చదవటంతోనో సరిపోదు; దానిని నిత్యజీవితంలో అనుసరించాలి, ఆచరించాలి.** "సత్యవంతమైన ప్రేమ, పవిత్రమైన మనస్సులో ఉదయిస్తుంది. అది దివ్యప్రకృతితో జతపడి ఉంటుంది. ఆ అంతుబట్టని వానిని, మనల్ని మనమే గుర్తించలేనపుడు మాత్రమే గుర్తించగలం. కొన్ని సమయాల్లో ఇటువంటి విషయాలు దృష్టికి వస్తూ పోతూ ఉంటాయి. **మనం మాత్రం వాటిని గ్రహించి శాశ్వతంగా మనలో నిలుపుకోవాలి. అప్పుడు నీవు పైకి ఎదుగుతావు."** "ఒక అభ్యాసీ కనుక ధ్యానం ఆచరిస్తూ ప్రేమను పెంపొందించుకోగలిగితే నా దివ్యకార్యం వృథా కానట్లే." కనుక మాస్టర్ ఆశించిన విధంగా **మనం ఎప్పుడు 'వారి'ని చూస్తాం?** – 'వారి'ని 'వారి'లో సశక్తియుతంగా ఉన్నట్లుగా ఎప్పుడు చూడగలుగుతాము? **"మనం దారి మరచినప్పుడే, అసలైన దారి ఏర్పడుతుంది." – అది ఎప్పుడు అంటె, మనం 'వారి'లో పూర్తిగా మునిగిపోయి, వారిలో 'లయ'మవ్వటం ఆరంభమైనపుడు మాత్రమే.** బహుశా ఆ దశలో మనం ఏమీ వ్యక్తం చేయలేనట్లు అవుతుంది. కనుక వారిని గురించి వ్రాయటానికి ఇది పరిమితం.

లాలాజీ మహరాజ్, బాబూజీలో లయమయ్యారని, **మాస్టర్ స్వయంగా అంతిమ చైతన్యం (Ultimate Consciousness)** అని, **'వారు' ఒక దివ్య పురుషుడు (Divine Personality)** అని, **'వారు' ఒక ప్రత్యేక పూర్ణపురుషుడు (Special Personality) (అనగా పరిమితమైన శక్తులతో దిగి వచ్చిన అవతారునికి భిన్నంగా సర్వశక్తివంతుడు) అంటూ అనేక విధాలుగా చెప్పటమూ, దానికి అంగీకరించటమూ సులభమే కావచ్చు. "My Master' ("నా గురువర్యులు") అను గ్రంథకర్త చక్కగా వ్రాసిన విషయాలను 'వారి' నిరాడంబరత, ఆతిథ్యం, ఔన్నత్యం, సమయపాలన, ఖచ్చితత్వం వంటివి మనం జ్ఞాపకం చేసుకోవచ్చు.** కాని మాస్టర్ (బాబూజీ) మాత్రం "సత్యత్వానికి నీవు స్వాగతం పలకటమే ప్రేమ (Opening yourself to Reality is Love)" అని అన్నారు. అది ఒక నిజమైన అభ్యాసీ స్థితి – "నిరుపమానమైన సంకేతం అయి ఉండగా – సద్గురువు అతడిని 'వారి ధర్శనా'నికి సంసిద్ధం చేస్తాడు. అప్పుడు అతని జీవితం ధన్యమవుతుంది. అప్పుడు అతడు చెప్పగలిగింది, వ్యక్తం చేయగలిగింది చాలా అల్పంగా ఉంటుంది. **అతడు 'వారి'లో అంతర్థానమైపోతాడు."** ఒక విషయాన్ని గురించిన వివరణ ఒక ఎత్తు అయితే, దానిని ఆచరణపూర్వకంగా అనుభూతి చెందటమనేది నిజంగా చాలా సూక్ష్మమైనది మరియు పూర్తిగా వాస్తవికమైనదిగా ఉంటుంది. ఒక ఉదాహరణగా 'వారు' చెప్పిన మాట – **"సూచన (సలహా) ఎంత మృదువుగా ఉంటుందో, దాని ప్రయోజనం అంత గొప్పగా ఉంటుంది (Softer the suggestion, the greater the effect)."** – ఇది అర్థం చేసుకోవటం సులభం, వ్యక్తం చేయటమూ తేలికే, అయినా కూడా ఒక ప్రిసెప్టర్ మాటల్లో దానిని అమలుపర్చినపుడు చాలా వ్యత్యాసం ఉంటుంది. అయితే మనం ఒక విషయం గుర్తుంచుకోవాలి. "నీవు ఒక క్రియాశీలునిగా ఉండి, నీవు ఉన్నావు అని అనుకుంటే, అపుడు అక్కడ ఉన్న శక్తి నీవరకే పరిమితమై ఉంటుంది కాని, బయటకు ప్రసరించదు. అలా కాకుండా **నీవు క్రియాశీలుడవై (పని చేస్తున్నవాడివై), అది**

**నీవు కాదని భావించినట్లయితే, అది దివ్యకార్యంగా అయి, బయటకు ప్రసరించి ఇతరులకు ప్రయోజనకారి అవుతుంది." కనుక ఎవ్వరైనాగాని స్వయంగా మాస్టర్‌లో లీనమై పని ప్రారంభించాలి.** ఉదాహరణకు ప్రక్షాళన విషయంలో ఇచ్చే సూచన చాలా మృదువుగా ఉండాలి, బల ప్రయోగం ఉండకూడదు. కేవలం అనవసరమైనవన్నీ వ్యవస్థ నుంచి బయటకు తొలగిపోతున్నాయి అను సూచన మాత్రం చేసి, కొంతసేపు వేచి ఉన్నట్లయితే, ఒక్క అర నిమిషంలోపుగానే, **మాస్టర్‌గారే ఆ పని నిర్వహిస్తున్నట్లుగా నీవు గ్రహించగలవు. అది చాలా సహజంగా కూడా ఉన్నట్లు తెలుస్తుంది. మాస్టర్ (బాబూజీ) ఇలా అంటారు: "ప్రిసెప్టర్లు మంచిగా పని చేస్తారు. వాళ్ళు పని మాత్రం ప్రారంభిస్తారు, దానిని మాస్టర్ (బాబూజీ) చేస్తారు" అని.** ఇప్పుడు ఒక ప్రశ్న ఉదయించవచ్చు – "ప్రిసెప్టర్ చేసేది ఇంతేనా!" అని. "దీనికి సమాధానం చాలా సులభం –మనం బ్యాంక్‌లో డబ్బు జమచేస్తాం. ఆ డబ్బు మనదే కాని, బ్యాంక్‌ది కాదు. అలా అయినప్పటికీ కూడ, అభ్యాసీ యొక్క ఆధ్యాత్మిక ఉన్నతి కొరకు ప్రయత్నించటం కోసం ప్రిసెప్టరుకు మాస్టర్ సామర్థ్యాన్ని ఇస్తారు. దీనిలోని ఘనత అటు ప్రిసెప్టరుదికాని, ఇటు అభ్యాసీదికాని కాదు. అదంతా 'వారి' కృపయే. ఇంకా చెప్పాలంటే, అంతా మాస్టర్‌కే సమర్పించి, మనం 'వారి' పేరుమీదనే అన్ని పనులు చేయాలి. ఆ విధంగా చేసినట్లయితే మనలోని 'నేను' తొలగిపోయి, వ్యవస్థ యొక్క ప్రతి కణంలోను, నాడులలోను మాస్టర్‌కు స్థానం కల్పించినట్లవుతుంది. ఆ విధంగా **అప్పుడు శూన్యభావం (నెగేషన్) ఆరంభమై మాస్టర్‌లో లయావస్థ వృద్ధి చెందుతుంది** – అంటే ఇది ఎవరి పని అందాము? 'నేను' అని అందామా లేక 'మాస్టర్' అందామా? నా అనుభవం ప్రకారం, మాస్టర్ ఏమి చెప్పారంటే – **"నెగేషన్ మరియు లయావస్థ కవల సోదరీలు"** అని. ఆ విధంగా అవసరమైనంతవరకు మాస్టర్ తక్షణ సహాయం అందిస్తారు. చేయాల్సిందల్లా ఇచ్చేటటువంటి సూచన సున్నితమైనదిగాను, సూక్ష్మమైనదిగాను, మాస్టర్‌పట్ల విధేయత, ప్రేమ, భక్తి కలిగి ఉండాలి. ప్రిసెప్టర్‌గా చేయాల్సిన ప్రయత్నం ఏదైన ఉంటే, దాని ఫలితం దృష్టికి రానిదిగా ఉంటుంది. ఏ విధంగానైనా ప్రయత్నించి చూసినట్లయితే ఎవరికివారు స్వయంగా సులభంగా తీర్మానించుకోగలరు. **"నీవుగా చేస్తున్నట్లయితే, కష్టం ఎదుర్కొనవలసి వస్తుంది." ఆర్తితో హృదయం నుంచి పిలుపు ఉన్నట్లయితే మాస్టర్ యొక్క ఆధ్యాత్మిక సహాయం ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది. భౌతిక విషయాలలో కూడా 'వారు' సహాయం చేస్తారు. నీ దృష్టి తప్పుదారి పట్టినపుడు 'వారు' గమనిస్తారు. 'వారు' తమ దీపకాంతితో మార్గం చూపించి, తడబడుతున్నప్పుడు తమ సహాయాన్ని ఆసరగా అందిస్తారు; నీవు నిస్సహాయుడవై దిక్కుతోచనపుడు, నీ భారమంతా తమ భుజాన వేసుకుని, దివ్య రక్షణ కవచంతో నిన్ను కప్పుతారు. అత్యవసరమైన సందర్భాలలో 'వారి' సహాయానికి ఫలానా పని అనగా గణాంక విషయాలలోగాని (Accounts), పరిపాలనా విషయాలలోగాని (Administrative matters) అన్నింటిలోను వెనుకాడకుండా సహాయపడతారు.** ఈ సందర్భంలో నేను కనీసం మూడు నాలుగు సంఘటనలు వివరించగలను. దుర్భరమైన పరిస్థితులు ఎదురైనపుడు అవి సునాయాసంగా నివారించబడ్డాయి. **అభ్యాసులు, ఆ విధంగా కొద్ది నిమిషాలలోనే వారికి మాస్టర్ నుంచి చేకూరిన సహాయం గురించి వివరించమని కోరినపుడు, వారు చెప్పినవి వ్రాయాలంటే కొన్ని పుస్తకాల దొంతరలే అవుతాయి. కనుక మనం వారి సలహాను తు.చ. తప్పకుండా పాటించుదాం. ప్రతి అభ్యాసి కూడా వారంలో ఒకసారి**

**ప్రిసెప్టర్‌వద్ద వ్యక్తిగత సిట్టింగ్ తీసుకోవాలి, అలాగే వారంలో ఒక సత్సంగ్‌కు హాజరుకావాలి. ప్రతి ప్రిసెప్టర్ కూడా మరొక ప్రిసెప్టర్‌వద్ద, ఒక సిట్టింగ్ తీసుకోవాలి. ఈ విషయంలో పెద్ద, చిన్న (Senior or Junior) భేదం ఉండనవసరంలేదు.** మాస్టర్ ఇచ్చిన ఇటువంటి అమూల్య సలహాలను మనలో కొంతమంది పాటించకపోవటం దురదృష్టకరం. కనుక గట్టిగా చెప్పాల్సివస్తే, మాస్టర్ చెప్పిన విధంగా **అనుభూతి చెందటంలో ఆనందంగా ఉంటుంది కాని, కేవలం చదవడం ద్వారానో, అర్థం చేసుకోవడం ద్వారానే ఇంకా చెప్పాలంటే, 'వారు' చెప్పిన దానిపై విశ్వాసం ఉంచి అంగీకరించటం ద్వారానో ఆ ఆనందం కలగదు. ఏదైనా పదార్థం యొక్క రుచి దానిని ఆరగిస్తేనే తెలుస్తుంది.**

**దీనిని తెలుసుకోవటానికి చాలా కుతూహలంగా ఉంటుంది. "సహజమార్గపు యోగీయ ధ్యానాన్ని అనుసరిస్తున్నప్పుడు, ఇచ్ఛాశక్తి దానంతట అదే, ఎటువంటి సంకల్పం లేకుండానే ఏర్పడి, ప్రాపంచిక విధులతోపాటు ఆధ్యాత్మిక విధులు కూడా నిర్వహించబడతాయి. అలా ఉండగా ఒక స్థానంలోకి చేరాక, సంకల్పం అనేది భౌతికరంగంలో కంటె ఆధ్యాత్మికరంగంలో అధిక శక్తివంతంగా అవుతుంది." మాస్టర్, ఆదిగురువు మరీ మరీ చెప్పినట్లుగా సర్వమానవ సహోదరత్వాన్ని వృద్ధిచేసుకుంటూ, సత్ప్రవర్తనను పాటిస్తూ ఉండి, మన అభ్యాసంలో 'వారి' కటాక్షంతో 'వారు' ఆశించిన స్థాయికి మన అందరం ఉన్నతినందుదుము గాక!**

# 50. సహజాతము మరియు ఆధ్యాత్మికత

**(జూలై 1969వ సంవత్సరంలో సహజమార్గ్ పత్రికలో ప్రచురించబడిన డాక్టర్ వి. పార్థసారథిగారి ఆంగ్ల వ్యాసానికి అనువాదం)**

ఒక ఆడ శునకం యొక్క చాతుర్యం – అనగా తన గర్భసంచిని చించుకోవటం, బొడ్డుత్రాడు నుంచి తొలగించి అభిమానంతో తన పిల్లల సంరక్షణ ఎలా చేస్తుందో మనలో చాలామందికి తెలిసిన విషయమే. అదే విధంగా కోడిపెట్ట గ్రుడ్లుపెట్టి పొదుగుతూ వాటిని అప్పుడప్పుడు సమశీతోష్ణస్థితి కొరకు ముక్కుతో తిరగవేయడం, తర్వాత పిల్లలు బయటకు రాగానే వాటికి వెచ్చదనం కల్పిస్తూ, శత్రువుల బారిన పడకుండా కాపాడుతూనే వాటికి ఆహారంగా గింజలను, పురుగులను సమకూర్చి పెట్టుంది. పట్టుపురుగు ద్వారా సిల్కు దారం, వివిధ రకాల పక్షులు తమ గూళ్ళు కట్టుకోవటం, వివిధ జంతువుల ప్రవర్తనాసరళి – ఇవన్నీ కూడా చాలా అద్భుతంగా అనిపిస్తాయి. వీటి ద్వారా ఆయా పనులు జరగటమనేది వాటికి సంక్రమించిన వంశానుగత స్వభావం లేదా సహజాతం మూలంగానే అవి ఆ విధంగా జరపటానికి ఎటువంటి శిక్షణ ఇవ్వబడలేదు, అవి వాటిని చేయటానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదు. శాస్త్రజ్ఞానాన్ని గాని, పని నైపుణ్యాన్ని గాని మనం తెలుసుకోవటమో లేక నేర్చుకోవటమో చేసినట్లుగాకుండా అవి (జంతువులు, పక్షులు) వాటి పనిని సహజసిద్ధంగానే చేస్తాయి. అంటే ఇటువంటివన్నీ జీవజాతుల సహజ లక్షణాలన్న మాట. మరల మనం జంతుశాస్త్రం, వృక్షశాస్త్రంలోని విభిన్నజాతుల లక్షణాలను, రసాయన శాస్త్రంలో మూలపదార్థాల పట్టిక (Periodical table)– ఇటువంటివి ఇంకా అనేకంగా పరిశీలించినట్లయితే, వాటి జీవన విధానం, ఆహారం,

పదార్థ నిర్మాణం గురించి తెలుసుకోవటానికి అనువుగా అనేక సముదాయాలుగా విభజింపబడినట్లు మనం అర్థం చేసుకోగలుగుతాం.

ఈ సహజాతం అనేది ఎటువంటి ముందాలోచన మరియు ప్రయత్నం లేకుండా జరిగే ప్రక్రియ, ఇలా అప్రయత్నంగా జరిగే విధానం, మానవునిలో కూడా ఉంది. ఇదంతా అతని దివ్య ప్రకృతికి చెందినదిగానే ఉంటుంది. అయితే ఇది అతని సంస్కారాలు, స్థూలత్వం మూలంగా మసకబారిపోయింది, మకిలిపట్టిపోయింది. దీనికి తగినట్లుగా మన పూజ్య గురువర్యులు ఒక ప్రశ్నకు చెప్పిన సమాధానాన్ని ఉదహరించవచ్చు. ప్రశ్న ఏమిటంటే, “మానవుడు ఒక ఫౌంటెన్ (నీటి చలమ)ను ఇష్టపడతాడు, ఎందుకు?” అందుకు చాలా చిన్నది, చక్కని సమాధానం ఈ విధంగా చెప్పారు: “మొట్టమొదటి కారణం అది అతని కంటికి ఇంపుగా అనిపించింది. రెండవ కారణం ముఖ్యమైనది, ఎందుకంటే మానవుడు సృష్టించబడిన తర్వాత చాలా సూక్ష్మస్థితిలో ఉండి పరమానంద సాగరాన్ని (Ocean of Bliss) చూస్తూ సంతోషించసాగాడు. అతని ఉన్నత తరంగాలకు పెనుగాలులు తోడైనపుడు, 1953లో జరిగిన సంఘటనలాగా ఉంటుంది.

ఆ పత్రికలో ఈ విధంగా వ్రాయబడింది: ఒకానొక రోజున విపత్తుకు గురికానున్నది బ్రిటన్ మాత్రమే కాదు. హాలెండ్‌లో పరిస్థితి చాలా దారుణంగా ఉంది, అది ఇప్పటికే కృంగింది, ఇంకా కృంగిపోతూనే ఉంది.

బ్రిటన్‌లో జరుగుతున్న ఈ ముంపు కారణంగా, నార్త్‌సీకి (North sea) ఆనుకుని ఉన్న భూభాగాలు కూడా ప్రభావితమవుతాయి.

ఒక రిపోర్టులో, బ్రిటన్ పశ్చిమభాగం మెరకపడటం వేల్స్‌లోని హార్లిక్ కాజిల్ (Harleich Castle) మెరకపడటానికి సాక్ష్యంగా నిలుస్తుంది అని చెప్పబడింది. ఆ కోట (castle) మధ్య వేల్స్ తీరంలో 1286లో నిర్మించబడింది. సముద్రానికి దగ్గరగా అందుబాటులో ఉండటానికని ఒక నీటి ద్వారం (a water gate) కూడా ఏర్పాటు చేయబడింది. అది ఇప్పుడు సముద్రానికి ఒక కిలో మీటరు దూరంలో ఉండి క్లిఫ్టాన్ రీటర్ (Clifftan-Reuter) మీద నిలిచి ఉంది.

నేను ఇప్పుడు ‘సత్యోదయం’ (Reality at Dawn) పుస్తకంలోని ‘నా అజ్ఞాత దృశ్యం’ (My Vision) అను భాగం నుండి ఉదహరిస్తున్నాను.

“ఈ ప్రస్తుత ఎత్తుకు ఎదగటం మూలంగా, చాలా విపరీత పరిణామాలు చోటుచేసుకుంటాయి, దాని మూలంగా ఇప్పుడు మనం చూస్తున్న ప్రపంచపటం కంటె వాటి వలన ఏర్పడే క్రొత్త ప్రపంచపటం చాలా భిన్నంగా ఉంటుంది. గ్రేట్ బ్రిటన్ జాతకం చాలా దైన్యంగా ఉంటుంది. దానిలోని ఒక భాగం అనగా దక్షిణభాగం సముద్రంలోకి క్రుంగిపోతుంది. లండన్ నట్టనడుమ ఒక అగ్ని పర్వత శక్తి (Volcanic energy) పొంచి ఉంది, అది పని చేస్తూ ఉంది. కాలక్రమంలో ఆ అగ్నిపర్వతం బ్రద్దలై విజృంభిస్తుంది. ఆ సింధు శాఖ (Gulf stream) తన గతిని మార్చుకుంటుంది; దానితో ఆ దేశం అత్యంత శీతలంగా అయిపోతుంది. యూరప్ పరిస్థితి కూడా అదే విధంగా ఉంటుంది. కొన్ని చిన్న దేశాలు వాటి ఉనికిని కోల్పోతాయి.

**(Reality at Dawn, 3rd Ed., P. 118)**

మన మాస్టర్ అటువంటి ప్రత్యేక శ్రేణికి చెందిన మహాపురుషుడు అని, వారి ముందు ఈ ప్రకృతి ఒక తెరచి ఉంచబడిన పుస్తకమని తెలియజేయాలి అను ఉద్దేశ్యంతో నేను ఈ ప్రయత్నం చేసాను. 'సత్యోదయం' (Reality at Dawn) 1954వ సంవత్సరంలో ముద్రించబడినప్పటికీ, నాకు తెలిసినంతలో అది 1948వ సంవత్సరంలోనే వ్రాయబడింది. ఆ విధంగా ఇప్పుడు శాస్త్రజ్ఞులు నిర్ధారించినవన్నీ రెండు దశాబ్దాలకు మించి అంతకుపూర్వమే వెల్లడించబడ్డాయి.

మనం మిషన్ మరియు మాస్టర్ యొక్క ప్రాముఖ్యతను గుర్తించి అందుకు తగినట్లుగా ఎదగాల్సిన సమయమాసన్నమైంది.

# 51. బాబూజీ సుభాషితాల సముదాయం

మానవుడు చేసిన కర్మల ఫలితమే ముఖ్యంగా అతని సమస్యలకు కారణమవుతుంది. దివ్యసంకల్పం ద్వారా ఈ అనంత సృష్టికి దైవం కారణభూతుడైనట్లుగానే, మానవుడు తన స్వంత సంకల్పం ద్వారా ఈ అల్పమైన సృష్టికి కారణమయ్యాడు. దాని ఫలితంగా అతడి సత్యవంతమైన అహం జటిలమైన స్థూలత్వంతో పూర్తిగా కప్పబడిపోయింది. ఆ పనికి బాధ్యత వహిస్తున్నవి – మానసం (Psyche), చిత్తం (చైతన్యం Consciousness), బుద్ధి (Intellect) మరియు అహంకారం (Ego). ఇవి సంస్కారాలు ఏర్పడటానికి దారితీసి, అవన్నీ కలిసికట్టుగా 'సత్యవంతమైన అహం' (Real Self) మీద ఒక వల పన్నుతాయి. మన అల్పసృష్టికి ఇది అసలైన రూపం. అందుకుగల ఒకే ఒక్క పరిష్కారం ఏమిటంటే, ఈ సృష్టికి అంతం (ప్రళయం) కల్పించటమే. ఎప్పుడైతే ఈ వల లేదా ముసుగు తొలగించబడుతుందో అప్పుడు సత్యవంతమైన అహం బయటపడి, ఆత్మ యొక్క నిజ జీవితం ప్రారంభమవుతుంది. ఆధ్యాత్మికత అంటే దానిని ఈ విధంగా అర్థం చేసుకోవాలి. దానిని నేను "నీవి అనుకున్న వాటన్నింటినీ త్యజించు" అను వాక్యం ద్వారా వివరించదలచుకున్నాను. అయితే, మానవుడు కనుక పైన చెప్పిన తన మనోవృత్తులన్నింటినీ పెంచుకుంటూ పోతే, అతడు కల్పించుకున్న స్వంత సృష్టికి ఇంకా భౌతిక ఉనికిని జోడించుకున్నట్లవుతుంది. దానితో ఆ భౌతికతను అతడు కరిగించివేయటానికి బదులు ఇంకా స్థూలంగా తయారుచేస్తాడు. కనుక ప్రతిదీ ఆ అధిదైవానికి (Supreme Master) అర్పించటమో లేక శరణాగతుడు కావటమో ఒకే ఒక్క విధానమవుతుంది. దీనితో మానసిక వృత్తులన్నీ సద్దుమణిగిపోయి సంస్కారాలేవీ ఏర్పడకుండా ఉంటాయి. దీనినే కనుక సాధించగలిగినట్లయితే నీవు సాక్షాత్కార దిశగా ఎంత దూరం పురోగమించిందీ నీకు నీవుగా ఊహించుకోగలవు.

బలహీనతలు, లోపాలు ప్రతి ఒక్కరిలోను ఉంటాయి అనటానికి సందేహించనవసరంలేదు కాని, వాటిని నిరాశా దృష్టితో ఎందుకు చూస్తారో నాకు అర్థం కాదు. మనం ఎప్పుడూ కూడా నిస్పృహ చెందకూడదు. నిరాశ నిస్పృహలు ఆధ్యాత్మిక జీవితానికి విషతుల్యం వంటివి. దృఢ సంకల్పం, విశ్వాసం మరియు పట్టుదల అనేవి ఆధ్యాత్మికతకు అత్యంత అవసరం. మన మనస్సును ఆవరించి ఉన్న ఆ నిరాశ నిస్పృహ మేఘాలను తరిమికొట్టాయి.

అన్నిరకాల మనో వ్యాధులకు, దాని బలహీనతలకు విశ్వాసం మరియు ప్రేమ గురితప్పని మందులు. జీవన సమరాలను జయించటానికి, పరమానందాన్ని పొందగలిగేవారికి అవి ధైర్యాన్ని చేకూరుస్తాయి.

ప్రతి ఒక్కరూ ఒకే రకమైన ప్రతికూలతలను ఎదుర్కొంటున్నారు. అయితే ఉన్న భేదం ఏమిటంటే, కొందరు వాటిని దైవం ఇచ్చిన బహుమతిగా సంతోషంగా స్వీకరిస్తున్నారు; మరికొందరు వాటిని ద్వేషించి, పరితాపం చెంది వాటిపట్ల క్రోధాన్ని కల్పించుకుంటున్నారు. ఇవి మన కష్టాలకు తోడై మనల్ని విముఖులుగా చేస్తాయి. అందుకుగాను మనం పరిస్థితులకు, పరిసరాలకు అనుకూలంగా మార్పు చెందటమే బహుశా ఏకైక ఉత్తమ పరిష్కారమవుతుంది. అప్పుడు ఈ ప్రతికూలత అనేది మనల్ని వేధించే ప్రభావాన్ని కోల్పోతుంది. మన సహజమార్గం యొక్క **7వ నియమానికి ఇది నిజమైన అన్వయం, దానిపై మీరు ప్రత్యేక దృష్టి నిలపాలని నేను భావిస్తాను. మేవారుకు చెందిన సెయింట్ మీరాబాయి, భక్తి మరియు శరణాగతి యొక్క సజీవ దృశ్యం, మనకు ప్రేరణ కలిగించు ఉదాహరణగా నిలుస్తుంది. శ్రీకృష్ణ భగవానుడు ఆమె కొరకు పంపించాడు అనే మిషతో ఇచ్చిన విషాన్ని కూడా ఆమె సంతోషంగా స్వీకరించింది. ఆ విషం ఆమె శరీరంలో ప్రవేశించగానే దాని విషప్రభావాన్ని కోల్పోయి, అమృతతుల్యంగా మారిపోయింది. భక్తి మరియు శరణాగతి అటువంటి సత్ఫలితాల నిస్తాయి.** ఒకవేళ భరింపశక్యంకాని ఆందోళనలకు గురికావటం తప్పని పరిస్థితుల్లో, ఎవ్వరైనాగాని ప్రార్థనను ఆశ్రయించి, మానసిక ప్రశాంతతను పొందవచ్చు.

**మన కోరకలే ముఖ్యంగా మన దుఃఖానికి కారణమవుతాయి.** అప్పుడు మన మింక, కోరికలకు బానిసలుకాని స్థితిని లేదా కోరికల నుంచి స్వేచ్ఛను ప్రసాదించమని భగవంతుని వేడుకుంటాం. అటువంటి కోరికలు లేని స్థితి కలగకుండా సమతుల్య మానసిక స్థితిని పొందటం అసాధ్యం. కోరికలు లేకపోవటం అంటే మనలో ఇకమీదట సంస్కారాలు ఏర్పడకుండా నిలుపుకుంటాము. ఇక అప్పుడు మిగిలిందల్లా గత సంస్కారాల ప్రభావాన్ని భోగించి, అది పూర్తయ్యాక ముక్తి స్థాయికి సాగిపోవటమే. ఈ విధంగా మాస్టర్ నిర్ణయించిన ఆధ్యాత్మిక శిక్షణ విధానంలో మానసిక పరిశుద్ధత (Purging of mind) మరియు, సంస్కారాల ప్రక్షాళన (Cleaning of samskaras) ముఖ్యావసరాలుగా ఉంటాయి.

నేను (బాబూజీ), మన సంకల్పానికి, దైవ సంకల్పానికి మధ్య సంఘర్షణ ఏర్పడినందువల్లనే కష్టాలు, బాధలు కలుగుతాయని చెప్పగలను. అటువంటి సంఘర్షణయే కనుక ఉన్నట్లయితే, అప్పుడు నిజమైన భక్తి యొక్క అవసరం ఉందని నిరూపితమవుతుంది.

**నేను (బాబూజీ), మరణమంటూ ఉన్న ఏ ఒక్కరైనాసరే దుఃఖాలను తప్పించుకోలేరు అని నేను నమ్మటమేకాదు అనుభవపూర్వకంగా చెబుతున్నాను. ఒక విధంగా చెప్పాలంటే, అవి మనకు విశ్వాసపాత్రమైన మిత్రులు.** ఎందుకంటే, అవి మనకు అవసరమైన సందర్భంలో మనల్ని విడిచిపోకుండా ఉంటాయి. నిజం చెప్పాలంటే, మన కష్టాలను మన ఆలోచనలు, సంకల్పం మూలంగా, మనమే దుఃఖమయం చేసుకుంటున్నాం. అయస్కాంతానికి దక్షిణ, ఉత్తర ధృవాలు ఉన్నట్లే, ప్రతి దానికి సంతోషం, విచారం రెండు కొనలుగా ఉంటాయి. అయస్కాంత విషయంలో, దాని భిన్న ధృవాలు ఒకదాని నొకటి ఆకర్షించుకుంటాయి అనగా దక్షిణ ధృవం ఉత్తర ధృవాన్ని, ఉత్తర ధృవం దక్షిణ ధృవాన్ని ఆకిర్షిస్తాయి. **అదే విధంగా సంతోషం విచారాన్ని,**

**విచారం సంతోషాన్ని అంటిపెట్టుకుని ఉంటాయి (కష్టసుఖాలు కావడికుండలు అన్నట్లుగా). పరిస్థితి ఇటువంటిదై ఉన్నప్పుడు, దేనినైనా తప్పించుకోవటం ఎలా సాధ్యపడుతుంది? లేదా దేనినీ తప్పించుకోవటం సాధ్యపడదు. దీనికి నా అభిప్రాయం ప్రకారం ఉన్న ఒకే ఒక్క పరిష్కారం ఏమిటంటే, వాటి నుంచి మన దృష్టిని మరల్చాలి. మన ఆలోచన మరియు సంకల్పం మూలంగా వాటికి బలం చేకూర్చకుండా ఉండాలి. ఆ విధంగా అవి నీరు పోయని మొక్కలు ఎండిపోయే విధంగా చేయాలి. మనం కనుక ప్రతిదీ మాస్టర్‌కు అంకితంచేసి, వారి అభీష్టానికే వదిలివేసినట్లయితే ఇది సులభసాధ్యమవుతుంది. మనం చేయవలసిందల్లా మన బాధ్యతకు నిజాయితీతో కట్టుబడి ఉండటమే. అపుడు ఫలితం భగవంతుని చేతిలో ఉంటుంది. 'అతడు' అనుగ్రహించే దానికి, అనుగ్రహించకుండా ఉన్నదానికి ఆవేదన చెందటమంటే అది అసలైన ప్రేమ, భక్తి సూత్రానికి విరుద్ధం.**

**ఈ ప్రపంచమే విచారమయం మరియు దుఃఖమయం.** వాటికి గురికావటము అంటె, దానిని సరిదిద్దటానికి ఒక అత్యున్నతమైన దానితో శస్త్రచికిత్సకు అవకాశం కల్పించుకున్నట్లుగానే ఉంటుంది. శస్త్రచికిత్స అనగా తల్లి యొక్క అభిమానపూర్వక ఆచరణ వంటిది. ఒక మానవుడు ఆధ్యాత్మిక ఉన్నత శిఖరానికి చేరుకున్నాడు అని అనుకున్నప్పటికీ, అతని జ్ఞానేంద్రియాలకు అయిష్టమైన భౌతిక బాధలకు అతీతంగా ఉన్నాడని అనుకోవటానికి వీలులేదు. నిస్సందేహంగా దానితోపాటు (ఆధ్యాత్మికతతోపాటు) సహనశక్తి కూడ పెరుగుతూ ఉంటుంది. ఇవి నీటి అడుగు పొరలను తాకనట్లుగా ఉంటుంది. మన మిషన్ నియమాలలో ఒకటి, మనకు కలిగిన కష్టాలు, బాధలకు భగవంతునికి ధన్యవాదాలర్పించమని బోధిస్తుంది. దానికి కారణాలు ఉన్నాయి. ఎప్పుడైతే మనం ఆ విధంగా ధన్యవాదాలర్పించటానికి పూనుకుంటామో అప్పుడు ఆంతరికంలో దగ్గర సంబంధం కల్పించుకుంటాము. దాని ఫలితంగా మన శరీరం యొక్క ప్రతి నాడి, పవిత్రతో నింపబడి, దానితో వ్యవస్థ అంతా ఒకే విధంగా అవుతుంది. ఈ విధంగా మానవుడు తన తెలివితో స్వయంగా నరకాన్ని స్వర్గంగా మార్చుకుంటాడు.

ఒకరికి సోమరితనం మూలంగా స్థూలత్వానికి కారణమయ్యిందనే విషయాన్ని గురించి నీకు నేను వ్రాస్తున్నాను. 15 సంవత్సరాల తర్వాత నేను దానికిగల కారణాన్ని గ్రహించగలిగాను. అతడు ఎవ్వరో నీకు తెలుసు. అతడు శ్రీ..... నేను అతడిని కలిసినప్పుడల్లా అతని స్థూలత్వాన్ని అతికష్టంమీద నా శక్తిమేరకు తొలగించాను. కాని అది మళ్ళీ ఏర్పడుతున్నది. నేను రాయచూర్‌లో జబ్బుపడిన తర్వాత హైదరాబాద్ వెళ్ళినప్పుడు దానికి గల కారణం తెలుసుకున్నాను. **అతనితో ఆ స్థూలత్వానికి కారణం అతని సోమరితనమే**నని చెప్పి, నడక మరియు ఇతర శారీరిక శ్రమను పురమాయించాను. అతని భార్య తన స్థానంలో వంట చేయటం తప్ప, మిగిలిన బజారు పనులు, ఇంటి పనులు అన్నీ ఆమెకు బదులు అతడే చేయాలని చెప్పాను. అతడు ఆ విధంగా పని చేయటం ప్రారంభించాక అతని స్థూలత్వం దానంతట అదే తొలగిపోయింది. ఉత్సవ సందర్భంలో శ్రీ మహేంద్రకర్ నన్ను కలిసినపుడు, అతని ద్వారా శ్రీ కుమారస్వామికి ఏమని కబురు పంపాను అంటే, అతడు నేను చెప్పినట్లుగా ఆచరించకపోయినట్లయితే అతడు తప్పనిసరిగా కాన్సర్ వ్యాధికి గురవుతాడని చెప్పాను. దానికి తగిన అవకాశాలు అతనిలో ఏర్పడుతున్నట్లు నేను గ్రహించాను. **సోమరితనం**

**అనేది తన అహంకు దాసోహం అని, నాకు వింత అనుభూతిగా నిలిచింది. ఇంకోరకంగా చెప్పాలంటే, మానవుడు తన అహంకు సమర్పితమైపోతే అది అతని ఆధ్యాత్మిక పురోగతికి ఆత్మహత్యగా అవుతుంది.**

పని అంటే పని చేయటమే మన ధ్యేయంగా ఉండాలి. ఎందుకంటే, జీవితం ఎప్పుడు అంతమవుతుందో ఎవ్వరూ చెప్పలేరు.

ఒక మానవుడు సెంట్రల్ రీజయన్ (కేంద్రమండలం)లో ప్రవేశం పొందిన తర్వాత ఇంక యాత్ర అనేది ఉండదు. ప్రతి వలయంలోను ఒక ప్రత్యేకమైన శక్తి నిగూఢమై ఉందని నేను భావిస్తున్నాను. ఆ పవిత్ర శక్తికి 'అతని' ఉనికియే కారణం. నాకు తెలిసినంతవరకు, ఈ వలయాలను ఏ ఒక్కరు కూడా తమ స్వప్రయత్నంతో దాటలేరని నేను భావిస్తున్నాను. **అందుచేత ఇక్కడ మార్గదర్శకుని అవసరం ఎల్లప్పుడూ ఉంటుంది.**

# 52. ఎప్పటికీ మరువదగని విషయాలు

**ఈ సంస్థ ఎవ్వరిది? ఇది పూజ్య శ్రీ బాబూజీ మహరాజ్‌కు చెందినది. తమ గురుదేవులైన పూజ్య శ్రీ లాలాజీ మహరాజ్ – శ్రీ రామచంద్రజీ మహరాజ్, ఫతేఘర్ గారి పేరుతో స్థాపించబడింది.**

**ప్రశ్న: పరిపక్వ ఆలోచన అంటే ఏమిటి?**

**మాస్టర్ (గురువు): "ఒకే ఒక్క లక్ష్యం. ఒకే ఒక్క గురువు మరియు ఒకే ఒక్క విధానం"గా ఉండాలి.**

**లాలాజీ:** "సత్ప్రేమికులు చాలా అరుదుగా ఉంటారు. ఎప్పుడైతే వారికి అభిమానమైన వాతావరణం ఎక్కడ కనిపిస్తుందో వారు దానివైపుకు వెంటనే మరలిపోతారు. వారు ఆ ధ్యాసలోనే మునిగి ఉంటారు. వారికి దానికిమించిన కోరిక మరేదీ ఉండదు. ఇది నేటి సామాజిక పరిస్థితి. కొంతమంది ఆధ్యాత్మికత (బ్రహ్మవిద్య)ను తమ సంపదతో కొనుగోలు చేయాలని భావిస్తారు. కనీసం ఉత్తమ శిష్యులుగానైనా గుర్తింపబడనటువంటివారు గురువుగా గుర్తింపు పొందాలను అభిలాష కలిగి ఉన్నారు."

**లాలాజీ: "నా కాల పరిస్థితులు బాగున్నాయి కాని నీ కాల పరిస్థితులు ఆ విధంగా లేవు. సత్సంగ్‌లో కేవలం సంఖ్యా మాత్రంగా సభ్యులను పెంచవలసిన అవసరంలేదు. ప్రవేశం కల్పించబడినవారు అందుకు అర్హులైనవారుగా ఉండాలి. అటువంటివారు కనీసం నీకు అపకీర్తిని ఏ మాత్రం తెచ్చిపెట్టేవారుగా ఉండకూడదు. దుష్టసాంగత్యం నుండి ప్రతి ఒక్కరూ సాధ్యమైనంతలో తమంతట తాము కాపాడుకోవటం బాధ్యతగా గుర్తించాలి."**

"ఆధ్యాత్మిక మార్గంలో అసంఖ్యాకమైన దివ్యరహస్యాలు ఉన్నాయి. ఒక సత్యాన్వేషకి ఆ మార్గంలో తారసిల్లే ప్రతిదీ **అతడ్ని ప్రోత్సహించేదిగానే ఉంటుంది. అతని పురోగమనం, మాస్టర్‌పట్ల అతనికి ఉన్న ప్రేమ, విశ్వాసాలకు తగ్గట్టుగా ఉంటుంది. ఆధ్యాత్మిక దశల విషయంలో కూడా ఇదే వర్తిస్తుంది."**

**7.02.1945 శ్రీకృష్ణ భగవానుడు:** "ఈ ప్రపంచం సత్వర పరివర్తనం కోరుకుంటూ ఉంది. మన దేశం పవిత్రవంతంగా తీర్చిదిద్దబడాలి. ఆ పనికి నీవు మాత్రమే సమర్థుడవు."

**14.05.1946:** బుద్ధ భగవానుడు నాలో లయమైనట్లుగా స్వామి వివేకానంద నాకు తెలియజేసారు.

**25.02.1945 (రాత్రి 7.30 సమయం):** గురునానక్ సాహెబ్ నాకు సిట్టింగ్ ఇచ్చి నాలో లయమైపోయారు.

**లాలాజీ:** నేను ఈ శక్తులను ఇంకెవరికైనా ప్రసాదించి ఉన్నట్లయితే, అతడు విధ్వంసాన్ని కల్పించి ఉండేవాడు. నా ఆదేశాలన్నీ నీకు మాత్రమే; దానికి తగిన విధంగా నీవు తీర్చిదిద్దబడ్డావు. ఈ శక్తులు మరెవ్వరికీ ఇవ్వబడవు, ఆఖరికి ఆధ్యాత్మిక వారసులకు కూడ. వాస్తవం చెప్పాలంటే, ఉన్నతశ్రేణికి చెందిన ఏ ఒక్క గురువులో కూడా ఈ శక్తులు సమకూరి ఉండలేదు. ఈ శక్తులు సృష్టి యొక్క ఆరంభం నుంచి కూడ గోప్యంగానే ఉంచబడ్డాయి. ఏది ఏమైనా, నేను ఈ శక్తులన్నింటికి ఒక భాండాగారంగా ఉన్నాను. ఒక్క విషయం ఏమిటంటే, మరెక్కడా వ్యక్తంకాని విధంగా, నీవు నన్ను అత్యంత ఉన్నతంగా ప్రేమించావు, దాని ఫలితంగానే నేను నిన్ను ఈ స్థితిలో చూడగలుగుతున్నాను. ప్రేమ ఒక్కటే ముఖ్యమైనది. నీ సహచరుల్లో ప్రేమను పెంపొందించుకునే లక్షణాన్ని కల్పించమని నేను నీకు సలహా ఇస్తున్నాను. ఏదైనా సరే ప్రేమ ద్వారానే సాధించబడుతుంది. దీనితో పోల్చినట్లయతే ధ్యానం, తదితర సాధనలు దానికి సరితూగవు.

ఈ విధంగా సుశిక్షితమైన మానసం కలిగిన వారెవ్వరూ ఇంతవరకు ఉద్భవించలేదు. భవిష్యత్తులో కూడా ఆశించలేము. అందుచేత యువకులకు, పెద్దలకు అందరికీ నీనుంచి ప్రయోజనం చేకూర్చుకోవాలని నేను సలహా ఇస్తున్నాను. ఆధ్యాత్మికమార్గంలో తలపడు సందేహాలు, సంక్లిష్టతలు, ఏవైతే నేటివరకు పరిష్కరించబడలేదో అవి నీచేత పరిష్కరించబడతాయి. ఇటువంటి సదవకాశం మరెప్పుడూ రాదు. ఇటువంటి మహాపురుషుడు ఈ ప్రపంచంలోకి మళ్ళీ వస్తారు అని ఆశించలేము."

**13.02.1945 (రాత్రి గం 8.30 ని॥లకు):** అంతిమం నుంచి నేరుగా కృపను పొందాను. అనగా, నేను అంతిమంతో అతి సన్నిహితం మరియు అవిచ్ఛిన్నమైన సంబంధాన్ని కల్పించుకున్నాను అని అర్థం.

**"దివ్య పురుషుడు ఎవ్వరు?" అను ప్రశ్నకు శ్రీకృష్ణ భగవానుని సమాధానం:** "ఒక ప్రత్యేక కార్యార్థం ప్రకృతి నుంచి ఒక ప్రత్యేకమైన శక్తి దిగివచ్చి ఒక దివ్యపురుషుని ద్వారా రహస్యంగా ఆ పని నెరవేర్చుతుంది. అతడు ఒక అవతార పురుషుని స్థాయిని అనుభవిస్తాడు. సందర్భం వచ్చినపుడు, అతని ఆజ్ఞ ననుసరించి ఆ దివ్యాణువుల ద్వారా వెలువడిన శక్తి పనిచేయటానికి పూనుకుంటుంది."

పూజ్య లాలాజీ నన్ను అధికారం నిర్వహించే శక్తిగా నియమించినట్లుగా స్వామి వివేకానంద నాకు చెప్పారు. అపుడు నేను ఈ విధంగా నివేదించుకున్నాను – "ఒక సేవకుడిని అధికార సింహాసనం మీద కూర్చోపెట్టినప్పటికీ, అతడి స్థానం ఒక సేవకునిగా మాత్రమే ఉంటుంది; అతనికి అధికారం దక్కినప్పటికీ దానికి అతడు విలువనివ్వడు." ఈ సమాధానంతో లాలాజీ అమితంగా సంతోషించారు.

**21.03.1945:** లాలాజీపట్ల నాకుగల ప్రేమకు, నాపట్ల లాలాజీకిగల ప్రేమకు స్వామి వివేకానంద నన్ను పొగిడారు. వారు ఈ విధంగా చెప్పారు: "నా జీవితంలో ఇటువంటి నిదర్శనం నేను ఎప్పుడూ చూడలేదు. దైవాన్వేషణలో జనం తమ నివాసాలను విడిచిపోతారు. లాలాజీ మాత్రం 'వారి' అసలైన నివాసాన్ని నీకోసం వదలివెళ్ళారు. ఒక విముక్తాత్మ నుంచి మనం ఆశించునట్టి మహత్తర త్యాగం ఇదే."

**శ్రీకృష్ణ భగవానుడు:** "ఆధ్యాత్మికతకు అర్హులైనవారు రెండు రకాలుగా ఉంటారు. ఇందులో కొందరు అత్యున్నతమైన వారయితే మరికొందరు మధ్యస్థమైనవారుగా ఉంటారు. అధములైనవారయితే స్వార్థపూరితులుగా ఉంటారు. ఈ మూడు కోవలకు చెందనివారు కూడా మరికొందరు ఉంటారు. ఇటువంటి అత్యుత్తమమైనవారు, కొన్ని వేల సంవత్సరాలకు ఒకసారి, అది కూడా కాలానుగుణంగా జన్మిస్తారు. అతనికి అతడే సాటి. అటువంటి వ్యక్తి దైవ నిర్ణయంతో జన్మిస్తాడు. నీవు అందుకు ఉదాహరణ."

**25.03.1945 స్వామి వివేకానంద:** "నీవు ప్రపంచ సృష్టికర్తగా నియమించబడినట్లు నేను ఇప్పుడే తెలుసుకున్నాను. నీ గురువుగారు దానిని వివరిస్తారు. నీవు మాత్రం ఇది గమనించు. ఈ పదవి సామాన్యమైనది కాదు. ప్రపంచంలో మరెవ్వరికీ దీనిని పొంద సాధ్యంకాదు. కృష్ణభగవానుడు నిర్వహించిన పరీక్షలో నీవు నెగ్గిన కారణంగా ఇది నీకు లభించిన ప్రతిఫలం. తొలిసారిగా ఆదేశించబడిన ఈ ప్రకృతి శక్తులు సూటిగా నీ ఆజ్ఞానుసారం వర్తిస్తాయి. ఈ శక్తులు అనగా బ్రహ్మ, విష్ణు మరియు మహేశ్వరులకు నియమించబడినటు వంటివి. నీ జీవితానంతరం కూడా నీవు ఇదే బాధ్యతను నిర్వహిస్తావు. మరొక ప్రతిఫలం కూడా నీకు రాధగారి నుంచి అనుగ్రహించబడింది. అదేమిటంటే, నీవు ఈ శరీరం త్యాగం చేసిన తర్వాత, పునరుజ్జీవనం కోసం వేచి ఉండకుండా, నీదిగా చెప్పుకుంటున్న ఆ అంతిమం (భూమా)కు నేరుగా చేరుకుంటావు. ఇటువంటి అసాధ్యమైన దానిని శ్రీకృష్ణ భగవానుడు మరియు రాధగార్లు నీకు సుసాధ్యం చేశారు." ఇటువంటి స్థితిలో కూడా నేను నా గురువును విడనాడకుండా మర్యాదను పాటించినందుకు శ్రీకృష్ణ భగవానుడు నన్ను అభినందించారు. "గురువును ఎలా గౌరవించాలో ఇతరులు నిన్ను చూసి నేర్చుకోవాలి. వాస్తవానికి ఒక నిజమైన ప్రేమికుడు తను ప్రేమించినదానిని మినహా మరి దేనిని చూడకపోగా అదే అతని సర్వస్వంగా భావిస్తాడు."

నిన్ను పరిహసించినవారిని ప్రకృతి శిక్షిస్తుంది.

కనుక మనం సంపూర్ణ ఫలితాన్ని సాధించుకోవాలి అనుకుంటే, పూజ్య బాబూజీ మహరాజ్ మీద మన లక్ష్యం నిలుపుకోవాలి అని గ్రహించటం ముఖ్యావసరం. మన సహజమార్గ సాధన మనపై ఎటువంటి సత్ప్రభావం చూపాలన్నా కూడా, సన్మార్గ సూత్రాలను, పవిత్రతను పాటించాలి. అదే విధంగా వినయ విధేయతలు, మంచి మర్యాదలు సత్ప్రవర్తన వంటి మూల నైతిక విషయాలను కూడా అవలంబించాలి.

# 53. అభ్యాసులకు సందేశం

## (24.01.1981 వ తేదీ డాక్టర్ వి. పార్థసారథిగారి ఆంగ్ల వ్యాసానికి అనువాదం)

"Garden of Hearts" పుస్తకం నుంచి ఉల్లేఖించబడినది– "మనం మాస్టర్‌ను ప్రేమిస్తున్నాము అని చెప్పాల్సి ఉంటుంది. సాధ్యపడినన్ని విధాలుగా మనం 'అతని'కి సహాపడటానికి, సేవ చేయటానికి ప్రయత్నిస్తాము, అయినా కాని మన నుంచి 'అతడు' కోరుతున్నది ఆ ఒక్కటి ఏమిటి? అది మన స్వంత ఉన్నతి. 'అతడు' దానికిమించి మన నుంచి ఏమీ కోరుకోడు. 'అతడు' కోరుకునేదల్లా, 'అతడు' మనం ఏ విధంగా ఉండాలని అనుకుంటాడో ఆ విధంగా ఉన్నతి చెందాలని చెబుతాడు. అది 'అతడి'కి సంతృప్తిని ఇస్తుంది. 'అతని' పనికి సార్థకత కలుగుతుంది. ఈ విషయంలో మనం మాస్టర్‌కు తోడ్పడకపోయినట్లయితేను, 'అతని' సంతోషానికి ఏమీ సమకూర్చలేకపోయినట్లయితేను, మనం నిరాశ, అదీ పూర్తిగా నిరాశపర్చినవారమే అవుతాము. ఇప్పుడు మన మాస్టర్ (బాబూజీ) ఇంతకూ చెప్పేదేమంటే, "దయచేసి నా సేవలను సమ్మతించినట్లయితే మీరు కూడా నా అంతటివారు కాగలరు" అని. కనుక ఇది 'మన ఉన్నతి'కి ఇంకా దోహదం చేస్తుంది.

అయితే సక్రమమైన అభ్యాసం, మాస్టర్‌పట్ల ప్రేమ మరియు శరణాగతి పరస్పరం అభినందనీయంగా ఉంటాయి. "ఎప్పుడైతే ప్రతిదీ మనమే చేస్తూ ఉన్నామని అనుకున్నప్పుడే అవరోధం ఎదురవుతుంది." ప్రేమయే ప్రతి పనినీ సులభతరంచేసి, అంతిమ లక్ష్యం కొరకైన మార్గాన్ని సరళం గావించటానికి అవసరమైన మాస్టర్ కృపాధారను వర్షింపజేయటానికి దారి తీస్తుంది. ప్రతి అభ్యాసీ కూడా అవకాశం ఉన్నంతవరకు అతిఎక్కువగా మాస్టర్ (బాబూజీ) ప్రతిబింబించేటట్లుగా ఉండటం మన విద్యుక్తధర్మం. దీనినే కనుక ఆచరించకపోయినట్లయితే, సహజమార్గ వ్యాప్తిని గురించిగాని, మానవాళికి సహాయం చేయటం గురించిగాని మాట్లాడటం అర్థంలేనిదిగా ఉంటుంది. ఇది తప్పితే అంతా దీర్ఘోపన్యాసంలాగా ఉంటుంది. నిస్సందేహంగా అవి ఆశాభావాలేకాని వాటికి తగిన ప్రయత్నంగాని, ఇచ్ఛ లేదా ఆచరణగాని తోడ్పాటు నివ్వనివిగా ఉంటాయి. మాస్టర్ ఆశించేది వీటినే. మనల్ని సహజమార్గ అభ్యాసులుగా గుర్తింపజేసేది మన స్థితి, మన శీలం, మన ప్రవర్తన మాత్రమే కాని సంస్థ చిహ్నం కాదు. ఆఖరికి మన ఏ ఒక్క చర్య అయినా కూడా 'వారి' ఆరోగ్యానికిగాని, దాని హానికిగాని కారణభూతమవుతుందని మనం గుర్తించలేకపోతున్నాము. 'వారి' ఆరోగ్యానికిగాని అనారోగ్యానికిగాని కారణమయ్యేది ఏమిటి? అది మన చుట్టురా మనం కల్పించుకున్న వాతావరణమేకాని మరేమీ కాదు.

ప్రిసెప్టర్ మాస్టర్‌కు సేవచేస్తున్నారను విషయం గ్రహించటం తప్పనిసరి. మనం మాస్టర్ యొక్క శక్తితో పని చేస్తున్నాము. మనం మాస్టర్ యొక్క అనుమతికి లోబడి పని చేస్తున్నాం. మాస్టర్ సృష్టించిన క్షేత్రంలో పని చేస్తున్నాం. కనుక వారు మనకు ఇచ్చిన ఈ మూడు విషయాలు అనగా పని చేయటానికి కార్యక్షేత్రం, పని చేయటానికి అనుమతి మరియు పని చేయటానికి అవసరమైన శక్తి –వీటితో మనం మాస్టర్ కొరకు పని చేస్తున్నాం కాని అభ్యాసుల కొరకు కాదు.

# 54. సౌందర్యం, సద్గుణాల మధ్య వ్యత్యాసం

**(26.02.1970 'సహజమార్గ్' పత్రికలో ప్రచురించబడిన డాక్టర్ వి.పార్థసారధిగారి ఆంగ్ల వ్యాసానికి తెలుగు అనువాదం)**

సౌందర్యం అనేది స్థూలత్వంతో కూడిన వ్యక్తి యొక్క సంస్కారవంతమైన సరస (సరళ) లక్షణమై ఉండగా, సద్గుణం అనేది వ్యక్తికి సంబంధించిన నైతిక ప్రశస్తతను తెలియజేస్తుంది. సద్గుణం అతని విధి నిర్వహణలోను, ఔదార్యంలోను లేదా పవిత్రమైన ఆత్మలోను ప్రతిబింబిస్తుంది.

ఒక ఉపన్యాసకుడు తన భాషణలో అక్కడక్కడ ఆడంబరమైన పదజాలం, సాహిత్యాలంకారాలు జోడించి తన ప్రసంగాన్ని సుమధురంగా, శ్రావ్యంగా ప్రదర్శించి శ్రోతలను ఆకట్టుకుంటాడు. తనకు తోచినట్లుగా ఉత్తమమైన గ్రంథాల నుంచి, ప్రముఖ రచయితల రచనల నుంచి విశేషణాలను వల్లించి తన ప్రసంగాన్ని రక్తికట్టిస్తాడు. అదే కనుక ఒక సమర్థవంతుడైన గొప్ప మూర్తిమత్వపు హృదయం నుండి సంతోషకరమైన భావోద్వేగంతో ఉప్పొంగిన మైమరపించు ప్రేమపూరితమైన పదాలు (వాక్కులు) ఎవరినైనా ఉన్నత కీర్తి శిఖరాలకు చేర్చగలవు.

ఎటువంటి ప్రయాస, ప్రయత్నం లేకుండా సత్యవంతమైన హృదయం నుండి వెలువడే వాక్కులు, సులభంగాను, స్వచ్ఛంగాను ఉండి ఎటువంటి వత్తిడి లేకుండా ధారాళంగా ప్రవహిస్తాయి. అవి అనన్యమైనవిగాను, అసాధారణమైనవిగాను, అనుకరించటానికి వీలుకానివిగాను ఉండి శ్రోతల మనోనేత్రాలను ముగ్ధం గావించి స్థూలత్వాన్ని కరిగిస్తాయి, సత్యరూపమైన అహంను జాగృతం చేస్తాయి. వ్యక్తి యొక్క ఇంద్రియాలకు, ఊహలకు అతీతమైన దూర తీరాలకు అనగా అంతిమానికి (అల్టిమేట్) తీసుకుపోతాయి. ఈ సత్యపూర్వకమైన వాక్కులు అనుభవ పూర్వకమైనవిగా ఉండి, ఎటువంటి పటాటోపం, ఆడంబరం లేకుండా నిష్కాముడైన గురువు ద్వారా ప్రవచించబడి, తానూ ఒక అభ్యాసీలాగానే ఉండి, భగవంతునిపట్ల పూర్ణ విశ్వాసంతో, శరణాగతితో ప్రవర్తిల్లుతూ ఉన్నటువంటి అభ్యాసీని ఆ పరమ లోకానికి తరలించుకు పోతాయి.

స్థూలత్వపు వలయాలలో కూరుకుపోయిన మానవుడు, విలువైన బహుమతులు, సున్నితమైన కోర్కెలపట్ల వ్యామోహం కలిగి ఉండి, వాటిని పొందటంకోసం బాహ్య వృత్తులైన పూజాపునస్కారాలు, ఆచార వ్యవహారాలు మరియు భక్తి ప్రవత్తులకు లోనవుతాడు. అతడు తన ఊహా ప్రపంచంలో విహరిస్తూ, బాహ్య ప్రపంచపు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ, క్షణకాలంలో దూరతీరాలకు ప్రయాణించి భ్రమగొల్పే సుఖాలను కాంక్షించటం, బంధుమిత్రులతో విరోధం కల్పించుకుని తనకు ప్రత్యేకతను ఆపాదించుకోవటం అతడు స్వయంగా కల్పించుకున్న ఆలోచనా ఫలితంగా ఉంటుంది.

ఎవ్వరైతే దైవంపట్ల విశ్వాసం కలిగి ఉండి, శరణమర్థించి భగవంతుని కృపాధారను నింపుకోవటానికి శూన్యతను కల్పించుకుంటారో, అటువంటి వారు పవిత్రుడుగా ఉంటారు. అతడికి ఏకైక లక్ష్యం దిశగానే దివ్య ఆలోచనలు ఉంటాయి. అతడు తన వ్యక్తిగత ధోరణులను విడనాడి, సౌభ్రాతృత్వంతో సంచరిస్తూ,

దైవంతో సాన్నిధ్యం పెంచుకున్న ఫలితంగా పొందుతున్న పరమ శాంతి, మహదానందం అతడ్ని ఉన్నత లోకాలకు తీసుకుని వెళ్ళటం జరుగుతుంది. అతని ప్రయత్నాలు క్రమక్రమంగా ఉన్నత శిఖరాలను ప్రభావితం చేస్తూ, అత్యున్నత శిఖరానికి అనగా అంతిమం చేరటానికి అనువుగా చాల సులభమైన, సహజమైన విధానంలో అతనికి పవిత్రత చేకూరుతుంది.

వివిధ రుచులతో పరిమళభరితమైన పలురకాల వంటకాలు నిష్టగా ఉపవాసం ఉన్న వ్యక్తిని కూడా చాపల్యానికి గురిచేసేట్లుగా నోరు ఊరిస్తూ ప్రత్యక్షమవుతూ ఉంటాయి. వ్యక్తి, విజ్ఞాన శాస్త్ర ప్రాధాన్యం మరియు దాని పురోగతిని గురించి సంబరపడుతూ ఉంటాడు. ఈ ప్రముఖమైన 'నేను' అనేది అన్ని రకాలుగా ఆసక్తి కలిగి ఉండి, భౌతికపరమైన విలాసాలకు, వినోదాలకు తాపత్రయపడుతూ ఉండటం వలన స్థూలత్వానికి కారణభూతమవుతుంది. అతిశయోక్తితో చేయబడిన పొగడ్తలు మరియు స్థూలత్వం చుట్టచుట్టుకొన్నట్లు ఉన్న వలయాల ఫలితంగా వచ్చిన మానవ శరీరానికి తాను దాటవలసిన 23 వలయాలు ముందు ఉన్నట్లు తెలుస్తుంది.

సద్గుణాలకు (ధర్మానికి) ఎక్కువ విలువ ఇచ్చే వ్యక్తి ఆహార సంబంధమైన పరీక్షలో విజయుడై అధిగమించినప్పుడు, అతడు ఆహార పదార్థాల తయారీలో వెనుక ఉన్న ప్రేమ, అభిమానాలను ఎరిగి ఉండి పెద్ద మనస్సుతో వాటిని ఇష్టపడతాడు. గురువుపట్ల విశ్వాసం, శరణాగతి అనేవి అహం రహిత ఆత్మకు సునాయాసంగా జ్ఞానాన్ని సమకూర్చి అంతిమంలో లయమవ్వటానికి సహాయపడతాయి. ఈ పవిత్రత చెందిన 'నేను' తన వ్యక్తిత్వ ప్రళయం తర్వాత సరళత్వం చెందుతుంది. అది సంస్కారాలన్నింటినీ అధిగమించి, ఆధ్యాత్మిక సంపద కోసం తహతహలాడుతూ తన సూక్ష్మత్వ ఉనికి కోసం ప్రయత్నిస్తుంది. ఆ విధంగా పవిత్రత చెందిన వ్యక్తి, దైవకార్యం నిర్దేశంగా కలిగి ఉండి, ఆ అంతిమంతో అనుసంధానమై జాతి మత కుల విచక్షణ లేకుండా, ఆ అంతిమం కోసం తపించేవారికి ఎవ్వరికైనాగాని తోడ్పడటానికి సంసిద్ధంగా ఉంటాడు.

ధర్మబద్ధంగా నీతివంతమైన మార్గంలో నడవటానికి మనకు మార్గ నిర్దేశం చేస్తూ ఆ దైవం మనల్ని ఆశీర్వదించుగాక!

## 55. ఒక్క నిమిషం

### (జనవరి, 1973 మ్యాగజైన్‌లో ప్రచురించబడిన డాక్టర్ వి.పార్థసారధిగారి ఆంగ్ల వ్యాసానికి తెలుగు అనువాదం)

**శరణాగతి (Surrender):** శరణాగతి అంటె ఆశీస్సుల కొరకు గురువు యొక్క పాదాల ముందు సాష్టాంగపడటమేనా? అలాకాదు. ఎందుకంటే, శరణాగతి అనేది పొందగలిగిన సామాన్య విషయం కాదు. సర్వోన్నత దైవంతో ఐక్యం చెందటం కోసం భక్తితో సాధన చేయటం, భక్తి విశ్వాసాలతో 'అతడి' కోసం వేడుకోవటం కూడా సంపూర్ణం కాదు. ఈ విధానం వలన (గురువు) దైవంతో సాన్నిహిత్యం వృద్ధి చెంది, తద్వారా ప్రాపంచిక విషయాలపట్ల ఆసక్తి తగ్గి వాటి ప్రాముఖ్యతను తగ్గిస్తుంది. ఇది ఆత్మ సాక్షాత్కారం (Self Realisation)కు అనగా శరణాగతికి ఆరంభం మాత్రమే. అలాగైతే సంపూర్ణ శరణాగతి (Total

Surrender) ఏమై ఉంటుంది? తన అహంను పూర్తిగా విస్మరించి మాస్టర్ (దైవం) యొక్క సంకల్పానికే వదిలి వేయటం అను స్థితియేనని బాబూజీ నిర్వచించారు. మనం భక్తితో ప్రారంభించినప్పటికీ, సర్వేంద్రియాలు, సమస్త విషయజ్ఞానం పూర్తిగా నిర్వీర్యమైపోయినప్పుడే ఈ శరణాగతి ప్రారంభమవుతుందని బాబూజీ చెప్పారు. మాస్టర్ (దైవం) పట్ల విశ్వాసం, నమ్మకం, ప్రేమ మరియు భక్తి పెంపొందించుకుని, వినయ విధేయతలతో అన్ని విషయాల్లోను ఆ దైవం యొక్క ఆజ్ఞలను శిరసావహిస్తూ, 'అతని' విశిష్టతను, శక్తి సామర్థ్యాలను గుర్తించి 'అతని' అభీష్టానికే నివేదించటం ద్వారాను, నీతి నియమాలను, పవిత్రతను ఆచరిస్తూ 'అతడి'ని సంతృప్తిపర్చటం ద్వారాను, ఆ తర్వాత సమస్తం 'అతని' నిర్ణయానికే వదిలేసి, తన శరణాగతి (Self-surrender) మూలంగా పొందు అన్ని పురోగమన దశలలోను పూర్తిగా లీనమైపోవాలి.

**కృప లేదా అనుగ్రహం (Grace):** ఇది ఒక రకంగా మనం సామాన్యంగా భావించునటువంటి కృప లేదా దయ అవుతుందా? అలాకాదు, "నేను అట్టి వానికి (అభ్యాసికి) నా స్వంత శరీరాన్నే త్యాగం చేస్తాను. నేను ఒక మానవుణ్ని ఎంపికి చేయటమే కాకుండా, నావైపు ఆకర్షించుకుని నేను అతనికి అర్పితమవుతాను" అని బాబూజీ చెప్పారు. కృప లేదా అనుగ్రహం అంటె ఇదే. ఇది ఒక మార్పు లేదా పరిణామం తెచ్చునటువంటి అసలైన శక్తి లేదా యదార్థ శక్తి. భక్తుడు లేదా అభ్యాసీ యొక్క ప్రతి కణం, అణువును మార్పు చెందించునట్టి ఒక సూక్ష్మశక్తి. ఆ మానవుడు, అటువంటి దైవకృపకు తనను తాను అర్హునిగా చేసుకోవాలి. దైవం సిద్ధంగా ఉన్నప్పటికీ, అటువంటి మార్పుకు మన సహకారం కూడా అవసరం. ఆ (Original Source) మూలాధారానికి లేదా (Higher nature) ఉన్నత ప్రకృతికి మన విస్తరణ ఈ శక్తి వలన సంభవమవుతుంది. మనం ఈ ప్రపంచంలో మానవులుగా జీవిస్తున్నప్పటికీ, ఉన్నతమైన చైతన్య స్ఫూర్తి యొక్క ఆధీనంలో ఇంకా శ్రేష్టమైన జీవితం (Scrutiny of a higher consciousness) గడిపే విధంగా మార్పు చెందుతాము.

**బాబూజీ కృప మరియు (డివైన్ గ్రేస్) దివ్యానుగ్రహం (Babuji's Grace and Divine Grace)**: ఇవి రెండు ఒక్కటేనా? అవును. కాని వాటి మధ్య సూక్ష్మ అంతరం ఉంది. దైవానుగ్రహం మనకు సులభసాధ్యం కాదు. ఎందుకంటే, బాబూజీ మాత్రమే ఆ అంతిమ సత్యంతో అనుసంధానమై ఉన్నారు. అందుచేత ఆ (Supreme Force) సర్వోన్నత శక్తిని మానవునిలోనికి ప్రవేశపెట్టి అతడిని చైతన్యపర్చగలిగిన సత్తా బాబూజీకి ఉంది. 'వారు' అతడిని పునరుద్ధరించి ఆ (Original Source) మూలాధారానికి తీసుకుని వెళ్లారు. తమ్ (తమస్సు) ద్వారానే నీవు ఆ తమ్ (తమస్సు)కు చేరగలవు. మనకు నేరుగా సాధ్యపడనటువంటి ఆ లక్ష్యాన్ని చేరటానికి దివ్య స్పృహను కల్పించి మాస్టర్ (బాబూజీ) ఒక వాహకంగా తోడ్పడతారు. మనం అర్హులంగా నిరూపించుకున్నట్లయితే మాస్టర్ (బాబూజీ) యొక్క కృప మనకు తోడవుతుంది. ఆ పవిత్ర స్థానానికి చేరటానికి ఎంత పవిత్రత అవసరమో అది చేకూరునట్లుగా బాబూజీ మనల్ని ప్రక్షాళనంచేసి అవాంతరాలను, అడ్డంకులను తొలగించి మనల్ని అత్యంత (Purity) పవిత్రంగా తయారుచేస్తారు.

**దివ్య కాంతి (Divine Light):** మన హృదయ క్షేత్రంలో దివ్యకాంతి (Divine Light) ఉన్నట్లుగా మనల్ని ఊహించుకోమన్నారు. అది ఒక భావన మాత్రమే. దీని వలన మనం భౌతికత నుంచి (Reality) వాస్తవికతవైపు పురోగమిస్తాము. అప్పుడు మనం (Clean-ness) శుచిత్వం, (Calmness) ప్రశాంతత, (Lightness)

తేలికదనం మరియు (Subtleness) సూక్ష్మత్వం అనుభవం చెందుతాము. కేవలం దివ్యకాంతి ఉన్నదను భావన మాత్రమే సరిపోదని సలహా ఇచ్చారు. మనం ఆ స్థితిలో జీవించి ఉండటానికి కూడా ప్రయత్నించాలి.

**ఆలోచన లేదా భావన (Thought)**: భావన లేదా ఆలోచన యొక్క అవసరం లేదు. భావాన్ని లేదా దృష్టిని మాస్టర్ అనగా బాబూజీ మీద నిలిపి, 'వారి'ని ప్రేమించినట్లయితే ఎక్కువ ఫలితం ఉంటుంది. అప్పుడు 'వారి'తో సహకరించినట్లవుతుంది.

**సామ్యావస్థ లేదా సమతుల్య స్థితి (Balanced State):** ఈ స్థితి ఎటువంటిది అంటె, ఎటువంటి వత్తిడిలేని ప్రవాహం (Without any force), ఎటువంటి ప్రకంపనలు (Vibrations) లేనటువంటిది. (Perfect) పరిపూర్ణత్వం, (Clean) స్వచ్ఛత్వం మాత్రమే అనుభూతమవుతాయి.

**సూచనలు లేదా సలహాలు (Suggestions):** అభ్యాసికి ఎటువంటి అనుభూతి కలిగినా, అతడు "నేను మాస్టర్ (బాబూజీ) కల్పిస్తున్న (Purity) పవిత్రతలో జీవిస్తున్నాను" అని భావించుకోవటం అవసరం.

ఎవ్వరైనాగాని తాను మిషన్‌లో చేరినప్పటి నుండి ఎన్ని పాయింట్ల గుండా ప్రయాణించాను అనగా ఎంతవరకు పురోగతి చెందాను అని తలపోసేవారికి ఒక మంచి సలహా ఇవ్వబడింది. అది ఏమిటంటే, గత అనేక జన్మల నుంచి మనం మిషన్‌లోనే, బాబూజీతోనే అనుబంధం కలిగి ఉన్నామని భావించుకున్నట్లయితే ఎంతో సత్ఫలితంగా ఉంటుంది. ఎందుకంటే, మనం ఇప్పుడు (Pure Divinity) పవిత్రమైన దివ్యత్వంతోనే బాంధవ్యం కలిగి ఉంటాం కాని మరి దేనితోను కాదు.

మన ఆంతరిక భావాలు, అనుభూతులు మనల్ని మోక్షమార్గంలో నిలుపుతాయి.

మనం ముఖ్యంగా గమనించాల్సిన విషయం ఏమిటంటే, ప్రతి నిమిషం మనం ఏదో ఒకటి పొందుతున్నామని, ప్రతి సిట్టింగ్‌లోను మనం ఏదో ఒకటి పొందుతామని, ప్రతి ధ్యానంలోను ఏదో ఒకటి పొందుతాము.

**(ఉష్ణంతో సంబంధం లేకుండా) దివ్య ప్రకాశం యొక్క అనుభూతి Expereince of glow (without heat):** ఉష్ణరహితమైన కాంతి అనుభూతమైనప్పుడు, అభ్యాసి దానిని దైవానుగ్రహమైన తేజస్సుగా భావించుకోవాలి. అనగా ఆ వెలుగు ఉన్నత స్థితుల యొక్క మార్గాన్ని ప్రకాశవంతంగా చేస్తున్నట్లుగా గ్రహించాలి. ఇది ఆ దైవంతోటి ఆంతరిక సామీప్యత కారణంగానే అని భావించాలి.

**ఈ చరాచర జగత్తుకు మూలాధారం, మూలపురుషుడు అయిన**
**పరబ్రహ్మ స్వరూపుడు శ్రీ బాబూజీ మహరాజ్**
**మనందరిపైనా సదా తమ ఆశీస్సులు వర్షింపజేయుగాక!**
**సర్వేజనాః అనంతయాత్రా ఫల ప్రాప్తిరస్తు.**

## PRAYER

O, Master !
Thou art the real goal of human life,
We are yet but slaves of wishes,
Putting bar to our advancement,
Thou art the only God and Power,
To bring us upto that stage.

## ప్రార్థన

ఓ, నాథ ! నీవే మానవ జీవనమునకు యదార్థ లక్ష్యము,
మా కోరికలు అభ్యున్నతికి ప్రతి బంధకములైయున్నవి
నీవే మా ఏకైక స్వామివి - ఇష్టదైవమువు
నీ సహాయము లేనిదే నిన్ను పొందుట అసంభవము